
**Rahul's ✔**
*Topper's Voice*

**AS PER CBCS SYLLABUS**



**LATEST EDITION**
**2022**

# B.A., B.Sc., B.Com., B.B.A. & B.S.W

## III Year V Sem

# తెలుగు

- ☞ స్టడీ మ్యాన్యువల్
- ☞ సంగ్రహ సమాధాన ప్రశ్నలు
- ☞ వ్యాసరూప ప్రశ్నలు
- ☞ బహుళైచ్ఛిక ప్రశ్నలు
- ☞ ఖాళీలను పూరించండి
- ☞ లఘు సమాధాన ప్రశ్నలు
- ☞ మోడల్ పేపర్స్

Price ₹ 149-00

- by -
WELL EXPERIENCED LECTURER

Rahul Publications™
Hyderabad. Ph : 66550071, 9391018098

All disputes are subjects to Hyderabad Jurisdiction only

# B.A., B.Sc., B.Com., B.B.A. & B.S.W

## III Year V Sem

# తెలుగు

*Inspite of many efforts taken to present this book without errors, some errors might have crept in. Therefore we do not take any legal responsibility for such errors and omissions. However, if they are brought to our notice, they will be corrected in the next edition.*

© *No part of this publications should be reporduced, stored in a retrieval system, or transmitted in any form or by any means, electronic, mechanical, photocopying, recording and/or otherwise without the prior written permission of the publisher*

***Price ` 149-00***

***Sole Distributors :*** ☎ : **66550071, Cell : 9391018098**

VASU BOOK CENTRE

**Shop No. 2, Beside Gokul Chat, Koti, Hyderabad.**

**Maternity Hospital Opp. Lane, Narayan Naik Complex, Koti, Hyderabad.**
**Near Andhra Bank, Subway, Sultan Bazar, Koti, Hyderabad -195.**

# తెలుగు

CONTENTS


| | | |
|---|---|---|
| **యూనిట్ - I: కవితా ప్రక్రియలు** | | **1 - 74** |
| **1.** | **పద్యం** | **1 - 11** |
| | పాఠ్యభాగ సారాంశం | **1 - 3** |
| | సంగ్రహ సమాధాన ప్రశ్నలు | **3 - 4** |
| | వ్యాసరూప ప్రశ్నలు | **4 - 9** |
| | **ఇంటర్నల్ అసెస్‌మెంట్** | |
| | బహుళైచ్ఛిక ప్రశ్నలు | **10 - 10** |
| | ఖాళీలను పూరింపుము | **10 - 10** |
| | లఘు సమాధాన ప్రశ్నలు | **11 - 11** |
| **2.** | **పాట** | **12 - 21** |
| | పాఠ్యభాగ సారాంశం | **12 - 14** |
| | సంగ్రహ సమాధాన ప్రశ్నలు | **14 - 15** |
| | వ్యాసరూప ప్రశ్నలు | **16 - 19** |
| | **ఇంటర్నల్ అసెస్‌మెంట్** | |
| | బహుళైచ్ఛిక ప్రశ్నలు | **20 - 20** |
| | ఖాళీలను పూరింపుము | **20 - 20** |
| | లఘు సమాధాన ప్రశ్నలు | **21 - 21** |
| **3.** | **వచన కవిత** | **22 - 31** |
| | పాఠ్యభాగ సారాంశం | **22 - 24** |
| | సంగ్రహ సమాధాన ప్రశ్నలు | **25 - 27** |
| | వ్యాసరూప ప్రశ్నలు | **27 - 29** |
| | **ఇంటర్నల్ అసెస్‌మెంట్** | |
| | బహుళైచ్ఛిక ప్రశ్నలు | **30 - 30** |
| | ఖాళీలను పూరింపుము | **30 - 30** |
| | లఘు సమాధాన ప్రశ్నలు | **31 - 31** |

| | | |
|---|---|---|
| **4.** | **లఘు కవితా రూపాలు** | **32 - 61** |
| **(i)** | **మినీ కవితా** | **32 - 42** |
| | పాఠ్యభాగ సారాంశం | **32 - 36** |
| | సంగ్రహ సమాధాన ప్రశ్నలు | **36 - 37** |
| | వ్యాసరూప ప్రశ్నలు | **37 - 40** |
| | **ఇంటర్నల్ అసెస్‌మెంట్** | |
| | బహుళైచ్ఛిక ప్రశ్నలు | **41 - 41** |
| | ఖాళీలను పూరింపుము | **41 - 41** |
| | లఘు సమాధాన ప్రశ్నలు | **42 - 42** |
| **(ii)** | **హైకూ** | **43 - 51** |
| | పాఠ్యభాగ సారాంశం | **43 - 46** |
| | సంగ్రహ సమాధాన ప్రశ్నలు | **46 - 48** |
| | వ్యాసరూప ప్రశ్నలు | **48 - 49** |
| | **ఇంటర్నల్ అసెస్‌మెంట్** | |
| | బహుళైచ్ఛిక ప్రశ్నలు | **50 - 50** |
| | ఖాళీలను పూరింపుము | **50 - 50** |
| | లఘు సమాధాన ప్రశ్నలు | **51 - 51** |
| **(iii)** | **నానీలు** | **52 - 61** |
| | పాఠ్యభాగ సారాంశం | **52 - 55** |
| | సంగ్రహ సమాధాన ప్రశ్నలు | **55 - 57** |
| | వ్యాసరూప ప్రశ్నలు | **57 - 59** |
| | **ఇంటర్నల్ అసెస్‌మెంట్** | |
| | బహుళైచ్ఛిక ప్రశ్నలు | **60 - 60** |
| | ఖాళీలను పూరింపుము | **60 - 60** |
| | లఘు సమాధాన ప్రశ్నలు | **61 - 61** |
| **5.** | **ఉర్దూ కవితా రూపాలు** | **62 - 74** |
| **(i)** | **రుబాయి** | **62 - 67** |
| | పాఠ్యభాగ సారాంశం | **62 - 64** |
| | వ్యాసరూప ప్రశ్నలు | **64 - 67** |
| | **ఇంటర్నల్ అసెస్‌మెంట్** | |
| | బహుళైచ్ఛిక ప్రశ్నలు | **68 - 68** |
| | ఖాళీలను పూరింపుము | **68 - 68** |
| | లఘు సమాధాన ప్రశ్నలు | **69 - 69** |

| | |
|---|---|
| **(ii) గజల్** | **70 - 74** |
| పాఠ్యభాగ సారాంశం | **70 - 72** |
| వ్యాసరూప ప్రశ్నలు | **72 - 72** |
| **ఇంటర్నల్ అసెస్మెంట్** | |
| బహుళైచ్ఛిక ప్రశ్నలు | **73 - 73** |
| ఖాళీలను పూరింపుము | **73 - 73** |
| లఘు సమాధాన ప్రశ్నలు | **74 - 74** |
| **యూనిట్ - II: తెలుగు వ్యాసం** | **75 - 104** |
| **6. వ్యాసం** | **75 - 80** |
| పాఠ్యభాగ సారాంశం | **75 - 76** |
| సంగ్రహ సమాధాన ప్రశ్నలు | **77 - 77** |
| వ్యాసరూప ప్రశ్నలు | **78 - 78** |
| **ఇంటర్నల్ అసెస్మెంట్** | |
| బహుళైచ్ఛిక ప్రశ్నలు | **79 - 79** |
| ఖాళీలను పూరింపుము | **79 - 79** |
| లఘు సమాధాన ప్రశ్నలు | **80 - 80** |
| **7. వ్యాస పరిణామం** | **81- 86** |
| పాఠ్యభాగ సారాంశం | **81 - 82** |
| సంగ్రహ సమాధాన ప్రశ్నలు | **82 - 84** |
| వ్యాసరూప ప్రశ్నలు | **84 - 84** |
| **ఇంటర్నల్ అసెస్మెంట్** | |
| బహుళైచ్ఛిక ప్రశ్నలు | **85 - 85** |
| ఖాళీలను పూరింపుము | **85 - 85** |
| లఘు సమాధాన ప్రశ్నలు | **86 - 86** |
| **8. వ్యాస రచన పద్ధతులు** | **87- 90** |
| పాఠ్యభాగ సారాంశం | **87 - 88** |
| వ్యాసరూప ప్రశ్నలు | **88 - 88** |
| **ఇంటర్నల్ అసెస్మెంట్** | |
| బహుళైచ్ఛిక ప్రశ్నలు | **89 - 89** |
| ఖాళీలను పూరింపుము | **89 - 89** |
| లఘు సమాధాన ప్రశ్నలు | **90 - 90** |

| | |
|---|---|
| **9. వ్యాసంలో వస్తు వైవిధ్యం** | **91- 96** |
| పాఠ్యభాగ సారాంశం | **91 - 93** |
| సంగ్రహ సమాధాన ప్రశ్నలు | **93 - 94** |
| వ్యాసరూప ప్రశ్నలు | **94 - 94** |
| **ఇంటర్నల్ అసెస్‌మెంట్** | |
| బహుళైచ్ఛిక ప్రశ్నలు | **95 - 95** |
| ఖాళీలను పూరింపుము | **95 - 95** |
| లఘు సమాధాన ప్రశ్నలు | **96 - 96** |
| **10. వ్యాస రచనలో భాషా ప్రయోగాలు** | **97- 104** |
| పాఠ్యభాగ సారాంశం | **97 - 99** |
| వ్యాసరూప ప్రశ్నలు | **99 - 102** |
| **ఇంటర్నల్ అసెస్‌మెంట్** | |
| బహుళైచ్ఛిక ప్రశ్నలు | **103 - 103** |
| ఖాళీలను పూరింపుము | **103 - 103** |
| లఘు సమాధాన ప్రశ్నలు | **104 - 104** |
| **యూనిట్ - III: వచన సాహిత్యం** | **105 - 152** |
| **11. అధ్యయన సంస్కృతి** | **105 - 111** |
| పాఠ్యభాగ సారాంశం | **105 - 108** |
| సంగ్రహ సమాధాన ప్రశ్నలు | **108 - 108** |
| వ్యాసరూప ప్రశ్నలు | **109 - 109** |
| **ఇంటర్నల్ అసెస్‌మెంట్** | |
| బహుళైచ్ఛిక ప్రశ్నలు | **110 - 110** |
| ఖాళీలను పూరింపుము | **110 - 110** |
| లఘు సమాధాన ప్రశ్నలు | **111 - 111** |
| **12. సాహిత్య అధ్యయనం, ప్రయోజనాలు** | **112 - 120** |
| పాఠ్యభాగ సారాంశం | **112 - 115** |
| సంగ్రహ సమాధాన ప్రశ్నలు | **115 - 116** |
| వ్యాసరూప ప్రశ్నలు | **116 - 118** |
| **ఇంటర్నల్ అసెస్‌మెంట్** | |
| బహుళైచ్ఛిక ప్రశ్నలు | **119 - 119** |
| ఖాళీలను పూరింపుము | **119 - 119** |
| లఘు సమాధాన ప్రశ్నలు | **120 - 120** |

| | |
|---|---|
| **13. ముందుమాట** | **121 - 125** |
| పాఠ్యభాగ సారాంశం | 121 - 122 |
| సంగ్రహ సమాధాన ప్రశ్నలు | 122 - 123 |
| వ్యాసరూప ప్రశ్నలు | 123 - 123 |
| **ఇంటర్నల్ అసెస్‌మెంట్** | |
| బహుళైచ్ఛిక ప్రశ్నలు | 124 - 124 |
| ఖాళీలను పూరింపుము | 124 - 124 |
| లఘు సమాధాన ప్రశ్నలు | 125 - 125 |
| **14. పుస్తక సమీక్ష** | **126 - 132** |
| పాఠ్యభాగ సారాంశం | 126 - 128 |
| సంగ్రహ సమాధాన ప్రశ్నలు | 128 - 129 |
| వ్యాసరూప ప్రశ్నలు | 129 - 130 |
| **ఇంటర్నల్ అసెస్‌మెంట్** | |
| బహుళైచ్ఛిక ప్రశ్నలు | 131 - 131 |
| ఖాళీలను పూరింపుము | 131 - 131 |
| లఘు సమాధాన ప్రశ్నలు | 132 - 132 |
| **15. జానపదం** | **133 - 152** |
| పాఠ్యభాగ సారాంశం | 133 - 139 |
| సంగ్రహ సమాధాన ప్రశ్నలు | 139 - 143 |
| వ్యాసరూప ప్రశ్నలు | 143 - 150 |
| **ఇంటర్నల్ అసెస్‌మెంట్** | |
| బహుళైచ్ఛిక ప్రశ్నలు | 151 - 151 |
| ఖాళీలను పూరింపుము | 151 - 151 |
| లఘు సమాధాన ప్రశ్నలు | 152 - 152 |


## SOLVED MODEL PAPERS


| | |
|---|---|
| **మాదిరి ప్రశ్నాపత్రము – I** | **153 - 154** |
| **మాదిరి ప్రశ్నాపత్రము – II** | **155 - 156** |
| **మాదిరి ప్రశ్నాపత్రము – III** | **157 - 158** |

# సిలబస్

## యూనిట్ - I: కవితా ప్రక్రియలు

1. పద్యం
2. పాట
3. వచన కవిత
4. లఘు కవితా రూపాలు
5. ఉర్దూ కవితా రూపాలు

## యూనిట్ - II: తెలుగు వ్యాసం

6. వ్యాసం
7. వ్యాస పరిణామం
8. వ్యాస రచన పద్ధతులు
9. వ్యాసంలో వస్తు వైవిధ్యం
10. వ్యాస రచనలో భాషా ప్రయోగాలు

## యూనిట్ - III: వచన సాహిత్యం

11. అధ్యయన సంస్కృతి
12. సాహిత్య అధ్యయనం, ప్రయోజనాలు
13. ముందుమాట
14. పుస్తక సమీక్ష
15. జానపదం

# యూనిట్-1

**కవితా ప్రక్రియలు**

1. పద్యం
2. పాట
3. వచన కవిత
4. లఘు కవితా రూపాలు
5. ఉర్దూ కవితా రూపాలు

## 1. పద్యం

### పాఠ్యభాగ సారాంశం

విశిష్టమైన తెలుగు సాహితీ ప్రక్రియల్లో పద్యం ప్రధానమైనది. ఈ పద్య కవిత్వానికి వెయ్యేళ్ళకు పైగా చరిత్ర ఉంది. అంతటి ఘనచరిత్ర కలిగిన పద్య కవిత్వం యొక్క లక్షణాలు, వైవిధ్యం సుమధురమును తెలిపి, పద్య కవిత్వం రాయాలనుకున్నవారికి ఈ వ్యాసం ఉపయుక్తంగా ఉంటుంది.

ప్రాచీన సాహిత్యం అంతా దాదాపు పద్యాల్లోనే రాయబడ్డాయి. అంతే కాదు ఇతిహాసాలు, పురాణాలు, కావ్యాలు, ప్రబంధాలు వాటిలో పాటు గణితం వంటి శాస్త్ర గ్రంధాలు కూడా పద్యాల్లోనే రచింప బడ్డాయి. పద్యానికి కొన్ని నియమాలు, పదాల కూర్పు, లయాత్మకమైన నడక కలిగి ఉండడం వల్ల పండిత, పామర వర్గాలను విశేషంగా ఆకర్షించింది పద్యం.

'పద్యం' అనే పదం 'పదగతా' అనే సంస్కృత ధాతువు నుండి పుట్టింది. దీనికి తోవ, మార్గం అనే అర్థాలున్నాయి. పద్యం అంటే అల్లడం, కూర్చడం. భావం, భాష, ఛందస్సులను సమన్వయం చేస్తూ, కవి సృష్టించే దానిని పద్యం అనవచ్చు. "వినసొంపైన ఛందో నియమాలు పాటించే పలుకు బడుల కూర్పు పద్యం" అని నండూరి రామకృష్ణమాచార్య వివరించారు.

**నిర్వచనం :** యతి, ప్రాస వంటి ఛందో నియమాలతో కూడిన దానిని పద్యం అంటారు. కవితాను చెప్పదలుచుకున్న విషయం కళాత్మకంగా, పాఠకులకు అనుభూతి కల్గించే విధంగా ఛందోనియమాల ప్రకారం తీర్చిదిద్దితే అది పద్యం అవుతుంది.

**పద్యం లక్షణాలు**

1. పద్యం గణాలు, యతి, ప్రాసలతో ఏర్పడుతుంది.
2. సాధారణంగా అన్ని పద్యాలకు 4 పాదాలు, ద్విపదలో మాత్రం 2 పాదాలుంటాయి.
3. పాదంలోని అక్షరాలను గురు, లఘువులుగా ప్రయోగింపబడతాయి. ఏకమాత్రా కాలంలో పలకబడే వాటిని 'లఘువులని', ద్విమాత్రాకాలంలో పలకబడే వాటిని గురువు' లని అంటారు.
4. గురువు, లఘువులతో గణాలు, గణాల కూర్పుతో పద్యం ఏర్పడుతుంది.
5. పద్య పాదంలోని మొదటి అక్షరం యతి అదే పాదంలోని నిర్దిష్టస్థానంలో అక్షరంతో మైత్రి పాటించే అక్షరం ఉంటుంది. దాన్ని 'యతి' అంటారు. ఈ 'యతి' ఒక్కో పద్యంలో ఒక్కో స్థానంలో ఉంటుంది.
6. పాదం రెండో అక్షరం 'ప్రాస'. పద్యం యొక్క 4 పాదాల్లో రెండో అక్షరం ఒకటే ఉంటే దానిని 'ప్రాస నియమం' అంటారు.
7. అక్షర గణాలతో వృత్త పద్యాలు ఏర్పడుతాయి. **ఉదా :** ఉత్పలమాల, చంపకమాల శార్దూలం, మత్తేభం
8. ఉప గణాలతో జాతి, ఉపజాతి పద్యాలు నిర్మాణం అవుతాయి. ఇవి దేశీ ఛందస్సుకు సంబంధించినవి. వీటికి యతి, ప్రాసలు ఉంటాయి. **ఉదా :** కందం, ద్విపద, ఉత్సాహం, తరువోజి.

Rahul Publications

9. ఉపజాతులకు చెందిన తేటగీతి, ఆటవెలది, సీసం మొదలైన వానిలో ప్రాస తప్పనిసరిగా ఉండాలన్న నియమం లేదు.

10. కవి తాను చెప్పదలచుకున్న విషయాన్ని బట్టి పద్యాలను ఎంపిక చేసుకోవచ్చు.

**చారిత్రక నేపథ్యం**

మానవుడు తన భావ వ్యక్తీకరణ కోసం చేసిన మౌఖిక ధ్వనుల వల్ల అక్షరం, తరువాత పాటగా, పద్యంగా పరిణామం చెందింది. పద్యాల్లో నిలయ వల్ల సులభంగా గుర్తుంచుకోవచ్చు.

నన్నయకు ముందు నుండే శాసనాల్లో పద్యాలు కనిపిస్తున్నాయి. క్రీ.శ. 940 లోని కుర్క్యాల శాసనంలో కంద పద్యాలున్నాయి. ఆ తర్వాత రాయబడిన రామాయణ, భారత, భాగవత, పురాణాది కావ్యాల్లోని సాహిత్యమంతా పద్యాల్లోనే సాగింది. ఇంకా పద్య నాటకాలు, శతకాలు, ఆధునిక కవిత్వంలోని కొంత భాగం చమత్కార పద్యాలు పద్య సాహిత్యంలో కొనసాగాయి.

నన్నయ, తిక్కన లాంటి కవులు లోకహితం, సమాజశ్రేయస్సు కొరకే కావ్యాలు రచించారు. కవిత్వం రాయడానికి ఏకాగ్రత ఉండాలని, తిక్కన చెప్పాడు. ఈ విధంగా నన్నయ, తిక్కనలు చూపిన మార్గంలో తెలుగు సాహిత్యం సుసంపన్నం అయింది.

**పద్యం – వైవిధ్యం**

పద్యం యొక్క వస్తువులోను, రూపంలోను కవులు ప్రయోగాలు చేశారు. భావానుగుణమైన ఛందస్సును ఎంపికచేసుకోవడంలో, ఇతివృత్తాన్ని కవిత్వంగా మలచటంలో ఎంతో వైవిధ్యం ప్రదర్శించారు. ఛందస్సులో మార్గ, దేశీ పద్ధతులున్నాయి.

దేశీ ఛందస్సులో పాల్కురికి సోమన రచించిన 'బసవపురాణం' గొప్ప ద్విపద కావ్యంగా కీర్తికెక్కింది. సోమన రచనల వలన దేశీపద్యాలకు తెలంగాణ పుట్టినిల్లు అయింది. సోమన తెలతెలవారుతుండగా కూసే కోడి యొక్క స్వాభావిక చేష్టలను ద్విపదలో అద్భుతంగా వర్ణించాడు. పోతన "మందార మకరంద మాధుర్యమునదేలు అనే సీసంలో భావానికి తగిన భాష, అలంకారాలతో మిళితమైన భక్తిరసాత్మక పద్యం పద్యం. దీనిలో 'మ' కారం ఆవృత్తమయ్యే పదాలు. అంత్యానుప్రాసలు శ్రోతలకు ఆనందం కల్గిస్తాయి. అంతేకాదు ఆధునిక కవి అయిన రామాగౌడ్ "మాటలా? రతనాల మూటలా?" అనే సీస పద్యం పోతన పద్యంలా అనిపిస్తుంది.

సమయస్ఫూర్తితో ఆశువుగా చెప్పే పద్యాలను "చాటువులు" అంటారు. చాటువులు విషయ ప్రధానంగా, సామాజిక విషయాలతో కూడి ఉంటాయి. ఇలాంటి పద్యాల వల్ల కవి జీవిత విశేషాలు, ఆనాటి చారిత్రక, సామాజిక విషయాలు తెలుస్తాయి అనడానికి శ్రీనాథుని 'సిరిగలవానికి చెల్లును' అనే పద్యం నిదర్శనం. ఈ పద్యంలో ఆనాటి పల్నాటి సీమ యొక్క నీటి కష్టాలు వర్ణించబడ్డాయి.

అవధానం అనే ప్రక్రియలో కూడా పద్యాలు ఆశువుగా చెపుతారు. ఇది ఒక విశిష్ట ప్రక్రియ. ఆశు కవితాధార, ధారణాశక్తి, భాష, వ్యాకరణ, ఛందోపరిజ్ఞానం, లోకజ్ఞత గల పండితుడు అవధానం నిర్వహిస్తాడు. ఎనిమిది నుండి వంద, వేయి మంది పృచ్ఛకులు అడిగే ప్రశ్నలకు ఏక కాలంలో కవితారూప సమాధానం చెప్పడం అవధానంలో ప్రత్యేకత.

చిత్ర కవిత్వం, రెండు మూడు అర్థాలు వచ్చేలా ద్వర్థి, త్ర్యర్థి, కావ్యాలు వ్రాసిన గొప్ప కవులున్నారు. ఆధునిక కాలంలో ప్రజల ఉద్యమ ఆవేశాన్ని పదునైన పద్యాల్లో పలికించిన కవి దాశరథి "నా తెలంగాణ కోటి రతనాల వీణ" అంటూ తెలంగాణతో పాటు అక్కడి రైతు జీవితాన్ని ఆర్ద్రంగా వర్ణించాడు. ఆయన రైతు జీవితాన్ని వర్ణిస్తూ రాసిన "పంట పొలాలలోన" అనే పద్యంలో పద ప్రయోగం, పద్య నిర్మాణం గొప్పగా ఉంటాయి.

వేమన, వంటి కవులు నీతిని బోధిస్తూ ఎన్నో శతకాలు రాశారు. " వేరుపురుగు చేరి వృక్షంబు చెరుచును" అనే పద్యంలోని 2 పాదాలు ఉపమానాలుగాను, 3వ పాదంలోని నీతి ఎంతో అద్భుతంగా అనిపిస్తాయి.

అభ్యుదయ, విప్లవ కవి శ్రీశ్రీ మాటల్లో చమత్కారం ఉంటుంది. ఆయన రచించిన "సిరిసిరి మువ్వ' శతకంలో చెప్పిన "తలకాయలు తమ తమ జేబుల లోపల" అనే పద్యం, చిలకమర్తి లక్ష్మీ నరసింహం రచించిన పకోడీపై పద్యం రసవత్తరంగా రచింపబడ్డాయి.



Rahul Publications

**పద్య నిర్మాణం**

సాధన చేస్తే పద్య నిర్మాణం సులభమే. పద్యంలోని లయను పట్టుకుని, రాగయుక్తంగా చదవగలిగితే పద్యరచన సులువు అవుతుంది.మనసులో అనుకున్న భావానికి అనుకున్న పద్యరాగంతో మేళవించి పదాలు కూర్చాలి, తర్వాత గురు, లఘువులు, గణాలు, యతి, ప్రాసలను చూడాలి. అప్పుడు అదే పద్యం అవుతుంది. రాసే కవికి ఊహాకల్పనతో పాటు వ్యాకరణం, ఛందస్సు, అలంకారాల పట్ల అవగాహన ఉంటే మధురమైన పద్యం రాయవచ్చు. రసం, ధ్వని కలిస్తే ఆ పద్యం ఆణిముత్యమవుతుంది.

పద్యంలో మూడు అంశాలు వస్తువు, శిల్పం, ప్రయోజనం ఉంటాయి.

- పద్యం ఏ విషయంపై రాస్తున్నామో అది వస్తువు.
- ఎలా చెబుతున్నామో అది శిల్పం.
- ఆ పద్యం ద్వారా ఏమి ఆశిస్తున్నామో అది ప్రయోజనం.

పద్య నిర్మాణం ఒక గొప్పకళ. భాషా పరిజ్ఞానం, ఛందోజ్ఞానం, సృజనశక్తి కలిగిన వాడు చక్కని పద్యాలు రాయగలడు. పద్యంలోని నడక, లయను పట్టుకుంటే పద్యం రాయడం ఎంతో సులువు. ప్రయత్నిస్తే ఏ అంశంపైన నైనా, ఎవరైనా పద్యాలు రాయవచ్చు. వస్తువు, శిల్పం, వ్యక్తీకరణలో కొత్తదనం చూపిస్తే మంచి పద్య కవి కావచ్చు.

పద్యం యొక్క నిర్మాణం అనేది చట్రంలో ఇటుకలు పేర్చినట్లు కాక, అందమైన ఇల్లు కట్టినట్లు ఉండాలి. పద్యానికి ప్రాణాధారమైనది భావనాశక్తి అది ఉంటే కవి మనసులో నుండి పద్యం ఉబికి వస్తుంది.

## సంగ్రహ సమాధాన ప్రశ్నలు

**1. పద్య కవిత్వ లక్షణాలు తెలపండి?**

**జవాబు:**

విశిష్టమైన తెలుగు సాహితీ ప్రక్రియ పద్యం. పద్య కవిత్వానికి వెయ్యేళ్ళకు పైగా చరిత్ర ఉంది. పురాణాలు, ఇతిహాసాలు, కావ్యాలు, శాస్త్రాలు మొదలగునవి పద్యాల్లోనే రాయబడ్డాయి. పద్యంలో నియమబద్ధమైన పదాల కూర్పు, లయతో కూడిన నడక ఉంటాయి. గణాలు, యతి, ప్రాసలతో పదాలను కూర్చి, భావాన్ని అందంగా చెప్పడాన్నే పద్యం అంటారు. కవితాను ఊహించిన భావనలు, భావోద్వేగాలు, అభిప్రాయాలు వ్యాకరణంతో కూడిన భాషలో కళాత్మకంగా చెప్పడమే పద్యం పద్యానికొన్ని లక్షణాలున్నాయి. అవి.

1) పద్యం గణాలు, యతి, ప్రాసలతో ఏర్పడుతుంది.

2) సాధారణంగా అన్ని పద్యాలకు 4 పాదాలు, ద్విపదలో మాత్రం 2 పాదాలుంటాయి.

3) పాదంలోని అక్షరాలు గురు, లఘువులుగా గుర్తింపబడతాయి. ఏకమాత్రా కాలంలో ఉచ్చరింపబడే వాటిని లఘువులుగా, ద్విమాత్రా కాలంలో ఉచ్చరింపబడే వాటిని గురువులుగా గుర్తిస్తారు.

4) గురువు, లఘువులతో గణాలు, గణాల కూర్పుతో పద్యం ఏర్పడుతుంది.

5) పద్య పాదంలోని మొదటి అక్షరం యతి. ఈ యతి అక్షరాన్ని పాదంలోని నిర్దిష్ట స్థానంలో ఉపయోగిస్తే దానిని 'యతిమైత్రి' అంటారు. ఈ యతి ఒక్కో పద్యంలో ఒక్కో స్థానంలో ఉంటుంది.

**ఉదా :** ఉత్పలమాల -10, చంపక మాల -11

6. పాదం రెండో అక్షరం 'ప్రాస'. పద్యం యొక్క 4 పాదాల్లో రెండో అక్షరం ఒకటే ఉంటే దానిని 'ప్రాస నియమం' అంటారు.

7. అక్షర గణాలతో వృత్త పద్యాలు ఏర్పడుతాయి.

**ఉదా :** ఉత్పలమాల, చంపకమాల, శార్దూలం, మత్తేభం.

Rahul Publications

8. ఉప గుణాలతో దేశీ ఛందస్సుకు చెందిన కందం, ద్విపద మొదలైన జాతి పద్యాలు ఏర్పడతాయి. వీటికి యతి ప్రాసలుంటాయి.

9. ఉపజాతులకు చెందిన తేటగీతి, ఆటవెలది, సీసం మొదలైన వానిలో ప్రాస తప్పని సరిగా ఉండాలన్న నియమం లేదు.

10. కవితాను చెప్పదలుచుకున్న విషయాన్ని బట్టి పద్యాలను ఎంపిక చేసుకోవచ్చు.

ఈ విధమైన లక్షణాలను పాటిస్తూ, పద్యాన్ని కళాత్మకంగా చెపితే పాఠకులు ఆనందిస్తారు.

**2. పద్య నిర్మాణంలో మెళకువలు పేర్కొనండి?**

**జవాబు:**

సాధన చేస్తే పద్య నిర్మాణం సులభమే పద్యంలోని లయను పట్టుకుని, రాగయుక్తమైన నడక తెలిస్తే పద్యరచన సులువు అవుతుంది. కవి మనసులో అనుకున్న భావానికి. అనుకున్న పద్యరాగం మేళవించి పదాలను కూర్చాలి. తర్వాత గురు, లఘువులు, గణాలు, యతి, ప్రాసలను చూడాలి. అపుడు అదే పద్యం అవుతుంది. రాసే కవికి ఊహాశక్తితో పాటు వ్యాకరణం, ఛందస్సు, అలంకారాల పట్ల అవగాహన ఉంటే మధురమైన పద్యం రాయవచ్చు. అలాగే రసం, ధ్వని కలిస్తే ఆ పద్యం ఆనిముత్యమవుతుంది.

పద్యరచనతో మూడు అంశాలు తప్పక ఉండాలి. అవి

- వస్తువు (కవితా వస్తువు (విషయం)
- శిల్పం (రూపం)
- ప్రయోజనం (ఫలితం)

పద్యం ఏ విషయంపై రాస్తున్నామో అది వస్తువు అవుతుంది. ఆ విషయాన్ని ఎలా వ్యక్తీకరిస్తున్నామో అది శిల్పం అవుతుంది. ఆ పద్యం ద్వారా మనం ఏం ఆశిస్తున్నామో అది ప్రయోజనం అవుతుంది.

పద్య నిర్మాణం ఒక గొప్ప కళ. భాసా పరిజ్ఞానం, ఛందోజ్ఞానం, సృజన శక్తి కలిగినవాడు చక్కని పద్యాలు రాయగలడు. పద్యం లోని నడక, లయను పట్టుకుంటే పద్యం రాయడం ఎంతో సులువు.

ఏ అంశంపైన నన్నా, ఎవరైనా పద్యాలు రాయవచ్చు. వస్తువు, శిల్పం, వ్యక్తీకరణలో కొత్తదనం చూపిస్తే మంచి పద్యకవి కావచ్చు.

పద్యం యొక్క నిర్మాణం అనేది చట్రంలో ఇటుకలు పేర్చినట్లు కాక, అందమైన ఇల్లు కట్టినట్లు ఉండాలి. పద్యానికి ప్రాణాధారమైనది భావనాశక్తి. అది ఉంటే కవి మనసులో నుండి పద్యం ఉబికి వస్తుంది.

## వ్యాసరూప ప్రశ్నలు

**1. పద్య కవిత లక్షణాలను తెల్పండి ? పద్య నిర్మాణంలోని మెళకువలను గూర్చి చర్చించండి?**

**జవాబు:**

పద్యం ఒక విశిష్టమైన సాహితీప్రక్రియ. తెలుగు భాషకు ప్రత్యేకమైన ప్రక్రియ. ఈ పద్యకవిత్వానికి వెయ్యేళ్ళకు పైగా చరిత్ర ఉంది. ప్రాచీన సాహిత్యం అంతా దాదాపు పద్యాల్లోనే సాగింది. పురాణ, ఇతిహాసాలు, ప్రబంధాలు, శాస్త్రగ్రంధాలు కూడా పద్యాల్లోనే రాయబడ్డాయి. ఛందోబద్ధమైన నియమాలు, లయాత్మకమైన నడక కలిగి రాగయుక్తంగా పాడుకునే సౌలభ్యం కలిగిన పద్యం పండిత, పామర వర్గాలను శిశేషంగా ఆకర్షించింది.

పద్యం అంటే మార్గం, త్రోవ అనే అర్థాలున్నాయి. పద్యం అంటే అల్లడం, కూర్చడం. భావం, ఛందస్సులను సమన్వయం చేస్తూ, కవి సృష్టించే దానిని పద్యం అంటారు.

Rahul Publications

**నిర్వచనం**

గణాలు, యతి, ప్రాస వంటి ఛందో నియమాలతో రచించేది పద్యం. అక్షర గణాలు, మాత్రా గణాలు, నిర్దిష్టమైన సూత్రాలతో చెప్పినా అది పద్యం అవుతుంది. కవితాను చెప్పదలుచుకున్న విషయాన్ని, కళాత్మకంగా, పాఠకులకు ఒక అనుభూతి కలిగేటట్లు ఛందో నియమాల ప్రకారం వ్రాస్తే అది పద్యం అవుతుంది.

**పద్యం – లక్షణాలు**

1. పద్యం గణాలు, యతి, ప్రాసలతో ఏర్పడుతుంది.
2. అన్ని పద్యాల్లో నాలుగు పాదాలు, ద్విపదలో మాత్రం రెండుపాదాలుంటాయి.
3. పాదంలో అక్షరాలు గురు, లఘువులుగా ప్రయోగింపబడతాయి. ఏక మాత్రాకాలంలో ఉచ్చరింపబడే వాటిని లఘువులని, ద్విమాత్రా కాలంలో ఉచ్చరింపబడే వాటిని గురువులని అంటారు.
4. గురువు, లఘువులతో గణాలు, గణాల కూర్పుతోపద్యం ఏర్పడుతుంది.
5. పద్యం పాదంలోని మొదటి అక్షరానికి అదే పాదంలోని నిర్ధిష్ట స్థానంలోని అక్షరానికి యతి మైత్రి ఉంటుంది.

   ఉదా : ఉత్పలమాల –10, చంపక మాల – 11.
6. పాదం రెండో అక్షరం ప్రాస. పద్యం యొక్క 4 పాదాల్లో రెండో అక్షరం ఒకటే ఉంటే దానిని 'ప్రాసనియమం' అంటారు.
7. అక్షర గణాలతో వృత్త పద్యాలు ఏర్పడుతాయి.

   **ఉదా :** ఉత్పలమాల, చంపక మాల, శార్దూలం, మత్తేభం
8. ఉప గణాలతో దేశీ ఛందస్సుకు చెందిన కందం, ద్విపద మొదలైన జాతి పద్యాలు ఏర్పడుతాయి. వీటికి యతి, ప్రాసలుంటాయి. ఉత్సాహం, ఆరువోజ పద్యాలు కూడా జాతి పద్యాలే. వీటికి మాత్రాగణాలు కూడా ఉండవచ్చు.
9. ఉపజాతులకు చెందిన ఆటవెలది, తేటగీతి, సీసం మొదలైన వానిలో ప్రాస తప్పనిసరిగా ఉండాలన్న నియమం లేదు.
10. కవి తాను చెప్పదలుచుకున్న విషయాన్ని బట్టి పద్యాలను ఎంపిక చేసుకోవచ్చు.

మానవుడు తన భావవ్యక్తీకరణ కోసం చేసిన మౌఖికధ్వనుల వల్ల అక్షరం, తర్వాత పాటగా, పద్యంగా పరిణామం చెందింది. ఎప్పుడైతే అక్షరం పాటగా, పద్యంగా మారిందో అపుడు రసహృదయులు సంతోషించి, ఆనందంతో ఆ పద్యాలను ఆలపించారు. అలా పద్యాలు ఛందోబద్ధంగా, లయాత్మకంగా ఆలపించడం మూలానే మనం చిన్నప్పుడు చదువుకున్న శతకపద్యాలు ఇప్పటికీ గుర్తు ఉన్నాయి.

నన్నయకు ముందు నుండే శాసనాల్లో, పద్యాలు కనిపిస్తున్నాయి. క్రీ.శ. 940 నాటి 'కుర్క్యాల' శాసనంలో కందుద్యాలున్నాయి. ఈ పద్యం తర్వాత పురాణ, ఇతిహాసాలకు వాహిక అయింది. కావ్యాలు, ప్రబంధాలు, శాస్త్ర గ్రంథాలు కూడా పద్యంలో రచింపబడ్డాయి.

ఆధునిక కవులు జాతీయోద్యమం, దేశభక్తి సంబంధమైన కవిత్వాన్ని కూడా పద్యాల్లోనే రచించినారు. అంతే కాకుండా ఈపద్య కవిత్వంలో చమత్కార పద్యాలు, చాటువులు, చిత్ర కవిత్వం వంటివి కూడా రచింపబడ్డాయి.

ప్రాచీన కవులు సమాజం మేలు కోసమే కవిత్వం వ్రాశారు." లోకహితం కోసం కవిత్వం" అని నన్నయ, ' ఆంధ్రుల ఆనందం కోసం కవిత్వం రాస్తున్నా' నని తిక్కన చెప్పారు. కవిత్వం వ్రాసే కవులు దీక్షతో కవిత్వం రాసేవారు.

సాధన చేస్తే పద్య నిర్మాణం సులభమే. పద్యంలోని లయను పట్టుకుని, రాగయుక్తమైన నడక తెలిస్తే పద్య రచన సులువు అవుతుంది. కవి మనసులో అనుకున్న భావానికి, అనుకున్న పద్యరాగంతో మేళవించి పదాలు కూర్చాలి. తర్వాత గురువు, లఘువులు, గణాలు, యతి, ప్రాసలను చూడాలి. అప్పుడు అదే పద్యం అవుతుంది. రాసే కవికి ఊహాకల్పనతో పాటు వ్యాకరణం,



Rahul Publications

ఛందస్సు, అలంకారాల పట్ల అవగాహన ఉంటే మధురమైన పద్యం రాయవచ్చు. రసం, ధ్వని కలిస్తే ఆ పద్యం పాఠకుల మనస్సుల్లో చిరస్థాయిగా నిలిచిపోతుంది.

పద్యం రాయదల్చుకున్నవారు మూడు అంశాలు తెలుసుకోవాలి.

1. వస్తువు (కవితా విషయం)
2. శిల్పం (అభివ్యక్తి రూపం)
3. ప్రయోజనం

కవిత్వ విషయం వస్తువు అయితే, దానిని వ్యక్తీకరించే విధానం అభివ్యక్తి లేదా శిల్పం అవుతుంది. ఆ పద్య రచన ద్వారా కవి ఆశించేదే ప్రయోజనం.

పద్య నిర్మాణం ఒక గొప్పకళ. భాషా పరిజ్ఞానం, ఛందోజ్ఞానం, సృజన శక్తి కలిగిన వాడు చక్కని పద్యాలు రాయగలడు. పద్యంలోని నడక, లయను పట్టుకుంటే పద్యం రాయడం ఎంతో సులువు. ప్రయత్నిస్తే ఏ అంశంపై అన్నా, ఎవరైనా పద్యాలు రాయవచ్చు. వస్తువు, శిల్పం, వ్యక్తీకరణలో కొత్తదనం చూపిస్తే మంచి పద్యకవి కావచ్చు.

పద్యం యొక్క నిర్మాణం అనేది చట్రంలో ఇటుకలు పేర్చినట్లు కాక, అందమైన ఇల్లు కట్టినట్లు ఉండాలి. పద్యానికి ప్రాణాధారమైనది భావనా శక్తి అది ఉంటే కవి మనసులో నుండి పద్యం ఉబికి వస్తుంది.

**2. పద్య రచనలోని వైవిధ్యాన్ని వివరించండి? వివిధ కవుల కవిత్వ వైదుష్యాన్ని పేర్కొనండి.**

Rahul Publications

**జవాబు:**

వస్తు రూపాల్లో పద్యకవులు ఎన్నో ప్రయోగాలు చేశారు. భావానుగుణమైన ఛందస్సును ఎంపిక చేసుకోవడంలో, ఇతి వృత్తాన్ని కవిత్వంగా మలచటంలో ఎంతో వైవిధ్యం ప్రదర్శించారు. ఛందస్సులో మార్గ, దేశీ పద్ధతులు అనుసరియారు. దేశీ పద్యాలకు తెలంగాణ పుట్టినిల్లు.

దేశీ ఛందస్సులో మొదటగా రచనలు చేసినవాడు పాల్కురికి సోమనాథుడు. సోమన బసవ పురాణం, మొదలగు రచనలను ద్విపద ఛందస్సులో రచించాడు. ద్విపద ఒక పాటలా సాగిపోతుంది. సోమన వేకువవేళ కోడికూతను అద్భుతమైన ద్విపదలో వర్ణించాడు.

తొలికోడి కనువిచ్చి నిలిచి మైవెంచి
జలజల రెక్కలు సదలించి నీల్గి
గ్రక్కున గాలార్చి కంఠంబు విచ్చి
ముక్కున నీకెలు చక్కొల్పి కదుపు
నెక్కించి మెడసాచి నిక్కి మిన్నూచి
కొక్కొరో కుఱ్ఱని కూయక మున్న

తొలికోడి కళ్ళు విప్పి నిలబడింది. శరీరాన్ని వంచి రెక్కలు సవరించింది. కాళ్ళు ఎత్తి, గొంతెత్తి, ముక్కుతో ఈకలను సరిచేసుకుంది. కదుపు నిక్కించి మెడసాచింది. ఆకాశాన్ని చూస్తూ 'కొక్కొరోకో'' అని కూసింది.

ఈ పద్యంలో సరళమైన తెలుగు పదాలు, అంత్యప్రాసులు పాఠకుడిని ఆకట్టుకుంటాయి. కవి సూక్ష్మపరిశీలన ఎంత గొప్పగా ఉంటుందో అర్థమవుతుంది. జాను తెలుగు పదాలను, ద్విపద ఛందస్సులో కూర్చి కోడి స్వాభావిక చేష్టలను అత్యంత రమణీయంగా వర్ణిస్తాడు సోమన.

బమ్మెర పోతన పద్యాలు భక్తి రసానికే కాక పద్యమాధుర్యానికి ఉదాహరణలుగా నిలుస్తాయి. భావానికి తగిన భాష, భావంతో పాటు పరుగెత్తే శబ్దాలు, అద్భుతంగా అనిపిస్తాయి. పోతన తన కవిత్వాన్ని ఎక్కువగా శబ్దాలంకారాలతో తేజోవంతం చేశాడు. ఉదాహరణకు కింది పద్యం చూడండి.

మందార మకరంద మాధుర్యమున దేలు
మధుపంబు బోవునే ? మదనములకు
నిర్మల మందాకినీ వీచికల దూగు
రాయంచ సనునె ? తరంగిణులకు
లలిత రసాల పల్లవ ఖాదియై చొక్కు
కోయిల సేరునే కుటజములకు
పూర్ణిందు చంద్రికా స్ఫురిత చకోరక
మరుగునే సాంద్ర నీహారములకు
అంబుజోదర దివ్య పాదారవింద
చింతనామృత పాన విశేష మత్త
చిత్తమే రీతి నితరంబు జేర నేర్చు ?
వినుత గుణశీల మాటలు వేయునేల ?

మందార పువ్వుల మకరందంలో తేలియాడే తుమ్మెద ఉమ్మెత్త పువ్వుల వైపుపోతుందా? స్వచ్ఛమైన గంగా తరంగాలలో తిరుగాడే రాజహంస పిల్ల కాలువల వంక చూస్తుందా? లేత మామిడి చిగుళ్ళ రుచి ఆస్వాదిస్తూ మత్తుగా వాడే కోయిల పిచ్చి మొక్కలవైపు వెళుతుందా? పండు వెన్నెలను ఆరగించే చకోర పక్షి పొగమంచు ఆశిస్తుందా? అని కవి ఎందుకు చెబుతున్నాడు? " శ్రీ మహావిష్ణువు దివ్యమైన పాదాలను స్మరించి తన్మయత్వం పొందే భక్తుని హృదయం ఇతర మార్గాల వైపు మళ్ళదు" అని చెప్పడానికి.

ఈ సీస పద్యంలో పోతన భక్తిని వర్ణించాడు. నిజమైన భక్తున్ని భగవన్నామస్మరణ తప్ప ఐహిక సుఖాలు ఆకర్షించలేవని కవి పద్యం చివర ప్రకటిస్తాడు. సీస పద్యంలోని ఆరు ఇంద్రగణాలు, రెండు సూర్యగణాలు గల పాదాల్లో ఇన్ని ఉపమానాలు ఇమడ్చడం కవి ప్రతిభకు తార్కాణం.

పోతన వలె శబ్దాలంకార మాధుర్యం, మనోహరమైన పద్య నడకను చెప్పిన కవుల్లో ఆధునిక కవులు కూడా కనిపిస్తారు. ఉదాహరణకు మామిండ్ల రామాగౌడ్

మాటలా ? రతనాల మూటలా ? తేనెల
యూటలా? మల్లెల తోటలేమొ
తల్లివో సురకల్పవల్లివో మింటి
జాబిల్లివో మా పాలవెల్లివేమొ

పద్యంలో మనోహరమైన పద్యనడకను చేస్తే ఆధునిక కవులు కూడా అద్భుతంగా కవిత్వం చెప్ప గలరనిపిస్తుంది.

Rahul Publications

ఆశువుగా సమయస్ఫూర్తితో చెప్పేపద్యాలను 'చాటువులు' అంటారు. ఇవి సందర్భానుసారంగా, చమత్కారంగా ఉంటాయి. ఈ చాటు పద్యాల వలన కవి జీవిత విశేషాలు, ఆనాటి చారిత్రక, సామాజిక విశేషాలు తెలుస్తాయి. పల్నాటి సీమాలోని నీటికష్టాలను శ్రీనాథుడు చాటువుల్లో వర్ణిస్తాడు.

సిరిగల వానికి చెల్లును

దరుణులు బదియారు వేల దగ పెండ్లాడన్

తిరిపెమున కిద్దరాండ్రా

పరమేశా ! గంగ విడుము పార్వతిచాలున్

లక్ష్మీదేవి అనగా 'సంపద' ఉన్నవాడు కృష్ణుడు పదహారు వేల మందిని వివాహం చేసుకోవచ్చు. అది ఆయనకు తగినదే. కాని ఓ శివా, నీ వంటి బిచ్చం ఎత్తుకునే వానికి ఇద్దరు భార్యలు ఎందుకు? నీకు పార్వతి చాలు, మాకు గంగను విడిచిపెట్టు.

ఈ పద్యంలో ఆనాటి పల్నాటి సీమలో నీటి ఎద్దడి అధికంగా ఉండేదని తెలుస్తుంది. ఈ విధంగా ఆనాటి నీటి కష్టాన్ని కూడా శ్రీనాథుడు చాలా చమత్కారంగా ఈ చాటువులో వర్ణించాడు.

అవధానం విశిష్ట సాహితీ పద్యప్రక్రియ. ప్రదర్శనాత్మకమైన కవితా రూపం ఇందులో పద్యాలను ఆశువుగా చెప్తారు. కవితాధార, ధారణాశక్తి, భాష, వ్యాకరణ, ఛందో పరిజ్ఞానం, లోకజ్ఞత గల పండితుడు అవధానం నిర్వహిస్తారు. ఎనిమిది, వంద, వేయి మంది పృచ్ఛకులు అడిగే ప్రశ్నలకు కవిత్వంతో సమాధానం చెప్పడమే అవధానంలోని ప్రత్యేకత.

చిత్ర కవిత్వంలో అక్షరాలను బొమ్మలలో పేర్చి కవిత్వం రాస్తారు. ప్రౌఢ కవులు చిత్ర, బంధ కవిత్వ ప్రయోగాలు చేశారు. రెండు మూడు అర్థాలు వచ్చేలా ద్వర్థి, త్ర్యర్థి కావ్యాలు, ఓష్ఠ్యాలు లేకుండా నిరోష్ఠ్య పద్యాలు రచించారు.

" నా తెలంగాణా కోటి రతనాల వీణ' అని ప్రజల ఉద్యమావేశాన్ని పదునైన పద్యాలలో పలికించిన కవి దాశరథి. ఈయన రైతు జీవితాన్ని వర్ణిస్తూ రాజు కన్నా రైతే గొప్పవాడని వర్ణించాడు.

పంట పొలాల లోన తెలవారులు నిద్దుర కాబి వేకువన్

ఇంటికి వచ్చి చల్ది మెతుకెంగిలి చేసియొ చేయకోపనుల్

వెంటబడంగ కాననము వీథుల బోయెడి కాపుబిడ్డ! నీ

వంటి స్వయం ప్రపోషణ విభావము రాజుల కబ్బజాలునే !

ఈ పద్యంలో పదప్రయోగం, పద్యనిర్మాణం అపూర్వం. కవి తన ఆలోచనను సౌందర్యవంతమైన పద్యంలో చెప్పగలిగాడు. బిందుపూర్వక 'ట' కారప్రాస దాశరథి గొప్పతనానికి నిదర్శంగా చెప్పుకోవచ్చు.

పాఠకులకు సందేశాన్ని ఇస్తూ లోక నీతిని ప్రబోధించేవి శతకాలు శతకాలలోని భావం, శిల్పం, భాష మనోహరంగా ఉండటం వల్ల మన నాల్కల మీద నిలిచిపోయాయి.

వేరు పురుగు చేరి వృక్షంబు చెఱచును

చీడ పురుగు చేరి చెట్టు చెఱచు

కుత్సితుండు చేరి గుణవంతు జెఱచురా

విశ్వదాభి రామ వినుర వేమ !

వేరు పురుగు చేరితే వృక్షం చెడిపోతుంది. చీడ పురుగు చేరితే చెట్టు చెడి పోతుంది. అలాగే దుర్మార్గుడు చెంత చేరితే గుణవంతుడు చెడిపోతాడు. ఈ పద్యంలో ముందు రెండు పాదాల్లో ఉపమానాలు చెప్పి, మూడవ పాదంలో తాను చెప్పదల్చుకున్న విషయాన్ని వ్యక్తీకరిస్తాడు. మొదటి రెండు పాదాల్లో ఉన్న ఉపమానాలుకవి చెప్పదల్చుకున్న విషయానికి బలాన్ని చేకూరుస్తాయి.

శ్రీశ్రీ అభ్యుదయ, విప్లవ కవిగా అందరికీ తెలుసు. శ్రీశ్రీ బాధ్యత లేని ఓటర్ల వల్ల ప్రజాస్వామ్యానికి నష్టమని సిరిసిరి మువ్వశతకంలో

తలకాయలు కాయలు తమ తమ జే

బుల లోపల దాచుకొనుచు పోలింగుకు పో

వలసిన రోజులు వస్తే

సెలవింక డెమొక్రసీకి సిరిసిరిమువ్వా !

అనే పద్యంలో అందంగా చెప్పాడు. అదే విధంగా అంతకు ముందు చిలకమర్తి లక్ష్మీనరసింహం పకోడిపై ఏకంగా శతకమే రాశాడు.

మామూలు విషయాలను కూడా కవులు అలవోకగా ఛందస్సులో పద్య రూపంలో చెప్పడం వారి గొప్ప తనానికి నిదర్శనాలు. ఈ విధంగా పద్య కవులు తమ రచనల్లో వైవిధ్యాన్ని ప్రదర్శించి శ్రోతలను ఆనందింప జేశారు.

Rahul Publications

## బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. ప్రాచీన సాహిత్యంలోని శాస్త్ర గ్రంధాలు ఏ ప్రక్రియలో వ్రాయబడ్డాయి (ఆ)

(అ) వచనం (ఆ) పద్యం

(ఇ) కవిత (ఈ) వచనకవిత

2. యతి, ప్రాస, చందస్సులతో కూడి ఉన్న సాహిత్య ప్రక్రియ (ఇ)

(అ) గీతం (ఆ) కధ

(ఇ) పద్యం (ఈ) వచనం

3. పద్య పాదములు ఎన్ని ఉంటాయి. (ఆ)

(అ) 2 (ఆ) 4

(ఇ) 3 (ఈ) 5

4. బసవ పురాణంలో ఉపయోగించిన పద్య ప్రక్రియ ఏది (ఆ)

(అ) కందం (ఆ) ద్విపద

(ఇ) ఆటవెలది (ఈ) సీసం

5. కవిత్వం యొక్క ప్రయోజనం ఏంటి. (అ)

(అ) లోకహితం (ఆ) ఉల్లాసం

(ఇ) విజ్ఞానం (ఈ) ఏదీకాదు

## ఖాళీలను పూరించండి

1. శ్రీశ్రీ మాటలలో __________ ఉంటుంది.
2. యతి, ప్రాసలు గలది __________ .
3. రెండు పాదాలు గల పద్యం __________ .
4. పాలకుర్కి సోమనాధుడు __________ రచించెను.
5. అవధానం అనగా __________ .

### సమాధానాలు

1) చమత్కారం

2) పద్యం

3) ద్విపద

4) బసవపురాణం

5) ఏకాగ్రత

Rahul Publications

# లఘు సమాధాన ప్రశ్నలు

**1. పూర్వం సాహిత్యం ఏ రూపంలో లభించేది?**

**జవాబు:**

పూర్వం సాహిత్యం పద్యరూపంలోనే లభించేది.

**2. పద్యం యొక్క నిర్వచనము ఏది?**

**జవాబు:**

భావం, భాష, ఛందస్సుల సమన్వయమే పద్యం.

**3. అవధానం అనగా నేమి? దింట్లో కవిత్వం ఎలా చేపుతారు?**

**జవాబు:**

అవధానం అనగా ఏకాగ్రత, అవధానంలో పద్యాలు అశువుగా చెప్పుతారు.

**4. ఒకే పద్యంలో రెండు అర్థాలు ఉండే వాటిని ఏమంటారు?**

**జవాబు:**

ఒక పద్యంలో రెండు అర్థాలు కనిపిస్తే దాన్ని 'ద్వర్థి' అంటారు.

**5. పద్యంలో ఏఏ అంశాలుంటాయి?**

**జవాబు:**

పద్యంలో వస్తువు, శిల్పం, ప్రయోజనం అనే మూడు అంశాలుంటాయి.

Rahul Publications

# 2. పాట

## పాఠ్యభాగ సారాంశం

మనిషి జీవితంలో ఎంతో ప్రాముఖ్యతను పొందినది పాట అన్ని సాహితీ ప్రక్రియలన్నిటికి మూలమైంది పాట. ఈ పాటను ఆధారంగా చేసుకునే మౌఖిక సాహిత్య ప్రక్రియలన్నీ మొదలయ్యాయి.

తెలుగు సాహిత్యంలోనే కాక ప్రపంచంలో ఏ భాషా సాహిత్యంలో నైనా పాటనే మొదలు. పాట చేసే పనిలో భాగంగా రూపొందింది. కనుక పాట నిర్మాణం సరళంగా ఉంటుంది. పాడటం కూడా సులభమే. తాళజ్ఞానం ఉన్నవారు ఎవరైనా సరే పాటను రాసి పాడుకోవచ్చు.

పాటను జానపదులు అల్లుతారు. చదవుకున్నవారు రాస్తారు. పాట రచనకు భాషా పాండిత్యం అవసరం లేదు. పాట ప్రకృతిలో భాగం మన చుట్టూ ఉండే సామాజిక పరిస్థితులు, ఉద్యమాలు, కళాత్మక దృశ్యరూపాలు, అందమైన ప్రకృతి దృశ్యాలు, ఏవైనా సరే పాటలో చక్కగా ఇమిడిపోతాయి. ఆ పాటలను వింటూ మానసిక సాంత్వన పొందుతాం. కాని ఆ పాటను అల్లిన వారి గురించి లేదా రాసిన వారి గురించి గాని పట్టించుకోం.

చావు, పుట్టుక, పెండ్లి మొదలు జీవితంలో జరిగే ప్రతి కార్యక్రమంలో పాట ఉంటుంది. తెలంగాణ నేల మీద ఇప్పటికీ పాట లేకుండా ఏ సామాజిక సమూహం పూర్తి కాదు.

కానీ ఈ పాటపట్ల సాహిత్యలోకానికి అంతగా పట్టింపు, శ్రద్ధలేదు. దానికి కారణాలు

1. పాట కవులందరూ ఎక్కువగా తెలంగాణ గ్రామీణ ప్రాంతాల వారు.
2. పాటలను ఉత్పత్తి కులాల వారే అధికంగా రాశారు.
3. సాహిత్యాన్ని విమర్శించే విమర్శకులందరూ తెలంగాణేతరులు ఉన్నారు. వారిపై సినిమా ప్రభావం ఎక్కువ.
4. పద్యం, గేయం, వచన కవిత రాసిన కవులు ఎక్కువగా విశ్రాంతి వర్గం నుండి వచ్చినవారు. కనుక పాట సాహిత్య విమర్శకుల ప్రస్తావనకు నోచుకోక, సాహిత్యంలో ప్రాధాన్యతను కోల్పోయింది.

Rahul Publications

**పాట నిర్వచనం**

- "శ్రమ చేస్తూ శరీర కష్టాన్ని మర్చిపోవడానికి సమిష్టిగా ప్రజలు సృష్టించే మౌఖిక సాహిత్యరూపం పాట"
- "తాళ జ్ఞానం తెలిసి పాడడానికి అనుగుణంగా రాసేది పాట"
- "ప్రజల సుఖదుఃఖాలను, ఆవేశ ఉద్వేగాలను, జ్ఞాపకాలను వ్యక్తం చేసే సాధనం పాట"

పాటకుపదం పాడటం, కైకట్టడం అనే పర్యాయపదాలున్నాయి. పాట, గేయం అనే రెండు పదాలు సమానార్థకంగాడుతున్నారు కాని 'పాట' అనేది తెలుగు పదం. గేయం అనేది సంస్కృత పదం. పాటకు ఛందస్సు ఉండదు. కాని గేయానికి ఉంటుంది.

**పాట లక్షణాలు** : పాట ఈ క్రింది లక్షణాలు కలిగి ఉంటుంది.

1. అక్షరం రూపం దాల్చి కవితా వాక్యం పాడే లక్షణం కలిగి ఉంటుంది.
2. శబ్ద లయ ఉండాలి.
3. లయకు అనుగుణంగా ఉచ్చారణా కాలాన్ని పెంచవచ్చు. తగ్గించవచ్చు.
4. గాత్రంలో లయ మార్పులు చేస్తారు
5. తాళజ్ఞాన స్థాయికి బట్టి పాటకు లయ సమకూరుతుంది.
6. అక్షరాలతో లయ సమకూరుతుంది.

7. కవితా గుణాలైన ప్రతీకలు, ఉపమానాలు పాటలో ఉంటాయి.

8. పాటకు పల్లవి, అనుపల్లవి ఉంటాయి.

9. పల్లవికి అనుగుణమైన చిరణాలు ఉంటాయి.

10. అల్లిక లక్షణం కలిగిన పాటలో గాయకులను బట్టి చరణాలు మారుతూ ఉంటాయి.

11. మౌళిక పాటలో అజ్ఞాన కర్తృత్వం ఉంటుంది.

12. పాటలో పునరావృత్తి ఉంటుంది.

13. పాటకు నియమిత స్వరూపం ఉండదు.

**పాట రచనలో వస్తువు ప్రాధాన్యత**

పాటకవి తనకు పరిచయమైన, తన కళ్ళముందు కనిపించే ఏ వస్తువునైనా ఇతివృత్తంగా తీసుకుని పాట వ్రాయవచ్చు. మనిషి, ప్రకృతి, సజీవం, నిర్జీవం, మానవ సంబంధాలు, ప్రేమ, కోపం, కరుణ, దయ, పేదరికం, తల్లి, తండ్రి, వ్యవసాయం, పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, ఉపాధ్యాయులు, స్నేహం, కులం, మతం, పక్షులు, జంతువులు, సెలయేళ్ళు, నీటి చెలిమె, వెన్నల, ఆకాశం మొదలైన వాటిలో దేనినైనా వస్తువుగా స్వీకరించవచ్చు. కవి తన దృష్టికోణాన్ని బట్టి, అవగాహనను బట్టి వస్తువును స్వీకరించి, అధ్యయనం చేసి, సూక్ష్మ పరిశీలను చేసి, తగినంత జ్ఞానం పొందాలి. వాస్తవికతకు సంబంధించిన భావనే వస్తువు. దీనిని ఇంగ్లీషులో 'content' అంటారు.

పాటను వ్రాసి, పాడే వారిని వాగ్గేయ కారులు అంటారు. వాక్కుగేయం సమ్మేళనమే వాగ్గేయ కారులు సుద్దాల హనుమంతు బాలకార్మికుల మీద వ్రాసిన "పల్లెటూరి పిల్లగాడా" అనేపాట చాలా ప్రసిద్ధి చెందింది.మౌఖిక సాహిత్యంలో అల్లిక వారసత్వం ఉంటుంది. చదువురాని వారు తమ భావాలను పాటగా అల్లుకుంటారు. కులాల మధ్య తేడాను, ప్రేమను వస్తువుగా తీసుకున్న "వాగులో కోనేరు" అనే పాట రాయబడింది. ఈ పాట అజ్ఞాన కవి ఎవరో రాసినా కూడా ఇందులో ప్రకృతి సౌందర్యం, సామాజికత కనిపిస్తాయి.

రైతు గురించి పాట రాయాలంటే ఆ రైతు జీవిత పార్శ్వాల గురించి తెలిసి ఉండాలి. రైతు జీవితంలోని సుఖదుఃఖాలను వర్ణిస్తూ సుద్దాల అశోక్ తేజ వ్రాసిన " ఆకుపచ్చా చందమామ" అనే పాటలో రైతు ఔన్నత్యం వ్యక్తమవుతుంది.

Rahul Publications

**పాట రచనలో శిల్పం పాత్ర**

ఎటువంటి రూపం లేని వట్టి మట్టి మద్దను కుమ్మరి తన సారెమీద పెట్టి అందమైన కుండను తయారు చేస్తాడు.

మట్టిని కుండగా చేయడం, రాయిని శిల్పంగా మార్చడమే శిల్పం. అలాగే ఒక వస్తువును స్వీకరించి దాన్ని అందంగా చెప్పడమే 'శిల్పం' అంటారు. X పాట రాసేటప్పుడు వస్తువు ఎంత ముఖ్యమో శిల్పం కూడా అంతే శిల్పాన్ని ఆంగ్లంలో 'Technique' అని అంటాం. ముఖ్యం. పాట రచనలో భావంతో పాటు, చెప్పే విధానం అభివ్యక్తి రూపం, భాష ప్రధాన పాత్ర వహిస్తాయి. రూపాన్ని ఆంగ్లంలో 'Form' అంటాం.

భాషలో ఉండే నుడికారాలు, పదబంధాలు, ప్రతీకలు, ప్రయోగాలు, ఆలంకారికత పాటకు సౌందర్యాన్ని కలిగిస్తాయి. శిల్పంలో భావం, ప్రతీక, భాష అంగాలుగా ఉంటాయి. ఇవన్నీ సరిగ్గా సమకూరితే శిల్పం బాగుండి గొప్పపాట రూపొందుతుంది.

ఏ పాట రచయిత అయినా మొదట తనకు తెలిసిన భాషలోనే పాటను రాస్తాడు. ఆ భాష అందరికీ తెలిసిన భాష అయితే ఆ పాటకు ప్రాణం ఉంటుంది. వస్తువు సంక్షిప్తంగా, ధ్వనితో చెప్పడం కవిత్వంలోని అందం. గద్దర్ రాసిన "కావు కావున కాకులరిసితే" అనే పాటలో బిడ్డల కోసం తల్లి పడే ఆవేదనతో పాటు, స్థానిక భాష, మంచి శిల్పం ఉన్నాయి. అందుకనే ఆ పాట ఎంతో ప్రాచుర్యం పొందింది. ఈ పాటలో బిడ్డలపై ఉన్న ప్రేమను, జ్ఞాపకాలను పక్షుల ద్వారా, జంతువుల ద్వారా ప్రకటించడం కనపడుతుంది. ఇందువల్ల పాటలో భావ చిత్రం కనిపిస్తుంది.

నిరక్షరాస్యులైన ప్రజలు తమ శ్రమతో, సంతోషంలో విషాదంలో పాటను అల్లుకునే అల్లిక వారసత్వం గురించి గద్దర్ తన "తరగని గని" అనే పుస్తకంలో వివరించాడు.

"పాటలో ఏముంది నా మాటలో ఏముంది? "అనే తన పుస్తకంలో డా. సి. నారాయణ రెడ్డి పాట గురించి వివరిస్తూ 'పల్లవి పాటకు ప్రాణం' అని చెప్పాడు. పల్లవికి అనువైన చరణాలు వ్రాస్తే గొప్పపాట అవుతుందని అన్నాడు.

పాట వ్రాసే కవికి సంగీతం పూర్తిగా తెలియక పోయినా తాళ జ్ఞానం ఉండాలి. పల్లవి, అనుపల్లవి, చరణాల మధ్య తేడా తెలిసి ఉండాలి. మౌఖిక సాహిత్యంలోని అల్లికను గమనిస్తూ, లయానుగుణంగా పాటను అల్లే విధానం తెలుసుకోవాలి. గాయకుల గొంతు బాగుంటే లయ శ్రోతను ఆకర్షిస్తుంది. ఈ విషయాలను పాటలను వ్రాసే కవులు దృష్టిలో ఉంచుకుని పాత పాటలను అధ్యయనం చేస్తూ, శ్రద్ధగా వినాలి. ఆ తర్వాత ఎంపిక చేసుకున్న వస్తువు మీద పాటను రాయాలి. ఈ విధంగా చేస్తే ఎవరైనా పాటను రాసి, పాడి మెప్పించగలరు.

## సంగ్రహ సమాధాన ప్రశ్నలు

**1. 'పాట' ను నిర్వచించి, ' పాట' అంటే ఏమిటో తెలపండి?**

**జవాబు:**

సాహితీ ప్రక్రియలన్నింటికి మూలమైనది 'పాట'. పాట అనేది మానవ జీవిత పరిణామంలో 'లిపి' ఏర్పడక మునుపై ఏర్పడింది. 'పాట అనేది లేకుండా ఏ సామాజిక కార్యక్రమం జరగదు' అంటే పాటకు ఎంత ప్రాముఖ్యత ఉందో అర్థం చేసుకోవచ్చు.

పాటకు 'పదం పాడటం', 'కై కట్టడం' అనే పర్యాయ పదాలున్నాయి. పదం పాడటమంటే శ్రమ జీవుల దృష్టిలో పాట పాడటమని అర్థం. ఇక్కడ పదం అంటే పాటే. కైకట్టడం అంటే కవితను అల్లడం అని అర్థం. అలాగే పాటకు పర్యాయ పదంగా 'గేయం' అనే పదాన్ని వాడుతున్నారు. 'గేయం' సంస్కృత పదం. దీనికి ఛందస్సు ఉంటుంది. కాని పాటకు ఛందో నియమాలు లేవు. ఛందస్సు నియమాలు లేకుండా పాడే దాన్ని పాట అంటారు. పాట తెలుగుపదం, అంటే పాడేది పాట అనీ, లయాత్మకంగా చదివేది గేయమని అంటారు.

Rahul Publications

**పాట – నిర్వచనాలు**

- "శ్రమ చేస్తూ శరీర కష్టాన్ని మర్చిపోవడానికి సమిష్టిగా ప్రజలు సృష్టించే మౌఖిక సాహిత్యం పాట"
- "తాళ జ్ఞానం తెలిసి పాడటానికి అనుగుణంగా ఉండేది పాట"
- "అక్షరరూపం పొందిన కవిత్వం పాడే లక్షణం కలిగి ఉంటే అది పాట"
- " ప్రజల సుఖదుఃఖాలను, ఆవేశ ఉద్వేగాలను, జ్ఞాపకాలను వ్యక్తం చేసే సాధనం పాట."

పై నిర్వచనాలను బట్టి కవిత్వ రూపంలో తమ భావాలను పాడుకునే విధంగా రాసిన దానిని పాట అంటారు.

**2. పాట అనే ప్రక్రియ పట్ల సాహిత్యకారులకు శ్రద్ధలేక పోవడానికి కారణాలేంటి?**

**జవాబు:**

మనిషి జీవితంలో ఎంతో ప్రాముఖ్యతను పొందినది పాట అన్ని సాహితీ ప్రక్రియలన్నిటికి మూలమైంది పాట. ఈ పాటను ఆధారంగా చేసుకునే మౌఖిక సాహిత్య ప్రక్రియలన్నీ మొదలయ్యాయి.

తెలుగు సాహిత్యంలోనే కాక ప్రపంచంలో ఏ భాషా సాహిత్యంలో నైనా పాటనే మొదలు. పాట చేసే పనిలో భాగంగా రూపొందింది. కనుక పాట నిర్మాణం సరళంగా ఉంటుంది. పాడటం కూడా సులభమే. తాళజ్ఞానం ఉన్నవారు ఎవరైనా సరే పాటను రాసి పాడుకోవచ్చు.

పాటను జానపదులు అల్లుతారు.చదవుకున్నవారు రాస్తారు. పాట రచనకు  భాషా పాండిత్యం అవసరం లేదు. పాట ప్రకృతిలో భాగం మన చుట్టూ ఉండే సామాజిక పరిస్థితులు, ఉద్యమాలు, కళాత్మక దృశ్యరూపాలు, అందమైన ప్రకృతి దృశ్యాలు, ఏవైనా సరే పాటలో చక్కగా  ఇమిడిపోతాయి. ఆ పాటలను వింటూ మానసిక సాంత్వన పొందుతాం. కాని ఆ పాటను అల్లిన వారి గురించి లేదా రాసిన వారి గురించి గాని పట్టించుకోం.

చావు, పుట్టుక, పెండ్లి మొదలు జీవితంలో జరిగే ప్రతి కార్యక్రమంలో పాట ఉంటుంది. తెలంగాణ నేల మీద ఇప్పటికీ పాట లేకుండా ఏ సామాజిక సమూహం పూర్తి కాదు.

కానీ ఈ పాటపట్ల సాహిత్యలోకానికి  అంతగా పట్టింపు, శ్రద్ధలేదు. దానికి కారణాలు

1. పాట కవులందరూ  ఎక్కువగా తెలంగాణ గ్రామీణ ప్రాంతాల వారు.
2. పాటలను ఉత్పత్తి కులాల వారే అధికంగా రాశారు.
3. సాహిత్యాన్ని విమర్శించే విమర్శకులందరూ తెలంగాణేతరులు ఉన్నారు. వారిపై సినిమా ప్రభావం ఎక్కువ.
4. పద్యం, గేయం, వచన కవిత రాసిన కవులు ఎక్కువగా విశ్రాంతి వర్గం నుండి వచ్చినవారు. కనుక పాట సాహిత్య విమర్శకుల ప్రస్తావనకు నోచుకోక, సాహిత్యంలో ప్రాధాన్యతను కోల్పోయింది.

**పాట నిర్వచనం**

- "శ్రమ చేస్తూ శరీర కష్టాన్ని మర్చిపోవడానికి సమిష్టిగా ప్రజలు సృష్టించే మౌఖిక సాహిత్యరూపం పాట"
- "తాళ జ్ఞానం తెలిసి పాడడానికి అనుగుణంగా రాసేది పాట"
- "ప్రజల సుఖదుఃఖాలను, ఆవేశ ఉద్వేగాలను, జ్ఞాపకాలను వ్యక్తం చేసే సాధనం పాట"

పాటకుపదం పాడటం, కైకట్టడం అనే పర్యాయపదాలున్నాయి. పాట, గేయం అనే రెండు పదాలు సమానార్ధకంగావాడుతున్నారు కాని 'పాట' అనేది తెలుగు పదం. గేయం అనేది సంస్కృత పదం. పాటకు ఛందస్సు ఉండదు. కాని గేయానికి ఉంటుంది.

**3. పాట రాయానుకునే వారు ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలి?**

**జవాబు:**

ఏ పాట రచయిత అయినా మొదట తనకు తెలిసిన భాషలోనే పాటను రాస్తాడు. ఆ భాష అందరికీ తెలిసిన భాష అయితే ఆ పాటకు ప్రాణం ఉంటుంది. వస్తువు సంక్షిప్తంగా, ధ్వనితో చెప్పడం కవిత్వంలోని అందం. గద్దర్ రాసిన "కావు కావున కాకులరిసితే" అనే పాటలో బిడ్డల కోసం తల్లి పడే ఆవేదనతో పాటు, స్థానిక భాష, మంచి శిల్పం ఉన్నాయి. అందుకనే ఆ పాట ఎంతో ప్రాచుర్యం పొందింది. ఈ పాటలో బిడ్డలపై ఉన్న ప్రేమను, జ్ఞాపకాలను పక్షుల ద్వారా, జంతువుల ద్వారా ప్రకటించడం కనపడుతుంది. ఇందువల్ల పాటలో భావ చిత్రం కనిపిస్తుంది.

నిరక్షరాస్యులైన ప్రజలు తమ శ్రమతో, సంతోషంలో విషాదంలో పాటను అల్లుకునే అల్లిక వారసత్వం గురించి గద్దర్ తన "తరగని గని" అనే పుస్తకంలో వివరించాడు.

"పాటలో ఏముంది నా మాటలో ఏముంది? "అనే తన పుస్తకంలో డా. సి. నారాయణ రెడ్డి పాట గురించి వివరిస్తూ 'పల్లవి పాటకు ప్రాణం' అని చెప్పాడు. పల్లవికి అనువైన చరణాలు వ్రాస్తే గొప్పపాట అవుతుందని అన్నాడు.

పాట వ్రాసే కవికి సంగీతం పూర్తిగా తెలియక పోయినా తాళ జ్ఞానం ఉండాలి. పల్లవి, అనుపల్లవి, చరణాల మధ్య తేడా తెలిసి ఉండాలి. మౌఖిక సాహిత్యంలోని అల్లికను గమనిస్తూ, లయానుగుణంగా పాటను అల్లే విధానం తెలుసుకోవాలి. గాయకుల గొంతు బాగుంటే లయ శ్రోతను ఆకర్షిస్తుంది. ఈ విషయాలను పాటలను  వ్రాసే కవులు దృష్టిలో ఉంచుకుని పాత పాటలను అధ్యయనం చేస్తూ, శ్రద్ధగా వినాలి. ఆ తర్వాత ఎంపిక చేసుకున్న వస్తువు మీద పాటను రాయాలి. ఈ విధంగా చేస్తే ఎవరైనా పాటను రాసి, పాడి మెప్పించగలరు.

Rahul Publications

# వ్యాసరూప ప్రశ్నలు

**1. పాటను నిర్వచించి, లక్షణాలను తెలపండి?**

**జవాబు:**

సాహిత్య ప్రక్రియలన్నిటికి మూలం పాట. పాటను శ్రమజీవులు పలు రకాలుగా వ్యవహరిస్తున్నారు. పదం పాడటం, కైకట్టడం అని అంటారు. పదం పాడటమంటే పాట పాడడమే అంటారు. కైకట్టడం అంటే కవిత అల్లడం అర్థం. పాటను గేయమని అంటారు. గేయం సంస్కృత పదం. ఇది ఛందోబద్ధమయింది. కాని పాటకు చంధో నియమం లేదు. పాట పాడడానికి అనువుగా ఉంటుంది. పాట తెలుగుపదం పాడేది పాట అయితే లయాత్మకాగా చదివే గేయం. ఇదే రెండింటి మధ్య తేడా.

**పాటని ఇలా కూడా నిర్వచించవచ్చు**

1. శ్రమ చేస్తూ శారీరక కష్టాన్ని మర్చిపోవడానికి ప్రజలందరూ కలిసి మౌఖికంగా సాహిత్య ప్రక్రియనే పాట.
2. తాళ జ్ఞానం తెలిసి, దానికి అనుగుణంగా రాసేదే పాట.
3. 'అక్షర' రూపం కలిగి, పాడుకొనే లక్షణం గలదే పాట
4. ప్రజల కష్టసుఖాలను, ఆవేశ, ఉద్వేగాలను, జ్ఞాపకాలను తెలిపే సాధనం లేదా మాధ్యమమే పాట.
5. ఇలాంటి 'పాట'కు కొన్ని లక్షణాలు కూడా ఉంటాయి.
    1. అక్షర రూపం గల కవిత్వం పాడే లక్షణా కలదే పాట
    2. పాటలో శబ్దలయ ఉంటుంది.
    3. పాడుకొనేపుడు గాయకులు లయ కనుగుణంగా పదాల ఉచ్చారణను తగ్గించవచ్చు లేదా పొడిగించ వచ్చు.
    4. పాటలో ఉండే మాత్రలను, గణాలను అవసరాన్ని బట్టి మార్చవచ్చు.
    5. గాయకులు పాటను పాడేప్పుడు లయలో మార్పులు చేయవచ్చు.
    6. పాటకు గాయకుల స్థాయిని బట్టి లయ కూర్పు ఉంటుంది.
    7. లక్షణాన్ని బట్టి పాటకు, ఉపమానాలు ఉంటాయి.
    8. పాటకు ముఖ్యమైనది పల్లవి, అనుపల్లవి.
    9. పాటలో పల్లవిని అనుసరించి కొన్ని చరణాలుంటాయి.
    10. గాయకులను బట్టి చరణాల రచన మారిపోతుంది.
    11. పాటలో పునరావృత్తి ఉంటుంది.
    12. అక్షర రూపం లేని పాటలు ఎవరురచించారో తెలియదు.
    13. పాటకు నియమిత రూపం ఉండకపోవచ్చు. మార్పులు సహజం.

ఇంత గొప్ప లక్షణాలు ఉన్న, పాటను ఆసక్తి గల రచయితలు ఎవరైనా వ్రాయవచ్చు. అలాంటి వారికి కాస్త లయజ్ఞానం ఉండాలి. సంగీతం గూర్చి అంతగా తెలియకపోయినా ప్రాథమిక జ్ఞానం అవసరం.రచయితకు పల్లవి, అనుపల్లవి, చరణాల మధ్యతేడాలు, భేదాలు గుర్తించ గలిగి ఉండాలి. సంగీత జ్ఞానం గల వాళ్ళు పాటలు రచించినట్లైతే పాటను ఇంకా బాగా వ్రాసే అవకాశం ఉంటుంది. పాటలో అల్లికలు చాలా అవసరం. రచయిత పాటలు పాడ గలిగేవాడయితే పాటలోని భావాలను అద్భుతంగా పలికించగలడు.

Rahul Publications

పై విషయాలన్నీ దృష్టిలో ఉంచుకొని, అధ్యయనం చేసి, నిరంతర అభ్యాసం చేస్తూ ఉంటే మంచి పాటలు రాయవచ్చును. మంచి వస్తువు (content) ను ఎన్నుకొని వ్రాయగలిగితే, శ్రోతలు మెచ్చే పాటలు రచించగలరు, మెప్పించగలరు.

**2. పాటల రచనలో శిల్పం యొక్క పాత్రను నిరూపించండి?**

**జవాబు:**

ప్రకృతిలో కనిపించే వస్తువులను కంటికి ఇంపుగా కనిపించేలా మలచడమే 'శిల్పం'. అంటారు. ఎలాగైతే ప్రకృతిలో మట్టిని తెచ్చి కుమ్మరి కుండలు చేస్తాడో, ఒక మొరటు రాయిని తెచ్చి శిల్పి దాన్ని అందమైన 'శిల్పంగా' ఉలితో చెక్కి చూడముచ్చటుగా తయారు చేస్తాడో దాన్నే మనం 'శిల్పం' అంటాము. అలాగే ఏదైనా సాహిత్య ప్రక్రియలో ఉన్న విషయాన్ని యధాతధంగా కాక కవిత్వరూపంలో కళాత్మకంగా, అందంగా చెప్పడమే 'శిల్పం' అంటారు.

పాట రాయదోధికి, వస్తువు ఎంతముఖ్యమో దాన్ని ఆకర్షణీయం, వినసొంపుగా చేయడానికి 'శిల్పం' కూడా అంతే ముఖ్యం. ఒక వస్తువు గురించి ఏమి చెబుతామో ఎంత ముఖ్యమో, ఎలా చెబుతామో అంత ముఖ్యం. దానిని రాసే సమయంలో దానిని వ్యక్తీకరించే తీరు ఎలా ఉంటుందో దాని రూపం తేల్చుతుంది. పాట అందంగా ఉండాలన్నీ, శ్రోతలను ఆలంచాలన్నా దాని భాష ప్రధానమైన పాత్ర పోషిస్తుంది. పాట శ్రమజీవుల నుండి పుడుతుంది. కాబట్టి అందులోని వస్తువు, భాష శ్రమజీవుల జీవితం నుండే గ్రహించబడతాయి. పాట రాయడానికి భాష కావాలి, భాషలోని నుడికారాలు, పదబంధాలు, ప్రతీకలు, ప్రయోగాలు, అలంకారాలు ఉండాలి. వాటివల్ల పాట అందంగా వ్యక్తీకరించబడుతుంది. శిల్పంలో భావ ప్రతిమలు ప్రతీకలు. భాష ప్రధాన భాగాలు, వస్తువు, రూపం, శిల్పం, మధ్య ఉండే సంబంధాన్ని రచయిత గుర్తించాలి. పాట పదునుగా ఉండాలంటే, కవిత్వ స్థాయిని అందుకోవాలన్నా, రచయితకు శిల్పం తెలిసి ఉండాలి. వస్తువుకు తగిన పదజాలాన్ని వాడడం, వర్ణన చేయడం, భావ చిత్రాలు ఉండడం వల్ల శిల్పం తయారవుతుంది. కాబట్టి రచయిత శిల్పాన్ని మరిచి పోకూడదు.

ఏ రచయిత అయినా, తనుకు తేల్చిన భాషలోనే పాటను వ్రాస్తాడు. భాష అందరికీ తెలిసుంటుంది. కాబట్టి భాషలో ప్రాణా ఉంటుంది. శిల్పంతో బాటు భావ చిత్రాలు కూడా దృష్టిలో ఉంచుకోవాలి. కవిలో కలిగే ఆలోచనలకు తగిన పదాలతో కూర్చి శ్రోతల ముందు ఉంచి, తాను చెప్పదలచుకున్నది ధ్వని సంక్షిప్తంగా ఉండడమే భావ చిత్రం అంటారు. ఒక పాటను తీసుకొని దానిలోని భావ చిత్రాన్ని పరిశీలించుదాము.

కాకులరిసితె కాకులసిసితే తలుపు తెరిచి పలకరిస్తం.
ఎవ్వరొస్తరో చెప్పుమాని తొవ్వ చూస్తూ నిలుచుంటం
మీరు కాకమ్మలయ్యి వొస్తారా మా బిడ్డలూ
మా కడుపు తీపి తీర్చి పోతారా మా బిడ్డలూ

ఈ పాటను ' తెలంగాణ యుద్ధనౌక' అని పిలుచుకొనే 'గద్దర్' వ్రాసింది. బిడ్డలను కోల్పోయిన తల్లులు తమ సంతానం కోసం పడే బాధను గుర్తించి ఆ వాతావరణాన్ని ఈ పాటలో కళ్ళకు కట్టినట్టు వ్రాశాడు. తల్లిప్రేమ ఎంతగొప్పదో ఈ పాటలో తెలుస్తుంది. ఈ పాటలో గద్దర్ తను ఎంచుకున్న వస్తువును శ్రోతలందరికి అర్థమయ్యేలా గొప్ప శిల్ప నైపుణ్యం చూపించాడు.పాటను ఒక చిన్న కథలా మలచి, పాఠకులను ఆకర్షిస్తాడు. ఈ పాటకోసం గద్దం ఈ ప్రాంతం యొక్క భాషను ఎంచుకొన్నాడు. తల్లుల అమ్మతనాన్ని ప్రతీకలుగా తీసుకొన్నాడు. విచారపు ఛాయలను తీసుకొని కరుణ రసాత్మకంగా రచించి మనల్ని కూడా తనతో పాటు తీసుకెళ్తాడు.జంతువులను, పక్షులను, చెట్లను, పుట్టలను, కంకులను, పండుగలను తెచ్చి పాటలో ఇమిడ్చి గొప్ప శిల్పనైపుణ్యం ప్రదర్శించాడు. మన జ్ఞాపకాలను పక్షుల ద్వారా జంతువుల ద్వారా తెలియజేశారు.



Rahul Publications

గుడ్డు తొలుసుకొని పుట్టిన కోడిపిల్లకు నీరు పెడతాం

గద్దదేగలు తన్న వొస్తే తల్లికోడై కావలుంటాం

మా డొక్కలల్లో దాచుకుంటాము మా బిడ్డలూ...

ఈ పాటలో గద్దర్ తన భావానికి తగిన భాషను, పరిసరాలను, పక్షులను ఎన్నుకొని ఒక భావ చిత్రాన్ని మనముందు నిలబెట్టారు.

ఈ విధంగా పాటరాసే కవి దానికి తగిన భాషను, ప్రతీకలను, అలంకారాలను ఎన్నుకొని భావ చిత్రాలను తయారు చేసుకొని శోత్రముందు నిలబెట్టాలి. దీనినే 'శిల్పం' అంటారు. ఈ శిల్పం ఎంత అందంగా ఉంటే పాట అంత బాగా ప్రజల హృదయాలకు చేరవవుతుంది.

**3. పాటరచనలో వస్తువు యొక్క ప్రాధాన్యతను వివరించండి?**

**జవాబు:**

సాహిత్య ప్రక్రియలో ఎలాంటి రచన చేయాలన్నా దాని కోసం ముందుగా వస్తువును ఎన్నుకోవాలి. సమాజంలో మన కంటికి కనిపించే ప్రతి విషయము ప్రతి సంఘటన రచన చేయుటకు వస్తువుగా స్వీకరించవచ్చు. మహాకవి శ్రీశ్రీ చెప్పినట్లుగా "కాదేదీ కవిత కనర్హము". అగ్గిపుల్లసుబ్బుబిళ్ళ, కుక్కపిల్ల ఇలా ప్రతీ విషయం రచనకు అర్హమైన వస్తువే, కాని ఆ వస్తువు ఎంచుకొనే ముందు రచయిత తన నైపుణ్యాన్ని ప్రదర్శించి, జనరంజకంగా రచించాలి. పాఠకులకు తెలిసిన విషయాన్ని రచించే పద్ధతి, పాఠకుల ఊహాల్లో వస్తువును దర్శించి కవిత్వం రాసే పద్ధతికి పోతన ఉండాలి.మనిషి, పక్షులు జంతువులు, ప్రకృతి ఇలాంటి కళ్ళకు కనిపించే ప్రతిదీ సాహిత్య వస్తువే అవుతుంది. ఒక వస్తువుమీద ఒకడు పాటను, ఒకరు పద్యం, ఒకరు వచన కవిత, మరొకరు నాటకీకరణ అని ఇలా వివిధ ప్రక్రియల్లో వ్యక్తీకరిస్తుంటారు. దీన్ని ఆంగ్లంలో Content అని, అలంకార నిపుణులు 'ఇతి వృత్తం' అంటారు. కాబట్టి మన జీవితం నుంచే వస్తువును ఎన్నుకోవాలి.

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం గురించి పాటలు వ్రాసిన వాగ్గేయకారుడు 'సుద్దాల హనుమంతు'. ఆయన వెట్టి చాకిరకి వ్యతిరేకంగా పాటలు వ్రాశాడు. తన పాటలకు వస్తువుగా సమకాలీన సమస్యలను తీసుకున్నారు. నాటి సమాజంలో కళ్ళముందు కనిపిస్తున్న వెట్టిచాకిరి, బాలకార్మికుల సమస్యలపై రచనలు చేశాడు. ఆయన పాటలను మనం పరిశీలిస్తే మనకు ఆయన ఎన్నుకున్న 'వస్తువు' కనిపిస్తుంది.

" పల్లెటూరి పిల్లగాడా!

పసులగాసే మొనగాడా!

పాలు మరచి ఎన్నాళ్ళయ్యిందో...

ఓ .... పాల బుగ్గల జీతగాడా....

కొలువు కుదిరి ఎన్నాళ్ళయిందో ....

శ్రోతల హృదయాల్లో ఉన్న అనుభవాన్నే హనుమంతు పాటకు వస్తువుగా ఎన్నుకున్నాడు. జీవితానుభవాన్ని పాటలఅల్లుకున్నాడు శ్రోతం మనోభావాల్ని కవి దర్శించిన పద్ధతి వల్ల వారికి అద్భుతంగా అనిపించింది.అలా పాట యొక్క ప్రయోజనం నెరవేరింది.

చదువురానివారు, పల్లెపదాలలో నివసించేవారు వారి మనసులోని భావాలను, అనుభవాలను పాటరూపంలో అల్లుకుంటారు వారు మౌఖిక కవులు. పాటను తాళ్ళు అల్లినట్లు అలవోకగా అల్లుతుంటారు.

వాగులో కోనేరు మెదనిండా తాయెత్తు

వంగొంగి స్నానాలు చేస్తుంటే చెలికాడ

వలపు నిలపలేక వస్తిరా చెలికాడ

నీళ్ళ వంటి కులం నీదిరా చెలికాడా

పాలవంటి కులం నాదిరా చెలికాడ

ఈ పాటలో ప్రేమ, కులం వస్తువులయ్యాయి. నాటి సమాజిక స్థితిలో ఎగువకులం స్త్రీ, తక్కువ కులం పురుషున్నిప్రేమించింది. కాని వారి మధ్య కులం కట్టుబాట్లు అడ్డువచ్చాయి.అదే ఈ పాటకు వస్తువు. శ్రమ జీవుల జీవితంలో జరిగే అనుభవాలవ నిరక్షరాస్యులు రాసుకున్న పాట. వస్తువు పరంగా ఆస్త్రీ తన ప్రేమను ఇతి వృత్తంగా మార్చుకొని , పాటగా అల్లుకొని అందరినోళ్ళలో నానాలని పాడినట్లుంది. ప్రాకృతిక సౌందర్యం, నిస్వార్థమైన ప్రేమ ఈపాటలోని వస్తువైయ్యింది. పాటలో వాగు, కోనేరు, స్నానం, మెడ, తాయెత్తు వలపు వంటి పదాలను జన బాహుళ్యం గలవి. నిత్య జీవితంలోని ఘనటలే వస్తువు. మౌఖిక సాహిత్యానికి ఉన్న వెసులుబాటు ఏంటంటే పాటలోని పాదాలు క్రమంలో ఉండాల్సిన అవసరం లేదు. 'అల్లిక' ఈ పాటలోని ప్రత్యేక లక్షణం. అందుకే ఈ పాటను ఎవరైనా పాడుకొంటూ ఆనందాన్ని పొందుతారు.

రైతు గురించి, అతను ఆరుగాలం పడే కష్టం గురించి పాట రాయాలంటే కవికి రైతు జీవితంలోని విషయాల పట్ల అవగాహన ఉండాలి. రైతు జీవితాన్ని వస్తువుగా తీసుకొని పాటలు వ్రాయొచ్చు. రైతు జీవితాల్లో సుఖాల కంటె దుఃఖం పాలే ఎక్కువ. ఈ క్రింది పాటను పరిశీలిస్తే వస్తువు ఎంపిక, దానిని పాటగా మలచిన తీరు అర్థమవుతుంది.

ఆకు పచ్చా చందామామా నువ్వేలే .... నువ్వేలే..

నీకూ మచ్చా లేడా లేనే లేవులే .....లేవులే

నింగిలున్న చందామామయ్య చేతిలో మహిమ ఏమున్నదీ ....

మన్నుల నుంచి అన్నం తీసే మహిమ నీకున్నదీ ....

ఆకాశంలో ఉండే చుక్కల మధ్య ఉండే చందమామ కంటే చమట చుక్కలలో ఉండే రైతే మనకు ఆత్మీయుడనే సందేశాన్ని ఈ పాట చెబుతుంది. చందమామకు మచ్చ ఉన్నది కానీ నీకు మచ్చలేదని చెప్పి రైతు ఔన్నత్యాన్ని పాటలో వస్తువుగా రూపొందించాడు కవి. రైతు మట్టిని అన్నంగా మార్చె మహిమగలవాడని, అటువంటి రైతు జీవితంలో ఉండే విషాదం ' ఉపవాసం' అని కవి సుద్దాల అశోక్ తేజ వర్ణించాడు. నెలవంకతో రైతును, ఉపవాసం (విషాదం) తో మచ్చను పోల్చిపాటలోని 'వస్తువు' కి నైపుణ్యాన్ని జోడించి పామరులకు అర్థమయ్యే రీతిలో ఈ పాటను రచించాడు.

కాబట్టి పాటలు వ్రాసేవారు తమ కళ్ళముందు కనిపించే విషయాలను, జీవితాలను ' వస్తువు'లుగా గ్రహించి, పాటలను అల్లినపుడు ఆ పాటలు అందంగా, శ్రోతలను ఆకట్టుకొనే విధంగా ఉంటాయి.

Rahul Publications

## బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. భాష ఏర్పడక ముందు నుంచి జనం వాడుకలో ఉన్నదేది (అ)
   (అ) పాట (ఆ) సంజ్ఞలు
   (ఇ) పద్యం (ఈ) కథ
2. పాట అనగా (ఇ)
   (అ) పదం రాయడం (ఆ) పదం చెప్పడం
   (ఇ) పదం పాడడం (ఈ) ఏదీకాదు
3. పాటకు అవసరం లేనిది. (ఆ)
   (అ) గాత్రం (ఆ) భాషా పరిజ్ఞానం
   (ఇ) రాగం (ఈ) శైలి
4. పాటకు కావలసినది (ఆ)
   (అ) చంధస్సు (ఆ) ఇతివృత్తం
   (ఇ) భాషా పరిజ్ఞానం (ఈ) ఏదీకాదు
5. పాటలు వ్రాసి పాడే వాలినేమంటారు. (ఆ)
   (అ) గాయకుడు (ఆ) రచయిత
   (ఇ) వాగ్గేయకారుడు (ఈ) కవి

## ఖాళీలను పూరించండి

1. సాహిత్యం పుట్టక ముందే ___________ పుట్టింది.
2. పాటలో ___________ అనేవి పాటలోని భాగాలు.
3. శ్రమ జీవులు వారి కష్టాన్ని మరిచిపోవడానికి ___________ ఊరటనిస్తుంది.
4. గద్దర్‌ని ___________ అని పిలుస్తారు.
5. పాటకు ___________ చాలా ముఖ్యమైనది.

### సమాధానాలు

1) పాట
2) పల్లవి, అనుపల్లవి, చరణం
3) పాట
4) తెలంగాణ వాగ్గేయకారుడు
5) ఇతివృత్తం

Rahul Publications

# లఘు సమాధాన ప్రశ్నలు

**1. భాషా పాండిత్యం అవసరం లేని సామిత్య ప్రక్రియ ఏది?**

**జవాబు:**

భాషా పాండిత్యం అవసరం లేని ప్రక్రియ పాట

**2. పాట అనగానేమి?**

**జవాబు:**

పదం పాడడం లేదా కైకట్టం అనగా పాట అని అర్థం

**3. పాటకు గల ముఖ్యమైన లక్షణం.**

**జవాబు:**

పాటకు ముఖ్యంగా, శృతి, లయ, ఇతివృత్తం కలిగి ఉండడం.

**4. పాట ఎలా పుట్టింది?**

**జవాబు:**

శ్రమ జీవులు తమ కష్టాన్ని మరిచిపోవుటకు పాడుకొన్నదే పాట

**5. పాటను ఎలా ఎన్నుకొంటారు?**

**జవాబు:**

పాటను కవి తన దృష్టి కోణాన్ని, బట్టి అవగాహనను బట్టి ఎన్నుకుంటారు.

Rahul Publications

# 3. వచన కవిత

## పాఠ్యభాగ సారాంశము

'Free Verse' అనే ఆంగ్ల పదానికి సమానార్థకంగా తెలుగులో "వచన కవిత' అని పిలుస్తున్నాం. వచన పద్యం వచన గేయం, వచన గీతం ఇలా ఎన్నో పేర్లు వచ్చినప్పటికీ వాటిలో 'వచన కవిత' అనే సరళమైన మాట స్థిరపడింది. దీనిని ఒక ఉద్యమంగా నడిపించింది. కుందర్తి ఆంజనేయులు గారు. అందుకే ఆయనను 'వచన కవితా పితామహుడు' అని గౌరవిస్తాము.

**వచన కవిత – నిర్వచనాలు**

- "ఛందో రహితమైన కేవలం వచనంలో భావలయ ప్రధానంగా పలికే కవిత్వానికి వచన కవిత్వమని స్థూలంగా నిర్వచనం చెప్పవచ్చు". – అరిపిరాల విశ్వం
- " ఏ నియమమూ లేకుండా శుద్ధ వచనమును లయాత్మకంగా మార్చినచో అది అది వచన గేయమగును" – సి. నారాయణరెడ్డి.
- " వచనం" కవితామయంగా ఉంటే, ఆ రచన వచన కవిత్వం" – సర్దేశాయి తిరుమలరావు
- "చురుకైన ఆవేశాన్నీ, సాంద్రతరమైన అనుభూతుల ఒత్తిడినే, సూక్ష్మమైన భావననీ అనువదించడానికి కవిత (వచన కవిత) తన స్థానాన్ని ప్రత్యేకించుకొంది".– దేవరకొండ బాల గంగాధర తిలక్

**వచన కవిత్వం – చరిత్ర**

వచక కవిత్వానికి ఆద్యుడు "శిష్ట్లా ఉమామహేశ్వర రావు" ఆయన ' విష్ణు ధనువు, నవమి చిలుక' అనే వచన కవితా సంకలనాలు రాశాడు. తన కవిత్వాన్ని ' ప్రాహ్లాద కవిత్వం' అని పేర్కొన్నాడు. తర్వాత పఠాభి "ఫిడేలు రాగాల డజను", ఇది మొదటి వచన కవితా గ్రంథమని ఆరుద్ర పేర్కొన్నాడు. ముగ్గురు కవులు బెల్లం కొండ రామదాసు, ఏల్చూరి సుబ్రమణ్యం, కుందుర్తి ఆంజనేయులు కలిసి 'నయగరా' అనే వచన కవితా సంకలనం , ఆరుద్ర "తమేవాహమ్' అనే వచన కవితా సంపుటిని వెలువరించడం జరిగింది.వచన కవిత్వానికి అభ్యుదయ దృక్పధాన్ని జోడించింది శ్రీశ్రీ ఆరుద్ర, తిలక్, శ్రీరంగం నారాయణబాబబు, ముద్దుకృష్ణ, కుందుర్తి, దాశరథి, సి.నా.రె మొదలగు కవులు వచన కవిత్వాన్ని అభివృద్ధిపథంలో నడిపించారు.

**వచన కవితా సృజన – ప్రేరణ**

వచన కవితను రాసే కవి ముందుగా తన చుట్టూ ఉండే ప్రపంచాన్ని పరిశీలిస్తాడు. స్పందించి, సామాజిక రుగ్మతలను ప్రశ్నిస్తాడు, ప్రతిఘటిస్తాడు. సమాజం పట్ల బాధ పడతాడు. మనుషులందరూ మంచివారుగా ఉండాలని ఆశిస్తాడు తన భావోద్వేగాలనే భాషలో ప్రకటిస్తాడు. దాన్ని అభివృద్ధి అంటాం.

ఒక చోట హింస జరిగి, అది అన్ని చోట్లకు పాకితే, మనుషుల మధ్య వైషమ్యాలను పెంచి మానవత్వాన్ని రూపుమాపినపుడు, ఆ హింసకు లోనైనవారి గురించి ప్రముఖ ఒరియా కవి ' రమాకాంత్‌రథ్' ఆవేదన చెందుతాడు.

ఇక్కడ

కాలిన కమిరిన స్త్రీ, పురుషుల, పిల్లల దేహాలు

రైలు బోగీలలో చూడుచూడు

ఎక్కడా బ్రతికున్న వాడెవడూ లేదు



Rahul Publications

ప్రతివీధికి రెండు వైపులా కూలగొట్టిన ఇళ్ళు

ముందుకు కదులు..... ఎక్కడికీ నడక ?

'ఎక్కడికీ నడక' ? అనే ప్రశ్న ద్వారా కవి అసలు మనుషులంతా ఎటు నడుస్తున్నారు? అని తన బాధను వ్యక్తపరుస్తాడు.

వరవరరావు 'కవిత్వమంటే భాషా సామర్థ్యాన్ని తూకం వేసే సున్నితపు త్రాసు, అంటూ అది గంధపు చెక్క అని, సత్యమని, దాచనక్కరలేని నిజమని, ప్రభుత్వం అక్కర లేని ప్రజ" అని

బీర పువ్వు లాంటి హృదయ కుహరం

తెరచి చూసినా పరచి చూసినా

కవిత్వం తప్ప రహస్యం లేదు

అని కవిత్వం ఎంత శక్తిమంతంగా ఉంటుందో, ఉద్యమ కవిత్వానికి గల ప్రయోజనాన్ని కవి చెపుతాడు. కవిత్వం రాయటం గురించి కె. శివారెడ్డి రాసిన కవిత పేరు "పద్యంరాయటానికి

"పద్యం రాయడానికి ఏవీ అక్కర లేదు

మహత్తర మహోన్నత సాధన సామాగ్రి అక్కర లేదు

ఒక పదం చాలు, ఒక పాదం చాలు

రాలుతున్న ఆకు చాలు, ఎగురుతున్న గడ్డిపోచ చాలు"

అని, కవిత్వం రాయడానికి స్పందించే గుణం ఉంటే చాలని, కాని మనుషుల్లో అలాంటి స్పందనలు తగ్గాయని కవి అంటాడు.

Rahul Publications

**వచన కవిత రచనా పద్ధతులు**

కవిత్వం రాయాలంటే ముందుగా కవిత్వం బాగా చదవాలి. మనలో కలిగే భావాలకు తగిన భాషా రూపం ఇవ్వటమే కవిత్వం రాయటం. ఉద్వేగంతో రాసినప్పుడే అది కవిత్వమవుతుంది. 2017లో డిగ్రీ కళాశాల విద్యార్థులకు, కమీషన్ కళాశాల విద్య వారు 'యువతరంగం' పేరుతో కవిత్వ, కధారచన పోటీలు, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఇది హైదరాబాద్ బుక్ ఫెయిర్ సౌజన్యంతో జరిగింది. ఆ సందర్భంగా ' తొలి అడుగులు' పేరుతో విద్యార్థులు రాసిన రచనలు ప్రచురించారు.

" భావాల్ని .... బాధల్ని

ఆలోచనల్ని ... అనంతమైన

అక్షర రూపంలో ఆవిష్కరించేది

కవిత్వం " – అని ఒకరంటే

"నాలో ఏముందని అడగకు

నీ శక్తిని గురించి నువు ముందుకు సాగు

ఆకుపచ్చ రంగు చూడు/ హరిత విప్లవం

ఎరుపు రంగు చూడు / సైనికుడిగా మారు

తెలుపు రంగు చూడు / శాంతికై పోరాడు

నీలి రంగుచూడు / కవిగా కవితలు పాడు ....

ఊహాలోకపు ఉద్వేగ భావం కవిత్వం

హావ భావాలకు అచ్చురూపం కవిత్వం

అనేకాలోచనల మమేకమే కవిత్వం

ఆత్మల్లో మెదిలే సృజనాత్మకత కవిత్వం ....

అని మరొకరు అంటారు.

"భాషతో ఎల్లలు లేని ప్రపంచాన్ని నిర్మించవచ్చు.

భావంతో సమస్త మానవాళికి ఒకటి చేయొచ్చు...

అంటూ మరొక విద్యార్థి కవిత్వం గురించి చెప్పాడు.

సరళంగా ఒక భావాన్ని చెప్పాలంటే అర్థకల్పన, భావ కల్పన, గాఢమైన వ్యక్తీకరణ ఉండాలి.

" నీటిని వృథా చేయరాదు

కన్నీళ్ళను వృథా చేయరాదు" – అనే వాక్యంలో 2వ వాక్యం విశేషామైన అర్థాన్ని బోధిస్తూ ఉంటుంది. కాబట్టి అది కవిత్వమవుతుంది.

ఒక స్త్రీ తాను గృహిణిగా ఎదుర్కొన్న అనుభవాలను పైకి సరళంగా అనిపిస్తూనే ఎంతో వేదనను ఒక కవితలో చెప్పేందుకు ప్రయత్నితంచింది.

అర్థరాత్రి

బిడ్డ నిద్రలేస్తుంది

కవిత్వం రాసే చేతిని వెతుక్కుంటుంది

బిడ్డ నెత్తుకుని జోకొట్టి నిద్ర బుచ్చుతుండా చేయి

నేను రాతబల్ల దగ్గరకు తిరిగొచ్చేసరికి

రాయాల్సిన కవిత కాస్తా నిద్రలోకి జారుకుంటుంది

కవిత్వం రాసే శక్తి గల గృహిణి తన సృజనాత్మక ప్రతిభను చూపడానికి గల ఆటంకాలను చెపుతుంది. ఇంకో కవితలో ఎంతకూ తెమలని పనులను స్త్రీ ఎంత అలవోకగా చేస్తుందో తెలియచేస్తుంది. జీతం లేకుండా శ్రమపడే గృహిణి గురించి ఈ కవితల్లో వ్యక్తపరుస్తుంది.

కొంతమంది కవులు పోలికల ద్వారా, రూపకాల ద్వారా, భావపద చిత్రాల ద్వారా తమ భావాలను వెల్లడిస్తారు. కవి వ్రాసే ఈ విధానాన్ని శిల్పం అంటారు. కవి యొక్క ఊహలే కవి సమయాలని, జీవిత సంఘర్షణలో కవిత్వం ఉంటుంది గాని అలంకారాలలో కాదని కుందుర్తి అంటారు. కవిత్వం రాయడం అంటే జీవితంలోని సంఘర్షణను తెలపడం అని తెల్సుకుని కవిత్వం వ్రాస్తే అది మంచి కవిత్వంగా పేరు తెచ్చుకుంటుంది.

Rahul Publications

## సంగ్రహ సమాధాన ప్రశ్నలు

**1. వచన కవితను నిర్వచించండి?**

**జవాబు:**

'Free Verse' అనే ఆంగ్ల పదానికి సమానార్థకంగా తెలుగులో "వచన కవిత' అని పిలుస్తున్నాం. వచన పద్యం వచన గేయం, వచన గీతం ఇలా ఎన్నో పేర్లు వచ్చినప్పటికీ వాటిలో 'వచన కవిత' అనే సరళమైన మాట స్థిరపడింది. దీనిని ఒక ఉద్యమంగా నడిపించింది. కుందుర్తి ఆంజనేయులు గారు. అందుకే ఆయనను 'వచన కవితా పితామహుడు' అని గౌరవిస్తాము.

**వచన కవిత – నిర్వచనాలు**

- "ఛందో రహితమైన కేవలం వచనంలో భావలయ ప్రధానంగా పలికే కవిత్వానికి వచన కవిత్వమని స్థూలంగా నిర్వచనం చెప్పవచ్చు". – అరిపిరాల విశ్వం
- " ఏ నియమమూ లేకుండా శుద్ధ వచనమును లయాత్మకంగా మార్చినచో అది అది వచన గేయమగును" – సి. నారాయణరెడ్డి.
- " వచనం" కవితామయంగా ఉంటే, ఆ రచన వచన కవిత్వం" – సర్దేశాయి తిరుమలరావు
- "చురుకైన ఆవేశాన్నీ, సాంద్రతరమైన అనుభూతుల ఒత్తిడినే, సూక్ష్మమైన భావననీ అనువదించడానికి కవిత (వచన కవిత) తన స్థానాన్ని ప్రత్యేకించుకొంది".– దేవరకొండ బాల గంగాధర తిలక్

**వచన కవిత్వం – చరిత్ర**

వచక కవిత్వానికి ఆద్యుడు "శిష్లా ఉమామహేశ్వర రావు" ఆయన ' విష్ణు ధనువు, నవమి చిలుక' అనే వచన కవితా సంకలనాలు రాశాడు. తన కవిత్వాన్ని ' ప్రాహ్లాద కవిత్వం' అని పేర్కొన్నాడు. తర్వాత పఠాభి "ఫిడేలు రాగాల డజను", ఇది మొదటి వచన కవితా గ్రంథమని ఆరుద్ర పేర్కొన్నాడు. ముగ్గురు కవులు బెల్లం కొండ రామదాసు, ఏల్చూరి సుబ్రమణ్యం, కుందుర్తి ఆంజనేయులు కలిసి 'నయగరా' అనే వచన కవితా సంకలనం , ఆరుద్ర "తమేవాహమ్' అనే వచన కవితా సంపుటిని వెలువరించడం జరిగింది.వచన కవిత్వానికి అభ్యుదయ దృక్పధాన్ని జోడించింది శ్రీశ్రీ ఆరుద్ర, తిలక్, శ్రీరంగం నారాయణబాబు, ముద్దుకృష్ణ, కుందుర్తి, దాశరధి, సి.నా.రె మొదలగు కవులు వచన కవిత్వాన్ని అభివృద్ధిపథంలో నడిపించారు.

Rahul Publications

**2. వచన కవిత్వ సృజన – ప్రేరణ గురించి తెల్పండి?**

**జవాబు:**

వచన కవితను రాసే కవి ముందుగా తన చుట్టూ ఉండే ప్రపంచాన్ని పరిశీలిస్తాడు. స్పందించి, సామాజిక రుగ్మతలను ప్రశ్నిస్తాడు, ప్రతిఘటిస్తాడు. సమాజం పట్ల బాధ పడతాడు. మనుషులందరూ మంచివారుగా ఉండాలని ఆశిస్తాడు తన భావోద్వేగాలనే భాషలో ప్రకటిస్తాడు. దాన్ని అభివృద్ధి అంటాం.

ఒక చోట హింస జరిగి, అది అన్ని చోట్లకు పాకితే, మనుషుల మధ్య వైషమ్యాలను పెంచి మానవత్వాన్ని రూపుమాపినపుడు, ఆ హింసకు లోనైనవారి గురించి ప్రముఖ ఒరియా కవి ' రమాకాంత్‌రథ్' ఆవేదన చెందుతాడు.

ఇక్కడ
కాలిన కమిరిన స్త్రీ, పురుషుల, పిల్లల దేహాలు
రైలు బోగీలలో చూడుచూడు
ఎక్కడా బ్రతికున్న వాడెవడూ లేదు
ప్రతివీధికి రెండు వైపులా కూలగొట్టిన ఇళ్ళు

ముందుకు కదులు..... ఎక్కడికీ నడక ?

'ఎక్కడికీ నడక' ? అనే ప్రశ్న ద్వారా కవి అసలు మనుషులంతా ఎటు నడుస్తున్నారు? అని తన బాధను వ్యక్తపరుస్తాడు.

వరవరరావు 'కవిత్వమంటే భాషా సామర్థ్యాన్ని తూకం వేసే సున్నితపు త్రాసు, అంటూ అది గంధపు చెక్క అని, సత్యమని, దాచనక్కరలేని నిజమని, ప్రభుత్వం అక్కర లేని ప్రజ" అని

బీర పువ్వు లాంటి హృదయ కుహరం

తెరచి చూసినా పరచి చూసినా

కవిత్వం తప్ప రహస్యం లేదు

అని కవిత్వం ఎంత శక్తిమంతంగా ఉంటుందో, ఉద్యమ కవిత్వానికి గల ప్రయోజనాన్ని కవి చెపుతాడు. కవిత్వం రాయటం గురించి కె. శివారెడ్డి రాసిన కవిత పేరు "పద్యంరాయటానికి

"పద్యం రాయడానికి ఏవీ అక్కర లేదు

మహత్తర మహోన్నత సాధన సామాగ్రి అక్కర లేదు

ఒక పదం చాలు, ఒక పాదం చాలు

రాలుతున్న ఆకు చాలు, ఎగురుతున్న గడ్డిపోచ చాలు"

అని, కవిత్వం రాయడానికి స్పందించే గుణం ఉంటే చాలని, కాని మనుషుల్లో అలాంటి స్పందనలు తగ్గాయని కవి అంటాడు.

**3. వచన కవిత్వం గురించి విద్యార్థులు చెప్పిన అభిప్రాయాలు తెల్పండి?**

**జవాబు:**

కవిత్వం రాయాలంటే ముందుగా కవిత్వం బాగా చదవాలి. మనలో కలిగే భావాలకు తగిన భాషా రూపం ఇవ్వటమే కవిత్వం రాయటం. ఉద్వేగంతో రాసినప్పుడే అది కవిత్వమవుతుంది. 2017లో డిగ్రీ కళాశాల విద్యార్థులకు, కమీషన్ కళాశాల విద్య వారు 'యువతరంగం' పేరుతో కవిత్వ, కథారచన పోటీలు, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఇది హైదరాబాద్ బుక్ ఫెయిర్ సౌజన్యంతో జరిగింది. ఆ సందర్భంగా ' తొలి అడుగులు' పేరుతో విద్యార్థులు రాసిన రచనలు ప్రచురించారు.

" భావాల్ని .... బాధల్ని

ఆలోచనల్ని ... అనంతమైన

అక్షర రూపంలో ఆవిష్కరించేది

కవిత్వం " – అని ఒకరంటే

"నాలో ఏముందని అడగకు

నీ శక్తిని గురించి నువు ముందుకు సాగు

ఆకుపచ్చ రంగు చూడు/ హరిత విప్లవం

ఎరుపు రంగు చూడు / సైనికుడిగా మారు

తెలుపు రంగు చూడు / శాంతికై పోరాడు

నీలి రంగుచూడు / కవిగా కవితలు పాడు ....

Rahul Publications

ఊహాలోకపు ఉద్వేగ భావం కవిత్వం

హావ భావాలకు అచ్చురూపం కవిత్వం

అనేకాలోచనల మమేకమే కవిత్వం

ఆత్మల్లో మెదిలే సృజనాత్మకత కవిత్వం ....

అని మరొకరు అంటారు.

"భాషతో ఎల్లలు లేని ప్రపంచాన్ని నిర్మించవచ్చు.

భావంతో సమస్త మానవాళికి ఒకటి చేయొచ్చు...

అంటూ మరొక విద్యార్థి కవిత్వం గురించి చెప్పాడు.

" భాషతో ఎల్లలు లేని ప్రపంచాన్ని నిర్మించవచ్చు

భావంతో సమస్త మానవాళిని ఒకటి చేయవచ్చు"

ఈ విధంగా విద్యార్థులు కవిత్వం ఏమిటో, ఎలా రాయవచ్చో, దాని ప్రయోజనం ఏమిటో తెలియజేశారు.

## వ్యాసరూప ప్రశ్నలు

**1. వచన కవిత్వాన్ని నిర్వచించి, తెలుగు వచన కవిత్వపు పోకడలు విశ్లేషించండి?**

**జవాబు:**

'Free verse' అనే ఆంగ్ల పదానికి సమానార్థకంగా తెలుగులో వచ్చిన ప్రక్రియ "వచన కవిత" దీనిని ఉద్యమంగా నడిపించింది కుందుర్తి ఆంజనేయులు. అందుకే ఆయనను 'వచన కవితా పితామహుడు అని గౌరవిస్తారు.

వచన కవితకు ఛందో నియమాలు ఉండవు. వచన కవిత లయాత్మకంగా ఉంటుంది. ఈ వచన కవితకు ఆద్యుడు "శిష్ట్లా ఉమామహేశ్వరరావు. 'విష్ణుధనువు, నవమిచిలుక " ఈయన వచన కవితా సంపుటాలు.పఠాభి 'ఫిడేలు రాగాల డజను, ముగ్గురు కవుల కవితా సంపుటి 'నయాగరా', ఆరుద్ర 'త్వమేవాహమ్' వంటి రచనలు వచన కవిత్వంలో వెలువడ్డాయి. శ్రీశ్రీ, ఆరుద్ర, తిలక్, కుందుర్తి, మొదలగు కవులు వచన కవిత అభివృద్ధికి దోహదం చేశారు.

వచన కవితను రాసే కపి ముందు తన చుట్టూ ఉండే ప్రపంచాన్ని పరిశీలిస్తాడు. స్పందించి, సామాజిక రుగ్మతలను ప్రశ్నిస్తాడు. ప్రతిఘటిస్తాడు. సమాజం పట్ల బాధపడతాడు. మనుషులందరు మంచిగా ఉండాలని ఆశిస్తాడు. తన భావోద్వేగాలనే భాషలో తన బాధను, సంతోషన్ని, వాస్తవికతను ప్రకటిస్తాడు. దాన్ని 'అభివ్యక్తి' అంటారు.

ఒక చోట హింస చెలరేగి, అది అన్ని చోట్లకు పాకుతూ మనుషుల మధ్య వైషమ్యాలను పెంచి మానవత్వాన్ని రూపుమాపినప్పుడు, ఆహింసకు లోనైన వారి గురించి ప్రముఖ ఒరియా కవి 'రమాకాంత్ రథ్' తన కవితలో ఆవేదనగా చెబుతాడు.

ఇక్కడ

కాలిన కమిరిన స్త్రీ, పురుషుల

పిల్లల దేహాలు ......"

ఈ కవితలో కవి రైలు బోగీలో జరిగిన సంఘటనను చూపించి మనుషులందరూ ఎటు నడుస్తున్నారు అంటూ బాధ పడతాడు.

Rahul Publications

"కవిత్వమంటే భాషా సామర్థ్యాన్ని తూకం వేసే సున్నితపు త్రాసు" అని కవిత్వం గురించి వరవర రావు అంటాడు.

"కవిత్వం రాయటానికి ఏవీ అక్కరలేదు
ఒక శబ్దం చాలు, ఒక చూపు చాలు
ఒక పదం చాలు, ఒక పాదం చాలు ...."

అంటూ మనిషిలో స్పందించే గుణం ఉంటే కవిత్వం వస్తుందని, కాని మనుషుల్లో అలాంటి స్పందనలు తగ్గాయని కవి అంటాడు.

**వచన కవిత రచనా పద్ధతులు :** అందరికీ కవిత్వం రాయాలని ఉన్నా కొందరే కవిత్వం వ్రాయగలరు. మనసులో భావాలకు భాషారూపం ఇవ్వగలరు. ఉద్వేగంతో రాసినప్పుడే అది కవిత్వమవుతుంది. ఒక యువకవి కవిత్వాన్ని గూర్చి ఇలా అంటాడు.

"భావాల్ని ..... బాధల్ని,
ఆలోచనల్ని .... అనంతమైన
అక్షర రూపంలో ఆవిష్కరించేది
కవిత్వం ....."

ఇంకో విద్యార్థి

"నాలో ఏముందని అడగకు
నీ శక్తిని గురించి నువు ముందుకు సాగు
ఆకు పచ్చ రంగు చూడు / హరిత విప్లవం
ఎరుపు రంగు చూడు / సైనికుడిగా మారు
తెలుపురంగుచూడు / శాంతికై పోరాడు....."

మరో విద్యార్థి

"ఊహాలోకపు ఉద్వేగ భావం కవిత్వం
హావభావాలకు అచ్చు రూపం కవిత్వం
అనేకాలోచనల మమేకమే కవిత్వం
ఆత్మల్లో మెదిలే సృజనాత్మకత కవిత్వం ......"

అని కవిత్వం గూర్చి చెప్పాడు.

సరళంగా ఒక భావాన్ని చెప్పాలంటే అర్థ కల్పన, భావ కల్పన, గాఢమైన వ్యక్తీకరణ ఉండాలి.

Rahul Publications

"నీటిని వృధా చేయరాదు" అనే వాక్యం నీరు ఎక్కువ లభించే చోట ఎవరినీ కదిలించదు. దూరదృష్టి, వనరుల పట్ల బాధ్యత, నీటి కరువు ఉన్న ప్రాంతంలో ఈ వాక్యానికి ఎంతో ప్రాధాన్యం ఉంటుంది. ఏడ్చేవాళ్ళున చోట "కన్నీళ్ళు వృధా చేయకూడదు" అని రాసినా, "నెత్తుటి కన్నీళ్ళను వృధా చేయరాదు" అని గాఢంగా చెప్పినా అందులో కవిత్వం కనిపిస్తుంది.'నెత్తుటి కన్నీరు' అనే మాట విశేషమైన అర్థాన్ని ప్రకటిస్తుంది.

గృహిణి గురించి రెండు కవితలున్నాయి. అవి పైకి సరళంగా అనిపించినా ఆవేదనను కలిగిస్తాయి. కవిత్వం వ్రాసే శక్తి ఉన్న గృహిణి తన ప్రతిభను చూపెట్టడానికి గల ఆటంకాలను చూపుతుంది. ఇంటి పనులతో తీరిక ఉండదు. ఇంటి చాకిరి ఎంత చేసినా సంపాదన ఉండదు. పడిన శ్రమకు గౌరవం, గుర్తింపు ఉండవు. ప్రతిభ ఉన్నా ప్రదర్శించలేకపోవడం, ఈ కవితలో వ్యక్తమవుతుంది.

కవితాను ఒక కవితను రాయడానికి స్వీకరించిన అంశాన్ని వస్తువు అంటాం. ఇక్కడ గృహిణి కవితో గృహ శ్రమకు తగు జీతం లేకపోవడం, తనకున్న సృజనశక్తిని ప్రదర్శించలేకపోవడం, అందువల్ల పొందిన వేదన కవితలో వాడిన పదాల ద్వారా వ్యక్తమవుతుంది. కొంత మంది కవులు పోలికల ద్వారా రూపకాల ద్వారా, పద, భావ చిత్రాల ద్వారా తెలియజేస్తారు. దీన్ని 'శిల్పం' అంటారు. అందుకే కుందుర్తి "కవులు చేసిన బలమైన ఊహలే కవిసమయాలు" అని చెప్పారు. "కవిత్వం రాయడమంటే నిత్య జీవితంలోని సంఘర్షణను రాయడం" అని గ్రహించగలిగితే మంచి కవిత్వం వస్తుంది.

Rahul Publications

## బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. ఛందో రహిత రచనా ప్రక్రియను ఏమంటారు. (ఇ)
   (అ) పద్యం (ఆ) కావ్యం
   (ఇ) వచన కవిత (ఈ) కవిత్వం
2. వచన కవితకు ఆధ్యుడు (ఆ)
   (అ) గురజాడ అప్పారావు (ఆ) శిష్ట్లా ఉమామహేశ్వరరావు
   (ఇ) సి. నారె (ఈ) ఏదీకాదు
3. వచన కవితా పితామహుడు. (ఇ)
   (అ) కందుకూరి (ఆ) దాశరధి
   (ఇ) కుందుర్తి (ఈ) జాలాది
4. సామాజిక రుగ్మతలను ప్రశ్నించేది. (ఆ)
   (అ) పద్యం (ఆ) వచనకవిత
   (ఇ) పాట (ఈ) ఏదీకాదు
5. భావాల్ని, భాధల్ని, ఆలోచనలని ఆవిష్కరించేది? (ఇ)
   (అ) కావ్యం (ఆ) కధానిక
   (ఇ) వచనకవిత (ఈ) ఏదీకాదు

## ఖాళీలను పూరించండి

1. కుందుర్తి ఆంజనేయులు గారిని __________ అంటారు.
2. లయాత్మకంగా, చంధోరహితమైనది __________ .
3. సామాజిక ప్రతిస్పందనలు తెల్పేది __________ .
4. Free Verse అనే పదం __________ కి సమానార్ధకం.
5. ఒక కవి తను కవితా రాసే విధానాన్ని __________ అంటారు.

### సమాధానాలు

1) వచన కవితా పితామహుడు
2) వచన కవిత
3) వచన కవిత
4) వచన కవిత
5) శైలి/ శిల్పం

Rahul Publications

# లఘు సమాధాన ప్రశ్నలు

**1. వచన కవితను ఒక ఉద్యమంగా నడిపిందెవరు?**

**జవాబు:**

కుందుర్తి ఆంజనేయులు గారు వచన కవితను ఉద్యమంగా నడిపారు.

**2. వచన కవితా లక్షణాలేవి?**

**జవాబు:**

ఛందోనియమం లేకపోవడం, లయబద్ధంగా, కవితామయంగా ఉండడం వచన కవిత లక్షణం.

**3. విష్ణుధనువు,నవమిచిలుక అనే కవితల రచయిత ఎవరు?**

**జవాబు:**

శిష్టామహేశ్వరరావు పై రెండు కవితలు రచించాడు.

**4. వచన కవితా కవికి ఉండాల్సిన లక్షణాలు ఏవి ?**

**జవాబు:**

వచన కవిత రచించే కవికి, సామాజిక రుగ్మతలను ప్రశ్నించడం.

ప్రపంచాన్ని పరిశీలించడం ఉండాల్సిన లక్షణాలు.

**5. ఒక కవి వ్రాసే విధానాన్ని ఏమంటారు.**

**జవాబు:**

ఒక కవి వ్రాసే విధానాన్ని శిల్పం అంటారు.

Rahul Publications

## 4. లఘు కవితా రూపాలు

లఘు కవితా రూపాలు మూడు రకాలు

1. మినీ కవితా
2. హైకూ
3. నానీలు

### 1. మినీ కవితా

## పాఠ్యభాగ సారాంశం

వచన కవిత్వ పరిణామ వికాసంలో భాగంగా వైవిధ్య ప్రయోగరూపంగా 'మినీకవితా' ప్రక్రియను పరిగనించవచ్చు. 1970వ దశకంలో మినీ కవిత ఆవిర్భవించింది. కార్టూన్లలో సమకాలీన అంశం. సంక్షిప్తత, వ్యంగ్య వ్యాఖ్య ప్రజల్ని ఆలోచించేలా చేసింది. ఆ ప్రభావంతో ఆంధ్రజ్యోతి వారపత్రిక 1975లో ప్రత్యేకంగా మినీ కవితలకు ప్రోత్సాహమిస్తూ వాటిని ప్రచురించారు. మినీ కవితలో కార్టూన్లలో ఉండే వ్యంగ్యస్ఫూర్తితో పాటు భావగాఢతను కలిగి ఉండటం వల్ల పాఠకులను త్వరగా ఆకర్షించింది. ఈ క్రమంలో మినీకవిత్వం ఒక ఉద్యమ స్థాయిలో ప్రచారాన్ని పొందింది. వచన కవితాభిమానులు మినీకవితలను 'స్పేస్ ఫిల్లర్స్"గా వాడు కుంటున్నారని ఆక్షేపించారు.

1977లో ప్రముఖ సంపాదకుడు నండూరి రామమోహన రావు మినీకవిత్వంపై చర్చాకార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో అద్దేపల్లి రామమోహనరావు, T.L. కాంతారావు, రావి రంగారావు, కొల్లూరి, జి.వి. పూర్ణచంద్ మొదలైన సాహితీవేత్తలు పాల్గొన్నారు.

1980 ఏప్రిల్ 'భారతి' పత్రికలో రావిరంగారావు మినీ కవితపై వ్యాసం రాశారు. 1980 లోనే కొల్లూరి సంపాకదకత్వంలో ' మినీ కవితా విప్లవం' పేరుతో మినీ కవితా సంకలనం వచ్చింది. అద్దేపల్లి రామమోహనరావు, అలిశెట్టి ప్రభాకర్ మొదలైన వారు మినీకవిత ప్రచారానికి కృషి చేశారు. 1970 కి ముందు గురజాడ, శ్రీశ్రీ, శిష్లా ఆరుద్ర వంటి కవులు మినీ కవితా లక్షణాలతో కొన్ని కవితలు రాశారు.

Rahul Publications

**మినీకవిత – నిర్వచనాలు**

- " మినీ కవిత ఆయుష్షు మెరుపంత కాని అది ప్రసరిస్తుంది.కాలమంత" "ఇది సౌదామిని కవిత"

  – సి. నారాయణ రెడ్డి
- " ఎన్ని గజాలు రాశాడన్నది కాదు, ఎన్ని నిజాలు చెప్పాడన్నది ముఖ్యం" – ఆరుద్ర
- "మినీకవిత ఉచ్ఛ్వాసం క్లుప్తత, నిశ్వాసం ధ్వని" – అద్దేపల్లి రామమోహన రావు
- "సున్నితంగా చురకలు వేస్తూ, వాస్తవాన్ని తెలియజేస్తూ, గుణపాఠం చెప్పే కవితా గణం కలవి మినీ కవితలు " – డా. ద్వా. నా. శాస్త్రి
- "ఒక తొలకరి మెరుపు, మెరుపు అనేది మెరిసిన తర్వాత నిలవదు. వెంటనే అదృశ్యం అయిపోతుంది. కాని మినీకవిత తనను వినిపించి మాయమైపోదు నిలిచి పోతుంది. కనుక అదొక స్థిరమైన తొలకరి మెరుపు" – సంజీవ దేవ్

  **మినీ కవితా లక్షణాలు :** ఈ లక్షణ లక్ష్యాలను అవగాహన చేసుకోవడం ద్వారా మినీ కవితలు రాయగలమనే విశ్వాసం పెరుగుతుంది. వాటిని పరిశీలిద్దాం.

1. **సంక్షిప్తత :** "వీలైనంత తక్కువ పదాలు, పాదాల్లో రాయడం మినీకవిత జీవలక్షణం " జె.పి శీర్షికతో కాళోజి రాసిన ఈ కవిత జయ ప్రకాష్ నారాయణ ఆదర్శ జీవితాన్ని మూడు పాదాలు, ఆరుపదాలతో చెప్పింది.

"పుటక నీది

చావు నీది

బతుకంతా దేశానిది"

అదే విధంగా "జీవితం" అనే పేరుతో చంద్రసేన్ రాసిన మినీకవిత

"కన్ను తెరిస్తే జననం

కన్ను మూస్తే మరణం

రెప్పపాటేకదా ప్రయాణం"

ఒక బరువైన తాత్విక విషయాన్ని కూడా ఎంతో సంక్షిప్తత, సరళంగా మానవ జీవితాన్ని వ్యాఖ్యానించింది ఈ మినీ కవిత.

2. **నవ్యశైలి :** మినీ కవితలో అక్షరానికి బదులు మరొక అక్షరాన్ని పదానికి బదులు మరొక పదాన్ని, శబ్దానికి బదులు మరొక శబ్దాన్ని ప్రయోగించడానికి వీల్లేని బిగువైన శైలితో ఉండాలి. అలిశెట్టి ప్రభాకర్ 'వేశ్య' గురించి వ్రాసిన కవిత బిగువైన శైలితో ఉంటుంది.

"తను శవమై

ఒకరికి వశమై

తనువు పుండై

ఒకరికి పండై

ఎప్పుడూ ఎడారై

ఎందరికో ఒయాసిస్సై

ఒక వేశ్య దుస్థితిని ఇంత వేదనాత్మకంగా చిత్రించిన కవిత మరొకటి ఉండదని విమర్శకులు సైతం ప్రశంసించారు. పై కవితా పాదాల్లోంచి ఏ ఒక్క పదాన్ని కూడా తీసేయలేనంత బిగువైన శైలితో రాయబడింది. ఈ మినీ కవిత.

3) **భావ నవ్యత**

కవి తను చెప్పదల్చుకున్న విషయం పాతదైనా దాన్ని కొత్తగా ఆలోచించి వ్యక్త పరచాలి.కొత్త ఉపమానాలతో, ఊహాలతో ప్రకటించాలి. సముద్రంలోని కెరటాలను అందరం చూస్తూనే ఉంటాం. ఆచార్య భావన్ అనే కవి కెరటాన్ని కొత్త ఆలోచనలతో కవిత్వీకరించాడు.

"కెరటం

నా ఆదర్శం

లేచి పడినందుకు కాదు

పడినా లేచినందుకు"

Rahul Publications

కెరటాల పైకి లేస్తూ పడుతూ వుండే సహజమైన క్రియలోంచి కవికొత్త సందేహాన్ని అందించాడు. మనిషి ఓటమిలో క్రుంగిపోకుండా నిరంతర ప్రయత్నాలతో విజయాన్ని అందుకోవచ్చనే గొప్ప పోరాట స్ఫూర్తిని ఈమినీ కవిత అందిస్తుంది. పడిలేచే కెరటాల్ని చూస్తూ కొత్త ఊహను, సాకుకూల ఆలోచనను చేశాడు కవి.

**4) భావ గాంభీర్యం**

పైకి స్వల్పమైన విషయంగా అనిపించినా లోతైన అంతరార్థంతో గంభీరంగా ఉండే లక్షణాన్ని కలిగి ఉంటుంది. స్వల్ప పఠనాకాలంలోనే ఒక వెంటాడే భావాన్ని వ్యక్తీకరిస్తుంది.

"చిన్నప్పుడు
అన్నం తిననని మారాం చేశాడు
పెద్దయ్యాక
అన్నం పెట్టనని మారాం చేస్తున్నాడు"

హృదయాలను కలచి వేసే వర్తమాన విషాదాన్ని ఈ మినికవిత రుచి చూపిస్తుంది.

**5) చమత్కారం**

యాంత్రికమైన జీవన గమనంలో చమత్కారం హృదయోల్లాసం కలిగిస్తుంది. సంభాషణలోగాని, ప్రసంగంలో గాని చమత్కారం చూపించే లక్షణాన్ని కల్గి ఉంటుంది.

"అతగానికి
పెళ్ళామే ప్రపంచం
అందుకే
ప్రపంచం మీద అలిగి
పెళ్ళాం మీద అరుస్తాడు"

పురుషుల ఆధిపత్యాన్ని, భర్తల మనస్తత్వాన్ని వ్యంగ్యంగా తెలుపుతుంది. ఈ మినీకవిత 'నువ్వే నా ప్రపంచం తమభార్యలపై అని ప్రేమ ఒలకబోసే భర్తలు ఎవరిపై కోపం వచ్చినా భార్యమేదో కోప్పడుతారు" అంటూ జి. శారద అనే కవయిత్రి ఈ మినీ కవిత రాయడం విశేషం. అదే విధంగా భాషాపరమైన ప్రయోగాలతోను భావ చమత్కారాన్ని పుట్టించవచ్చు.

"పులి, సింహం
క్రూర జంతువులు
గొర్రె, మేక
కూర జంతువులు" –

చిన్న పద ప్రయోగం ఎంత చమత్కారం అందించింది. 'క్రూ' లో ఉన్న 'క్రా' వడి తీసివేయడం ద్వారా మసాలపూరిత చమత్కారం కలిగించాడు కవి 'రసరాజు'

**6. ధ్వని**

"కవిత్వం ప్రధానంగా ధ్వన్యాత్మకం" కవిత్వంలో వాచ్యార్థం కంటే వ్యంగ్యార్థమే కావ్య విశేషంగా ఆలం కార్మికులు ప్రస్తుతించారు. కవిత్వంలో చెప్పిన విషయాని కన్నా చెప్పని విషయాలు మనసును తాకితే అది ధ్వని అవుతుంది. "ఒకే ఒక్క భావాన్ని

Rahul Publications

సాధ్యమైనంత శక్తి వంతంగా హృదయంలో ముద్రపడేట్లు ధ్వని పూర్వకంగా చెప్పడానికి సాధ్యపడే ప్రక్రియ మినీ కవిత" అని జి.వి. సుబ్రమణ్యం అన్నాడు. వై. శివకుమార్ 'పత్రిక' అనే మినీ కవితలో

" ఉదయాన్నే

రెక్కలు కట్టుకొని

వాలుతుంది

రక్తపు మరకలతో" –

అంటూ సమాజంలో జరిగే ఎన్నో రక్త సిక్తమైన భీభత్సమైన వార్తలతో నిండిపోయి కనిపిస్తుంది. నిత్యం ఈ విషయాన్ని కవి ధ్వన్యాత్మకంగా వ్యక్తీకరించాడు.

**7) శీర్షిక**

శీర్షిక ఉన్నా, లేకపోయినా మినీ కవితలు అనుభూతిని కలిగిస్తాయి. కొన్ని కవితల్లో శీర్షిక కీలకపదమై అంతరార్థాన్ని సూచిస్తుంది. నక్క, పులి చంపమని ప్రకటించి, ప్రమాణం చేస్తే గొర్రెలు, పుర్రెలు ఊపుతున్నాయని చెప్పిన మినీ కవితకు శీర్షిక 'రాజకీయం" ఈ శీర్షిక రాజకీయ నాయకుల స్వభావం తెలుపుతుంది.

"ఒక నక్క

ప్రమాణ స్వీకారం చేసిందట

ఇంకెవర్నీ వంచించనని

ఒక పులి

పశ్చాత్తాపం ప్రకటించిందట

తోటి జంతువుల్ని సంహరించినందుకు

ఈ కట్టు కథవిని

గొర్రెలింకా

పుర్రెలూపుతూనే ఉన్నాయ్!"

Rahul Publications

**8. కొసమెరుపు**

మినీ కవితలోని చివరి పదంగాని, వాక్యంగాని కవిత మొత్తానికి వెలుగునిస్తుంది. మాతృమూర్తి గొప్పతనాన్ని చెప్పే మినీ కవిత ఇది చివరి పదం అర్థస్ఫూర్తి కలుగుతుంది.

"తినడానికి

మూడే రొట్టెలున్నప్పుడు

తినేవాళ్ళు

నలుగురయినప్పుడు

తనకు ఆకలి లేదనే వ్యక్తి

తప్పకుండా అయ్యుంటుంది

మాతృమూర్తి" –

శబ్దానికి ఉన్న రెండుర్థాలను ఉపయోగిస్తూ, కొత్త ఉపమానాలతో, నిర్వచనాలతో మినీ కవితలు అధికంగా వచ్చాయి.

మినీ కవితల్లో వస్తు వైవిధ్యం అధికంగా ఉంది. అన్నీ సామాజిక విషయాలపై మినీ కవితలు వచ్చాయి. కవులందరూ మినీ కవితలు వ్రాసినవారే స్వల్పకాలంలో పఠితుల హృదయంపై గాఢమైన కవితానుభూతిని కలిగించే కవితాప్రక్రియ మినీ కవిత అనవసర పదాలు, వర్ణనలు, పునరుక్తులు లేకుండా కొత్త భావనలు మినీ కవితలో కవితలో కనిపిస్తాయి. రావి రంగారావు "పిల్లలలో మినీ కవిత్వరచనా నైపుణ్యాలు" అనే అంశంపై పరిశోధన చేసి, మాతృభాషా అధ్యాపకులు ప్రోత్సహిస్తే విద్యార్థులు మంచి కవులుగా ఎదుగుతారని నిరూపించారు.

## సంగ్రహ సమాధాన ప్రశ్నలు

**1. 'మినీ కవిత" ఆవిర్భావాన్ని గురించి తెలపండి?**

**జవాబు:**

మినీ కవిత 1970 ప్రాంతంలో అవతరించింది. దీనికి ముందు వచ్చిన వచన కవితలు అస్పష్టత, అనవసర పొడిగింపులతో పాఠకులకు విసుగు కలిగిస్తుండడం చేత మినీ కవితలు వచ్చాయని కొందరు అభిప్రాయ పడ్డారు. 1970 ప్రాంతంలో పాఠకులను ఆకట్టుకోవడానికి దిన, వార పత్రికలు కార్టూన్లు ప్రచురించేవి. ఆ కార్టూన్లలో ఉండే వ్యంగ్యం, సంక్షిప్త వ్యాఖ్య ఆలోచనాపరులను ఆకర్షించింది. దాన్ని గమనించిన ఆంధ్రజ్యోతి వారపత్రిక మినీ కవితలను ప్రోత్సహించింది. కార్టూన్లలో ఉండే లక్షణాలు, భావాల్లో గాఢత కూడిన మినీ కవితలు పాఠకుల ఆదరణకు నోచుకున్నాము. ఈ విధంగా మినీ కవిత్వం ఒక ఉద్యమంగా రూపొందింది.

1977లో నండూరి రామమోహన రావు ఆంధ్రజ్యోతి దినపత్రికలో మినీ కవిత్వంపై ఒక చర్చా కార్యక్రమాన్ని నిర్వహిస్తే అందులో అద్దేపల్లి, ఊ.ఉ. కాంతారావు, రావి రంగారావు తదితరులు మినీ కవితలోని సామాజిక చైతన్యాన్ని, సత్వర ప్రయోజనాన్ని తెలియజేశారు. నాటి నుండి మినీ కవితల ప్రచురణ ఉపందుకుంది.

1980 ఏప్రిల్ "భారతి" పత్రికలో రావి రంగారావు మినీ కవిత్వం మీద ఒక వ్యాసం వ్రాశారు. క్రమంగా మినీ కవిత్వంపై ఆసక్తి పెరిగింది. కొల్లూరి సంపాదకత్వంలో "మినీకవితా విప్లవం" అనే గ్రంథం వచ్చింది. ఆ తర్వాత 1980 నవంబర్‌లో అద్దేపల్లి "మినీకవిత" అనే వ్యాస సంపుటిని ప్రచురించారు. అలిశెట్టి ప్రభాకర్ తన కవితలకు తానే బొమ్మలు గీసి ప్రదర్శనలు ఏర్పాటు చేశాడు. ఈ ప్రయత్నాలతో మినీకవిత వర్ధమాన కవులకు ఇష్టమైంది.

1970 తర్వాత మినీకవిత్వం వచ్చిన దీని ఛాయలు అంతకుముందు కవిత్వంలో కనిపిస్తాయి. గురజాడ "మనిషి", శ్రీశ్రీమహాప్రస్థానంలో 'ఆః' శిష్లా, ' బీదమందు', మినీ కవితా లక్షణాలున్న కవితలు. శ్రీశ్రీ 'అమరిక్కులు', 'ప్రాసక్రీడలు', కూడా మినీ కవిత్వమే, టంకసాల అశోక్, లోచన తదితరులు మినీ కవిత్వంలోనే విప్లవ భావాలను వెలువరించారు.

**2. 'మినీ కవిత్వాన్ని' నిర్వచించండి?**

**జవాబు:**

మినీ కవిత్వం గురించి కవి, పండితులు విభిన్నకోణాల్లో నిర్వచించారు. జి.వి. సుబ్రమణ్యం మినీ కవితను 'హనీ కవిత' అని సంబోధించారు. ఆయనే ' తెలుగు కవితాక్షేత్రంలో పదేళ్ళుగా మినీ కవిత సరిక్రొత్త ప్రయోగంగా వచ్చింది. వచన కవితలోని విస్తృతి, అభివ్యక్తితో విసిగిన యువత సంక్షిప్తంగా, బలంగా, వ్యంగ్యంగా కవితలు వ్రాయాలనే ఆపనతో మినీకవితను ఆదరించారు. మినీకవిత హ్రస్వత్వం చేత కాకుండా భావాన్ని, బలంగా చెప్పడానికి వాహికగా యువ కవులు భావించారు. ఆదరించారు". అంటూ మినీకవిత ఆవిర్భావాన్ని గురించి, శక్తిని గురించి వివరించాడు.



Rahul Publications

**మినీకవిత – నిర్వచనాలు**

- " మినీ కవిత ఆయుష్షు మెరుపంత కాని అది ప్రసరిస్తుంది.కాలమంత" "ఇది సౌదామిని కవిత"

  – సి. నారాయణ రెడ్డి

- " ఎన్ని గజాలు రాశాడన్నది కాదు, ఎన్ని నిజాలు చెప్పాడన్నది ముఖ్యం" – ఆరుద్ర
- "మినీకవిత ఉచ్ఛ్వాసం క్లుప్తత, నిశ్వాసం ధ్వని" – అద్దేపల్లి రామమోహన రావు
- "సున్నితంగా చురకలు వేస్తూ, వాస్తవాన్ని తెలియజేస్తూ, గుణపాఠం చెప్పే కవితా గణం కలవి మినీ కవితలు " – డా. ద్వా. నా. శాస్త్రి
- "ఒక తొలకరి మెరుపు, మెరుపు అనేది మెరిసిన తర్వాత నిలవదు. వెంటనే అదృశ్యం అయిపోతుంది. కాని మినీకవిత తనను వినిపించి మాయమైపోదు నిలిచి పోతుంది. కనుక అదొక స్థిరమైన తొలకరి మెరుపు" – సంజీవ దేవ్

## వ్యాసరూప ప్రశ్నలు

**1. మినీకవితా లక్షణాలను సోదాహరణంగా వివరించండి?**

**జవాబు:**

సంక్షిప్తంగా, బలంగా, వ్యంగ్యంగా భావాన్ని చెప్పడానికి మినీకవిత ఉద్భవించింది. మినీకవితలు ' హనీకవితలు' అని కీర్తి పొందాయి. ఆ మినీ కవితా లక్షణాల ఉదాహరణలు...

**మినీ కవితా లక్షణాలు :** ఈ లక్షణ లక్ష్యాలను అవగాహన చేసుకోవడం ద్వారా మినీ కవితలు రాయగలమనే విశ్వాసం పెరుగుతుంది. వాటిని పరిశీలిద్దాం.

1. **సంక్షిప్తత :** "వీలైనంత తక్కువ పదాలు, పాదాల్లో రాయడం మినీకవిత జీవలక్షణం " జె.పి శీర్షికతో కాళోజి రాసిన ఈ కవిత జయ ప్రకాష్ నారాయణ ఆదర్శ జీవితాన్ని మూడు పాదాలు, ఆరుపదాలతో చెప్పింది.

"పుటక నీది
చావు నీది
బతుకంతా దేశానిది"

అదే విధంగా "జీవితం" అనే పేరుతో చంద్రసేన్ రాసిన మినీకవిత

"కన్ను తెరిస్తే జననం
కన్ను మూస్తే మరణం
రెప్పపాటేకదా ప్రయాణం"

ఒక బరువైన తాత్త్విక విషయాన్ని కూడా ఎంతో సంక్షిప్తత, సరళంగా మానవ జీవితాన్ని వ్యాఖ్యానించింది ఈ మినీ కవిత.

2. **నవ్యశైలి :** మినీ కవితలో అక్షరానికి బదులు మరొక అక్షరాన్ని పదానికి బదులు మరొక పదాన్ని, శబ్దానికి బదులు మరొక శబ్దాన్ని ప్రయోగించడానికి వీల్లేని బిగువైన శైలితో ఉండాలి. అలిశెట్టి ప్రభాకర్ 'వేశ్య' గురించి వ్రాసిన కవిత బిగువైన శైలితో ఉంటుంది.

"తను శవమై
ఒకరికి వశమై

Rahul Publications

తనువు పుండై

ఒకరికి పండై

ఎప్పుడూ ఎడారై

ఎందరికో ఒయాసిస్సై

ఒక వేశ్య దుస్థితిని ఇంత వేదనాత్మకంగా చిత్రించిన కవిత మరొకటి ఉండదని విమర్శకులు సైతం ప్రశంసించారు. పై కవితా పాదాల్లోంచి ఏ ఒక్క పదాన్ని కూడా తీసేయలేనంత బిగువైన శైలితో రాయబడింది. ఈ మినీ కవిత.

**3) భావ నవ్యత**

కవి తను చెప్పదల్చుకున్న విషయం పాతదైనా దాన్ని కొత్తగా ఆలోచించి వ్యక్త పరచాలి.కొత్త ఉపమానాలతో, ఊహలతో ప్రకటించాలి. సముద్రంలోని కెరటాలను అందరం చూస్తూనే ఉంటాం. ఆచార్య భావన్ అనే కవి కెరటాన్ని కొత్త ఆలోచనలతో కవిత్వీకరించాడు.

"కెరటం

నా ఆదర్శం

లేచి పడినందుకు కాదు

పడినా లేచినందుకు"

కెరటాల పైకి లేస్తూ పడుతూ వుండే సహజమైన క్రియలోంచి కవికొత్త సందేహాన్ని అందించాడు. మనిషి ఓటమిలో క్రుంగిపోకుండా నిరంతర ప్రయత్నాలతో విజయాన్ని అందుకోవచ్చనే గొప్ప పోరాట స్ఫూర్తిని ఈమినీ కవిత అందిస్తుంది. పడిలేచే కెరటాల్ని చూస్తూ కొత్త ఊహను, సానుకూల ఆలోచనను చేశాడు కవి.

**4) భావ గాంభీర్యం**

పైకి స్వల్పమైన విషయంగా అనిపించినా లోతైన అంతరార్థంతో గంభీరంగా ఉండే లక్షణాన్ని కలిగి ఉంటుంది. స్వల్ప పఠనాకాలంలోనే ఒక వెంటాడే భావాన్ని వ్యక్తీకరిస్తుంది.

"చిన్నప్పుడు

అన్నం తిననని మారాం చేశాడు

పెద్దయ్యాక

అన్నం పెట్టనని మారాం చేస్తున్నాడు"

హృదయాలను కలచి వేసే వర్తమాన విషాదాన్ని ఈ మినికవిత రుచి చూపిస్తుంది.

**5) చమత్కారం**

యాంత్రికమైన జీవన గమనంలో చమత్కారం హృదయోల్లాసం కలిగిస్తుంది. సంభాషణలోగాని, ప్రసంగంలో గాని చమత్కారం చూపించే లక్షణాన్ని కల్గి ఉంటుంది.

"అతగానికి

పెళ్ళామే ప్రపంచం

అందుకే



Rahul Publications

ప్రపంచం మీద అలిగి

పెళ్ళాం మీద అరుస్తాడు"

పురుషుల ఆధిపత్యాన్ని, భర్తల మనస్తత్వాన్ని వ్యంగ్యంగా తెలుపుతుంది. ఈ మినీకవిత 'నువ్వే నా ప్రపంచం తమభార్యలపై అని ప్రేమ ఒలకబోసే భర్తలు ఎవరిపై కోపం వచ్చినా భార్యమేదో కోప్పడుతారు" అంటూ జి. శారద అనే కవయిత్రి ఈ మినీ కవిత రాయడం విశేషం. అదే విధంగా భాషాపరమైన ప్రయోగాలతోను భావ చమత్కారాన్ని పుట్టించవచ్చు.

"పులి, సింహం

క్రూర జంతువులు

గొర్రె, మేక

కూర జంతువులు" –

చిన్న పద ప్రయోగం ఎంత చమత్కారం అందించింది. 'క్రూ' లో ఉన్న 'క్రా' వడి తీసివేయడం ద్వారా మసాలపూరిత చమత్కారం కలిగించాడు కవి 'రసరాజు'

**6) ధ్వని**

"కవిత్వం ప్రధానంగా ధ్వన్యాత్మకం" కవిత్వంలో వాచ్యార్థం కంటే వ్యంగ్యార్థమే కావ్య విశేషంగా ఆలం కార్మికులు ప్రస్తుతించారు. కవిత్వంలో చెప్పిన విషయాని కన్నా చెప్పని విషయాలు మనసును తాకితే అది ధ్వని అవుతుంది. "ఒకే ఒక్క భావాన్ని సాధ్యమైనంత శక్తి వంతంగా హృదయంలో ముద్రపడేట్లు ధ్వని పూర్వకంగా చెప్పడానికి సాధ్యపడే ప్రక్రియ మినీ కవిత" అని జి.వి. సుబ్రమణ్యం అన్నాడు. వై. శివకుమార్ 'పత్రిక' అనే మినీ కవితలో

" ఉదయాన్నే

రెక్కలు కట్టుకొని

వాలుతుంది

రక్తపు మరకలతో" –

అంటూ సమాజంలో జరిగే ఎన్నో రక్త సిక్తమైన భీభత్సమైన వార్తలతో నిండిపోయి కనిపిస్తుంది. నిత్యం ఈ విషయాన్ని కవి ధ్వన్యాత్మకంగా వ్యక్తీకరించాడు.

**7) శీర్షిక**

శీర్షిక ఉన్నా, లేకపోయినా మినీ కవితలు అనుభూతిని కలిగిస్తాయి. కొన్ని కవితల్లో శీర్షిక కీలకపదమై అంతరార్థాన్ని సూచిస్తుంది. నక్క, పులి చంపమని ప్రకటించి, ప్రమాణం చేస్తే గొర్రెలు, పుర్రెలు ఊపుతున్నాయని చెప్పిన మినీ కవితకు శీర్షిక 'రాజకీయం" ఈ శీర్షిక రాజకీయ నాయకుల స్వభావం తెలుపుతుంది.

"ఒక నక్క

ప్రమాణ స్వీకారం చేసిందట

ఇంకెవర్నీ వంచించనని

ఒక పులి

పశ్చాత్తాపం ప్రకటించిందట



Rahul Publications

తోటి జంతువుల్ని సంహరించినందుకు

ఈ కట్టు కథవిని

గొర్రెలింకా

పుర్రెలూపుతూనే ఉన్నాయ్!"

**8) కొసమెరుపు**

మినీ కవితలోని చివరి పదంగాని, వాక్యంగాని కవిత మొత్తానికి వెలుగునిస్తుంది. మాతృమూర్తి గొప్పతనాన్ని చెప్పే మినీ కవిత ఇది చివరి పదం అర్థస్ఫూర్తి కలుగుతుంది.

"తినడానికి

మూడే రొట్టెలున్నప్పుడు

తినేవాళ్ళు

నలుగురయినప్పుడు

తనకు ఆకలి లేదనే వ్యక్తి

తప్పకుండా అయ్యుంటుంది

మాతృమూర్తి" –

శబ్దానికి ఉన్న రెండుర్థాలను ఉపయోగిస్తూ, కొత్త ఉపమానాలతో, నిర్వచనాలతో మినీ కవితలు అధికంగా వచ్చాయి.

మినీ కవితల్లో వస్తు వైవిధ్యం అధికంగా ఉంది. అన్నీ సామాజిక విషయాలపై మినీ కవితలు వచ్చాయి. కవులందరూ మినీ కవితలు వ్రాసినవారే స్వల్పకాలంలో పఠితుల హృదయంపై గాఢమైన కవితానుభూతిని కలిగించే కవితాప్రక్రియ మినీ కవిత అనవసర పదాలు, వర్ణనలు, పునరుక్తులు లేకుండా కొత్త భావనలు మినీ కవితలో కవితలో కనిపిస్తాయి. రావి రంగారావు "పిల్లలలో మినీ కవిత్వరచనా నైపుణ్యాలు" అనే అంశంపై పరిశోధన చేసి, మాతృభాషా అధ్యాపకులు ప్రోత్సహిస్తే విద్యార్థులు మంచి కవులుగా ఎదుగుతారని నిరూపించారు.

Rahul Publications

## బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. మినీ కవిత ఆవిర్భవించిన దశకం. (ఆ)

    (అ) 1960 (ఆ) 1970

    (ఇ) 1980 (ఈ) 1990

2. క్రింది వాటిలో మినీ కవిత లక్షణం కానిది. (ఆ)

    (అ) సంక్షిప్తత (ఆ) ఛందస్సు

    (ఇ) ధ్వని (ఈ) నవ్యశైలి

3. తక్కువ పదాలతో ఎక్కువ భావాన్ని తెల్పేది. (అ)

    (అ) సంక్షిప్తత (ఆ) భావనవ్యత

    (ఇ) నవ్యశైలి (ఈ) శీర్షిక

4. కవితలోని "కొసమెరుపు" అంటే (అ)

    (అ) చివరి పదం లేదా వాక్యం (ఆ) మొదటి వాక్యం

    (ఇ) మధ్యభాగం (ఈ) ఏదీకాదు

5. మినీ కవితలో అంత ప్రాముఖ్యం లేనిది (అ)

    (అ) శీర్షిక (ఆ) భావం

    (ఇ) ముగింపు (ఈ) శైలి

Rahul Publications

## ఖాళీలను పూరించండి

1. 1970 దశకంలో ___________ ఆవిర్భవించింది.
2. కొల్లూరి సంపాదకత్వంలో ___________ అనే గ్రంథం వెలువడింది.
3. తన కవితలకు తానే బొమ్మలు గీసిన కవి ___________
4. సంక్షిప్తంగా, బలంగా, వ్యంగ్యంగా ఉండే కవిత్వం ___________
5. మినీ కవితలో ముఖ్యంగా ___________ కనిపించాలి.

### సమాధానాలు

1) మినీ కవిత

2) మినీ కవితా విప్లవం

3) అలిశెట్టి ప్రభాకర్

4) మినీ కవిత

5) భావ గాంభీర్యం

# లఘు సమాధాన ప్రశ్నలు

**1. మినీ కవిత గూర్చి ఆరుద్ర ఏమన్నారు?**

**జవాబు:**

"ఎన్ని గజాలు రాశామన్నది కాదు ముఖ్యం ఎన్ని నిజాలు చెప్పామన్నది ముఖ్యం

**2. మినీ కవిత యొక్క జీవ లక్షణమేది?**

**జవాబు:**

సంక్షిప్తత మినీ కవిత యొక్క జీవ లక్షణం.

**3. అద్దేపల్లి రామ్మోహన్‌రావు మినీ కవితను ఏమని నిర్వచించాడు?**

**జవాబు:**

మినీ కవిత ఉచ్ఛ్వాస్వల సంక్షిప్తత, నిశ్వాసం ధ్వని అని నిర్వచించాడు.

Rahul Publications

## 2. హైకూ

### పాఠ్యభాగ సారాంశం

ఆధునిక సాహిత్య ప్రక్రియల్లో 'హైకూ' ఒకటి. ఈ ప్రక్రియ మొదట జపాన్ దేశంలో మొదట ప్రారంభమైనప్పటికి. భారతదేశముకు చేరి ప్రసిద్ధి పొందింది. హైకూ నిర్వచనం, లక్షణాలు, కొన్ని హైకూలను విశ్లేషించి తెలపడమే ఈ పాఠ్యభాగ ఉద్దేశం.

హైకూ అనగా మూడు పాదాలు పదిహేడు అక్షరాలతో కవితా సౌందర్యాన్ని సాక్షాత్కరింపచేయడమే. ప్రకృతిలో దాగి ఉన్న సౌందర్యాత్మక దృశ్యాలను కళ్ళముందు కదలాడేలా చేసే అక్షర మాధ్యమమే "హైకూ"

బౌద్ధ తాత్వికుడు బోధిధర్ముడు బోధించిన కళాత్మక రహస్యాలను, జ్ఞానబోధను 'జెన్' బౌద్ధంగా ప్రచారం పొందింది. "జెన్" అనగా ధ్యానం. ఎక్కడో కొండగుహల్లో, అడవుల్లో కళ్ళుమూసుకొని ఏకాగ్రతతో చేసే తపోధ్యానం కాదిది. లౌకిక జీవనం సాగిస్తూనే ప్రకృతిలో తాదాత్మ్యము చెందడమే 'జెన్' మార్గంలోని లక్షణం. జెన్ బౌద్ధంలో అనుభవసారం పొంది ఎదిగిన పరిణితి కలిగిన శిష్యునికి, గురువుకు మధ్య మార్మిక అనుభూతితో జరిగే కవితాత్మక సంభాషణనే 'హైకూ' అని పరిగణించవచ్చు. ప్రాకృతికమైన వస్తువులు, ప్రకృతిలోని సున్నితాంశాలు, రెప్పపాటులో జరిగే ప్రాకృతిక పరిమాణాలు, ఊహించని సౌందర్యాత్మక ప్రకృతి దృశ్యాలతో కలిగే తాత్విక అనుభూతి, అనుభవం మనకు హైకూ అందిస్తుంది. 17వ శతాబ్దంలో 'బషో' హైకూ కవితా ప్రక్రియ వికాసానికి తోడ్పడినాడు. అందుకే బషోను "హైకూ కవితాపితామహుడు' అని ప్రసిద్ధి పొందాడు. 'బషో' రచించిన హైకూలను పరిశీలిస్తే మనకు అవగాహన కలుగుతుంది.

పాతకోనేరు
కప్ప దుమికింది
నీళ్ళ చప్పుడు

ఈ హైకూను మొదటిసారి విన్నా, చదివినా ఇందులో 'ఏముంది లే' అనే అనుమానం (సందేహం) కలుగుతుంది. ప్రకృతి సహజమైన ఒక దృశ్యానుభవాన్ని మాత్రమే చూపిస్తుంది. ఈ 'హైకూ'లో నిశ్చలమైన నీరు జడత్వానికి ప్రతీక, కప్పదుమకడం చైతన్యం నీళ్ళచప్పుడు మన స్పందన. ఈ ప్రకంపన ధ్యానానుభవాన్ని అందిస్తుంది. ఇది ఒక పద చిత్రము, ఈ పద చిత్రమే హైకూకు ప్రాణం. కవి అనుభూతి పద చిత్రంగా మారి, పాఠకునికి అనుభూతిని కలిగిస్తుంది. వీటికి వ్యాఖ్యానం అవసరం లేదు. ఎవరికి వారే అర్థం చేసుకొని అనుభవం తాలూకు అనుభూతి పొందుతారు. పాఠకుల్లో కూడా కవి లాంటి సౌందర్యాత్మక తాత్విక అనుభూతిని కలిగిస్తుంది.

భారతీయ సాహిత్యంలో విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ హైకూల ప్రభావంతో రాసిన పద్యాలను "Fire fles" అనే పేరుతో ప్రచురించాడు. ఆ తరువాత 1965 లో గుజరాతీ కవి 'స్నేహరశ్మి' హైకూ పేరుతో కవితలు రచించాడు.

తెలుగులో హైకూలు రచించక ముందే ఆ ప్రస్తావన ఉంది. దువ్వూరి రామిరెడ్డి 1923లో 'మర్మకవిత్వం' అనే వ్యాసంలో (Hookky) 'హోక్కు' అనే పేరుతో హైకూను ప్రస్తావించాడు. కట్టమంచి రామలింగారెడ్డి, రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ అనువదించిన ' శ్రీ శాలివాహన గాథా సప్తశతి సారం" గ్రంధానికి ముందుమాట రాస్తూ గాథా సప్తశతి లోని కవితా పాదాల్లో హైకూ ఛాయలు ఉన్నాయన్నాడు. శ్రీ సంజీవ్‌దేవ్ కూడా హైకూను పేర్కొన్నాడు.

1983 లో ఇస్మాయిల్ రవూఫ్ 'అంతర్నేత్రం' కవితా సంపుటి పీఠికతో హైకూ లక్షణాలు, తాత్వికతను సృష్టంగా చెప్పాడు. 1986లో వాడ్రేవు చినవీరభద్రుడు తన 'నిర్వికల్ప సంగీతం' చివరలో 'విశ్వవీణ' శీర్షికతో విదేశీభాషల కవితలను పరిచయం చేశాడు.

తెలుగులో మొదటగా జపనీస్ లక్షణాలకు అనుగుణంగా హైకూలు రచించినది గాలి నాసర రెడ్డి, ఈయన 1990లో మార్చి 4న ఆంధ్ర భూమి దినపత్రిక ఆదివారం అనుబంధంలో ప్రచురించిన హైకూలు తెలుగులో వెలువడిన తొలి స్వతంత్ర హైకూలుగా విమర్శకులు గుర్తించారు. 1991-94 లో ఇస్మాయిల్ 'పోయెట్రీ బులెటిన్ కంజీర" 7వ సంచిక, గాలి నాసర రెడ్డి అనువదించిన నూరు జపనీస్ హైకూలతో ప్రత్యేక సంచికను ప్రచురించింది. 1991లో పెన్నా శివరామకృష్ణ ' రహస్యద్వారం' అనే హైకూ సంపుటిని వెలువరించారు.

**నిర్వచనాలు**

- "హైకూ మెరుపు తీగవలె మనలను క్రమ్మి అందు అంధకారమును పారద్రోలి నూతన లోకమును హఠాత్తుగా గోచరింప చేయవలయును". - కట్టమంచి రామలింగారెడ్డి
- "హైకూ అంటే చంద్రుణ్ణి చూపించే వేలు. ఏరు దాటాక దిగ విడిచే తెప్ప, చంద్రుణ్ణి చూపించాక వేలు అవసరం లేదు. తనని తాను రద్దు చేసుకుని స్వతసిద్ధి వస్తుతత్త్వాన్ని ఆవిష్కరించడం హైకూ ప్రత్యేక లక్షణం " - ఇస్మాయిల్
- " ప్రకృతిపై కలిగిన మమకారాన్ని మనిషి తనదైన ప్రేమానురాగాలతో అవ్యక్తమైన, అలౌకికమైన హృదయ స్పందనల్ని, అనుభూతుల్ని అభివ్యక్తీకరించే వికాసహేతువైన కవితా సాధనం హైకూ" - సోనో ఉచిద

**హైకూ లక్షణాలు**

- హైకూకు మూడు పాదాలు, పదిహేడు అక్షరాలు ఉండాలి. కానీ తెలుగులో అక్షర నియమం సాధ్యం కాదు.
- సంక్షిప్త రూపం, అర్థవిస్తృతి, అర్థ గాంభీర్యం
- శీర్షికా రాహిత్యం
- ప్రకృతి సౌందర్య వైచిత్రి
- జీవన తాత్త్వికావిష్కరణ
- అనుభూతి కేంద్రం
- కొత్తఊహ, అభివ్యక్తి నైశిత్యం
- పదాలతో దృశ్యానుభవం
- సమకాలీన పరిణామాలు
- అల్పవస్తువు, అనల్ప వర్ణన
- స్థలకాల ఐక్యత

హైకూ తాత్త్విక నేపథ్య, లక్షణాలకు అనుగుణమైన కొన్ని హైకూల

**విశ్లేషణ**

1. "ఎండు కొమ్మపై
ఒంటరిగా ఓ కాకి
శిశిర సంధ్య" - బషో

Rahul Publications

ఈ హైకూలోని పద చిత్రంలో మూడు వస్తువులున్నాయి. 1. ఎండిపోయిన కొమ్మ 2. ఒంటరి కాకి 3. చలికాలపు సంధ్య – ఈ మూడు ఒకే రకమైన అనుభూతిని ప్రసరిస్తున్నాయి.

" ఈ మూడు వస్తువుల ద్వారానే ఆ హైకూలోని చలికాలం సాయంత్రం ఒంటరి తనపు దిగులును అనుభూతించగల్గుతున్నాం" అని ఇస్మాయిల్ అన్నాడు.

2. "నదిలో ఈత

చంద్రుని శకలాలు

గుచ్చుకుంటాయి" – గాలి నాసర రెడ్డి

ముందుగా ఈ హైకూని చదవగానే అర్థం కాదు. కొంత ప్రశాంత ధ్యానస్థితిలోకి వెళ్ళి చూడాలి. " ఒక వెన్నెల రాత్రి చంద్రుడు నది నీళ్ళలో నిశ్చల ప్రతిబింబంగా కనిపిస్తున్నాడు. ఈత కోసం నదిలోకి దిగగానే నీళ్ళు కదిలి చంద్రుడు ముక్కలవుతాడు. భావుకుడైన పాఠకుడికి ఆ చంద్రుని శకలాలే గుచ్చుకుంటాయి. హైకూ రాసే కవి పాఠకుడిని తక్కువ అంచనా వేయకుండా తనకంటే కూడా గొప్ప ఊహాశక్తి శాలిగా భావిస్తాడు.

3. "పచ్చిక మొలిచింది

బాటను కప్పేసింది మళ్ళీ

ఎన్ని వందల కాళ్ళవసరమో" – ఇస్మాయిల్

హైకూల్లో ఉండాల్సిన ధ్వని, ప్రతీక ఇందులో కనిపిస్తాయి. 'మానవ సంచారం లేని మైదానంలో మొలిచిన పచ్చిక దారిని మాయం చేసింది. మనిషి చైతన్యంతో వేసే అడుగు కొత్తబాటను ఏర్పాటు చేస్తుంది." అని కవి సగం భావాన్ని మాత్రమే చెబుతాడు. మిగతా ఖాళీని పఠిత తన అనుభవంతో పూరించుకొని అనుభూతి స్థాయిని అందుకోవాలి.

హైకూ శిల్పనిర్మాణంలో అనేక పరిమితులు ఉన్నాయి. పసివాడు గీతలు గీసినంత అమాయకంగా హైకూ కవి ఊహలను అలంకార రహితంగా, శబ్దాడంబరాలు లేకుండా అల్లుకుంటాడు. బరువైన ఓడను సన్నటి దారంతో కట్టి లాగినట్లుగా కవి వస్తు సముదాయాలు, అల్పప్రాణ సమూహం నుండే 'కాదేది కవితకనర్హం' అన్నట్లుగా జీవన మూలాల అన్వేషణ చేస్తే, అనంతాకాశంలోని చంద్రుడు, నక్షత్రాలు, భూమి మీద చీమ, దోమ, బల్లి, సముద్రంలోని చేప, చిట్టి పడవ, ఎండుటాకు, కూలిన గోడ, రాలిన ఆకు, విరిగిన కర్ర, ఎండిన కాలువ, పక్షిఈక వరకు హైకూ కవి వస్తువులే.

4. "కొవ్వొత్తికి తీరనిదుఃఖం

తన కన్నీటిలోనే

తనువు చాలించింది." – పెన్నా శివరామకృష్ణ

కరిగిపోయే కొవ్వొత్తి సహజ పరిణామాన్ని హైకూకవి భిన్న దృష్టితో, కొత్త ఊహతో చెబుతాడు. ఉత్ప్రేక్షతో ఊహాశక్తిని మేల్కొల్పుతాడు.

5. "తమ రొదనంతా

చీకటికి ఆపాదిస్తూ

కీచురాళ్ళు" – పులిపాటి పరమేశ్వరి

Rahul Publications

హైకూ ప్రక్రియ కేవలం తాత్త్విక విషయాల తీవ్రతతోనో, మార్మిక అంశాలతోనే నిండి ఉంటుందనే అపోహ ఉంది. అది నిజం కాదు. హైకూలోనూ హాస్య, వ్యంగ్యాలు కనిపిస్తాయి.

6. "బోసినవ్వుల

పోటీ

తాతకీ పాపకీ" – దాట్ల దేవదానం రాజు

ఆహ్లాదాన్ని, ఆరోగ్యకరమైన హాస్యాన్ని పండించడంలోనూ హైకూ నిర్మాణం అనువుగా ఉంటుంది. హైకూ సున్నితమైన ప్రేమ భావనలను ముగ్ధంగా వ్యక్తీకరిస్తుంది.

7. "గోరింటాకు

పెట్టింది చేతికి

ఎరుపెక్కాయి బుగ్గలు" – రూప్‌కుమార్ డబ్బీకార్

ఇందులోని సున్నితమైన ప్రణయ స్పర్శ హైకూలోని వైయక్తిక అనుభూతికి పతాక స్థాయీభావానికి నిదర్శనంగా చెప్పుకోవచ్చు.

తెలుగు కవిత్వ చరిత్రలో హైకూప్రక్రియ తనదైన ప్రత్యేక అస్తిత్వాన్ని నిలబెట్టుకుంది. ఎందరో కవులు తమ భావావేగాన్ని హైకూ ద్వారా వ్యక్తపరిచి హైకూ ప్రక్రియను సుసంపన్నం చేశారు. ఇస్మాయిల్, గాలినాసర రెడ్డి, బి.వి.వి ప్రసాద్ తదితరులు ఉత్తమమైన హైకూలు రాశారు. తలతోటి పృథ్వీరాజ్ 'ఇండియన్ హైకూ క్లబ్' ఏర్పాటు చేసి, మాసపత్రికను స్థాపించి హైకూ నిర్మాణరీతులపై కార్యశాల వంటి ఒక వేదిక ఏర్పాటు చేశాడు.

'జెన్‌బౌద్ధంలోఒక ప్రహేళిక ఉంది. శిష్యుడు గురువుగారిని ప్రశ్నించాడు. " స్వామీ తమరింత స్పష్టంగా ఎలా చూడగలుగుతున్నారు? దానికి సమాధానంగా "కళ్ళు మూసుకున్నాను కనుక" అన్నాడు గురువు. "బైట కళ్ళు మూసుకుని, లోన కళ్ళు తెరిస్తే కాని హైకూను రాయలేం" అంటారు. విశ్లేషకులు.

Rahul Publications

## సంగ్రహ సమాధాన ప్రశ్నలు

**1. హైకూల ఆవిర్భావ చరిత్రను వివరించండి?**

**జవాబు:**

భారతదేశంలో పుట్టిన బౌద్ధం ఆసియా, దేశమంతా వ్యాపించింది. బౌద్ధ తాత్త్వికుడు బోధి ధర్ముని ధ్యాన బోధ చైనాలోని 'చాన్' బౌద్ధంగాను, జపాన్‌లో జెన్ బౌద్ధంగాను ప్రసిద్ధి పొందింది ఈజెన్ బౌద్ధ తాత్వికతా ప్రభావంతో జపాన్‌లో పుట్టిన హైకూతో మూడు పాదాలు, పదిహేడు అక్షరాలు ఉంటాయి. ఈ హైకూలు అగోచర దృశ్యానుభవాలను, గొప్ప అనుభూతిని, తాత్త్వికతను కలిగిస్తాయి.

ఆధునిక సాహిత్య ప్రక్రియల్లో 'హైకూ' ఒకటి. ఈ ప్రక్రియ మొదట జపాన్ దేశంలో మొదట ప్రారంభమైనప్పటికి. భారతదేశముకు చేరి ప్రసిద్ధి పొందింది. హైకూ నిర్వచనం, లక్షణాలు, కొన్ని హైకూలను విశ్లేషించి తెలపడమే ఈ పాఠ్యభాగ ఉద్దేశం.

హైకూ అనగా మూడు పాదాలు పదిహేడు అక్షరాలతో కవితా సౌందర్యాన్ని సాక్షాత్కరింపచేయడమే. ప్రకృతిలో దాగి ఉన్న సౌందర్యాత్మక దృశ్యాలను కళ్ళముందు కదలాడేలా చేసే అక్షర మాధ్యమమే "హైకూ"

బౌద్ధ తాత్వికుడు బోధిధర్ముడు బోధించిన కళాత్మక రహస్యాలను, జ్ఞానబోధను 'జెన్' బౌద్ధంగా ప్రచారం పొందింది. "జెన్" అనగా ధ్యానం. ఎక్కడో కొండగుహల్లో, అడవుల్లో కళ్ళుమూసుకొని ఏకాగ్రతతో చేసే తపోధ్యానం కాదిది. లౌకిక జీవనం సాగిస్తూనే ప్రకృతిలో తాదాత్మ్యము చెందడమే 'జెన్' మార్గంలోని లక్షణం. జెన్ బౌద్ధంలో అనుభవసారం పొంది ఎదిగిన పరిణితి కలిగిన శిష్యునికి, గురువుకు మధ్య మార్మిక అనుభూతితో జరిగే కవితాత్మక సంభాషణనే 'హైకూ' అని పరిగణించవచ్చు. ప్రాకృతికమైన వస్తువులు, ప్రకృతిలోని సున్నితాంశాలు, రెప్పపాటులో జరిగే ప్రాకృతిక పరిమాణాలు, ఊహించని సౌందర్యాత్మక ప్రకృతి దృశ్యాలతో కలిగే తాత్విక అనుభూతి, అనుభవం మనకు హైకూ అందిస్తుంది. 17వ శతాబ్దంలో 'బషో' హైకూ కవితా ప్రక్రియ వికాసానికి తోడ్పడినాడు. అందుకే బషోను "హైకూ కవితాపితామహుడు' అని ప్రసిద్ధి పొందాడు. 'బషో' రచించిన హైకూలను పరిశీలిస్తే మనకు అవగాహన కలుగుతుంది.

పాతకోనేరు
కప్ప దుమికింది
నీళ్ళ చప్పుడు

ఈ హైకూను మొదటిసారి విన్నా, చదివినా ఇందులో 'ఏముంది లే' అనే అనుమానం (సందేహం) కలుగుతుంది. ప్రకృతి సహజమైన ఒక దృశ్యానుభవాన్ని మాత్రమే చూపిస్తుంది. ఈ 'హైకూ'లో నిశ్చలమైన నీరు జడత్వానికి ప్రతీక, కప్పదుమకడం చైతన్యం నీళ్ళచప్పుడు మన స్పందన. ఈ ప్రకంపన ధ్యానానుభవాన్ని అందిస్తుంది. ఇది ఒక పద చిత్రము, ఈ పద చిత్రమే హైకూకు ప్రాణం. కవి అనుభూతి పద చిత్రంగా మారి, పాఠకునికి అనుభూతిని కలిగిస్తుంది. వీటికి వ్యాఖ్యానం అవసరం లేదు. ఎవరికి వారే అర్థం చేసుకొని అనుభవం తాలూకు అనుభూతి పొందుతారు. పాఠకుల్లో కూడా కవి లాంటి సౌందర్యాత్మక తాత్విక అనుభూతిని కలిగిస్తుంది.

భారతీయ సాహిత్యంలో విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ హైకూల ప్రభావంతో రాసిన పద్యాలను "Fire fles" అనే పేరుతో ప్రచురించాడు. ఆ తరువాత 1965 లో గుజరాతీ కవి 'స్నేహరశ్మి' హైకూ పేరుతో కవితలు రచించాడు.

**2. హైకూలను నిర్వచించి, లక్షణాలను తెలపండి?**

**జవాబు:**

**నిర్వచనాలు**

- "హైకూ మెరుపు తీగవలె మనలను క్రమ్మి అందు అంధకారమును పారద్రోలి నూతన లోకమును హఠాత్తుగా గోచరింప చేయవలయును". – కట్టమంచి రామలింగారెడ్డి
- "హైకూ అంటే చంద్రుణ్ణి చూపించే వేలు. ఏరు దాటాక దిగ విడిచే తెప్ప, చంద్రుణ్ణి చూపించాక వేలు అవసరం లేదు. తనని తాను రద్దు చేసుకుని స్వతసిద్ధి వస్తుతత్వాన్ని ఆవిష్కరించడం హైకూ ప్రత్యేక లక్షణం " – ఇస్మాయిల్
- " ప్రకృతిపై కలిగిన మమకారాన్ని మనిషి తనదైన ప్రేమానురాగాలతో అవ్యక్తమైన, అలౌకికమైన హృదయ స్పందనల్ని, అనుభూతుల్ని అభివ్యక్తీకరించే వికాసహేతువైన కవితా సాధనం హైకూ" – సోనో ఉచిడ

**హైకూ లక్షణాలు**

- హైకూకు మూడు పాదాలు, పదిహేడు అక్షరాలు ఉండాలి. కానీ తెలుగులో అక్షర నియమం సాధ్యం కాదు.
- సంక్షిప్త రూపం, అర్థవిస్తృతి, అర్థ గాంభీర్యం
- శీర్షికా రాహిత్యం
- ప్రకృతి సౌందర్య వైచిత్రి
- జీవన తాత్త్వికావిష్కరణ



Rahul Publications

- అనుభూతి కేంద్రం
- కొత్తఊహ, అభివ్యక్తి నైశిత్యం
- పదాలతో దృశ్యానుభవం
- సమకాలీన పరిణామాలు
- అల్పవస్తువు, అనల్ప వర్ణన
- స్థలకాల ఐక్యత

## వ్యాసరూప ప్రశ్నలు

**1. తాత్త్విక, హాస్య వ్యంగ్య లక్షణాలకు అనుగుణమైన హైకూలను మీ పాఠ్యభాగం ఆధారంగా విశ్లేషించండి?**

**జవాబు:**

హైకూ తాత్త్విక నేపథ్య, లక్షణాలకు అనుగుణమైన కొన్ని హైకూల

**విశ్లేషణ**

1. "ఎండు కొమ్మపై
ఒంటరిగా ఓ కాకి
శిశిర సంధ్య" – బషో

ఈ హైకూలోని పద చిత్రంలో మూడు వస్తువులున్నాయి. 1. ఎండిపోయిన కొమ్మ 2. ఒంటరి కాకి 3. చలికాలపు సంధ్య – ఈ మూడు ఒకే రకమైన అనుభూతిని ప్రసరిస్తున్నాయి.

" ఈ మూడు వస్తువుల ద్వారానే ఆ హైకూలోని చలికాలం సాయంత్రం ఒంటరి తనపు దిగులును అనుభూతించగల్గుతున్నాం" అని ఇస్మాయిల్ అన్నాడు.

2. "నదిలో ఈత
చంద్రుని శకలాలు
గుచ్చుకుంటాయి" – గాలి నాసర రెడ్డి

ముందుగా ఈ హైకూని చదవగానే అర్థం కాదు. కొంత ప్రశాంత ధ్యానస్థితిలోకి వెళ్ళి చూడాలి. " ఒక వెన్నెల రాత్రి చంద్రుడు నది నీళ్ళలో నిశ్చల ప్రతిబింబంగా కనిపిస్తున్నాడు. ఈత కోసం నదిలోకి దిగగానే నీళ్ళు కదిలి చంద్రుడు ముక్కలవుతాడు. భావుకుడైన పాఠకుడికి ఆ చంద్రుని శకలాలే గుచ్చుకుంటాయి. హైకూ రాసే కవి పాఠకుడిని తక్కువ అంచనా వేయకుండా తనకంటే కూడా గొప్ప ఊహాశక్తి శాలిగా భావిస్తాడు.

3. "పచ్చిక మొలిచింది
బాటను కప్పేసింది మళ్ళీ
ఎన్ని వందల కాళ్ళవసరమో" – ఇస్మాయిల్

హైకూల్లో ఉండాల్సిన ధ్వని, ప్రతీక ఇందులో కనిపిస్తాయి. 'మానవ సంచారం లేని మైదానంలో మొలిచిన పచ్చిక దారిని మాయం చేసింది. మనిషి చైతన్యంతో వేసే అడుగు కొత్తబాటను ఏర్పాటు చేస్తుంది." అని కవి సగం భావాన్ని మాత్రమే చెబుతాడు. మిగతా ఖాళీని పఠిత తన అనుభవంతో పూరించుకొని అనుభూతి స్థాయిని అందుకోవాలి.

Rahul Publications

హైకూ శిల్పనిర్మాణంలో అనేక పరిమితులు ఉన్నాయి. పసివాడు గీతలు గీసినంత అమాయకంగా హైకూ కవి ఊహలను అలంకార రహితంగా, శబ్దాడంబరాలు లేకుండా అల్లుకుంటాడు. బరువైన ఓడను సన్నటి దారంతో కట్టి లాగినట్లుగా కవి వస్తు సముదాయాలు, అల్పప్రాణ సమూహం నుండే 'కాదేది కవితకనర్హం' అన్నట్లుగా జీవన మూలాల అన్వేషణ చేస్తే, అనంతాకాశంలోని చంద్రుడు, నక్షత్రాలు, భూమి మీద చీమ, దోమ, బల్లి, సముద్రంలోని చేప, చిట్టి పడవ, ఎండుటాకు, కూలిన గోడ, రాలిన ఆకు, విరిగిన కర్ర, ఎండిన కాలువ, పక్షిఈక వరకు హైకూ కవి వస్తువులే.

4. "కొవ్వొత్తికి తీరనిదుఃఖం
తన కన్నీటిలోనే
తనువు చాలించింది." – పెన్నా శివరామకృష్ణ

కరిగిపోయే కొవ్వొత్తి సహజ పరిణామాన్ని హైకూకవి భిన్న దృష్టితో, కొత్త ఊహతో చెబుతాడు. ఉత్ప్రేక్షతో ఊహాశక్తిని మేల్కొల్పుతాడు.

5. "తమ రొదనంతా
చీకటికి ఆపాదిస్తూ
కీచురాళ్ళు" – పులిపాటి పరమేశ్వరి

హైకూ ప్రక్రియ కేవలం తాత్త్విక విషయాల తీవ్రతతోనో, మార్మిక అంశాలతోనే నిండి ఉంటుందనే అపోహ ఉంది. అది నిజం కాదు. హైకూలోనూ హాస్య, వ్యంగ్యాలు కనిపిస్తాయి.

6. "బోసినవ్వుల
పోటీ
తాతకీ పాపకీ" – దాట్ల దేవదానం రాజు

ఆహ్లాదాన్ని, ఆరోగ్యకరమైన హాస్యాన్ని పండించడంలోనూ హైకూ నిర్మాణం అనువుగా ఉంటుంది. హైకూ సున్నితమైన ప్రేమ భావనలను ముగ్ధంగా వ్యక్తీకరిస్తుంది.

7. "గోరింటాకు
పెట్టింది చేతికి
ఎరుపెక్కాయి బుగ్గలు" – రూప్‌కుమార్ డబ్బీకార్

ఇందులోని సున్నితమైన ప్రణయ స్పర్శ హైకూలోని వైయక్తిక అనుభూతికి పతాక స్థాయీభావానికి నిదర్శనంగా చెప్పుకోవచ్చు.

తెలుగు కవిత్వ చరిత్రలో హైకూప్రక్రియ తనదైన ప్రత్యేక అస్తిత్వాన్ని నిలబెట్టుకుంది. ఎందరో కవులు తమ భావావేగాన్ని హైకూ ద్వారా వ్యక్తపరిచి హైకూ ప్రక్రియను సుసంపన్నం చేశారు. ఇస్మాయిల్, గాలినాసర రెడ్డి, బి.వి.వి ప్రసాద్ తదితరులు ఉత్తమమైన హైకూలు రాశారు. తలతోటి పృథ్వీరాజ్ 'ఇండియన్ హైకూ క్లబ్' ఏర్పాటు చేసి, మాసపత్రికను స్థాపించి హైకూ నిర్మాణరీతులపై కార్యశాల వంటి ఒక వేదిక ఏర్పాటు చేశాడు.

'జెన్‌బౌద్ధంలోఒక ప్రహేళిక ఉంది. శిష్యుడు గురువుగారిని ప్రశ్నించాడు. " స్వామీ తమరింత స్పష్టంగా ఎలా చూడగలుగుతున్నారు? దానికి సమాధానంగా "కళ్ళు మూసుకున్నాను కనుక" అన్నాడు గురువు. "బైట కళ్ళు మూసుకుని, లోన కళ్ళు తెరిస్తే కాని హైకూను రాయలేం" అంటారు. విశ్లేషకులు.



Rahul Publications

## బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. హైకూ ప్రక్రియ ప్రారంభమైన దేశం (ఆ)

(అ) భారత్ (ఆ) జపాన్

(ఇ) చైనా (ఈ) నేపాల్

2. హైకూ ప్రక్రియ ..... తాత్వికత పరిమళ సాహిత్యం (అ)

(అ) బౌద్ధ (ఆ) జైన్

(ఇ) హిందూ (ఈ) సిక్కు

3. 'జెన్' అనగా ....... (అ)

(అ) ధ్యానం (ఆ) తపస్సు

(ఇ) యోగా (ఈ) వ్యాయామం

4. హైకూ కవితా పితామహుడు (ఇ)

(అ) గాలి నాసర రెడ్డి (ఆ) ఇస్మాయిల్

(ఇ) బషో (ఈ) సోనో ఉచిద

5. భారతీయ సాహిత్యంలో హైకూని ప్రవేశపెట్టినది– (ఆ)

(అ) బంకించంద్ర చటర్జీ (ఆ) రవీంద్రనాథ్ ఠాగూర్

(ఇ) గాంధీ (ఈ) ఏదీకాదు

Rahul Publications

## ఖాళీలను పూరించండి

1. రవీంద్రనాథ్ ఠాగూర్ రచించిన హైకూల గ్రంథం ____________
2. దువ్వూరి రామిరెడ్డి హైకూని ____________ అని ప్రస్తావించాడు.
3. శాలివాహన గాథా సప్తశతిని అనువదించిన కవి ____________
4. తెలుగులో మొదట స్వతంత్ర హైకూలను రచించింది ____________
5. 1991 లో పెన్నా శివరామకృష్ణ ____________ పేరుతో హైకూ సంపుటిని వెలువరించింది.

### సమాధానాలు

1) Fire flies

2) హైక్కూ

3) రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ

4) గాలినాసర రెడ్డి

5) రహస్యద్వారం

# లఘు సమాధాన ప్రశ్నలు

**1. హైకూలో పాద, అక్షర నియమాలు ఏమిటి?**

**జవాబు:**

హైకూలో మూడు పాదాలు, 17 అక్షరాల నియమం ఉంటుంది.

**2. 1983లో ఇస్మాయిల్ రవూఫ్ రాసిన హైకూ కవితా సంపుటి ఏమిటి?**

**జవాబు:**

అంతర్నేత్రం

**3. అంతర్జాతీయ సమాఖ్య అధ్యక్షుడు ఎవరు?**

**జవాబు:**

సోనో ఉచిద

**4. బౌద్ధం దేనితో మొదలయింది?**

**జవాబు:**

దుఃఖాన్వేషణతో

**5. ఇండియన్ హైకూక్లబ్‌ను ఏర్పాటు చేసింది ఎవరు?**

**జవాబు:**

తలతోటి పృథ్వీరాజ్

Rahul Publications

## 3. నానీలు

## పాఠ్యభాగ సారాంశము

లఘు కవితాప్రక్రియల్లో 'నానీ'లు వర్తమాన సంచలనం. ఆధునిక వచన కవిత్వంలో విశిష్ట స్థానాన్ని అందుకున్న ఎన్.గోపి' నానీల సృష్టికర్త. ఈ ప్రక్రియ యాదృచ్ఛికంగా సృజించబడిన ప్రక్రియ. కవి యొక్క ఉద్వేగ భరితమైన స్థితిలోని నిరంతర సంవేదనాత్మక జీవన దుఃఖంలోంచి నానీలు ఆవిర్భవించాయి.

1997 లో వార్త దినపత్రిక సంపాదకీయ పేజీలో నానీలు 20 వారాలు సీరియల్‌గా వెలువడ్డాయి. 1998లో 'నానీలు' పేరుతో గ్రంధరూపంలోకి వచ్చాయి. నానీలు అంటే "నావీ నీవి, వెరసి మనవి " అని అర్ధం.

నానీలు చిన్న పద్యాలు. మరీ చిన్నవి కావు. అతిబిగింపూ, అనవసరమైన సడలింపు లేకుండా రూపొందింన 20–25 అక్షరాలు. ఇరవై అక్షరాలకు తగ్గవు. 25 అక్షరాలకు మించవు.

నానీలు పత్రికలో సీరియల్‌గా వస్తున్నప్పుడే కొందరు కవులు నానీలను రాశారు. తర్వాత ఎస్.ఆర్. భల్లం " గూడు వదిలిన గువ్వలు" సోమేపల్లి వెంకట సుబ్బయ్య "తొలకరి చినుకులు", కథా రచయిత అంబల్ల జనార్థన్ " బొంబాయి నానీలు", ద్వానాశాస్త్రి ' సాహిత్యనానీలు', 'రసరాజు నానీలు', కోట్ల వెంకటేశ్వర రెడ్డి ' నూరు తెలంగాణ నానీలు', సి. భవానీదేవి 'భవానీనానీలు' పేర్లతో నానీల గ్రంథాలను ప్రచురించారు. ఈ ప్రక్రియపై అనేక వ్యాసాలు, విమర్శన గ్రంధాలు, పరిశోధన గ్రంధాలు వచ్చాయి. నిర్ధిష్టమైన లక్షణాలతో ఉన్న ఈ ప్రక్రియ దేశీయ కవితారూపంగా, భావ ప్రకటనకు అనువుగా ఉందనే అభిప్రాయం వల్ల ఎంతో ప్రజాదరణ పొందాయి.

ఈ విధంగా ఎందరో నానీలు వ్రాస్తుంటే వీటి రూపకర్త ఆచార్య ఎన్.గోపి 2002 లో "గోపినానీలు' అనే పేరుతో 365 నానీలను సంపుటిగా ప్రచురించాడు. ప్రఖ్యాత విమర్శకుడు ఎస్. వేణుగోపాల్ " కొన్ని ముఖ్యమైన పరిణామాలు గుర్తించలేనంగా, నిశ్శబ్దంగా జరిగిపోతూ ఉంటాయి. తెలుగు సాహిత్యంలో నానీలు ఒక ప్రక్రియగా స్థిరపడడం అలాంటిదే." మనిషినిఉన్నతీకరించడమే సాహిత్య ప్రయోజనమైతే నానీలకు ఆశక్తి ఉంది. దీనిలో అభివ్యక్తియే కాదు విస్తృతాదరణ కూ అర్హమైనవి నానీలు అని తెలిపారు. కొత్తగా కవిత్వం వ్రాసే వారి నుండి వచన కవులుగా పేరు గాంచిన ఎందరో నానీలు వ్రాయడం విశేషం. వీటిపై ఎం.పిల్, హెచ్‌డీ పరిశోధనలు జరగడం వీటి ఆదరణకు ప్రామాణికతకు కొలమానంగా భావించవచ్చు.

**నిర్వచనాలు**

- నానీల పేరులోని 'నా' హైకూతత్వం 'నీ' సామాజిక పరమైన మినీ కవితా తత్వం ఈ రెండు మిళితమైన దేశీయ 'నానీ' అని తంగిరాల వెంటసుబ్బారావు ఈ ప్రక్రియ యొక్క దేశీయతను గుర్తించాడు.
- "బ్రివిటీ కవిత్వ లక్షణమైనపుడు నానీ అసలైన కవిత్వం". అని నాగభైరవ కోటేశ్వరరావు నానీ లోని కవిత్వాంశను విప్పి చెప్పారు.
- "నాలుగు పాదాల నాని – నాలుగు పాదాల అభివృద్ధిని వచన కవితారూపంలో క్రమబద్ద నిర్మాణమే నాని." నానీ – నిదానంగా గుండెల్లోకి ప్రవహిస్తూ పోయే ఒక వాగు" అని అద్దేపల్లి రామ్మోహన్ రావు నానీలోని నిర్మాణ వ్యూహాన్ని విశ్లేషించారు; నానీలోని, నాలుగు పాదాల విభజనలోనూ స్వేచ్ఛ వుంది, భావం, శబ్దం, అర్థాలను బట్టి పాదాల విరుపు ఉంటుంది. ఇది దృశ్య విభజన కాదు, శ్రవ్య విభజన," అంటే నియతి గల స్వేచ్ఛ గలది నానీ రూపం". అని ద్వానా శాస్త్రి నిర్వచించాడు;"
- "తెలుగు సాహిత్య అభివృద్ధి సంక్షోభంలో పడినపుడు కవిత్వాన్ని బతికించడానికి హోమియో గుళికల్లాగ నానీ ప్రక్రియ ముందుకు వచ్చింది". సతీష్ చంద్ర ప్రక్రియ ఆవిర్భావాన్ని, అనివార్యతను గుర్తించాడు.

ఇలాంటి సాహిత్య స్వేచ్ఛ భావాభి వ్యక్తి ప్రక్రియలా మనుగడ సాగిస్తున్న నానిల లక్షణాల గూర్చి తెల్సుకొందాం. కొన్ని సమగ్ర అనుశీలనల అనంతరం పలువురు విమర్శకుల పరిశోధనల ఆధారంగా నానీల లక్షణాలను ఇలా క్రోడీకరించవచ్చు.

Rahul Publications

**లక్షణాలు**

1. నానీలు నాలుగు పాదాలుగా ఉంటాయి.
2. నాలుగు పాదాలలో కలిసి సుమారు 20–25 అక్షరాలు దాటరాదు.
3. మొదటి రెండు పాదాలు ఒక భావాంశంగా, మూడు, నాలుగు పాదాలు సమర్థక, విభేదక సమన్వయ భావాంశంగా ఉంటుంది.
4. వస్తువు, అభివ్యక్తి రీతిని బట్టి నాలుగు పాదాలు విభిన్న భావాంశాలుగా మారుతాయి.
5. శీర్షిక ఉండదు
6. సంక్షిప్తత, ధారణానుకూలతగా ఉంటుంది.
7. వస్తు వైవిధ్యం, అభివృక్తి వైవిధ్యం ఉంటుంది
8. శబ్దాలంకార ప్రయోగవేదిక
9. సామాజిక, సమకాలీన అంశాల ప్రస్తావన ఉంటుంది.
10. ధ్వన్యాత్మక హాస్యవ్యంగ్యాలు ఉంటాయి.
11. సామెతలు, జాతీయాలు, లోకోక్తులు వినియోగించుకోవచ్చు.
12. భావ వ్యక్తీకరణ సౌలభ్యం ఉంటుంది.
13. భావుకత, తాత్వికతల సమ్మేళనం ఉంటుంది.
14. ప్రాంతీయ సాంస్కృతిక విశేషాల స్పర్శ ఉంటుంది.

**విశ్లేషణ**

పై లక్షణాల ఆధారంగా నానీలను రచించిన కవులు అనుసరించిన కొన్ని నిర్మాణాంశాలను, కవత్వీకరించిన తీరు తెన్నులను గమనిద్దాం ఇపుడు. నానీలో ప్రధానంగా మొదటి, రెండు పాదాలు ఒక భావాంశంగా ఉంటుంది.

కుండ ముక్కలైందా
కుమిలిపోకు
మట్టి మరో రూపం కోసం
సిద్దమవుతుంది

దీనిలో మొదటి భావాంశానికి రెండో భావాంశం సమర్థకంగా ఉంది. దీంట్లో కుండ, మట్టి – మనిషికి ప్రతీక, మానవ జీవితం చావుపుట్టకల పరస్పర కొనసాగింపుల తాత్విక ప్రక్రియ అని గోపీ సూచించారు.

ఏనుగును
దారంతో కట్టేశారు
తెంపుకోలేదెందుకు?
కట్టుబాటు

కొన్ని సాంప్రదాయాలు, కట్టుబాట్లు, సంస్కారాలు ఆచారాలను తరతరాలుగా ఆచరించడం వల్ల, పూర్వీకులపై ఉన్న గౌరవం వల్ల వాటిని పాటిస్తాం అనే భావాంశాన్ని నాంపల్లి సుజాత తెలిపింది.

మనసొక రేడియో
మనక్కావలసిన
స్టేషన్నుమనమే

ట్యూన్ చేసుకోవాలి

ఈ నానీలో మన మనసు యొక్క చాంచల్యాన్ని తెలుపుతుంది. ఏదైనా ఒక విషయాన్ని ఏకాగ్రతతో పూర్తి చేయాలి. దానికి మనసును అదుపులో పెట్టుకోవాలి. ఈ విషయాన్ని దేవలపల్లి రేవంత్‌వ్యాస్ అనే విద్యార్థి వ్రాశాడు.

ఎంత చదిరినా

పేజీలు పెరుగుతున్న

పుస్తకంలా ఉంది

జీవితం !

జీవితంలో ఎన్నో కష్టాలు పడినా, అనుభవాలు పొందినా, గుణపాఠాలు నేర్చుకున్నా, ఎన్నో తెల్సుకొన్నా, ఇంకా తేల్సుకోవలసింది చాలా ఉంటుంది. అన్నీ తెల్సు అని అనుకోవడం భ్రమ, అనే తాత్వికసత్యాన్ని గోపి తెలిపాడు. ఒక్కోసారి కొన్ని నావీల్లో మొదటి నుండి నాలుగవ పాదం వరకు ఒకే భావాంశం ఉంటుంది.

మమకార

మహాకావ్యానికి

ముందుమాట

ఎపుడూ అమ్మే

ఈ నానీలో ఒక ప్రశ్న ఒక జవాబు, పొడుపు విడుపు ప్రతి పాదన – నిరూపణ, సమస్య– పూరణ, నిర్వచనం పేరడి ఇలా విభిన్న అంశాలను స్పృశిస్తూ సాగుతుంది. అమ్మప్రేమను అభివ్యక్తీకరించడం శారదా అశోకవర్ధన్ ప్రత్యేకత. నానీలు సామాజిక సమస్యలను వాస్తవిక దుస్థితిని శక్తివంతంగా చిత్రిస్తాయి.

కాశ్మీర్ ఆపిల్

కొరికి చూద్దును కదా

గడ్డ కట్టిన

నెత్తురు

కలిపోమేపల్లి వెంకట సుబ్బయ్య కాశ్మీర్ అందాలను, అక్కడ నెలకొన్న ఉద్రిక్తయుద్ధ వాతావరణాన్ని, ప్రతీకాత్మకంగా తెలిపాడు.

దేవుడు

క్వారంటైన్‌లో ఉన్నాడు

నెగెటివ్ వచ్చేదాకా

దర్శనాల్లేవ్

ప్రపంచాన్నంతా వనికిస్తున్న కరోనావైరస్ వల్ల లోకమంతా లాక్‌డౌన్ అయింది. చివరకు దేవాలయాల కూడా మూతపడ్డాయి. ఈ స్థితిని కవి కోట్ల వెంకటేశ్వర్‌రెడిడ సున్నతంగా వ్యక్తీకరించాడు. కొన్ని నానీల్లో వ్యంగ్యం, హాస్యం, చమత్కారం తొంగిచూస్తాయి. కొన్ని ఊహాశక్తికి నిదర్శనంగా చెప్పబడతాయి.

మధ్య నిషేధం అంటే

మధ్య మధ్యలో

నిషేధం

అన్నమాట అంతే

Rahul Publications

కవి జె.కే. రమేశ్ ప్రభుత్వానికి ఆదాయాన్ని చేకూర్చే మద్యంపై వ్యంగ్యంగా విశ్లేషించాడు. అలాగే నానీల్లో ఒక్కసారి, అద్భుతపంచ్‌లు ఉండొచ్చు.

అందరికి మామ
చందమామ
కానీ ఏ ఒక్కరికీ
పిల్లనివ్వడు

అని కోవూరి పుష్పాదేవి తన నానీ లోని. పదచమత్కారం వెన్నెలంత హాయిని అందిస్తుంది. జనుల నోళ్ళల్లో నానే సామెతలను నానీలు సందర్భోచితంగా ఉపయోగించుకుంటాయి.

కాలి మీద
ఎర్ర చీమ
శివుడాజ్ఞ కోసం
చూస్తుందా!

ఈ నానీలో 'శివుడాజ్ఞ లేనిదే చీమైనా కుట్టదు" అనే సామెతను కవి నానీగా మలిచాడు.

తూనీగల
బుజ్జిహెలికాప్టర్‌లు
పూలప్యాడ్‌లపై
లాండింగ్ కోసం

రోజు మన పరిసరాల్లో ఉంటే వస్తువులను, ప్రకృతి, దృశ్యాలను కొత్త ఊహాలతో భావాల వ్యక్తీకరించడం ఒక నైపుణ్యం కవి నలిమెల భాస్కర్ పద ప్రయోగం విలక్షణంగా ఉంది.

ఇప్పటి వరకు మనం తెల్సుకొన్న మినీ కవిత, హైకూ, నానీల మధ్య కొన్ని సామ్యాలు కొన్ని వ్యత్యాసాలు ఉన్నాయి. దేని ప్రత్యేకత దానిదే. వీటిలో నానీలది ప్రత్యేకమైన స్థానం. నానీలు మినీ కవితలే కానీ మినీ కవితలన్నీ నానీలు కావు. నానీల్లో స్వేచ్ఛ భావపరమైనది. నానీల లక్షణాలను భావాంశాలను కొత్త తరం కవులు అర్థం చేసుకుంటే సులభంగా రచనలు చేయవచ్చు. తద్వారా సాహిత్య ప్రక్రియలో కవితా అస్థిత్వాన్ని మరింత బలోపేతం చేసే అవకాశం చాలా ఉంది.

Rahul Publications

## సంగ్రహ సమాధాన ప్రశ్నలు

**1. నానీల ఆవిర్భావ నేపథ్యాన్ని తెలపండి?**

**లేదా**

**నానీల ఆవిర్భావ, వికాసాల గూర్చి వివరించండి?**

**జవాబు:**

లఘు కవితాప్రక్రియల్లో 'నానీ'లు వర్తమాన సంచలనం. ఆధునిక వచన కవిత్వంలో విశిష్ట స్థానాన్ని అందుకున్న ఎన్.గోపి' నానీల సృష్టికర్త. ఈ ప్రక్రియ యాదృచ్ఛికంగా సృజించబడిన ప్రక్రియ. కవి యొక్క ఉద్వేగ భరితమైన స్థితిలోని నిరంతర సంవేదనాత్మక జీవన దుఃఖంలోంచి నానీలు ఆవిర్భవించాయి.

1997 లో వార్త దినపత్రిక సంపాదకీయ పేజీలో నానీలు 20 వారాలు సీరియల్‌గా వెలువడ్డాయి. 1998లో 'నానీలు' పేరుతో గ్రంధరూపంలోకి వచ్చాయి. నానీలు అంటే "నావీ నీవి, వెరసి మనవి " అని అర్థం.

నానీలు చిన్న పద్యాలు. మరీ చిన్నవి కావు. అతిబిగింపూ, అనవసరమైన సడలింపు లేకుండా రూపొందింన 20–25 అక్షరాలు. ఇరవై అక్షరాలకు తగ్గవు. 25 అక్షరాలకు మించవు.

నానీలు పత్రికలో సీరియల్‌గా వస్తున్నప్పుడే కొందరు కవులు నానీలను రాశారు. తర్వాత ఎస్.ఆర్. భల్లం " గూడు వదిలిన గువ్వలు" సోమేపల్లి వెంకట సుబ్బయ్య "తొలకరి చినుకులు", కథా రచయిత అంబల్ల జనార్ధన్ " బొంబాయి నానీలు", ద్వానాశాస్త్రి ' సాహిత్యనానీలు', 'రసరాజు నానీలు', కోట్ల వెంకటేశ్వర రెడ్డి ' నూరు తెలంగాణ నానీలు', సి. భవానీదేవి 'భవానీనానీలు' పేర్లతో నానీల గ్రంథాలను ప్రచురించారు. ఈ ప్రక్రియపై అనేక వ్యాసాలు, విమర్శన గ్రంధాలు, పరిశోధన గ్రంధాలు వచ్చాయి. నిర్దిష్టమైన లక్షణాలతో ఉన్న ఈ ప్రక్రియ దేశీయ కవితారూపంగా, భావ ప్రకటనకు అనువుగా ఉందనే అభిప్రాయం వల్ల ఎంతో ప్రజాదరణ పొందాయి.

ఈ విధంగా ఎందరో నానీలు వ్రాస్తుంటే వీటి రూపకర్త ఆచార్య ఎన్.గోపి 2002 లో "గోపినానీలు' అనే పేరుతో 365 నానీలను సంపుటిగా ప్రచురించాడు. ప్రఖ్యాత విమర్శకుడు ఎస్. వేణుగోపాల్ " కొన్ని ముఖ్యమైన పరిణామాలు గుర్తించలేనంగా, నిశ్శబ్దంగా జరిగిపోతూ ఉంటాయి. తెలుగు సాహిత్యంలో నానీలు ఒక ప్రక్రియగా స్థిరపడడం అలాంటిదే." మనిషినిఉన్నతీకరించడమే సాహిత్య ప్రయోజనమైతే నానీలకు ఆశక్తి ఉంది. దీనిలో అభివ్యక్తియే కాదు విస్తృతాదరణ కూ అర్హమైనవి నానీలు అని తెలిపారు. కొత్తగా కవిత్వం వ్రాసే వారి నుండి వచన కవులుగా పేరు గాంచిన ఎందరో నానీలు వ్రాయడం విశేషం. వీటిపై ఎం.పిల్, హెచ్‌డీ పరిశోధనలు జరగడం వీటి ఆదరణకు ప్రామాణికతకు కొలమానంగా భావించవచ్చు.

**2. నానీల ప్రక్రియను నిర్వచించి, దాని లక్షణాలను తెలపండి?**

**జవాబు:**

**నిర్వచనాలు**

- నానీల పేరులోని 'నా' హైకూతత్త్వం 'నీ' సామాజిక పరమైన మినీ కవితా తత్వం ఈ రెండు మిళితమైన దేశీయ 'నానీ' అని తంగిరాల వెంటసుబ్బారావు ఈ ప్రక్రియ యొక్క దేశీయతను గుర్తించాడు.
- "బ్రివిటీ కవిత్వ లక్షణమైనపుడు నానీ అసలైన కవిత్వం". అని నాగభైరవ కోటేశ్వరరావు నానీ లోని కవిత్వాంశను విప్పి చెప్పారు.
- "నాలుగు పాదాల నాని - నాలుగు పాదాల అభివృద్ధిని వచన కవితారూపంలో క్రమబద్ద నిర్మాణమే నాని." నానీ - నిదానంగా గుండెల్లోకి ప్రవహిస్తూ పోయే ఒక వాగు" అని అద్దేపల్లి రామ్మోహన్ రావు నానీలోని నిర్మాణ వ్యూహాన్ని విశ్లేషించారు; నానీలోని, నాలుగు పాదాల విభజనలోనూ స్వేచ్ఛ వుంది, భావం, శబ్దం, అర్థాలను బట్టి పాదాల విరుపు ఉంటుంది. ఇది దృశ్య విభజన కాదు, శ్రవ్య విభజన," అంటే నియతి గల స్వేచ్ఛ గలది నానీ రూపం". అని ద్వానా శాస్త్రి నిర్వచించాడు;"
- "తెలుగు సాహిత్య అభివృద్ధి సంక్షోభంలో పడినపుడు కవిత్వాన్ని బతికించడానికి హోమియో గుళికల్లాగ నానీ ప్రక్రియ ముందుకు వచ్చింది". సతీష్ చంద్ర ప్రక్రియ ఆవిర్భావాన్ని, అనివార్యతను గుర్తించాడు.

  ఇలాంటి సాహిత్య స్వేచ్ఛ భావాభి వ్యక్తి ప్రక్రియలా మనుగడ సాగిస్తున్న నానిల లక్షణాల గూర్చి తెల్సుకొందాం. కొన్ని సమగ్ర అనుశీలనల అనంతరం పలువురు విమర్శకుల పరిశోధనల ఆధారంగా నానీల లక్షణాలను ఇలా క్రోడీకరించవచ్చు.

**లక్షణాలు**

1. నానీలు నాలుగు పాదాలుగా ఉంటాయి.
2. నాలుగు పాదాలలో కలిసి సుమారు 20-25 అక్షరాలు దాటరాదు.
3. మొదటి రెండు పాదాలు ఒక భావాంశంగా, మూడు, నాలుగు పాదాలు సమర్ధక, విభేదక సమన్వయ భావాంశంగా ఉంటుంది.
4. వస్తువు, అభివ్యక్తి రీతిని బట్టి నాలుగు పాదాలు విభిన్న భావాంశాలుగా మారుతాయి.
5. శీర్షిక ఉండదు
6. సంక్షిప్తత, ధారణానుకూలతగా ఉంటుంది.

7. వస్తు వైవిధ్యం, అభివ్యక్తి వైవిధ్యం ఉంటుంది
8. శబ్దాలంకార ప్రయోగవేదిక
9. సామాజిక, సమకాలీన అంశాల ప్రస్తావన ఉంటుంది.
10. ధ్వన్యాత్మక హాస్యవ్యంగ్యాలు ఉంటాయి.
11. సామెతలు, జాతీయాలు, లోకోక్తులు వినియోగించుకోవచ్చు.
12. భావ వ్యక్తీకరణ సౌలభ్యం ఉంటుంది.
13. భావుకత, తాత్వికతల సమ్మేళనం ఉంటుంది.
14. ప్రాంతీయ సాంస్కృతిక విశేషాల స్పర్శ ఉంటుంది.

## వ్యాసరూప ప్రశ్నలు

**1. తెలుగులో ప్రసిద్ధమైన కొన్ని నానీలను సమీక్షించండి?**

**(లేదా)**

**తెలుగులో నానీలను రాయడంలో కవులు అనుసరించిన నిర్మాణాన్ని, కవిత్వీకరించిన విధానాన్ని వివరించండి?**

**జవాబు:**

నానీలు అనే సాహిత్య ప్రక్రియ తెలుగులోని ఒక ఆధునిక ప్రక్రియ. ఈ నానీల సృష్టికర్త ఎన్. గోపి.

**విశ్లేషణ**

పై లక్షణాల ఆధారంగా నానీలను రచించిన కవులు అనుసరించిన కొన్ని నిర్మాణాంశాలను, కవత్వీకరించిన తీరు తెన్నులను గమనిద్దాం ఇపుడు. నానీలో ప్రధానంగా మొదటి, రెండు పాదాలు ఒక భావాంశంగా ఉంటుంది.

కుండ ముక్కలైందా

కుమిలిపోకు

మట్టి మరో రూపం కోసం

సిద్ధమవుతుంది

దీనిలో మొదటి భావాంశానికి రెండో భావాంశం సమర్థకంగా ఉంది. దీంట్లో కుండ, మట్టి – మనిషికి ప్రతీక, మానవ జీవితం చావుపుట్టకల పరస్పర కొనసాగింపుల తాత్విక ప్రక్రియ అని గోపీ సూచించారు.

ఏనుగును

దారంతో కట్టేశారు

తెంపుకోలేదెందుకు?

కట్టుబాటు

కొన్ని సాంప్రదాయాలు, కట్టుబాట్లు, సంస్కారాలు ఆచారాలను తరతరాలుగా ఆచరించడం వల్ల, పూర్వీకులపై ఉన్న గౌరవం వల్ల వాటిని పాటిస్తాం అనే భావాంశాన్ని నాంపల్లి సుజాత తెలిపింది.

మనసొక రేడియో

Rahul Publications

మనక్కావలసిన

స్టేషన్‌నుమనమే

ట్యూన్ చేసుకోవాలి

ఈ నానీలో మన మనసు యొక్క చాంచల్యాన్ని తెలుపుతుంది. ఏదైనా ఒక విషయాన్ని ఏకాగ్రతతో పూర్తి చేయాలి. దానికి మనసును అదుపులో పెట్టుకోవాలి. ఈ విషయాన్ని దేవలపల్లి రేవంత్‌వ్యాస్ అనే విద్యార్థి వ్రాశాడు.

ఎంత చదిరినా

పేజీలు పెరుగుతున్న

పుస్తకంలా ఉంది

జీవితం !

జీవితంలో ఎన్నో కష్టాలు పడినా, అనుభవాలు పొందినా, గుణపాఠాలు నేర్చుకున్నా, ఎన్నో తెల్సుకొన్నా, ఇంకా తేల్సుకోవలసింది చాలా ఉంటుంది. అన్నీ తెల్సు అని అనుకోవడం భ్రమ, అనే తాత్వికసత్యాన్ని గోపి తెలిపాడు. ఒక్కోసారి కొన్ని నానీల్లో మొదటి నుండి నాలుగవ పాదం వరకు ఒకే భావాంశం ఉంటుంది.

మమకార

మహాకావ్యానికి

ముందుమాట

ఎపుడూ అమ్మే

ఈ నానీలో ఒక ప్రశ్న ఒక జవాబు, పొడుపు విడుపు ప్రతి పాదన – నిరూపణ, సమస్య– పూరణ, నిర్వచనం పేరడి ఇలా విభిన్న అంశాలను స్పృశిస్తూ సాగుతుంది. అమ్మప్రేమను అభివ్యక్తీకరించడం శారదా అశోకవర్ధన్ ప్రత్యేకత. నానీలు సామాజిక సమస్యలను వాస్తవిక దుస్థితిని శక్తివంతంగా చిత్రిస్తాయి.

కాశ్మీర్ ఆపిల్

కొరికి చూద్దును కదా

గడ్డ కట్టిన

నెత్తురు

కలిపోమేపల్లి వెంకట సుబ్బయ్య కాశ్మీర్ అందాలను, అక్కడ నెలకొన్న ఉద్రిక్తయుద్ధ వాతావరణాన్ని, ప్రతీకాత్మకంగా తెలిపాడు.

దేవుడు

క్వారంటైన్‌లో ఉన్నాడు

నెగెటివ్ వచ్చేదాకా

దర్శనాల్లేవ్

ప్రపంచాన్నంతా వనికిస్తున్న కరోనావైరస్ వల్ల లోకమంతా లాక్‌డౌన్ అయింది. చివరకు దేవాలయాల కూడా మూతపడ్డాయి. ఈ స్థితిని కవి కోట్ల వెంకటేశ్వర్‌రెడిడ సున్నతంగా వ్యక్తీకరించాడు. కొన్ని నానీల్లో వ్యంగ్యం, హాస్యం, చమత్కారం తొంగిచూస్తాయి. కొన్ని ఊహాశక్తికి నిదర్శనంగా చెప్పబడతాయి.

మధ్య నిషేధం అంటే

మధ్య మధ్యలో

నిషేధం

అన్నమాట అంతే

కవి జె.కే. రమేశ్ ప్రభుత్వానికి ఆదాయాన్ని చేకూర్చే మద్యంపై వ్యంగ్యంగా విశ్లేషించాడు. అలాగే నానీల్లో ఒక్కసారి, అద్భుతపంచ్‌లు ఉండొచ్చు.

అందరికి మామ

చందమామ

కానీ ఏ ఒక్కరికీ

పిల్లనివ్వడు

అని కోవూరి పుష్పాదేవి తన నానీ లోని. పదచమత్కారం వెన్నెలంత హాయిని అందిస్తుంది. జనుల నోళ్ళల్లో నానే సామెతలను నానీలు సందర్భోచితంగా ఉపయోగించుకుంటాయి.

కాలి మీద

ఎర్ర చీమ

శివుడాజ్ఞ కోసం

చూస్తుందా!

ఈ నానీలో 'శివుడాజ్ఞ లేనిదే చీమైనా కుట్టదు" అనే సామెతను కవి నానీగా మలిచాడు.

తూనీగల

బుజ్జిహెలికాప్టర్‌లు

పూలప్యాడ్‌లపై

లాండింగ్ కోసం

రోజు మన పరిసరాల్లో ఉంటే వస్తువులను, ప్రకృతి, దృశ్యాలను కొత్త ఊహాలతో భావాల వ్యక్తీకరించడం ఒక నైపుణ్యం కవి నలిమెల భాస్కర్ పద ప్రయోగం విలక్షణంగా ఉంది.

ఇప్పటి వరకు మనం తెల్సుకొన్న మినీ కవిత, హైకూ, నానీల మధ్య కొన్ని సామ్యాలు కొన్ని వ్యత్యాసాలు ఉన్నాయి. దేని ప్రత్యేకత దానిదే. వీటిలో నానీలది ప్రత్యేకమైన స్థానం. నానీలు మినీ కవితలే కానీ మినీ కవితలన్నీ నానీలు కావు. నానీల్లో స్వేచ్ఛ భావపరమైనది. నానీల లక్షణాలను భావాంశాలను కొత్త తరం కవులు అర్థం చేసుకుంటే సులభంగా రచనలు చేయవచ్చు. తద్వారా సాహిత్య ప్రక్రియలో కవితా అస్థిత్వాన్ని మరింత బలోపేతం చేసే అవకాశం చాలా ఉంది.

## బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. 'నానీ' ల రూపకర్త. (ఇ)

   (అ) ద్వానాశాస్త్రి (ఆ) అంబల్ల జనార్ధన్

   (ఇ) ఎన్.గోపి (ఈ) వేణుగోపాల్

2. 1997లో తొలిసారి ఏ పత్రికలో నానీలు ప్రచురింపబడ్డాయి? (అ)

   (అ) వార్త (ఆ) ఈనాడు

   (ఇ) ఆంధ్రజ్యోతి (ఈ) ఆంధ్రభూమి

3. నానీలో అక్షరాల సంఖ్య (ఆ)

   (అ) 26 – 28 (ఆ) 20 – 25

   (ఇ) 15 – 20 (ఈ) 28 – 32

4. ఎన్.గోపి రాసిన 365 నానీల సంపుటి పేరు – (ఇ)

   (అ) భవానీ నానీలు (ఆ) బొంబాయి నానీలు

   (ఇ) గోపినానీలు (ఈ) సాహిత్య నానీలు

5. 'నానీ' అంటే ________ అర్థం (అ)

   (అ) నావి నీవి వెరసి మనవి (ఆ) జపాన్ సాహిత్య ప్రక్రియ

   (ఇ) చైనా సాహిత్య ప్రక్రియ (ఈ) ఏదీకాదు

Rahul Publications

## ఖాళీలను పూరించండి

1. నానీలు ____________
2. నానీ ____________ గా ఉంటుంది.
3. అక్షరాల సంఖ్య నానీలలో ____________ దాటరాదు.
4. నానీ కవితలోని మట్టి – కుండ ____________

### సమాధానాలు

1) మినీ కవితాతత్వం

2) 4 పాదాలుగా

3) 20–25

4) మనిషి యొక్క చావు పుట్టుకల పరస్పర తాత్త్విక ప్రక్రియ

# లఘు సమాధాన ప్రశ్నలు

**1. 'నానీ'లు అంటే ఏమిటి?**

**జవాబు:**

నానీలు పేరులోని 'నా' లో ఆత్మీయమైన 'హైకూ' తత్వం, 'నీ' లో సామాజిక తత్వపరమైన మినీ కవితాతత్వం.

**2. సోమేపల్లి వెంటక సుబ్బయ్య ఏ సామాజికాంశంపై 'నానీ'లు రాశాడు?**

**జవాబు:**

కాశ్మీర్ అందాలతో పాటు ఉద్రిక్త యుద్ధవాతావరణం

**3. కోపూరి పుష్పాదేవి రాసిన నానీలోని పద చమత్కారం ఏమిటి?**

**జవాబు:**

అందరికి మామ

చందమామ

కాని ఏ ఒక్కరికీ

పిల్లనివ్వదు

**4. 'దేవుడు క్వారంటైన్ లో ఉన్నాడు" అన్న నానీని రాసింది ఎవరు?**

**జవాబు:**

కోట్ల వెంకటేశ్వర రెడ్డి

**5. నానీలోని కవితా మూల్యాలకు, ఉహాశక్తికి నిదర్శమైన నానీ ఏమిటి?**

**జవాబు:**

తూనిగలు

బుడ్డిహెలికాప్టర్లు

పూల ప్యాడ్‌లపై

లాండింగ్ కోసం

Rahul Publications

## ఉర్దూ కవితా రూపాలు

ఉర్దూ కవితా రూపాలు

1. రుబాయి
2. గజల్

### 1. రుబాయి

### పాఠ్యభాగ సారాంశం

తెలుగు కవితా తరంగిణిలోకి ఎల్లలు దాటి వచ్చి ఒద్దికగా ఒదిగిపోయిన కవితా ప్రక్రియలు ఎన్నో ఉన్నాయి. వాటిలో తెలుగువారిని మంత్ర ముగ్ధుల్ని చేసిన ప్రక్రియల్లో రుబాయి, గజల్ ముఖ్యమైనవి. ఇవి గేయ కవిత్వ శాఖకు చెందినవి.

తెలుగు కవితా పూదోటలో రుబాయి అనేక అందమైన వర్ణాలతో కూడిన కుసుమం. "అర్బా" అనే అరబ్బీ పదం నుండి "రుబాయి" అనే పదం ఏర్పడింది. 'రుబాయి' అంటే 'నాలుగు' అని అర్థం ఉంది. అంటే నాలుగు పాదాలున్న కవితను రుబాయి అనాలి. 'రుబ్' అంటే "రసం", 'సారం' అనే అర్థాలు ఉన్నాయి. 'రుబాయి' అంటే రసవంతమైనది అని అర్థం. ఈ రుబాయి పారసీ భాషలోని ఛందస్సుకు పేరు. దీన్ని హిందీలో 'చౌపదీ' అంటారు. పారసీ భాషలో ఈ ప్రక్రియకు ఆద్యుడు పర్షియన్ కవి అయిన మహమ్మద్ రూద్కీ (859–941). విప్రలంబ శృంగారం, స్త్రీ ఆరాధన, మార్మికత ఉన్నందు వల్ల ఉమర్ ఖయ్యాం కవిత్వం తెలుగువారిని బాగా ఆకర్షించింది.

**లక్షణాలు**

భారతీయ భాషలైన ఉర్దూ, తెలుగు భాషల్లో తప్ప మిగిలిన భాషల్లో రుబాయి. ఇంత బాగా ఒదగలేదు అని కవితా విమర్శకులంటారు.

1. రుబాయి మాత్రా ఛందస్సుతో కూడుకున్నది.
2. నాలుగు పాదాలలో ముగిసే ముక్తకం
3. ప్రతి పాదంలో సమానమైన మాత్రలుండాలి.
4. మూడవ పాదానికి తప్పించి మిగిలిన 1, 2, 4 పాదాలకు అంత్యప్రాస ఉంటుంది. దీన్నే 'రదీఫ్' అంటారు.
5. 'రదీఫ్' కన్నా ముందున్న పదాల్లోని అచ్చును లేదా హల్లును 'కాఫియం' అంటారు.
6. రుబాయిలో కొంత మంది కవులు 'తఖల్లుస్' (నామముద్ర) ను అంటే కలం పేరును ప్రయోగిస్తారు. ఇది తప్పనిసరి కాదు.
7. మాత్ర ఛందస్సులోని ఏ గతిలో నైనా రుబాయిని రాయవచ్చు.
8. ప్రతిపాదం దేనికది స్వతంత్రంగా ఉండాలి. ఒక పాదంలోని అర్థం వేరే పాదంలోకి వ్యాపించకూడదు.

తెలుగులో గజళ్ళను, రుబాయిలను దాశరథి కృష్ణమాచార్యులు ప్రారంభించారు. 1975లో 'ఆలోచనా లోచనాలు' కవితా సంపుటిలో 'నేనంటాను' శీర్షికతో కొన్ని రుబాయిలు రాశాడు.

"నవ బాష్పధారలో నవ్వు కాగలవు
ముళ్ళ తీగలలోన పువ్వు కాగలవు
యత్నించి చూడమని అంటాను నేను
రాళ్ళు రాసులలోన రవ్వ కాగలవు " – దాశరథి



Rahul Publications

ప్రయత్నిస్తే సాధించలేనిది లేదు. చీకటి ఎన్నాళ్ళో ఉండదు. వేదన నుంచి బయటపడి మేలిమి రత్నంగా మారగలవనే భరోసానిస్తాడు కవి.

"ఒక ఉప్పెన ఉరికిందంటే తప్పదు ఉత్పాతం

ఒక ఊపిరి రగిలిందంటే తప్పదు ఉద్ఘాతం

తన కుత్తుక అడకత్తెరలో తడబడుతూ వున్నా

ఒక ఉద్యమ మురిమిందంటే తప్పదు పోరాటం" – సి.నా.రె.

పురుడుపోసుకున్న ఉప్పెన నుండే ఉపద్రవం మొదలవుతుంది. రగిలిపోయిన ఊపిరి నుండే తీవ్ర నష్టం జరుగుతుంది. నినదిస్తున్న గొంతును కుత్తుకలోనే నొక్కేస్తే అది ఉద్యమంగా మారి పోరాటానికి దారి తీస్తుందని కవి హెచ్చరిస్తాడు.

**ఛందస్సు**

- రుబాయిలోని 4 పాదాల్లో 1, 2, 4 పాదాలకు రదీఫ్, కాఫియాలు ఉండాలి.
- 4 పాదాల్లో రదీఫ్, కాఫీయాలుంటే 'రుబాయి తరానాలు' అంటారు.
- రదీఫ్ లేకుండా కాఫియాతో గాని, కాఫియా లేకుండా రదీఫ్‌తో గాని రుబాయిలు రాసిన వారున్నారు.
- రదీఫ్, కాఫియాలను పాటించినప్పుడు మాత్రమే కాఫియా ప్రయోగం చమత్కారం సాధిస్తుంది.
- గజల్‌లో చెప్పదల్చుకున్న భావానికి మొదటి పాదం పునాది, రెండవది ఉత్సుకతను, మూడవది భావ పరిమాణాన్ని తెలియజేస్తాయి.
- నాల్గవ పాదం వల్ల చమత్కారం పాటకుని మనస్సును తాకుతుంది.
- రుబాయిని అందంగా ముగించడంలోనే కవి ప్రతిభ, చమత్కృతి, ప్రౌఢిమ ప్రస్ఫుటమవుతాయి.

రుబాయిలో ప్రతిపాదం వాక్య నిర్మాణ దృష్టితో స్వతంత్రంగా ఉండాలి. కృత్రిమ పద ప్రయోగం. దురాన్వయం ఉండకూడదు. శ్లేషలను విశ్లేషించుకునే ఆగత్యం నుంచి సహృదయులను తప్పించడం అత్యావశ్యకం. ఒక బిందువులో సింధువును ఇమిడ్చినంత పని అవుతుంది." ఒక రుబాయిని రచించడం అంటే కవికున్న ప్రౌఢిమకు అంటే కుదింపునకు రుబాయి ఒక నికషోపలం" అని అంటారు. ఇరివెంటి కృష్ణమూర్తి.

Rahul Publications

**రాసే విధానం**

మాత్రా ఛందస్సులో నైపుణ్యం, శబ్ద ప్రయోగం మీద సాధికారత, చమత్కారం, పాదాల కూర్పులో చాతుర్యం, వ్యూహాలను ప్రదర్శించే నేర్పు, కొత్త భావాలు సంధించడం, భావనవ్యత, కవితానైపుణ్యం ఉన్న కవి గొప్ప రుబాయిలను సృష్టిస్తాడు.

రుబాయిని తెలుగు సాహితీ ప్రియులకు పరిచయం చేసిన దాశరథి, వికాసానికి తోడ్పడిన సి. నారాయణ రెడ్డి, తిరుమల శ్రీనివాసాచార్య మొదలగువారు రుబాయిలో ఇన్ని మాత్రలే ఉండాలన్న కచ్చితమైన నియమాన్ని పాటించలేదు. ఒకటి, రెండు ఎక్కువ, తక్కువ మాత్రలను ఉపయోగించి కొద్దిగా స్వేచ్ఛను పాటించారు.

రుబాయిలో ఇన్ని మాత్రలు ఉండాలనే నియమం లేదు. 1,2 మాత్రలను తక్కువ, ఎక్కువగా ప్రయోగించ వచ్చు. 1,2, 4 పాదాలలో అంత్యప్రాస తప్పనిసరిగా పాటించాలి. తెలుగు రుబాయిల్లో త్రిస్ర, చతురస్ర ఖండగతుల్లో సాగాయి. 1,2,4 పాదాల్లో అంత్య (Rhyme), అనుప్రాసల (Alliteration) నియమం, 3వ పాదంలో ఈ రెండూ లేకపోడంతో అది దృష్టాంతంగా (Exemplification) పాటించారు. కొన్ని సార్లు 3వ పాదాన్ని దృష్టాంతంగా కాకుండా మిగితా పాదాల వలె రాస్తే "తరానా" అంటారు.

"భువి మీదికి దిగుతారు సురలంతా

దివికి ఆశపడుతారు నరులంతా

ఈ లోకం ఆ లోకానికి కొత్త

కొత్తదనం కోసమే కదా పరుగుతా" – తిరుమల శ్రీనివాసాచార్య 1,2,4 పాదాలు వరుసగా 'సురలంతా, నరులంతా, పరుగంతా' అనే పదాలతో ముగియడం వల్ల వీటిని 'రదీఫ్' అంటారు. ఇది చతురస్ర గతిలో నడిచిన రుబాయి అన్ని పాదాల్లో 17 మాత్రలున్నాయి. చెప్పే భవానికి తగిన అంత్య ప్రసాలను ఉపయోగించాలి.

"ఎన్ని జోలలు మదికి పాడను, తనువు వొరిగే లోపుగా!

కలత పెట్టే కలలు ఎన్నో, రేయి ముగిసే లోపుగా!

ఏ క్షణానికి ఆ క్షణం, యమయాతనే కద జీవనం !

కన్నీటినెంతగ మింగవలెనో, కనులు తడిసే లోపుగా !

– పెన్నా శివరామకృష్ణ ఇది మిశ్రగతిలో సాగిన రుబాయి 4 పాదం మొదట్లో 2 మాత్రలు పెరిగాయి. మిశ్రగతిలో లేదా ఇతర గతుల్లో పాదాదిలో గాని, పాదం మధ్యలో గాని భావ పూర్తి కోసం 1,2 మాత్రలను అధికంగా వాడడమనే సంప్రదాయం మాత్రా ఛందస్సులో ఉంది. రుబాయి గానయోగ్యమైన ప్రక్రియ . కనుక ఇలాంటి మాత్రల హెచ్చు తగ్గులను రాగంతో పూర్తిస్తారు. " మాత్రా ఛందస్సులో పాదాంతంలోగాని , పద్యాంతంలో గాని ఉన్న లఘువును గురువుగా ఉచ్చరించే సంప్రదాయం ఉంది". అని చేకూరి రామారావు అన్నాడు.

"ఆశించి వేసేటి అడుగులన్నీ భ్రమలు

పెంచి పోషించేటి బలములన్నీ భ్రమలు

సహజమా నడకలో ఎదురైనదే మనది

పథకమేసీ నడుమ పథములన్నీ భ్రమలు" – ఏనుగు నరసింహారెడ్డి

1, 2, 4 పాదాల్లో 'భ్రమలు' రదీఫ్ 'అడుగు', 'బలము', 'పథము' లోని 'ఉ' అనే అచ్చు కాఫియా. ఇది ఖండగతిలో సాగిన రుబాయి.

రుబాయిలు తత్త్వాలను, నీతులను, జ్ఞానాన్ని చెప్పడానికి అనువైన ప్రక్రియ. తెలుగు కవులు కొందరు సామాజిక, రాజకీయ, సాంస్కృతిక విషయాలను రుబాయిల్లో చెప్పి మెప్పించారు. కావ్య ప్రయోజనం ఉపదేశం అయితే రుబాయి దానికి సరిపోతుంది. నిత్యం రకరకాల సమస్యలతో బాధపడే సమాజానికి రుబాయి ఎల్లవేళలా అవసరమే.

## వ్యాసరూప ప్రశ్నలు

**1. 'రుబాయి' అనగా నేమి? రుబాయిల గూర్చి వివరించండి?**

**జవాబు:**

తెలుగు కవితా తరంగిణిలోకి ఎల్లలు దాటి వచ్చి ఒద్దికగా ఒదిగిపోయిన కవితా ప్రక్రియలు ఎన్నో ఉన్నాయి. వాటిలో తెలుగువారిని మంత్ర ముగ్ధుల్ని చేసిన ప్రక్రియల్లో రుబాయి, గజల్ ముఖ్యమైనవి. ఇవి గేయ కవిత్వ శాఖకు చెందినవి.

తెలుగు కవితా పూదోటలో రుబాయి అనేక అందమైన వర్ణాలతో కూడిన కుసుమం. "అర్బా" అనే అరబ్బీ పదం నుండి "రుబాయి" అనే పదం ఏర్పడింది. 'రుబాయి' అంటే 'నాలుగు' అని అర్థం ఉంది. అంటే నాలుగు పాదాలున్న కవితను రుబాయి అనాలి. 'రుబ్' అంటే "రసం", 'సారం' అనే అర్థాలు ఉన్నాయి. 'రుబాయి' అంటే రసవంతమైనది అని అర్థం. ఈ రుబాయి పారసీ



Rahul Publications

భాషలోని ఛందస్సుకు పేరు. దీన్ని హిందీలో 'చౌపదీ' అంటారు. పారసీ భాషలో ఈ ప్రక్రియకు ఆద్యుడు పర్షియన్ కవి అయిన మహమ్మద్ రూద్కీ (859-941). విప్రలంబ శృంగారం, స్త్రీ ఆరాధన, మార్మికత ఉన్నందు వల్ల ఉమర్ ఖయ్యాం కవిత్వం తెలుగువారిని బాగా ఆకర్షించింది.

**లక్షణాలు**

భారతీయ భాషలైన ఉర్దూ, తెలుగు భాషల్లో తప్ప మిగిలిన భాషల్లో రుబాయి. ఇంత బాగా ఒదగలేదు అని కవితా విమర్శకులంటారు.

1. రుబాయి మాత్రా ఛందస్సుతో కూడుకున్నది.
2. నాలుగు పాదాలలో ముగిసే ముక్తకం
3. ప్రతి పాదంలో సమానమైన మాత్రలుండాలి.
4. మూడవ పాదానికి తప్పించి మిగిలిన 1, 2, 4 పాదాలకు అంత్యప్రాస ఉంటుంది. దీన్నే 'రదీఫ్' అంటారు.
5. 'రదీఫ్' కన్నా ముందున్న పదాల్లోని అచ్చును లేదా హల్లును 'కాఫియం' అంటారు.
6. రుబాయిలో కొంత మంది కవులు 'తఖల్లుస్' (నామముద్ర) ను అంటే కలం పేరును ప్రయోగిస్తారు. ఇది తప్పనిసరి కాదు.
7. మాత్ర ఛందస్సులోని ఏ గతిలో నైనా రుబాయిని రాయవచ్చు.
8. ప్రతిపాదం దేనికవి స్వతంత్రంగా ఉండాలి. ఒక పాదంలోని అర్థం వేరే పాదంలోకి వ్యాపించకూడదు.

తెలుగులో గజళ్ళను, రుబాయిలను దాశరథి కృష్ణమాచార్యులు ప్రారంభించారు. 1975లో 'ఆలోచనా లోచనాలు' కవితా సంపుటిలో 'నేనంటాను' శీర్షికతో కొన్ని రుబాయిలు రాశాడు.

"నవ బాష్పధారలో నవ్వు కాగలవు
ముళ్ళ తీగలలోన పువ్వు కాగలవు
యత్నించి చూడమని అంటాను నేను
రాళ్ళు రాసులలోన రవ్వ కాగలవు " – దాశరథి

ప్రయత్నిస్తే సాధించలేనిది లేదు. చీకటి ఎన్నాళ్ళో ఉండదు. వేదన నుంచి బయటపడి మేలిమి రత్నంగా మారగలవనే భరోసానిస్తాడు కవి.

"ఒక ఉప్పెన ఉరికిందంటే తప్పదు ఉత్పాతం
ఒక ఊపిరి రగిలిందంటే తప్పదు ఉద్ఘాతం
తన కుత్తుక అడకత్తెరలో తడబడుతూ వున్నా
ఒక ఉద్యమ మురిమిందంటే తప్పదు పోరాటం" – సి.నా.రె.

పురుడుపోసుకున్న ఉప్పెన నుండే ఉపద్రవం మొదలవుతుంది. రగిలిపోయిన ఊపిరి నుండే తీవ్ర నష్టం జరుగుతుంది. నినదిస్తున్న గొంతును కుత్తుకలోనే నొక్కేస్తే అది ఉద్యమంగా మారి పోరాటానికి దారి తీస్తుందని కవి హెచ్చరిస్తాడు.

Rahul Publications

**ఛందస్సు**

- రుబాయిలోని 4 పాదాల్లో 1, 2, 4 పాదాలకు రదీఫ్, కాఫియాలు ఉండాలి.
- 4 పాదాల్లో రదీఫ్, కాఫీయాలుంటే 'రుబాయి తరానాలు' అంటారు.
- రదీఫ్ లేకుండా కాఫియాతో గాని, కాఫియా లేకుండా రదీఫ్‌తో గాని రుబాయిలు రాసిన వారున్నారు.
- రదీఫ్, కాఫియాలను పాటించినప్పుడు మాత్రమే కాఫియా ప్రయోగం చమత్కారం సాధిస్తుంది.
- గజల్‌లో చెప్పదల్చుకున్న భావానికి మొదటి పాదం పునాది, రెండవది ఉత్సుకతను, మూడవది భావ పరిమాణాన్ని తెలియజేస్తాయి.
- నాల్గవ పాదం వల్ల చమత్కారం పాటకుని మనస్సును తాకుతుంది.
- రుబాయిని అందంగా ముగించడంలోనే కవి ప్రతిభ, చమత్కృతి, ప్రౌఢిమ ప్రస్ఫుటమవుతాయి.

రుబాయిలో ప్రతిపాదం వాక్య నిర్మాణ దృష్టితో స్వతంత్రంగా ఉండాలి. కృత్రిమ పద ప్రయోగం. దురాన్వయం ఉండకూడదు. శ్లేషలను విశ్లేషించుకునే ఆగత్యం నుంచి సహృదయులను తప్పించడం అత్యావశ్యకం. ఒక బిందువులో సింధువును ఇమిడ్చినంత పని అవుతుంది." ఒక రుబాయిని రచించడం అంటే కవికున్న ప్రౌఢిమకు అంటే కుదింపునకు రుబాయి ఒక నికషోపలం" అని అంటారు. ఇరివెంటి కృష్ణమూర్తి.

**రాసే విధానం**

మాత్రా ఛందస్సులో నైపుణ్యం, శబ్ద ప్రయోగం మీద సాధికారత, చమత్కారం, పాదాల కూర్పులో చాతుర్యం, వ్యూహాలను ప్రదర్శించే నేర్పు, కొత్త భావాలు సంధించడం, భావనవ్యత, కవితానైపుణ్యం ఉన్న కవి గొప్ప రుబాయిలను సృష్టిస్తాడు.

రుబాయిని తెలుగు సాహితీ ప్రియులకు పరిచయం చేసిన దాశరథి, వికాసానికి తోడ్పడిన సి. నారాయణ రెడ్డి, తిరుమల శ్రీనివాసాచార్య మొదలగువారు రుబాయిలో ఇన్ని మాత్రలే ఉండాలన్న కచ్చితమైన నియమాన్ని పాటించలేదు. ఒకటి, రెండు ఎక్కువ, తక్కువ మాత్రలను ఉపయోగించి కొద్దిగా స్వేచ్ఛను పాటించారు.

రుబాయిలో ఇన్ని మాత్రలు ఉండాలనే నియమం లేదు. 1,2 మాత్రలను తక్కువ, ఎక్కువగా ప్రయోగించ వచ్చు. 1,2, 4 పాదాలలో అంత్యప్రాస తప్పనిసరిగా పాటించాలి. తెలుగు రుబాయిల్లో త్రిస్ర, చతురస్ర ఖండగతుల్లో సాగాయి. 1,2,4 పాదాల్లో అంత్య (Rhyme), అనుప్రాసల (Alliteration) నియమం, 3వ పాదంలో ఈ రెండూ లేకపోడంతో అది దృష్టాంతంగా (Exemplification) పాటించారు. కొన్ని సార్లు 3వ పాదాన్ని దృష్టాంతంగా కాకుండా మిగితా పాదాల వలె రాస్తే "తరానా" అంటారు.

"భువి మీదికి దిగుతారు సురలంతా

దివికి ఆశపడుతారు నరులంతా

ఈ లోకం ఆ లోకానికి కొత్త

కొత్తదనం కోసమే కదా పరుగుతా" – తిరుమల శ్రీనివాసాచార్య 1,2,4 పాదాలు వరుసగా 'సురలంతా, నరులంతా, పరుగంతా' అనే పదాలతో ముగియడం వల్ల వీటిని 'రదీఫ్' అంటారు. ఇది చతురస్ర గతిలో నడిచిన రుబాయి అన్ని పాదాల్లో 17 మాత్రలున్నాయి. చెప్పే భవానికి తగిన అంత్య ప్రసాలను ఉపయోగించాలి.

Rahul Publications

"ఎన్ని జోలలు మదికి పాడను, తనువు వొరిగే లోపుగా!

కలత పెట్టే కలలు ఎన్నో, రేయి ముగిసే లోపుగా!

ఏ క్షణానికి ఆ క్షణం, యమయాతనే కద జీవనం !

కన్నీటినెంతగ మింగవలెనో, కనులు తడిసే లోపుగా !

– పెన్నా శివరామకృష్ణ ఇది మిశ్రగతిలో సాగిన రుబాయి 4 పాదం మొదట్లో 2 మాత్రలు పెరిగాయి. మిశ్రగతిలో లేదా ఇతర గతుల్లో పాదాదిలో గాని, పాదం మధ్యలో గాని భావ పూర్తి కోసం 1,2 మాత్రలను అధికంగా వాడడమనే సంప్రదాయం మాత్రా ఛందస్సులో ఉంది. రుబాయి గానయోగ్యమైన ప్రక్రియ . కనుక ఇలాంటి మాత్రల హెచ్చు తగ్గులను రాగంతో పూర్తిస్తారు. " మాత్రా ఛందస్సులో పాదాంతంలోగాని , పద్యాంతంలో గాని ఉన్న లఘువును గురువుగా ఉచ్ఛరించే సంప్రదాయం ఉంది". అని చేకూరి రామారావు అన్నాడు.

"ఆశించి వేసేటి అడుగులన్నీ భ్రమలు

పెంచి పోషించేటి బలములన్నీ భ్రమలు

సహజమా నడకలో ఎదురైనదే మనది

పథకమేసీ నడుమ పథములన్నీ భ్రమలు" – ఏనుగు నరసింహారెడ్డి

1, 2, 4 పాదాల్లో 'భ్రమలు' రదీఫ్ 'అడుగు', 'బలము', 'పథము' లోని 'ఉ' అనే అచ్చు కాఫియా. ఇది ఖండగతిలో సాగిన రుబాయి.

రుబాయిలు తత్త్వాలను, నీతులను, జ్ఞానాన్ని చెప్పడానికి అనువైన ప్రక్రియ. తెలుగు కవులు కొందరు సామాజిక, రాజకీయ, సాంస్కృతిక విషయాలను రుబాయిల్లో చెప్పి మెప్పించారు. కావ్య ప్రయోజనం ఉపదేశం అయితే రుబాయి దానికి సరిపోతుంది. నిత్యం రకరకాల సమస్యలతో బాధపడే సమాజానికి రుబాయి ఎల్లవేళలా అవసరమే.

Rahul Publications

## బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. రుబాయి అనే పదం ఏ భాష నుండి ఏర్పడినది (ఇ)

   (అ) ఉర్దూ (ఆ) ఫారసీ

   (ఇ) అరబ్బీ (ఈ) హిందీ

2. "రుబాయి" అనగా అర్థం ఏమిటి? (అ)

   (అ) సారం (ఆ) అర్థం

   (ఇ) భావం (ఈ) శైలి

3. రుబాయిలోని అంత్యప్రాసను ఏమంటారు. (ఆ)

   (అ) కాఫియా (ఆ) రదీఫ్

   (ఇ) సాకీ (ఈ) నగ్మా

4. రుబాయి కవితల్లో ప్రఖ్యాతి గల కవి ఎవరు? (అ)

   (అ) ఉమర్ ఖయ్యాం (ఆ) గాలిబ్

   (ఇ) జావేద్ (ఈ) రఫీక్

5. రుబాయి చివరన కవి తనపేరును చేర్చడాన్ని ఏమంటారు? (ఆ)

   (అ) ఆదాబ్ (ఆ) తకల్లుస్

   (ఇ) ఇక్రా (ఈ) జాయజ్

Rahul Publications

## ఖాళీలను పూరించండి

1. రుబాయి అనేది ఫారసీ భాషలోని ఒక ________ .
2. రదీఫ్‌కు ముందున్న అచ్చును గాని హల్లును గాని ________ అంటారు.
3. రుబాయి లో ప్రాస ను ________ అంటారు.
4. రుబాయిలో ________ పాదాలుంటాయి.
5. రుబాయిలోని 4 పాదాలు ఒకే ________ వ్యక్తం చేయాలి.

### సమాధానాలు

1) ఛందస్సు

2) కాఫియా

3) రదీఫ్

4) నాలుగు

5) భావం

# లఘు సమాధాన ప్రశ్నలు

**1. 'రుబాయి' ప్రక్రియ ఏ భాష నుండి తీసుకోబడింది?**

**జవాబు:**

రుబాయి అనే కవితా ప్రక్రియను ఉర్దూభాష నుండి తీసుకోబడింది.

**2. 'రుబ్' అనే పదానికి అర్థం ఏమిటి?**

**జవాబు:**

'రుబ్' అనగా 'సారవంతమైన' అని అర్థం.

**3. రుబాయి కవితా లక్షణాలను క్లుప్తంగా తెల్పండి?**

**జవాబు:**

రుబాయి మాత్రా ఛందస్సు చెందినది, నాలుగు పాదాలతో ఉండి రధీప్, కాఫియా అనే పదాలు ఉంటాయి.

**4. తకల్లుస్ అనగా నేమి?**

**జవాబు:**

కవి తన పేరును రుబాయి చివరలో వ్రాయడాన్ని 'తకల్లుస్ అంటారు.

Rahul Publications

## 2. గజల్

## పాఠ్యభాగ సారాంశం

సాహితీ ప్రక్రియలో గానయోగమైన ప్రక్రియలు ఎన్నోన్నో 'గజల్' ది ప్రత్యేక స్థానం. శతాబ్దాలుగా ఉర్దూ, పారసీ కవుల వల్ల గజల్ రస హృదయులను పరవశింపచేస్తూ ఉన్నాయి. గజల్ అనగానే ప్రేమ, ఎడబాటు, వేదనలు గుర్తుకొస్తాయి. ఈ ప్రక్రియ భారతీయ/ తెలుగు భాషల్లోకి 20వ శతాబ్దంలో ప్రవేశించింది. ఇది అరబ్బీలోని 'ఖసీదా' తెలుగులో 'ఉదాహరణ' ప్రక్రియను పోలి ఉంటుంది. ఇది అయిదు భాగాలుగా ఉంటుంది. ప్రియురాలిని వర్ణించే "తష్బీబ్" నే గజల్‌గా పిలుస్తారు.

**నిర్వచనం**

గజల్ అనే పదానికి అరబ్బీ భాషలో "రాగాలాపన" అనే అర్థం ఉన్నప్పటికి ప్రియురాలితో 'సల్లాపం' అనే భావాన్ని తెలియచేస్తుంది.

- విజ్ఞాన సర్వస్వం ఛందోవ్యాకరణాలతో కూడి లయతో కూడిన నడకతో, స్వేచ్ఛా ప్రవృత్తిని, నిర్భర భావావేశమును ప్రకటించే రచనా ప్రక్రియను 'గజల్' అని పేర్కొంది.
- ప్రేమ కవిత్వం రాసిన 'గజ్జాల్' అనే కవి పేరుతో దీనికి "గజల్" అని వచ్చింది. అని దాశరథి వ్యాఖ్యానించాడు.
- తెలుగు కవులు శృంగారంతో బాటు సామాజిక దృక్పధాన్ని తెలుపుటకు 'గజల్' వాడుతున్నారు.

**ఛందస్సు**

- రెండు రెండు పాదాలు కలిపి ఒక సెట్‌గా కూర్చబడిన ముక్తకాలను 'గజిల్' అంటారు. ఈ రెండు పాదాలను కలిపి 'షేర్' అంటారు.
- ఒక దజల్‌లో ఎన్ని 'షేర్' లయినా ఉండవచ్చు.
- మొదటి షేర్‌ను 'మత్లా' అంటారు. అంటే మన పాటలోని పల్లవి లాంటిది.
- పాదంలో చివరి పద సముదాయాన్ని 'రదీఫ్' అంటారు.
- రదీఫ్‌కి ముందున్న పదంలోని చివరి అక్షరాన్ని' కాఫియా' అంటారు.
- గజల్‌లోని చివరి షేర్‌ను 'మక్తా' అంటారు. దీనిలో కవి తనపేరు కలిపి చెప్పడం జరుగుతుంది. దాన్ని 'తఖల్లుస్' అంటారు.
- గజల్‌లో తఖల్లుస్ చెప్పాలనే నియమము ఏమీ లేదు.

**గజల్ లక్షణాలు**

- వినూత్న వ్యక్తీకరణ, చమత్కారము.
- సర్వనామాలే వాడుతూ, నామవాచకాలు లేకుండా వ్రాయడం.
- ప్రతీకారాత్మకంగా, మర్మగర్భంగా వ్రాయడం.
- సంకేత భాషలో చెప్పడం.
- స్థల, కాలాదులను చెప్పకుండా, సాధారణీకరించి తాత్విక స్థాయిలో వ్రాయడం.



Rahul Publications

**వ్రాసే విధానము**

➢ గుండెలోతుల్లో తొలుస్తున్న దుఃఖాన్ని, బాధని తట్టిలేపి వేదనని తెల్పడమే 'గజల్'. ఇది ఒక మార్మిక కవితా భావం. ధ్వని ప్రధానంగా సాగుతుంది.

వలపునై నీ హృదయ సీమల నిలువవలెనని ఉన్నది

పిలుపునై అధర వీధుల పలుకవలెనని ఉన్నది.

దాశరథి కృష్ణమాచార్య రచించిన దీనిలో "ఉన్నది" అనేది 'రదీఫ్' అయితే, నిలువవలె, పలుకవలె లోని 'ఎ' అనే అచ్చు 'కాఫియా'. నిజానికి కవి గజల్‌లో తన ప్రియురాలి గురించి చెప్పాడు. ప్రియురాలు, ప్రియునితో చెప్పినట్లుగా కూడా ఉన్నాయి అంటే సాధరణీకరణ జరిగింది.

సాధారణంగా మనిషి తనలో ద్వంద్వ మానసిక స్థితులను, మనోభావాలను రెండు రెక్కలుగా చేసుకొని విహరించే పక్షి గజల్ అని పెన్నా శివరామకృష్ణ చెబుతాడు.

రమ్మంటే చాలుగానీ రాజ్యాలు విడిచిరానా

నీ చిన్న నవ్వు కోసం స్వర్గాలు గడిచి రానా

ఈ గజల్ దాశరథి గారికి మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చిపెట్టింది. దీంట్లో దాశరథి తఖల్లుస్ లేకుండా వ్రాశారు.

పరుల కోసం పాటుపడని నరుని బ్రతుకుదేనికని

మూగ నేలకు నీరందివ్వని వాగు పరుగుదేనికని

......................................................................

శిశు హృదయానికి కల్లలు లేవు రస రాజ్యానికి ఎల్లలు లేవు

లోపలి నలుపు ' సినారె' కు తెలుసు పైపై తొడుగు దేనికని

డా॥ సి. నారాయణ రెడ్డి రచించిన ఈ గజల్‌లో 'దేనికని' రదఫ్, బ్రతుకు, పరుగు పదాల్లోని 'ఉ' అచ్చు' కాఫియా' సినారె – తఖల్లుస్, చమత్కార పూరితమైనది ఈ గజిల్ సంపూర్ణంగా మర్మ గర్భంగా ఉండడమే దాక గజిల్ లక్షణాలను పూర్తిగా పొంది వుంది.

గజిల్‌కు కాల ప్రతిబంధం. ఏమీ లేదు. కొన్ని వందల ఏళ్ళ క్రితం వ్రాసిన షేర్ అయినా ఇప్పటి కాలానికి, వ్యక్తీకరణకు అన్వయించుకొనే ఉంటుంది. తుఫాన్, పక్షి, పంజరం, సముద్రం, అలలు, వసంతం, శిశిరం, మొగ్గలు, పూలు, తోట మొదలైన వాటిని కవులు ఉపమానాలుగా, ప్రతీకలుగా వాడుతుంటారు.

పత్తా పత్తా బూటా బూటా హాల్ హమారా జానే హై

జానే న జానే గుల్‌హీన జానే బాగ్ తోసారా జానేహై

మీర్‌తకీ మీర్ రాసిన ఈ షేర్, ప్రేమలోనో, ఇతర ఏ విషయంలోనో చాలా మంది విఫలమైన వేదనను తోటలోని చెట్లను పూలను ప్రతీకలుగా తీసుకొని ప్రియురాలుగానో, భగవంతుడి గానో భావించేలా వ్యక్తీకరించడమైనది. విషయాన్ని మర్మగర్భంగా చెప్పడం జరిగింది.



Rahul Publications

ఉర్దూలో ఏ ప్రక్రియకైనా మాత్రో ఛందస్సునే వాడుతారు. తెలుగులో అయితే స్వంత శైలి ఏర్పరచుకోవచ్చు. గజల్‌లోని అన్ని పాదాలు ఒకే తూగలో ఉంటాయి.

దృష్టిని బట్టే కనిపిస్తుంది సృష్టిని విన్నాను.

నువ్వది వాదం అన్నావు నేనది వేదం అన్నాను.

......................................................

నమ్మిన సత్యంకోసం ఒక్కడు ప్రాణాలర్పిస్తే

నువ్వది మరణం అన్నావు నేనది జననం అన్నాను.

ఇది రెంటాల శ్రీ వెంకటేశ్వర రావుగారు తఖల్లుస్ లేకుండా వ్రాసిన గేయం.

- ప్రతి షేర్ దేనికదే ప్రత్యేకంగా కనబడాలి.
- ఏ రెండు పాదాలను విడిగా చదువుకున్నా శతక పద్యం లానో, ముక్తకంలాగానో అనిపించాలి. భావం సంపూర్ణంగా ఉండాలి.
- గజిల్‌లోని అన్ని షేర్లు ఒకే విషయంపై ఉండాల్సిన అవసరం లేదు.
- ప్రేమ, సౌందర్యం, విరహం, శృంగారం, ప్రకృతిని వస్తువులుగా తీసుకొని ప్రతీకాత్మకంగా వ్రాయొచ్చు.
- అయితే ప్రతి షేర్లో ప్రత్యేక వ్యక్తీకరణ, చమత్కారం, అంతసూత్రం, కవితాత్మక లయ అంతర్లీనంగా ఉండాలి.
- అన్నీ షేర్లు ఒకే విషయం గూర్చి వ్రాయొచ్చు లేదా వేర్వేరు విషయాలపై కూడా వ్రాయొచ్చు.

**కొన్ని సూచనలు :** గజల్ వ్రాసే వాళ్ళు

- బహర్, పదాల బరువు లోపించకుండా చూసుకోవాలి.
- పదాలను, పలుకుబళ్ళ అర్థాలను, వాడకాన్ని లోతుగా తెలుసుకొని వాడాలి.
- బలహీనమైన భావ వ్యక్తీకరణ లేకుండా వ్రాయాలి.
- సరస మీటర్‌ను ఎన్నుకొన్ని 'రధీఫ్' కాఫియాలను తేలికైన పదాలతో వాడడం నేర్చుకోవాలి.
- ప్రతిషేరులో చమత్కారం, కవిత్వం సమపాళ్ళలో ఉండేలా చూచుకోవాలి.
- ప్రసిద్ధ కవులు వ్రాసిన గజళ్ళను శ్రద్ధ వినండి. వారి భాష భావం, చమత్కారం, రదీఫ్, కాఫియాలను విశ్లేషించుకొంటే ఇంకా బాగా మంచి గజల్స్ వ్రాయవచ్చు.

'గజల్' తొలినాళ్ళలో ఉర్దూ ప్రభావంతో మొదలై తర్వాత తన సొంత అస్థిత్వాన్ని చాటుతూ చైతన్య తరంగమై శ్రోతలను మైమరిపిస్తుంది.

## వ్యాసరూప ప్రశ్నలు

**1. తెలుగులో ప్రసిద్ధమైన గజల్స్ గూర్చి సమీక్షంచండి?**

**లేదా**

**గజిల్ లక్షణాలను తెలిపి, తెలుగులో గజల్ ఆవిర్భావ వికాసాలను, రచనలోని మెలుకువలను వివరించండి.**

**జవాబు:**

పాఠ్యభాగ సారాంశము

Rahul Publications

## బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. గజల్ లోని రెండు రెండు పాదాలను ఏమంటారు? (అ)

   (అ) షేర్ (ఆ) రూబ్

   (ఇ) లఫ్జ్ (ఈ) ఏదీకాదు

2. గజల్‌లోని చివరి షేర్‌ను ఏమంటారు? (ఇ)

   (అ) రూబ్ (ఆ) రదీఫ్

   (ఇ) మక్తా (ఈ) కాఫియా

3. 'గజల్' అనే పేరు ఎలా వచ్చింది? (అ)

   (అ) గజ్జాల్ (ఆ) ఉమర్ ఖయ్యూమ్

   (ఇ) జావేద్ (ఈ) ఎవరూ కాదు

4. గజల్ తెలుగు భాషలోకి ఎపుడో వచ్చింది? (ఇ)

   (అ) 18వ శతాబ్దం (ఆ) 19వ శతాబ్దం

   (ఇ) 20వ శతాబ్దం (ఈ) ఏదీకాదు

Rahul Publications

## ఖాళీలను పూరించండి

1. శృంగార రసాత్మక భావ కవితయే ___________ .
2. గజల్‌లోని రెండు పాదాలను ___________ అంటారు.
3. ప్రియురాలిని వర్ణించే గజల్ భాగాన్ని ___________ అంటారు.
4. తెలుగు భాషలోకి గజల్ ___________ లో వచ్చింది.
5. ఫారసీ భాషలోని ఒక ___________ గజల్.

**సమాధానాలు**

1) గజల్

2) షేర్

3) తష్బీబ్

4) 20 శతాబ్దం

5) ఛందస్సు

# లఘు సమాధాన ప్రశ్నలు

**1. గజల్ గురించి తెలపండి?**

**జవాబు:**

గజల్ ఉర్దూ భాష నుండి తెలుగులోకి రాబడిన కవితాప్రక్రియ

**2. గజిల్‌లోని మొదటి రెండు పాదాలనే మంటారు?**

**జవాబు:**

గజల్‌లోని మొదటి రెండు పాదాలను 'షేర్' అంటారు.

**3. గజల్ అనగానేమి?**

**జవాబు:**

గజల్ అనగా తెలుగులో రాగాలాపన అని అర్థం.

**4. గజల్ గూర్చి దాశరథి ఏమన్నారు?**

**జవాబు:**

శృంగార రసాత్మక సీసలెన భావ కవిత యే గజల్ అని దాశరథి అన్నారు.

Rahul Publications

# యూనిట్-2

## తెలుగు వ్యాసం

6. వ్యాసం
7. వ్యాస పరిణామం
8. వ్యాస రచనా పద్ధతులు
9. వ్యాసంలో వస్తు వైవిధ్యం
10. వ్యాస రచనలో భాషా ప్రయోగాలు

## 6. వ్యాసం

### పాఠ్యభాగ సారాంశం

తెలుగు సాహిత్యంలో విశిష్టమైన ప్రక్రియ వ్యాసం. సమకాలీనంలో జరుగుతున్న విషయాలను గతంలో జరిగిన విషయాలను వచన రూపంలో రికార్డు చేయడమే వ్యాసం వచన రచనగా ఉన్నందువల్ల విషయం తొందరగా పాఠకునికి చేరుతుంది. పాఠకునిలో కొత్త ఆలోచనలకు నాంది పలుకుతుంది.

ప్రతి వచన రచనకు మూలం వ్యాసమే

**నిర్వచనం :** "వ్యాసం అంటే ప్రయత్నం, పరిశీలనం" అని అర్థం.

వీనిలో 'ప్రయత్నం' వ్రాతకు, 'పరిశీలనం' ఆలోచనకు సంబంధించినది. ఒక విషయానికి సంబంధించి కొత్త కోణాన్ని చెప్పడం, కొత్త ఆలోచనలు కలిగించడం, కొత్త విషయాన్ని పరిశీలన చేయడం. కొత్త ప్రతిపాదనలు చేయడం వ్యాసం యొక్క నిర్వచనంగా చెప్పుకోవచ్చు.

**అర్థం**

"వ్యాసాన్ని ఆంగ్లంలో 'Essay' అంటారు.'లాటిన్' భాష నుంచి ఆవిర్భవించిన ఈ పదానికి తూచడం, పరిశీలించడం అని అర్థాలున్నాయి. 'శబ్దార్థ చంద్రిక' అనే సంస్కృత గ్రంథంలో "ఏదైనా విషయాన్ని విరివిగా వ్రాయుట", విస్తారం, విగ్రహం అనే అర్థాలున్నాయి.

'విశేషంగా చెప్పుకొనుట', 'విశేషంగా గ్రహించుట', 'అనేక విధాలుగా ఉండుట' అనేవి. దీని వ్యుత్పత్తులు. ఈ మూడు లక్షణాలు తెలుగు వ్యాసాన్ని నిర్వచించడానికి ఉపయోగపడుతాయి. ఒక ప్రత్యేక విషయంపై వ్రాస్తే 'వ్యాసం' అనీ, మాట్లాడితే 'ఉపన్యాసం' అని అంటారు.

వ్యాసాన్ని కన్నడంలో ప్రబంధమని, నిబంధమని; మరాఠి, హిందీ, సంస్కృతాల్లో నిబంధ్ అని, లేఖ్ అని అంటారు. తెలుగులో 'వ్యాసం' అనే పేరు స్థిరపడిపోయింది.

**చరిత్ర**

సామినేని ముద్దు నరసింహం నాయుడు 1862లో వెలువరించిన "హితసూచిని" తెలుగులో తొలి వ్యాసం సంకలనం. అయితే వాటిని ఆయన "ప్రమేయములు' అన్నాడు. జియ్యర్ సూరి 'Essay' అని అన్నాడు. 1876లో సూరి బాలికా పాఠశాలలకు ఉపయోగపడటానికి సులభశైలిలో "స్త్రీకళాకల్లోలిని' అనే వ్యాస సంకలనం వెలువరించి, ఆంగ్ల ఆంధ్రల్లో పీఠిక రాసుకుని Essay అనే పదాన్ని 'గ్రంథం' పేరుతో ప్రయోగించాడు. వీరేశలింగం పంతులు ' ఉపన్యాసాలు' అని వ్యాసాలను అన్నాడు. వీరేశలింగం తొలిసారిగా 'ఉపన్యాసాలు' అనడంతో అది స్థిరపడి పోయింది. ఈయన తన వ్యాసాలను 'వ్యాసచంద్రిక' పేరుతో వెలువరించాడు. గిడుగు రామ్మూర్తి పంతులు వాడుక భాషను ప్రయోగించి, వ్యాస ప్రక్రియకు ప్రత్యేక ఆకర్షణ కలిగించాడు.

Rahul Publications

**లక్షణాలు**

వ్యాసం " విషయ ప్రధానమైనది". విషయాన్ని స్పష్టంగా, క్రమంగా వివరిస్తుంది. మూల విషయాన్ని వదలకుండా చెపుతుంది.విషయం శాస్త్ర, సాంకేతిక, వైజ్ఞానిక, సామాజిక, సాంస్కృతిక, కళా, సాహిత్య పరమైనది ఏదైనా ఉండవచ్చు. ఏది చెప్పినా సమగ్రంగా మూల విషయాన్ని విడిచి పెట్టకూడదు.

తెలుగు వ్యాసం ప్రధానంగా 7 లక్షణాలను కలిగి ఉంటుంది.

1. **వచనత్వం :** వ్యాసం వచనంలోనే ఉండాలి. కవిత్వ ప్రక్రియల్లో ఉండకూడదు. ఇది ప్రధాన లక్షణం.

2. **అనిర్ణీతత్వం :** వ్యాసానికి పరిమితి లేదు. అట్లా అని అపరిమితంగా సాగిపోకూడదు. వ్యాసాన్ని గ్రంథంగా రాసిన వాళ్ళు ఉన్నారు. వ్యాసరచన మరీ పెరిగితే దాన్ని వ్యాసం అనలేము. స్వల్పకాలంలో, స్వల్పపుటల్లో ఉండాలి.

3. **మిత్రత్వం :** వ్యాసకర్త పాఠకులతో మిత్రుడిగా మాట్లాడినట్లుగా ఉండాలి. సలహా ఇస్తున్నట్టు, అభిప్రాయం కోరుతున్నట్లు, ముచ్చటిస్తున్నట్లు ఉండాలి. కనీసం స్నేహపూర్వకంగా ఉన్నట్లు అనిపించాలి.

4. **హాస్యత్వం :** హాస్యం ఆహ్లాదాన్ని, కొత్తశక్తిని అందిస్తుంది. వ్యంగ్యం, పరిహాసం, అధిక్షేపం పాఠకుడిని జీవిత సత్యాలను గ్రహించేలా చేస్తుంది. 'సాక్షి , వదరుబోతు' వ్యాసాల్లో ఈ లక్షణాలు ఉన్నాయి. వ్యాసం నుంచి పాఠకులు దూరం కాకుండా చేస్తుంది. అయితే అన్ని రకాల వ్యాసాలకు ఈ లక్షణం వర్తించదు.

5. **సృజనత్వం :** పాండిత్య ప్రదర్శన వ్యాసానికి పనికిరాదు. వ్యాసం సృజనాత్మకంగా, కొత్తదనంతో ఉండాలి. సృజన వలన రచయిత ఆత్మీయత స్పష్టమవుతుంది. కథ, నవల వంటి ఇతర సృజనాత్మక ప్రక్రియల కంటే వ్యాసం ఆలోచనామృత రూపంలో ఉండి, పాఠకులను ఆలోచింప చేస్తుంది.

6. **అసంపూర్ణత్వం :** వ్యాసంలోని విషయం సమగ్రంగా, పరిపూర్ణంగా, కూలంకషంగా ఉండదు. కొంత భాగం వరకు మాత్రమే ఉంటుంది. వ్యాసంలో అసంపూర్ణత్వం కూడా ముఖ్య లక్షణమే అంటే వ్యాస విషయానికి కొనసాగింపు ఉంటుందని అర్థం. వీలైనంత సమగ్రంగా ఉండవచ్చు. కానీ మొత్తం సమగ్రంగా రాయడం ఎవరికీ సాధ్యం కాదు.

7. **వ్యక్తిత్వం :** వ్యాసంలో రచయిత వ్యక్తిత్వం ఆత్మాశ్రయ రీతిలో వ్యక్తమవుతుంది. వ్యాసాన్ని రచయిత ఉత్తమ పురుషలో రాయవచ్చు. రచయిత వ్యాసాన్ని ఎలా వ్రాసినా అందులో పాఠకులతో మాట్లాడుతున్నట్లు, తమ అవగాహన, దృక్పథం, అనుభవ నేపథ్యం వెల్లడి కావాలి.

వ్యాసంలో ఈ లక్షణాలలో కొన్ని లోపించినా నష్టం లేదు. చదివించే గుణం ప్రధానమైన లక్షణం. రచయితకు నైపుణ్యం ఉంటే అతని వ్యాసం, ఉత్తమ వ్యాసమై బుద్ధివికాసాన్ని కలిగించి, ఆలోచింప చేస్తూ సమాజంలో మార్పు తెస్తుంది.

**వ్యాస ప్రయోజనాలు**

- వ్యాసం సమాజంలో ప్రస్తుతం జరుగుతున్న విషయాలను, గతంలో జరిగిన విషయాలను రికార్డు చేస్తుంది.
- చరిత్రను నమోదు చేస్తుంది.
- వచన రచన కాబట్టి విషయం త్వరగా పాఠకునికి చేరుతుంది.
- పాఠకునిలో కొత్త ఆలోచనలు కలిగి, సామాజిక పరివర్తన కలుగుతుంది.
- మార్గాన్వేషణ వ్యాసం ద్వారా సులభమవుతుంది.

Rahul Publications

## సంగ్రహ సమాధాన ప్రశ్నలు

**1. 'వ్యాసం' ను నిర్వచించి, దాని అర్థాన్ని, చరిత్రను తెలపండి?**

**జవాబు:**

తెలుగు సాహిత్యంలో విశిష్టమైన ప్రక్రియ వ్యాసం. సమకాలీనంలో జరుగుతున్న విషయాలను గతంలో జరిగిన విషయాలను వచన రూపంలో రికార్డు చేయడమే వ్యాసం వచన రచనగా ఉన్నందువల్ల విషయం తొందరగా పాఠకునికి చేరుతుంది. పాఠకునిలో కొత్త ఆలోచనలకు నాంది పలుకుతుంది.

ప్రతి వచన రచనకు మూలం వ్యాసమే

**నిర్వచనం :** "వ్యాసం అంటే ప్రయత్నం, పరిశీలనం" అని అర్థం.

వీనిలో 'ప్రయత్నం' వ్రాతకు, 'పరిశీలనం' ఆలోచనకు సంబంధించినది. ఒక విషయానికి సంబంధించి కొత్త కోణాన్ని చెప్పడం, కొత్త ఆలోచనలు కలిగించడం, కొత్త విషయాన్ని పరిశీలన చేయడం. కొత్త ప్రతిపాదనలు చేయడం వ్యాసం యొక్క నిర్వచనంగా చెప్పుకోవచ్చు.

**అర్థం**

"వ్యాసాన్ని ఆంగ్లంలో 'Essay' అంటారు.'లాటిన్' భాష నుంచి ఆవిర్భవించిన ఈ పదానికి తూచడం, పరిశీలించడం అని అర్థాలున్నాయి. 'శబ్దార్థ చంద్రిక' అనే సంస్కృత గ్రంథంలో "ఏదైనా విషయాన్ని విరివిగా వ్రాయుట", విస్తారం, విగ్రహం అనే అర్థాలున్నాయి.

'విశేషంగా చెప్పుకొనుట', 'విశేషంగా గ్రహించుట', 'అనేక విధాలుగా ఉండుట' అనేవి. దీని వ్యుత్పత్తులు. ఈ మూడు లక్షణాలు తెలుగు వ్యాసాన్ని నిర్వచించడానికి ఉపయోగపడుతాయి. ఒక ప్రత్యేక విషయంపై వ్రాస్తే 'వ్యాసం' అనీ, మాట్లాడితే 'ఉపన్యాసం' అని అంటారు.

వ్యాసాన్ని కన్నడంలో ప్రబంధమని, నిబంధమని; మరాఠి, హిందీ, సంస్కృతాల్లో నిబంధ్ అని, లేఖ్ అని అంటారు. తెలుగులో 'వ్యాసం' అనే పేరు స్థిరపడిపోయింది.

**చరిత్ర**

సామినేని ముద్దు నరసింహం నాయుడు 1862లో వెలువరించిన "హితసూచిని" తెలుగులో తొలి వ్యాసం సంకలనం. అయితే వాటిని ఆయన "ప్రమేయములు' అన్నాడు. జియ్యర్ సూరి 'Essay' అని అన్నాడు. 1876లో సూరి బాలికా పాఠశాలలకు ఉపయోగపడటానికి సులభశైలిలో "స్త్రీకళాకల్లోలిని' అనే వ్యాస సంకలనం వెలువరించి, ఆంగ్ల ఆంధ్రల్లో పీఠిక రాసుకుని Essay అనే పదాన్ని 'గ్రంథం' పేరుతో ప్రయోగించాడు. వీరేశలింగం పంతులు ' ఉపన్యాసాలు' అని వ్యాసాలను అన్నాడు. వీరేశలింగం తొలిసారిగా 'ఉపన్యాసాలు' అనడంతో అది స్థిరపడి పోయింది. ఈయన తన వ్యాసాలను 'వ్యాసచంద్రిక' పేరుతో వెలువరించాడు. గిడుగు రామ్మూర్తి పంతులు వాడుక భాషను ప్రయోగించి, వ్యాస ప్రక్రియకు ప్రత్యేక ఆకర్షణ కలిగించాడు.

Rahul Publications

## వ్యాసరూప ప్రశ్నలు

**1. వ్యాసాన్ని నిర్వచించి, దాని లక్షణాలను, ప్రయోజనాలను చర్చించండి?**

**జవాబు:**

**లక్షణాలు**

వ్యాసం " విషయ ప్రధానమైనది". విషయాన్ని స్పష్టంగా, క్రమంగా వివరిస్తుంది. మూల విషయాన్ని వదలకుండా చెపుతుంది.విషయం శాస్త్ర, సాంకేతిక, వైజ్ఞానిక, సామాజిక, సాంస్కృతిక, కళా, సాహిత్య పరమైనది ఏదైనా ఉండవచ్చు. ఏది చెప్పినా సమగ్రంగా మూల విషయాన్ని విడిచి పెట్టకూడదు.

తెలుగు వ్యాసం ప్రధానంగా 7 లక్షణాలను కలిగి ఉంటుంది.

1. **వచనత్వం :** వ్యాసం వచనంలోనే ఉండాలి. కవిత్వ ప్రక్రియల్లో ఉండకూడదు. ఇది ప్రధాన లక్షణం.
2. **అనిర్ణీతత్వం :** వ్యాసానికి పరిమితి లేదు. అట్లా అని అపరిమితంగా సాగిపోకూడదు. వ్యాసాన్ని గ్రంధంగా రాసిన వాళ్ళు ఉన్నారు. వ్యాసరచన మరీ పెరిగితే దాన్ని వ్యాసం అనలేము. స్వల్పకాలంలో, స్వల్పపుటల్లో ఉండాలి.
3. **మిత్రత్వం :** వ్యాసకర్త పాఠకులతో మిత్రుడిగా మాట్లాడినట్లుగా ఉండాలి. సలహా ఇస్తున్నట్టు, అభిప్రాయం కోరుతున్నట్లు, ముచ్చటిస్తున్నట్లు ఉండాలి. కనీసం స్నేహపూర్వకంగా ఉన్నట్లు అనిపించాలి.
4. **హాస్యత్వం :** హాస్యం ఆహ్లాదాన్ని, కొత్తశక్తిని అందిస్తుంది. వ్యంగ్యం, పరిహాసం, అధిక్షేపం పాఠకుడిని జీవిత సత్యాలను గ్రహించేలా చేస్తుంది. 'సాక్షి , వదరుబోతు' వ్యాసాల్లో ఈ లక్షణాలు ఉన్నాయి. వ్యాసం నుంచి పాఠకులు దూరం కాకుండా చేస్తుంది. అయితే అన్ని రకాల వ్యాసాలకు ఈ లక్షణం వర్తించదు.
5. **సృజనత్వం :** పాండిత్య ప్రదర్శన వ్యాసానికి పనికిరాదు. వ్యాసం సృజనాత్మకంగా, కొత్తదనంతో ఉండాలి. సృజన వలన రచయిత ఆత్మీయత స్పష్టమవుతుంది. కథ, నవల వంటి ఇతర సృజనాత్మక ప్రక్రియల కంటే వ్యాసం ఆలోచనామృత రూపంలో ఉండి, పాఠకులను ఆలోచింప చేస్తుంది.
6. **అసంపూర్ణత్వం :** వ్యాసంలోని విషయం సమగ్రంగా, పరిపూర్ణంగా, కూలంకషంగా ఉండదు. కొంత భాగం వరకు మాత్రమే ఉంటుంది. వ్యాసంలో అసంపూర్ణత్వం కూడా ముఖ్య లక్షణమే అంటే వ్యాస విషయానికి కొనసాగింపు ఉంటుందని అర్థం. వీలైనంత సమగ్రంగా ఉండవచ్చు. కానీ మొత్తం సమగ్రంగా రాయడం ఎవరికీ సాధ్యం కాదు.
7. **వ్యక్తిత్వం :** వ్యాసంలో రచయిత వ్యక్తిత్వం ఆత్మాశ్రయ రీతిలో వ్యక్తమవుతుంది. వ్యాసాన్ని రచయిత ఉత్తమ పురుషలో రాయవచ్చు. రచయిత వ్యాసాన్ని ఎలా వ్రాసినా అందులో పాఠకులతో మాట్లాడుతున్నట్లు, తమ అవగాహన, దృక్పథం, అనుభవ నేపథ్యం వెల్లడి కావాలి.

   వ్యాసంలో ఈ లక్షణాలలో కొన్ని లోపించినా నష్టం లేదు. చదివించే గుణం ప్రధానమైన లక్షణం. రచయితకు నైపుణ్యం ఉంటే అతని వ్యాసం, ఉత్తమ వ్యాసమై బుద్ధివికాసాన్ని కలిగించి, ఆలోచింప చేస్తూ సమాజంలో మార్పు తెస్తుంది.

**వ్యాస ప్రయోజనాలు**

- వ్యాసం సమాజంలో ప్రస్తుతం జరుగుతున్న విషయాలను, గతంలో జరిగిన విషయాలను రికార్డు చేస్తుంది.
- చరిత్రను నమోదు చేస్తుంది.
- వచన రచన కాబట్టి విషయం త్వరగా పాఠకునికి చేరుతుంది.
- పాఠకునిలో కొత్త ఆలోచనలు కలిగి, సామాజిక పరివర్తన కలుగుతుంది.
- మార్గాన్వేషణ వ్యాసం ద్వారా సులభమవుతుంది.

Rahul Publications

## బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. తెలుగులో తొలి వ్యాస సంకలనమేది? (ఆ)

    (అ) హితైషి (ఆ) హితసూచి

    (ఇ) అన్వేషణ (ఈ) ఏదీకాదు

2. వ్యాస వికాస దశ ఎప్పుడు (ఆ)

    (అ) 1862–1910 (ఆ) 1910–1960

    (ఇ) 1960–1990 (ఈ) ఏదీకాదు

3. సంస్కృతంలో వ్యాసం యొక్క అర్థం ఏమిటి? (ఆ)

    (అ) వివరం (ఆ) విస్తారం

    (ఇ) విషయం (ఈ) ఏదీకాదు

## ఖాళీలను పూరించండి

1. వ్యాస్తాన్ని ఆంగ్లంలో ________ అంటారు.
2. ________ తొలి వ్యాస సంపుటి.
3. వ్యాసం అంటే ________
4. వ్యాసం ఒక ________ ప్రక్రియ

Rahul Publications

**సమాధానాలు**

1) ESSAY
2) హితసూచి
3) పరిశీలనం
4) వచన

# లఘు సమాధాన ప్రశ్నలు

**1. వ్యాసం అనగా అర్థమేమిటి?**

**జవాబు:**

వ్యాసమనగా ప్రయత్నం పరిశీలనం అని అర్థం.

**2. తెలుగులో తొలి వ్యాస సంపుటి ఎపుడు వెలువడింది?**

**జవాబు:**

తెలుగులో తొలి వ్యాస సంపుటి హితసూచి, 1862 లో వెలువడింది.

**3. వ్యాసం యొక్క ప్రయోజనం ఏమిటి?**

**జవాబు:**

వ్యాసం సమకాలీన విషయాలతో బాటు గతంలోని విషయాలను వచన రూపంలో రికార్డ్ చేయడం ప్రయోజనం.

Rahul Publications

## 7. వ్యాస పరిణామం

### పాఠ్యభాగ సారాంశం

ప్రక్రియ ఏదైనా దానికి ఓ పరిణామ క్రమం ఉంటుంది. ఆవిర్భావం, వికాసం క్రమపద్ధతిలో జరుగుతాయి. కాలం, అవసరం మొదలైన కారణాలతో వ్యాసం కాలక్రమంలో పరిణత రూపం పొందింది. వస్తువు, భాష, శైలి, ప్రయోజనంలో ప్రత్యేక తను, పరిపూర్ణతను సాధించింది. విమర్శనాత్మకమైనవి. వ్యక్తిగత విషయాలను గురించినవి. చారిత్రకమైనవి. శాస్త్ర, సాంకేతిక, విజ్ఞాన విషయాలను గురించినవి రచనలను, పాత్రలను, వ్యక్తులను పరిచయం చేసేవి, స్వీయానుభవాలను తెలిపేవి, అభిప్రాయాలను తెలిపేవి, సంపాదకీయాలు, వ్యంగ్య, హాస్య, వినోద ప్రధానమైనవి – ఇలా అనేక విభాగాలుగా తెలుసు వ్యాసం విస్తరించింది.

**ప్రారంభ దశ : (1862 – 1910)**

1862 –1876 మధ్య కాలంలో ముద్దు నరసింహం నాయుడు, పరవస్తు వేంకట రంగాచార్యులు, జియ్యరు సూరి వ్యాస లక్షణాలున్న వచన రూప రచనలు గ్రంథం, ప్రక్రరణములు, ప్రమేయములు, సంగ్రహములు అనే పేర్లతో వెలువరించారు. ఇవి విద్య, వైవిద్యం, దైవం, దైవం, సంఘం, స్త్రీగౌరవం, అభ్యుదయం మొదలైన విషయాలకు సంబంధించినవి.

కందుకూరి వీరేశలింగం పంతులు తన 'వివేకవర్ధిని", సతీహిత బోధిని' వంటి పత్రికల్లో విభినన అంశాలపై వ్యాసాలు రాశాడు. ఇవి స్త్రీ జనోద్ధరణ, మతం, దేశం, విజ్ఞానం, జీవిత చరిత్ర, శాస్త్రం, నైతిక విలువలు, విద్య, సాహిత్యం, చరిత్ర మొదలగున వాటికి సంబంధించినది.

**వికాస దశ : (1910 – 1960)**

ఈ దశలో క్రమంగా ఉపన్యాసం, ప్రమేయం, ప్రమేయం వంటి పదాల స్థానం ' వ్యాసం' అనే పేరు స్థిర పడింది. తెలుగు వ్యాస పరిణామంలో ఇది గుర్తుంచుకోదగిన దశ. గురజాడ, గిడుగు రామ్మూర్తి పంతులు ఈ ప్రక్రియను పరిపుష్టం చేశారు.

కాశీభట్ల బ్రహ్మయ్య శాస్త్రి, చిలకమర్తి లక్ష్మీనరసింహం, పానుగంటి లక్ష్మీనరసింహారావు, రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మ, మొక్కపాటి నరసింహశాస్త్రి, ముట్నూరి కృష్ణారావు మొదలగునవారు వ్యాస ప్రక్రియ బలోపేతం కావడానికి కృషి చేశారు.

సారస్వత, చారిత్రక వ్యాసాలతో చిలుకూరి వీరభద్రరావు, చారిత్రక పరిశోధనతో కొమర్రాజు వేంకట లక్ష్మణరావు వ్యాసాలు రాశారు. వీరు వ్రాసిన వ్యాసాలను "లక్ష్మణ రామ వ్యాసావళి". అనే పేరుతో రెండు సంపుటాలుగా ప్రచురించారు. తద్వారా ఆంధ్ర సాహిత్యానికి గంభీర భావాలతో, మధురమైన శైలిలో వ్యాసాల పరంపరకొనసాగింది.

తెలుగు వెలమల శౌర్యపరాక్రమాలు, రెడ్డిరాజుల కీర్తివైభవాలను, తెలుగుజాతి ఆచార వ్యవహారాలు సాంఘిక జీవన శైలిని విషయాలుగా మల్లంపల్లి సోమశేఖర శర్మ చారిత్రక వ్యాసాలు రచించి ప్రసిద్ధి పొందాడు. తెలుగు జాతి గర్వించదగ్గ వ్యాసాలు రచించారు. సురవరం ప్రతాప్ రెడ్డి గారు. ఆయన ఆంధ్రుల సాంఘీక చరిత్ర, హిందువుల పండుగలు, రామాయణ విశేషాలు, మన చారిత్రక సాంస్కృతిక విశేషాలను చాటి చెప్పారు.

ఒక ప్రాంత వికాసానికి దాని చరిత్ర దోహదపడుతుంది. తెలంగాణ చరిత్ర వెలికి తీయడానికి వట్టికోట ఆళ్వారుస్వామి ' తెలంగాణ' పేరుతో వ్యాస సంకలనం ప్రచురించారు. దాంట్లో కాకతీయ రాజవంశం మొదలుకొని నేటి తెలంగాణ ఉద్యమాల వరకు ఎన్నో అంశాలు పొందుపరచారు. దీంట్లో చొల్లేటి నర్సిహశర్మ, సర్వాయ పాపన్న, మాదన్న గూర్చిన విశేషాలను ఆదిరాజు వీరభద్రరావు వ్రాసిన వ్యాసాలు అందించాయి.

మన సంస్కృతి, చరిత్రలకు సంబంధించిన అనేక వ్యాసాలను బిరుదురాజు రామరాజు సంకలనంగా వెలువరించారు. ఆయన "మరుగున పడిన మాణిక్యాలు" అనే పేరుతో వ్యాసాలు ఎంతో ప్రసిద్ధి చెందాయి. కట్ట మంచి రామలింగారెడ్డి గారి వ్యాసాలు పీఠికలరూపంలో ఉన్నవే. తెలుగు సాహిత్య విమర్శ వ్యాస పరిధిని విస్తృతం చేసిన ఖ్యాతి కట్టమంచి గారికే దక్కుతుంది.

రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ "సారస్వత లోకము, నాటకోపన్యాసాలు, పింగళి లక్ష్మీకాంతం గారి గౌతమ వ్యాసాలు' ; ఖండవల్లి లక్ష్మీరంజనం హరి" లక్ష్మీరంజన వ్యాసాలు" చెళ్ళపిళ్ళ వెంటక శాస్త్రిగారి "కథలు – గాథలు", గుడిపాటి వెంకటాచలం గారి 'ఆనందం – విషాదం' మొదలగునవి గొప్ప వ్యాస సంకలనాలుగా, వ్యాసకర్తలకు మార్గదర్శకాలుగా నిలుస్తాయి.

**ఆధునిక దశ (1960 నుండి – నేటి వరకు)**

ఆధునిక దశలో తెలుగు వ్యాసం ఎన్నో రంగాలకు విస్తరించింది. ముఖ్యంగా వార్తా పత్రికల సంఖ్య పెరగడం, వాటిలో సామాజిక, రాజకీయ, సాహిత్య వ్యాసాలను ప్రచురాచడం వ్యాస వ్యాప్తికి తార్కాణాలు.

వైవిధ్య భరిత వస్తువు, దృష్టికోణాలతో పీఠికలు ఉపోద్ఘాతాల వంటి ప్రక్రియల్లో శ్రీశ్రీగారు ఎన్నో వ్యాసాలు వ్రాశారు. విషయం ఏదైనా సూటిగా, స్పష్టంగా నిర్మోహమాటంగా వ్రాయడం ఆయన ప్రత్యేకత, అలాగే తిరుమల రామచంద్రగారి నుడి – నానుడి, సాహితీ సుగతుని స్వగతం' వ్యాస సంపుటాలు పేర్కొనదగినవి.

దేవలపల్లి రామానుజరావు, సారస్వత నవనీతము, జి.వి. సుబ్రహ్మణ్యం "సారస్వత సౌరభం' లాంటి రచనలు కొత్తఆలోచనలకు ప్రతిరూపాలు, వీటి ద్వారా విజ్ఞానము, ససిద్ధి కలుగుతాయి. ఎందరో ఎన్నో విధాలుగా వ్యాసాలు రాస్తూ ఉన్నారు. అనేక అంశాలను వస్తువులుగా ఎన్నుకొని విజ్ఞానాన్ని అందిస్తూ సాహిత్యానికి బలం చేకూర్చుతున్నారు. తెలంగాణ చైతన్యంతో జయశంకర్, కేశవరావు జాదవ్, సింహాద్రి వంటి ఆలోచనాపరులు రచించిన వ్యాసాలు ప్రజలను సమాజాన్ని కదిలించాయి.

మొదట సాహిత్య పత్రికలకే పరిమితమైన 'వ్యాసం' నేడు రాజకీయ, సాంస్కృతిక, సాంఘీక, ఆర్థిక, సాహిత్య పత్రికల్లో ప్రధాన పాత్ర పోషిస్తుంది. పత్రికల్లో వ్యాసాలను వ్యవహార భాషలో ప్రచురించడం వల్ల ప్రజా బాహుళ్యంలోని విస్తృతంగా చేరింది.

సుప్రసిద్ధ పాత్రికేయులు నార్ల వెంకటేశ్వర రావు నండూరి రామమోహనరావుల వ్యాసాలు భావ ప్రతీకలు. ఆంధ్రజ్యోతి పత్రిక ఆదివారం అనుబంధంలో 'చేరాతలు' అనే శీర్షికతో చేకూరి రామారావు వ్యాసాలు, రచించేవారు. దీంట్లో ఆధునిక కవిత్వ దృష్టి, స్త్రీవాద రచయితలకు గుర్తింపు నిచ్చారు.

ఈ కాలంలోనే ఇతర భాషల నుండి, ఆంగ్ల భాష నుండి అనువాద వ్యాసాలు తెలుగులోకి అనువదించ బడినాయి. వీటివల్ల జాతీయ, అంతర్జాతీయ అవగాహన ఏర్పడింది.

వచన రచనలో ఇతర ప్రక్రియలకన్న వేగంగా ' తెలుగువ్యాసం' సాగిపోతుంది. అనేక పరిణామాలకు లోనవుతూ సాధారణ ప్రజల వద్దకు చేరువయింది. ప్రజాస్వామ్యకరణ, సరళీకరణలతో చైతన్యంలో తెలుగు వ్యాసం విలక్షణ స్థానం పొందింది. సమకాలీన సామాజిక, సాహిత్య విలువలను పెంచుతూ, అనేక సమస్యలకు పరిష్కార రూపంలా, దుక్సూచిలా తెలుగు వ్యాసప్రక్రియ ముందుకెళ్తున్నది.

## సంగ్రహ సమాధాన ప్రశ్నలు

**1. వికాసదశలో వ్యాస పరిణామం గూర్చి వ్రాయండి?**

**జవాబు:**

ప్రక్రియ ఏదైనా దానికి ఓ పరిణామ క్రమం ఉంటుంది. ఆవిర్భావం, వికాసం క్రమపద్ధతిలో జరుగుతాయి. కాలం, అవసరం మొదలైన కారణాలతో వ్యాసం కాలక్రమంలో పరిణత రూపం పొందింది. వస్తువు, భాష, శైలి, ప్రయోజనంలో ప్రత్యేక తను, పరిపూర్ణతను సాధించింది. విమర్శనాత్మకమైనవి. వ్యక్తిగత విషయాలను గురించినవి. చారిత్రకమైనవి. శాస్త్ర, సాంకేతిక, విజ్ఞాన విషయాలను గురించినవి రచనలను, పాత్రలను, వ్యక్తులను పరిచయం చేసేవి, స్వీయానుభవాలను తెలిపేవి, అభిప్రాయాలను తెలిపేవి, సంపాదకీయాలు, వ్యంగ్య, హాస్య, వినోద ప్రధానమైనవి – ఇలా అనేక విభాగాలుగా తెలుసు వ్యాసం విస్తరించింది.

**ప్రారంభ దశ : (1862 – 1910)**

1862 –1876 మధ్య కాలంలో ముద్దు నరసింహం నాయుడు, పరవస్తు వేంకట రంగాచార్యులు, జియ్యరు సూరి వ్యాస లక్షణాలున్న వచన రూప రచనలు గ్రంథం, ప్రక్రరణములు, ప్రమేయములు, సంగ్రహములు అనే పేర్లతో వెలువరించారు. ఇవి విద్య, వైవిధ్యం, దైవం, దైవం, సంఘం, స్త్రీగౌరవం, అభ్యుదయం మొదలైన విషయాలకు సంబంధించినవి.

కందుకూరి వీరేశలింగం పంతులు తన 'వివేకవర్ధిని", సతీహిత బోధిని' వంటి పత్రికల్లో విభినన అంశాలపై వ్యాసాలు రాశాడు. ఇవి స్త్రీ జనోద్ధరణ, మతం, దేశం, విజ్ఞానం, జీవిత చరిత్ర, శాస్త్రం, నైతిక విలువలు, విద్య, సాహిత్యం, చరిత్ర మొదలగున వాటికి సంబంధించినది.

**వికాస దశ : (1910 – 1960)**

ఈ దశలో క్రమంగా ఉపన్యాసం, ప్రమేయం, ప్రమేయం వంటి పదాల స్థానం ' వ్యాసం' అనే పేరు స్థిర పడింది. తెలుగు వ్యాస పరిణామంలో ఇది గుర్తుంచుకోదగిన దశ. గురజాడ, గిడుగు రామ్మూర్తి పంతులు ఈ ప్రక్రియను పరిపుష్టం చేశారు.

కాశీభట్ల బ్రహ్మయ్య శాస్త్రి, చిలకమర్తి లక్ష్మీనరసింహం, పానుగంటి లక్ష్మీనరసింహరావు, రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మ, మొక్కపాటి నరసింహశాస్త్రి, ముట్నూరి కృష్ణారావు మొదలగునవారు వ్యాస ప్రక్రియ బలోపేతం కావడానికి కృషి చేశారు.

సారస్వత, చారిత్రక వ్యాసాలతో చిలుకూరి వీరభద్రరావు, చారిత్రక పరిశోధనతో కొమర్రాజు వేంకట లక్ష్మణరావు వ్యాసాలు రాశారు. వీరు వ్రాసిన వ్యాసాలను "లక్ష్మణ రామ వ్యాసావళి". అనే పేరుతో రెండు సంపుటాలుగా ప్రచురించారు. తద్వారా ఆంధ్ర సాహిత్యానికి గంభీర భావాలతో, మధురమైన శైలిలో వ్యాసాల పరంపరకొనసాగింది.

తెలుగు వెలమల శౌర్యపరాక్రమాలు, రెడ్డిరాజుల కీర్తివైభవాలను, తెలుగుజాతి ఆచార వ్యవహారాలు సాంఘిక జీవన శైలిని విషయాలుగా మల్లంపల్లి సోమశేఖర శర్మ చారిత్రక వ్యాసాలు రచించి ప్రసిద్ధి పొందాడు. తెలుగు జాతి గర్వించదగ్గ వ్యాసాలు రచించారు. సురవరం ప్రతాప్ రెడ్డి గారు. ఆయన ఆంధ్రుల సాంఘిక చరిత్ర, హిందువుల పండుగలు, రామాయణ విశేషాలు, మన చారిత్రక సాంస్కృతిక విశేషాలను చాటి చెప్పారు.

ఒక ప్రాంత వికాసానికి దాని చరిత్ర దోహదపడుతుంది. తెలంగాణ చరిత్ర వెలికి తీయడానికి వట్టికోట ఆళ్వారుస్వామి ' తెలంగాణ' పేరుతో వ్యాస సంకలనం ప్రచురించారు. దాంట్లో కాకతీయ రాజవంశం మొదలుకొని నేటి తెలంగాణ ఉద్యమాల వరకు ఎన్నో అంశాలు పొందుపరచారు. దీంట్లో చొల్లేటి నర్సిహశర్మ, సర్వాయ పాపన్న, మాదన్న గూర్చిన విశేషాలను ఆదిరాజు వీరభద్రరావు వ్రాసిన వ్యాసాలు అందించాయి.

మన సంస్కృతి, చరిత్రలకు సంబంధించిన అనేక వ్యాసాలను బిరుదురాజు రామరాజు సంకలనంగా వెలువరించారు. ఆయన "మరుగున పడిన మాణిక్యాలు" అనే పేరుతో వ్యాసాలు ఎంతో ప్రసిద్ధి చెందాయి. కట్ట మంచి రామలింగారెడ్డి గారి వ్యాసాలు పీఠికలరూపంలో ఉన్నవే. తెలుగు సాహిత్య విమర్శ వ్యాస పరిధిని విస్తృతం చేసిన ఖ్యాతి కట్టమంచి గారికే దక్కుతుంది.

రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ "సారస్వత లోకము, నాటకోపన్యాసాలు, పింగళి లక్ష్మీకాంతం గారి గౌతమ వ్యాసాలు' ; ఖండవల్లి లక్ష్మీరంజనం హరి" లక్ష్మీరంజన వ్యాసాలు" చెళ్ళపిళ్ళ వెంటక శాస్త్రిగారి "కథలు – గాథలు", గుడిపాటి వెంకటాచలం గారి 'ఆనందం – విషాదం' మొదలగునవి గొప్ప వ్యాస సంకలనాలుగా, వ్యాసకర్తలకు మార్గదర్శకాలుగా నిలుస్తాయి.

**2. ఆధునిక దశలో వ్యాస పరిణామం గూర్చి వ్రాయండి?**

**జవాబు:**

ఆధునిక దశలో తెలుగు వ్యాసం ఎన్నో రంగాలకు విస్తరించింది. ముఖ్యంగా వార్తా పత్రికల సంఖ్య పెరగడం, వాటిలో సామాజిక, రాజకీయ, సాహిత్య వ్యాసాలను ప్రచురాచడం వ్యాస వ్యాప్తికి తార్కాణాలు.

వైవిధ్య భరిత వస్తువు, దృష్టికోణాలతో పీఠికలు ఉపోద్ఘాతాల వంటి ప్రక్రియల్లో శ్రీశ్రీగారు ఎన్నో వ్యాసాలు వ్రాశారు. విషయం ఏదైనా సూటిగా, స్పష్టంగా నిర్మోహమాటంగా వ్రాయడం ఆయన ప్రత్యేకత, అలాగే తిరుమల రామచంద్రగారి నుడి – నానుడి, సాహితీ సుగతుని స్వగతం' వ్యాస సంపుటాలు పేర్కొనదగినవి.

దేవలపల్లి రామానుజరావు, సారస్వత నవనీతము, జి.వి. సుబ్రహ్మణ్యం "సారస్వత సౌరభం' లాంటి రచనలు కొత్తఆలోచనలకు ప్రతిరూపాలు, వీటి ద్వారా విజ్ఞానము, ససిద్ధి కలుగుతాయి. ఎందరో ఎన్నో విధాలుగా వ్యాసాలు రాస్తూ ఉన్నారు. అనేక అంశాలను వస్తువులుగా ఎన్నుకొని విజ్ఞానాన్ని అందిస్తూ సాహిత్యానికి బలం చేకూర్చుతున్నారు. తెలంగాణ చైతన్యంతో జయశంకర్, కేశవరావు జాదవ్, సింహాద్రి వంటి ఆలోచనాపరులు రచించిన వ్యాసాలు ప్రజలను సమాజాన్ని కదిలించాయి.

మొదట సాహిత్య పత్రికలకే పరిమితమైన 'వ్యాసం' నేడు రాజకీయ, సాంస్కృతిక, సాంఘీక, ఆర్థిక, సాహిత్య పత్రికల్లో ప్రధాన పాత్ర పోషిస్తుంది. పత్రికల్లో వ్యాసాలను వ్యవహార భాషలో ప్రచురించడం వల్ల ప్రజా బాహుళ్యంలోని విస్తృతంగా చేరింది.

సుప్రసిద్ధ పాత్రికేయులు నార్ల వెంకటేశ్వర రావు నందూరి రామమోహనరావుల వ్యాసాలు భావ ప్రతీకలు. ఆంధ్రజ్యోతి పత్రిక ఆదివారం అనుబంధంలో 'చేరాతలు' అనే శీర్షికతో చేకూరి రామారావు వ్యాసాలు, రచించేవారు. దీంట్లో ఆధునిక కవిత్వ దృష్టి, స్త్రీవాద రచయితలకు గుర్తింపు నిచ్చారు.

ఈ కాలంలోనే ఇతర భాషల నుండి, ఆంగ్ల భాష నుండి అనువాద వ్యాసాలు తెలుగులోకి అనువదించ బడినాయి. వీటివల్ల జాతీయ, అంతర్జాతీయ అవగాహన ఏర్పడింది.

వచన రచనలో ఇతర ప్రక్రియలకన్న వేగంగా ' తెలుగువ్యాసం' సాగిపోతుంది. అనేక పరిణామాలకు లోనవుతూ సాధారణ ప్రజల వద్దకు చేరువయింది. ప్రజాస్వామ్యకరణ, సరళీకరణలతో చైతన్యంలో తెలుగు వ్యాసం విలక్షణ స్థానం పొందింది. సమకాలీన సామాజిక, సాహిత్య విలువలను పెంచుతూ, అనేక సమస్యలకు పరిష్కార రూపంలా, దుక్సూచిలా తెలుగు వ్యాసప్రక్రియ ముందుకెళ్తున్నది.

Rahul Publications

## వ్యాసరూప ప్రశ్నలు

**1. తెలుగు సాహిత్యంలో వ్యాసపరిణామాన్ని వివరించండి?**

**జవాబు:**

పాఠ్యభాగ సారాంశం

## బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. వివేక వర్ధని, సతీహిత బోధిని వంటి పత్రికల్లో వ్యాసాలు రాసినవారు– (అ)

(అ) వీరేశలింగం (ఆ) శ్రీశ్రీ

(ఇ) ముద్దు నరసింహనాయుడు (ఈ) సూరి

2. ఉపన్యాసం, ప్రమేయం వంటి పదాల స్థానంలో _______ అనే పేరు స్థిరపడింది– (ఇ)

(అ) పద్యం (ఆ) గద్యం

(ఇ) వ్యాసం (ఈ) వచనం

3. కొమర్రాజు వేంకట లక్ష్మణరావు పంతులు రాసిన శాసనాలకు సంబంధించిన వ్యాసం (ఆ)

(అ) తెలంగాణం (ఆ) లక్ష్మణరాయ వ్యాసావళి

(ఇ) కథలు – గాథలు (ఈ) నుడి– నానుడి

4. 'ఆంధ్రుల సాంఘిక చరిత్ర' – రచయిత (అ)

(అ) సురవరం ప్రతాపరెడ్డి (ఆ) ఆళ్వారుస్వామి

(ఇ) బ్రహ్మయ్యశాస్త్రి (ఈ) లక్ష్మీకాంతం

5. తెలంగాణ చరిత్రను '–', పేరుతో వట్టికోట ఆళ్వారు స్వామి రాశాడు. (ఆ)

(అ) గౌతమ వ్యాసాలు (ఆ) తెలంగాణం

(ఇ) ఆనందం – విషాదం (ఈ) కథలు – గాథలు

Rahul Publications

## ఖాళీలను పూరించండి

1. గుడిపాటి వేంకటాచలం రాసిన వ్యాస సంపుటాలు _______ .
2. 'సారస్వతా లోకము' వ్యాస సంకలనం రాసిన రచయిత _______.
3. _______ వంటి ప్రక్రియల్లో శ్రీశ్రీ ఎన్నో వ్యాసాలు రాశాడు.
4. దేవులపల్లి రామానుజరావు రచన _______.
5. తిరుమల రామచంద్ర _______ వ్యాస సంపుటాలు.

### సమాధానాలు

1) ఆనందం విషాదం

2) రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మ

3) పీఠికలు, ఉపోద్ఘాతాలు

4) సారస్వత నవనీతము

5) నుడి – నానుడి, సాహితీ సుగతుని స్వాగతం

# లఘు సమాధాన ప్రశ్నలు

**1. తెలంగాణ చైతన్యంతో వ్యాసాలు రాసిన రచయితలు ఎవరు?**

**జవాబు:**

జయశంకర్, కేశవరావు, జాదవ్, సింహాద్రి

**2. మొదట సాహిత్యపత్రికలు, సంచికలకు పరిమితమైన వ్యాసం నేడు ఎందులో కీలక పాత్ర పోషిస్తుంది?**

**జవాబు:**

వ్యాసం నేడు రాజకీయ, సాంస్కృతిక, సాంఘిక, ఆర్థిక, సాహిత్య పత్రికల్లో ప్రధానపాత్ర పోషిస్తున్నది.

**3. ఆంధ్రజ్యోతి దినపత్రికలో ఎవరు ఏ శీర్షికతో వ్యాసాలు రాశారు?**

**జవాబు:**

చేకూరి రామారావు, చేరాతలు శీర్షికతో వ్యాసాలు రాశారు

**4. జి.వి. సుబ్రమణ్యం ఏ పేరుతో వ్యాస సంకలనం రాశాడు?**

**జవాబు:**

సారస్వత సౌరభం

**5. తెలుగు పత్రికల్లో ఏ సంవత్సరం నుండి వ్యాసాలు ప్రచురితమయ్యాయి?**

**జవాబు:**

1870 నుండి

Rahul Publications

## 8. వ్యాస రచనా పద్ధతులు

### పాఠ్యభాగ సారాంశం

ఒక పరిమితమైన అంశంతో క్లుప్తంగా వివరించి, పూర్వపద సమన్వయంతో వచన రూపంలో వ్రాసే సాహిత్య ప్రక్రియనే 'వ్యాసం' అని ముందు నేర్చుకొన్నాము. విషయం యొక్క నిర్ణయాత్మక మానసిక సామర్థ్యాన్ని స్వేచ్ఛగా తెలిపేదే వ్యాసం. ఈ వ్యాసం రచించుటకు అనేక రచనా పద్ధతులున్నాయి. ఒక విషయాన్ని స్థూలంగా తెల్సుకొని దానిలోని సారాంశాన్ని గ్రహించి కొత్త కోణంలో కొత్త ఆలోచనలతో వ్రాసే పద్ధతులను ఇపుడు తెల్సు కొందాం.

**వ్యాస రచనా పద్ధతులు**

పాఠశాల స్థాయి నుండి కళాశాల స్థాయి వరకు విద్యార్థులకు పరీక్షలల్లో వ్యాసరూపప్రశ్నలు అని ఇస్తుంటాం. వీటికి మనం మార్కులు కూడా ఎక్కువే కేటాయిస్తాం. దానికి విద్యార్థులు తమకు తెలిసిన గతంలో చదివి అవగాహన కల్పించుకొన్న అంశాన్ని సరళ భాషలో జవాబులిస్తారు. కాని అందరికీ ఒకేలా మార్కులు రావు కారణం – వార వ్యక్తీకరించే పద్ధతిలో తేడాలుంటాయి. నిర్ధిష్ట పద్ధతిలో జవాబు వ్రాసిన వారికి ఎక్కువ. మార్కులు వచ్చి విజేతలవుతారు.

వ్యాసం ప్రధానంగా 3 భాగాలుంటుంది. అవి 1) ప్రారంభము 2) విషయ వివరణ 3) ముగింపు. ప్రారంభం ద్వారా విషయం గూర్చి పాఠకునికి ఆసక్తి రేకెత్తించాలి. విషయ వివరణ విస్తృతంగా, విశ్లేషణాత్మకంగా ఉండి ఒక విశేష సమాచార యుతంగా ఉండాలి. ముగింపు నిర్మాణాత్మకంగా వ్యక్తిగత భావ వ్యక్తీకరణతో స్పష్టంగా ఉండాలి. పాఠకునికి ప్రారంభం, విషయ ఆవరణ అర్థమయితే ముగింపు అర్థమవుతుంది.

**ఎలా ప్రారంభించాలి**

మరి వ్యాసాన్ని ఎలా ప్రారంభించాలో తెలుసుకుందాం.

వ్యాసం వ్రాయడానికి ముందుగా అంశాన్ని ఎన్నుకోవాలి. దానికి ఒక శీర్షిక నిర్ణయించుకోవాలి, అది వ్యాసం యొక్క ఆత్మను (అంటే ప్రత్యేక అంశంను) ప్రతిబింబించేలా ఉండాలి. విషయానికి సంబంధించిన సమాచారాన్ని సేకరించాలి. ఆ సమాచారం ప్రామాణికమై, దానికి బలం చేకూర్చే అంశాలు మన వద్ద ఉండాలి. మనం ఎంచుకొన్న అంశానికి సంబంధించి గతంలో పత్రికల్లో వచ్చిన సమాచారాన్ని సేకరించి, ముఖ్యాంశాలు నమోదు (Note) చేసుకొని దాన్ని ప్రణాళికా బద్ధంగా వర్గీకరించుకోవాలి.

- ప్రారంభం శీర్షికకు అనుగుణంగా ఉండాలి.
- విషయ విశిష్టతను తెల్పుటకు ఒక మంచి సూక్తి లేదా కవితా పంక్తితో ఆరంభించాలి.
- వ్యాసంలోని ముఖ్యాంశాలు ప్రతిబింబించేలా పరిచయం ఉండాలి.
- ప్రారంభం లోని వాక్యాలు పాఠకునిలో ఆసక్తి రేకెత్తించగలగాలి, దాంతో బాటుగా వ్యాసంతో అను సంధానించబడాలి.
- విషయంలో ఉదాహరణలు, అనుకూల, ప్రతికూల ప్రతిపాదనలుండాలి.
- విషయంలో ఉదాహరణలు, అనుకూల, ప్రతికూల ప్రతిపాదనలుండాలి.
- వివరణ తార్కికంగా, హేతుబద్ధంగా ఉండి, ఆలోచనలు పూర్తి సమన్వయంతో ఉండాలి.
- వివరణకు అంశాలకు, చెట్టుకు, కాండానికి ఉండే సంబంధం లా ఉండాలి. కాని వాక్యాలు విడివడి ఉండకూడదు.
- ముగింపు : క్లుప్తంగా, అర్థవంతంగా ఉండాలి. నిర్మాణాత్మక సూచనలు అందించాలి.
- ముగింపులో వ్యాస సారాంశాన్ని ప్రస్తావించి ముగించాలి.
- ముగింపు అస్పష్టంగా ఉండ కూడదు. స్పష్టమైన భావ ప్రకటన కలిగి ఉండాలి.
- ముగింపు ఒక సత్యాన్నో, సిద్ధాంతాన్నో ప్రతిపాదించేలా ఉండాలి.

Rahul Publications

వ్యాస రచనలో, జన సామాన్య భాష ఉపయోగించాలి. అని వార్యమైనచోట, పరభాషాపదాలను, స్థానిక సామెతలను ఉపయోగించవచ్చు. ఎక్కడా అభ్యంతర కర పదాలు రాకూడదు, బాషా దోషాలు, వాక్య దోషాలు ఉండకూడదు. ఊత పదాలు, పునరుక్తులు, అన్వయ క్లిష్టత ఉండరాదు. పాఠకునిలో పఠనాసక్తిని పెంచాలంటే చిన్న చిన్న వాక్యాలు, స్వేచ్ఛగా ఉన్న భావ ప్రకటన అవసరం. విషయ వైవిధ్యాన్ని బట్టి పేరాల విభజన చేయాలి. అలాగే రచయిత సందర్భోచితమైన జాతియాలు, సామెతలు వ్యాసానికి అదనపు బలాన్ని ఇస్తాయి.

వట్టికోట ఆళ్వారు స్వామిని, దాశరథిని నిజాము నిజామాబాద్ జైలులో నిర్భందించినపుడు జైలులో ఉన్న నీటి సమస్యను వ్యాసంగా వ్రాస్తూ వట్టకోట ఆళ్వారు స్వామి.

"యేడు వందల మందికి ఒకటే పంపు!

యెట్లా భరించేది ? ఈ పాడు కంపు!"

అంటూ గేయం పాడుతూ " నిన్ను చూస్తే నాకూ కవిత్వం వస్తుంది" అని దాశరధితో అన్నాడు. దీన్ని దాశరధి తన 'యాత్రాస్మృతి' వ్యాస సంకలనంలో వ్రాశాడు. యేడు వందలకు పైగా రాజకీయ ఖైదీలను నిజామాబాద్ సెంట్రల్ జైలులో నిర్బంధించారు. ఒక్కటే నీళ్ళ పంపు. అంతా ఒక్కడే స్నానం చేయాలి. బట్టలు ఉతుక్కోవాలి. భోజనాలు చేసి పళ్ళాలు, నీళ్ళు త్రాగే అల్యూమినియం గొట్టాలు అక్కడే కడగాలి. ఉదయం ఆరు కానిదే బ్యారక్స్‌లో నుంచి బయటకు రానిచ్చేవారు కామ బర్కందాజులు (వార్డెన్స్)

ఈ సన్నివేశం దృశ్యమానంగా ఉంది. ఇలాంటి వ్యాసరచనా పద్ధతిని "కథనాత్మక పద్ధతి" అంటారు. ఇది కథ, నవల లాంటి సాహితీ ప్రక్రియాల్లో కనిపిస్తుంది.

"కవి సమయములు" అనే సిద్ధాంత వ్యాసంలో డా. ఇరివెంటి కృష్ణమూర్తి " తెలుగు సాహిత్యంలో స్వతంత్ర్యమైన ప్రక్రియ లేకపోవటం చేత సంస్కృత అలంకారికులు పేర్కొన్న 'కవిసమయముల'నే తెలుగు గ్రహించారు. 9వ శతాబ్దంలో రాజశేఖరుడు 'కావ్య మీమాంస' గ్రంథంలో కవిసమయంను నిర్వచించి లక్షణ సమన్వయం చేశాడు. తర్వాత అజితసేనుడు, హేమచంద్రుడు, దేవేశ్వరుడు, విశ్వనాథుడు, కేశవమిత్రుడు, అనంతాచార్యుడు మొదలగువారు రాజశేఖరుడు చెప్పిన కవి సమయాలతో పాటు మరికొన్ని చేర్చారు". అని కవి సమయముల ప్రయోజనం గూర్చి, వాటి ప్రాముఖ్యం గూర్చి వివరించారు. ఇది శాస్త్ర వివరణాత్మక పద్ధతి.

ముకురాల రామారెడ్డి "మఖ్దూమ్ – శ్రీశ్రీ" అనే వ్యాసంలో సాహిత్యం ఒక కళ, తత్వం, శాస్త్రం అనే మూడింటి సమాహారమని నిరూపించాడు. ప్రజాకవిత్వం అంటే ప్రజలు రాసిన కవిత్వమా? జానపద కవిత్వమా? అనే సందేహాలను తీరుస్తూ సాధారణ ప్రజల సమస్యలను చిత్రించగల్గింది. ప్రజలకు బాగా దగ్గరయ్యేది ప్రజా కవిత్వం అని ముకురాల రామారెడ్డి వివరించాడు. ఈ వాక్యాల్లోని క్లుప్తత, స్పష్టత, భాష గమనింపదగినవి.

భావానికి తగిన భాష ఉపయోగిస్తే భావ ప్రకటన సులభమవుతుంది. వ్యాసరచనలోని ఆలోచనానుభూతి ఇతర ప్రక్రియలకు ఉండదు.వ్యాసాన్ని ఏ పద్ధతిలో అనుసరించినా చివరగా పాఠకుడిని మెప్పించగలిగితే అది మంచి వ్యాసం అవుతుంది.

## వ్యాసరూప ప్రశ్నలు

**1. వ్యాస రచనా పద్ధతులు తెల్పండి?**

**(లేదా)**

**వ్యాస రచనలో పాటించాల్సిన నియమాలను తెలపండి?**

**జవాబు:**

పాఠ్యభాగ సారాంశం

## బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. మానసిక సామర్థ్యాన్ని స్వేచ్ఛగా తెలిపేదే ______ . (అ)

 (అ) వ్యాసం (ఆ) పద్యం

 (ఇ) పాట (ఈ) కవిత

2. వ్యాస రచన ప్రావీణ్యత కోసం ఇది అవసరం. (ఇ)

 (అ) వ్యాయామం (ఆ) అభ్యాసం

 (ఇ) శిక్షణ (ఈ) యోగా

3. వ్యాసం ప్రధానంగా ఎన్ని భాగాలుగా ఉంటుంది. (ఆ)

 (అ) 2 (ఆ) 3

 (ఇ) 4 (ఈ) 6

4. 'ప్రారంభం, విషయ వివరణ, ముగింపు ఎందులో భాగాలు? (అ)

 (అ) వ్యాసం (ఆ) పాట

 (ఇ) పద్యం (ఈ) వచన కవిత

5. వ్యాస విషయ వివరణను ______ అని కూడా అంటారు. (ఈ)

 (అ) వ్యాస శిరస్సు (ఆ) వ్యాస హృదయం

 (ఇ) వ్యాస నేత్రాలు (ఈ) వ్యాసశరీరం

Rahul Publications

## ఖాళీలను పూరించండి

1. వ్యాస ప్రధానాంశానికి చేసే వివరణలు ______ .
2. వ్యాస రచనలో ______ ప్రయోగించాలి.
3. ______ వ్యాసంలో ఉపయోగించకూడదు.
4. విషయ వైవిధ్యాన్ని బట్టి ______ చేయాలి.
5. దాశరథి ______ వ్యాస సంకలనం.

### సమాధానాలు

1) చెట్టు కాండానికి ఉన్న కొమ్మల్లా ఉండాలి.

2) జనవ్యవహార భాషనే

3) ఊత పదాలు, పునరుక్తులు

4) పేరాల విభజన

5) యాత్రాస్మృతి

# లఘు సమాధాన ప్రశ్నలు

**1. ఇరివెంటి కృష్ణమూర్తి సిద్ధాంత వ్యాసం పేరు?**

**జవాబు:**

యువభారతి వారి కవి సమయములు

**2. 9వ శతాబ్దంలో 'కావ్య మీ మాంస' రచించిన కవి ఎవరు?**

**జవాబు:**

రాజశేఖరుడు

**3. ముకురాల రామారెడ్డి వ్రాసిన వ్యాసం పేరు ఏమిటి?**

**జవాబు:**

'మఖ్దూమ్ – శ్రీశ్రీ'

**4. సన్ని వేవాన్ని దృశ్యమానం చేసేలా ఉన్న వ్యాసరచనా పద్ధతిని ఏమంటారు?**

**జవాబు:**

కథనాత్మక పద్ధతి

**5. దాశరథి రాసిన యాత్రా స్మృతిలో ఎవరు గేయం పాడుతూ పంపు వద్దకు వచ్చారని రాశాడు?**

**జవాబు:**

వట్టికోట ఆళ్వారు స్వామి

Rahul Publications

## 9. వ్యాసంలో వస్తు వైవిధ్యం

### పాఠ్యభాగ సారాంశం

వస్తువంటే వ్యాసం రాయడానికి ఎంచుకున్న విషయం. ఏ అంశంపై వ్యాస రచన చేస్తామో అది వస్తువు వ్యాసంలో వస్తువే ప్రధానం. వైవిధ్యం అంటే అనేక రకాలుగా ఉండటం. వస్తువు ఏ రంగానికి చెందినదైనా విషయాన్ని విభజించి, కళాత్మకంగా వ్రాయడం వలన మంచి వ్యాసం తయారవుతుంది. వ్యాస వస్తువు రచయిత అభిరుచి, అవగాహనపై ఆధారపడి ఉంటుంది. కాలపరిస్థితులకు అనుగుణంగా మారుతూ ఉంటుంది.

వ్యాసం ఒక సృజనాత్మక కళ. సామాజిక చైతన్య వాహిక. వివిధ అంశాలపై అవగాహన కలిగించి పరిసరాలను, ప్రపంచాన్ని పరిచయం చేస్తుంది. తార్కిక జ్ఞానాన్ని, బుద్ధివికాసాన్ని కలిగిస్తుంది. హృదయాన్ని స్పందింప చేస్తుంది. ఆత్మాశ్రమ లక్షణం ఉన్న వ్యాసాలు పాఠకులను ఆత్మానుభూతిని ఇస్తాయి. ఏ వస్తువు తీసుకున్నా సమాచారాన్ని అందిస్తూ, సహానుభూతిని కలిగించడం వ్యాసానికి ఉండాల్సిన లక్షణం.

ప్రతి మనిషికి దేశం మీద, సమాజం మీద, జీవితం మీద సామాజిక స్థితి గతుల మీద ప్రత్యేకమైన అభిప్రాయాలుంటాయి. అధ్యయనం, స్వీయ అనుభవాల ఆధారంగా రచయిత తన అభిప్రాయాలను విశ్లేషణాత్మకంగా వ్యాఖ్యానిస్తాడు.

**ఆరంభం – వైవిధ్యం**

ఆధునిక తెలుగు సాహిత్య యుగారంభంలో తెలుగు రచయితలు తమ భావాలను ప్రజల్లోకి తీసుకు వెళ్ళడానికి వ్యాసాన్ని ఒక సాధనంగా ప్రయోగించారు.

కందుకూరి వీరేశలింగం సంఘ సంస్కరణ, స్త్రీ అభ్యుదయం మూఢ నమ్మకాల నిరసన, శాస్త్రీయ దృక్పథం, నైతిక విలువల ప్రబోధం వంటి అంశాలను వ్యాస వస్తువులుగా గ్రహించాడు. గిడుగు రామ్మూర్తి పాండిత్య ప్రకర్షను ఖండిస్తూ వ్యాసాలు వ్రాస్తే, పానుగంటి లక్ష్మీనరసింహరావు 'సాక్షి' వ్యాసాల్లో చమత్కారం, వ్యంగ్యం, అవహేళనలతో వ్యాస రచన చేశారు.

వ్యాసరచనకు ఖ్యాతి తెచ్చిన గురజాడ అప్పారావు ప్రగతి దృక్పథం, ఆధునికత, సమకాలీన అమానవీయ భావాలపై ఆక్షేపణ వంటి అంశాలను వస్తువులుగా గ్రహించి వ్యాస రచన చేశాడు. ఆ వ్యాసాలు " వ్యాస చంద్రిక" అనే పేరుతో వెలువడ్డాయి. వైవిధ్యభరితమైన వస్తు ప్రయోగంతో తెలుగు వ్యాసాన్ని పరిపుష్టం చేసిన వారిలో కొమర్రాజు లక్ష్మణరావు, కోరాడ రామకృష్ణయ్య, ముట్నూరి కృష్ణారావు, చిలుకూరి వీరభద్రరావు, కట్టమంచి రామలింగారెడ్డి, సురవరం ప్రతాపరెడ్డి, రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ, దేవులపల్లి కృష్ణశాస్త్రి, తాపీ ధర్మారావు, ఆరుద్ర, శ్రీశ్రీ, వట్టికోట ఆళ్వారు స్వామి, నార్ల వెంకటేశ్వరరావు, నండూరి రామమోహన రావు,తిరుమల రామచంద్ర, సి. నారాయణ రెడ్డి వంటి వారు ప్రముఖులుగా చెప్పుకోవచ్చు.

దాశరథి రంగాచార్య నిజాం పాలన అంతమయ్యే కాలం నాటి పరిస్థితులను చక్కగా వివరిస్తూ వ్రాసిన అర్ధరాత్రి అరుణోదయం ' ఒక చారిత్రక సందర్భాన్ని కళ్ళ ముందు నిలిపే వ్యాసం . నిజాం పాలన అంతమవుతున్న కాలంలో హైదరాబాద్ రాజ్య పరిస్థితులు, నాటి సామ్రాజ్యవాదుల కుటిల యత్నాలు, బ్రిటీష్ వారు ఇండియాకు స్వాతంత్ర్యం ఇవ్వటానికి దారి. తీసిన పరిస్థితులు అందులో చక్కగా వివరించారు. సాధారణ అంశాన్ని తీసుకుని అసాధారణంగా చేసిన రచన సురవరం ప్రతాపరెడ్డి 'మామిడిపండు'. ఇది ఒక విశిష్ట వ్యాసం. మామిడిపండు చెప్పుకోదగిన విషయమా! అంటూనే ఆసక్తి, ఆశ్చర్యం కలిగించే విషయాలతో పాటు మామిడిపండ్ల రకాలు, దాని పేర్లు, పుట్టుపూర్వోత్తరాలు, చరిత్ర, చమత్కారం మేళవించి అద్భుతంగా వివరించాడు.

ఆధునిక సమాజంలో అవసరాలు పెరిగి, అభివృద్ధితో దూసుకెళ్తోంది. భావ వ్యక్తీకరణకు సరికొత్త వేదికలు అందుబాటులోకి వచ్చి, సాంకేతికత పెరిగింది. సోషల్ మీడియా అయిన ఫేస్‌బుక్, వాట్సాప్, ట్విట్టర్ వంటి మాధ్యమాలు అందుబాటులోకి వచ్చాయి. దీంతో వ్యాసం సరికొత్తరూపాన్ని పొందింది. తమ అభిప్రాయాలను రచయితలు చిన్న చిన్న వ్యాసాలుగా ఆయా మాధ్యమాల్లో పోస్ట్ చేసి, సమర్థవంతంగా వ్యక్తీకరిస్తూ, చర్చిస్తూ ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. భావ ప్రకటనా స్వేచ్ఛకు తిరుగులేని సాధనంగా నేడు ఆధునిక వ్యాసం రూపొందింది.

**వ్యాస వస్తువు – రకాలు :**

వస్తువును బట్టి వ్యాసాలను స్థూలంగా 1. విషయ ప్రధాన వ్యాసాలు, 2. వినోద ప్రధాన వ్యాసాలు, 3. సామయిక వ్యాసాలు అని విభజిస్తారు.

- నిర్దిష్టత కలిగిన శాస్త్ర విషయాలకు చెందిన మూల సూత్రాలు చెప్పే శాస్త్ర సంబంధమైన వ్యాసాలు మొదటి రకం.
- హాస్య, వ్యంగ్యం, విమర్శ ఉండే వినోద వ్యాసాలు రెండవ రకం.
- సమకాలీన సంఘటనలకు మేధోపరమైన వ్యాఖ్యానాలతో కూడిన విశ్లేషణ వాక్యాలు మూడవ రకం.

వీటి కాలవ్యవధి తక్కువైనా ఎక్కువ మంది వద్దకు చేరుతాయి. ఇటు వంటి విశ్లేషణ వ్యాసాలు ఎందరివో పుస్తకాలుగా ప్రచురింపబడి ఆదరించబడ్డాయి.

సూక్ష్మంగా పరిశీలిస్తే వ్యాస వస్తువులో మరిన్ని వైవిధ్యరూపాలు గమనించవచ్చు. సాహిత్య వ్యాసాలు, సిద్ధాంత వ్యాసాలు, చారిత్రక వ్యాసాలు, వైజ్ఞానిక వ్యాసాలు, కళాత్మక వ్యాసాలు, జీవిత చరిత్రను తెలిపే వ్యాసాలు, తాత్త్విక వ్యాసాలు, ప్రబోధాత్మక వ్యాసాలు, ఆధ్యాత్మిక, వర్ణనాత్మక, రాజకీయ, వ్యంగ్య, హాస్య భాషా, సామాజిక, క్రీడారంగ, సినిమా రంగ వ్యాసాలు అని విభజించవచ్చు. పీఠికలను కూడా వ్యాసాలుగా గుర్తించవచ్చు.ప్రత్యేక సంచికల వ్యాసం, సాహిత్య చరిత్ర, సాహిత్య విమర్శ, జీవిత పరిచయ వ్యాసం, పరిశోధన, కళాతత్వ వ్యాసాలు ప్రత్యేకంగా చెప్పుకోదగినవి.

పత్రికలు వ్యాసాన్ని పెంచి పోషించాయి. వైవిధ్యభరితమైన సంపాదకీయం, ప్రధాన వ్యాసం, వార్తా కథనం, శీర్షికలు, సమీక్షలు, లేఖల రూపంలో ఉన్న వ్యాసాలు చాలా ముఖ్యమైనవి, మొదలైన వ్యాసాలు పత్రికల్లో చూస్తుంటాం. ఇవి ఇతర మాధ్యమాల కంటే వ్యాసాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్తున్నాయి.

దిన పత్రికలతో పాటు వార, పక్ష, మాస పత్రికల్లోనూ వివిధ రంగాలకు చెందిన విలువైన వ్యాసాలు ప్రచురింపబడుతున్నాయి. తెలుగు పత్రికలతో పాటు దిహిందు, టైమ్స్ ఆఫ్ ఇండియా, పొలిటికల్ అండ్ ఎకనామికల్ వీక్లీ, వంటి ఇంగ్లీష్ పత్రికలు, జాతీయ, అంతర్జాతీయ వ్యవహారాలపై విలువైన వ్యాసాలను ప్రచురిస్తున్నాయి.

రామచంద్ర గుహ, పాలగుమ్మి సాయినాథ్, రాజ్ దీప్ సర్దేశాయ్ మొదలగున్నవారు వ్రాసిన వ్యాసాలను అనేక ప్రముఖ పత్రికలు తెలుగులో అందిస్తున్నాయి. కురుక్షేత్ర, యోజన ఫ్రంట్ లైన్, ఇండియా టుడే, మళయాళ మనోరమ వంటి ప్రముఖ పత్రికలు ప్రామాణిక సమాచారం, వివిధ పోటీ పరీక్షలకు విశ్లేషణలు వంటివి అవసరమైన పద్ధతిలో అందిస్తున్నాయి. ఈ వ్యాసాలు వైవిధ్యభరితమైన మేధోచింతన ద్వారా ప్రజాస్వామిక, మానవ విలువలను పెంపొందించడానికి ఎంతో కృషి చేస్తున్నాయి.



Rahul Publications

"వ్యాసంలోని వస్తువు ఏ విషయం గురించి అయినా ఉండవచ్చు. విశ్వంలోని ఏ వస్తువైనా కావచ్చు. మన జీవితంలోని ఏ సన్నివేశమైన కావచ్చు. మనల్ని సంతోషపర్చిన సందర్భాలు లేదా గాయపర్చిన సంఘటనలు, మరపురాని జ్ఞాపకాలు, బాల్య స్మృతులు, ఊరిముచ్చట్లు ఏవైనా కావచ్చు వ్యాస వస్తువుకు. స్త్రీ స్వాతంత్ర్యం నుంచి స్త్రీ జుట్టు ముడి వరక, ఆకాశంలో నక్షత్రం నుండి ఇసుకరేణువు వరకు, భగవంతుని ఆకారం నుంచి భక్తుని కన్నీరు వరకు ఏవిషయాన్ని గురించైనా వ్యాసంలో అవకాశం కలిగి ఉంటుంది." అని తెలుగు వ్యాసంపై విస్తృత పరిశోధన చేసిన కొలకలూరి ఇనాక్ అన్నాడు.

మొదట వ్యాసం పుట్టింది జీవితానుభవం నుండే ఫ్రెంచి వాడైన 'మైకేల్ డిమాంటేన్' తన చివరి దశలో అరణ్యం మధ్యలో, కోటలాంటి భవనంలో రెండో అంతస్తులో కూర్చొని తన జ్ఞాపకాలను, అనుభవాలను నెమరు వేసుకుంటూ వ్యాసాలుగా రాసినాడట. అతడు వాటిని 1580 లో వ్యాస సంపుటిగా ప్రకటించాడు. అదే మొదటి వ్యాస సంపుటిగా గుర్తింపు పొందింది.

వస్తువు ఏదైనా అది మనిషి చుట్టూ తిరుగుతూ వ్యాఖ్యానంగా ఉంటుంది. అర్థవంతమైన వ్యాసమైతే పాఠకులకు ఆనందంతో పాటు జ్ఞానాన్ని కలిగిస్తుంది.

## సంగ్రహ సమాధాన ప్రశ్నలు

**1. ప్రారంభ దశలో వ్యాస వస్తువులో కనిపించే వైవిధ్యాన్ని తెలపండి?**

**జవాబు:**

వస్తువంటే వ్యాసం రాయడానికి ఎంచుకున్న విషయం. ఏ అంశంపై వ్యాస రచన చేస్తామో అది వస్తువు వ్యాసంలో వస్తువే ప్రధానం. వైవిధ్యం అంటే అనేక రకాలుగా ఉండటం. వస్తువు ఏ రంగానికి చెందినదైనా విషయాన్ని విభజించి, కళాత్మకంగా వ్రాయడం వలన మంచి వ్యాసం తయారవుతుంది. వ్యాస వస్తువు రచయిత అభిరుచి, అవగాహనపై ఆధారపడి ఉంటుంది. కాలపరిస్థితులకు అనుగుణంగా మారుతూ ఉంటుంది.

వ్యాసం ఒక సృజనాత్మక కళ. సామాజిక చైతన్య వాహిక. వివిధ అంశాలపై అవగాహన కలిగించి పరిసరాలను, ప్రపంచాన్ని పరిచయం చేస్తుంది. తార్కిక జ్ఞానాన్ని, బుద్ధివికాసాన్ని కలిగిస్తుంది. హృదయాన్ని స్పందింప చేస్తుంది. ఆత్మాశ్రమ లక్షణం ఉన్న వ్యాసాలు పాఠకులను ఆత్మానుభూతిని ఇస్తాయి. ఏ వస్తువు తీసుకున్నా సమాచారాన్ని అందిస్తూ, సహానుభూతిని కలిగించడం వ్యాసానికి ఉండాల్సిన లక్షణం.

ప్రతి మనిషికి దేశం మీద, సమాజం మీద, జీవితం మీద సామాజిక స్థితి గతుల మీద ప్రత్యేకమైన అభిప్రాయాలుంటాయి. అధ్యయనం, స్వీయ అనుభవాల ఆధారంగా రచయిత తన అభిప్రాయాలను విశ్లేషణాత్మకంగా వ్యాఖ్యానిస్తాడు.

**ఆరంభం - వైవిధ్యం**

ఆధునిక తెలుగు సాహిత్య యుగారంభంలో తెలుగు రచయితలు తమ భావాలను ప్రజల్లోకి తీసుకు వెళ్ళడానికి వ్యాసాన్ని ఒక సాధనంగా ప్రయోగించారు.

కందుకూరి వీరేశలింగం సంఘ సంస్కరణ, స్త్రీ అభ్యుదయం మూఢ నమ్మకాల నిరసన, శాస్త్రీయ దృక్పథం, నైతిక విలువల ప్రబోధం వంటి అంశాలను వ్యాస వస్తువులుగా గ్రహించాడు. గిడుగు రామ్మూర్తి పాండిత్య ప్రకర్షను ఖండిస్తూ వ్యాసాలు వ్రాస్తే, పానుగంటి లక్ష్మీనరసింహారావు 'సాక్షి' వ్యాసాల్లో చమత్కారం, వ్యంగ్యం, అవహేళనలతో వ్యాస రచన చేశారు.

వ్యాసరచనకు ఖ్యాతి తెచ్చిన గురజాడ అప్పారావు ప్రగతి దృక్పథం, ఆధునికత, సమకాలీన అమానవీయ భావాలపై ఆక్షేపణ వంటి అంశాలను వస్తువులుగా గ్రహించి వ్యాస రచన చేశాడు. ఆ వ్యాసాలు " వ్యాస చంద్రిక" అనే పేరుతో వెలువడ్డాయి.

వైవిధ్యభరితమైన వస్తు ప్రయోగంతో తెలుగు వ్యాసాన్ని పరిపుష్టం చేసిన వారిలో కొమర్రాజు లక్ష్మణరావు, కోరాడ రామకృష్ణయ్య, ముట్నూరి కృష్ణారావు, చిలుకూరి వీరభద్రరావు, కట్టమంచి రామలింగారెడ్డి, సురవరం ప్రతాపరెడ్డి, రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ, దేవులపల్లి కృష్ణశాస్త్రి, తాపీ ధర్మారావు, ఆరుద్ర, శ్రీశ్రీ, వట్టికోట ఆళ్వారు స్వామి, నార్ల వెంకటేశ్వరరావు, నండూరి రామమోహన రావు,తిరుమల రామచంద్ర, సి. నారాయణ రెడ్డి వంటి వారు ప్రముఖులుగా చెప్పుకోవచ్చు.

దాశరథి రంగాచార్య నిజాం పాలన అంతమయ్యే కాలం నాటి పరిస్థితులను చక్కగా వివరిస్తూ వ్రాసిన అర్ధరాత్రి అరుణోదయం ' ఒక చారిత్రక సందర్భాన్ని కళ్ళ ముందు నిలిపే వ్యాసం . నిజాం పాలన అంతమవుతున్న కాలంలో హైదరాబాద్ రాజ్య పరిస్థితులు, నాటి సామ్రాజ్యవాదుల కుటిల యత్నాలు, బ్రిటీష్ వారు ఇండియాకు స్వాతంత్ర్యం ఇవ్వటానికి దారి. తీసిన పరిస్థితులు అందులో చక్కగా వివరించారు. సాధారణ అంశాన్ని తీసుకుని అసాధారణంగా చేసిన రచన సురవరం ప్రతాపరెడ్డి 'మామిడిపండు'. ఇది ఒక విశిష్ట వ్యాసం. మామిడిపండు చెప్పుకోదగిన విషయమా! అంటూనే ఆసక్తి, ఆశ్చర్యం కలిగించే విషయాలతో పాటు మామిడిపండ్ల రకాలు, దాని పేర్లు, పుట్టుపూర్వోత్తరాలు, చరిత్ర, చమత్కారం మేళవించి అద్భుతంగా వివరించాడు.

ఆధునిక సమజాంలో అవసరాలు పెరిగి, అభివృద్ధితో దూసుకెళ్తోంది. భావ వ్యక్తీకరణకు సరికొత్త వేదికలు అందుబాటులోకి వచ్చి, సాంకేతికత పెరిగింది. సోషల్ మీడియా అయిన ఫేస్‌బుక్, వాట్సాప్, ట్విట్టర్ వంటి మాధ్యమాలు అందుబాటులోకి వచ్చాయి. దీంతో వ్యాసం సరికొత్తరూపాన్ని పొందింది. తమ అభిప్రాయాలను రచయితలు చిన్న చిన్న వ్యాసాలుగా ఆయా మాధ్యమాల్లో పోస్ట్ చేసి, సమర్థవంతంగా వ్యక్తీకరిస్తూ, చర్చిస్తూ ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. భావ ప్రకటనా స్వేచ్ఛకు తిరుగులేని సాధనంగా నేడు ఆధునిక వ్యాసం రూపొందింది.

Rahul Publications

## వ్యాసరూప సమాధాన ప్రశ్నలు

**1. తెలుగు వ్యాసంలో కనిపించే వస్తు వైవిధ్యాన్ని వివరించండి?**

**(లేదా)**

**వ్యాస వస్తువు అంటే ఏమిటి? తెలుగు వ్యాస వైవిధ్యాన్ని వివరించండి?**

**జవాబు:**

పాఠ్యభాగ సారాంశం మొత్తం

## బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. వైవిధ్యం అంటే ________ (ఆ)
   (అ) ఎంచుకున్న విషయం (ఆ) వివిధత్వం
   (ఇ) అంశం (ఈ) వస్తువు

2. వ్యాసం ________ కళ. (అ)
   (అ) సృజనాత్మక (ఆ) సామాజిక
   (ఇ) ఆర్థిక (ఈ) రాజకీయ

3. విశ్లేషణాత్మకమైన వ్యాఖ్యానం చేసేది. (ఇ)
   (అ) పాట (ఆ) పద్యం
   (ఇ) వ్యాసం (ఈ) కవిత

4. వ్యాసంలో చమత్కారం, వ్యంగ్యం, అవహేళన మేళవించిన రచయిత (ఈ)
   (అ) వీరేశలింగం (ఆ) తాపీ ధర్మారావు
   (ఇ) ఆరుద్ర (ఈ) పానుగంటి లక్ష్మీనరసింహారావు

5. 'అర్థరాత్రి అరుణోదయం' – వ్యాసరచయిత (ఇ)
   (అ) శ్రీశ్రీ (ఆ) కృష్ణశాస్త్రి
   (ఇ) దాశరథి రంగాచార్య (ఈ) వట్టికోట

Rahul Publications

## ఖాళీలను పూరించండి

1. గురజాడ అప్పారావు వ్యాసాలు ________ .
2. 'మామిడి పండు' వ్యాస రచయిత ________ .
3. వ్యాసాలు ప్రజల్లోకి తీసుకుపోవడానికి నేడు ________ అందుబాటులో ఉన్నాయి.
4. భావ ప్రకటనా స్వేచ్ఛకు తిరుగులేని సాధనంగా నేడు ________ రూపొందింది.
5. వస్తువును బట్టి వ్యాసాలను ________ రకాలుగా విభజించవచ్చు.

**సమాధానాలు**

1) వ్యాస చంద్రిక
2) సురవరం ప్రతాపరెడ్డి
3) ఫేస్‌బుక్, వాట్సాప్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రాం
4) వ్యాసం
5) 3

# లఘు సమాధాన ప్రశ్నలు

**1. వ్యాసాన్ని పెంచి పోషించిన రంగం ఏది?**

**జవాబు:**

పత్రికా రంగం

**2. తెలుగు పత్రికలతో పాటు అమూల్యమైన వ్యాసాలు అందిస్తున్న ఆంగ్ల పత్రికలు ఏవి?**

**జవాబు:**

దిహిందూ, టైమ్స్ ఆఫ్ ఇండియా, పొలిటికల్ అండ్ ఎకనామికల్ వీక్లీ

**3. కొన్ని పత్రికలు ప్రామాణిక సమాచార విశ్లేషణను దేనికి అవసరమైన పద్ధతిలో అందిస్తున్నాయి?**

**జవాబు:**

పోటీ పరీక్షలకు

**4. తెలుగు వ్యాసంపై విస్తృత పరిశోధన చేసిన వారెవరు?**

**జవాబు:**

కొలకలూరి ఇనాక్

**5. ఫ్రెంచ్ రచయిత ఎవరు 1580 లో మొదటిసారి వ్యాస సంపుటి ప్రకటించాడు?**

**జవాబు:**

మైకేల్ డి మాంటేన్

Rahul Publications

## 10. వ్యాసరచనలో భాషా ప్రయోగాలు

### పాఠ్యభాగ సారాంశం

వ్యాస రచనలో భాష ఎంతో ముఖ్యమైనది. భాష భావ వ్యక్తీకరణకు సాధనమై వ్యాస సారాంశాన్ని పాఠకునికి అందిస్తుంది. భాష పలుకుబడులతో కూడిన జన వ్యవహార భాష అయితే పాఠకుల హృదయాలను హత్తుకుంటుంది. భాష ఒక నది వంటివి. అది నిరంతరం ప్రవహిస్తూ పిల్ల కాలువలా ఉద్భవించి మధ్య మధ్యలో ఉపనదులు, వాగులు, వంకలు, కాలువలను కలుపుకుంటూ, క్రమంగా విస్తరిస్తూ ఒక మహానది వలె మారుతుంది. అంటే భాష ఇతర భాషా పదాలును, శాస్త్ర, సాంకేతిక రంగ పారిభాషిక పదాలను తనలో కలుపుకుంటుంది.

కాలక్రమంలో సంస్కృత, ప్రాకృత, తమిళ, కన్నడ, మరాఠీ, ఒరియా, హిందీ వంటి భారతీయ భాషలు, ఆంగ్లం, ఫ్రెంచి, డచ్చి, పోర్చుగీసు, వంటి విదేశీ భాషా పదాలతో తెలుగుభాష ఎంతో విస్తృతమైంది. తిరుపతి వేంకట కవులు "కాలము బట్టి, దేశమును గాంచి, ప్రభుత్వము నెంచి, దేశభాషాలలితాంగి మారుటది సత్కవి సమ్మతమౌట అని అన్నారు. అనగా కాలం, దేశం, పాలకుల ప్రాధాన్యతలను బట్టి భాష మార్పులకు లోను అవుతుందని వారి ఉద్దేశ్యం. అలాంటి మార్పు అన్ని సాహిత్య ప్రక్రియలతో పాటు వ్యాసంలోనూ వచ్చింది.

రచయిత ప్రజల ప్రతినిధిగా వారి ఆరాట, పోరాటాలను అక్షరాల్లోని తర్జుమా చేసి, ఆయా రంగాలు, విషయాలకు సంబంధించి పరిజ్ఞానాన్ని వ్యాసం ద్వారా ఎక్కువ మందికి చేరేలా చేస్తాడు. రచయిత కలం ద్వారా వెలువడే వ్యాసం మానవ చైతన్యానికి బుద్ధి వికాసానికి దోహదం చేస్తుంది.

**ఆధునిక దశ**

వ్యాసం లక్ష్యం నెరవేరాలంటే భాష సరళంగా ఉండాలి. వ్యాసం అందరికీ అర్థమయ్యే భాషలో ఉండాలి. "ప్రజల భాషలో రాయడం తమ హోదాకు తక్కువని భావించే వారు రాసే శ్రమ తీసుకోనక్కర లేదు". అని టాగోర్ అన్నాడు.

ప్రాచీన సాహిత్యం వల్ల సంస్కృత, ప్రాకృత పదాలు వస్తే, ఆంగ్లేయుల పాలన కారణంగా ఆంగ్ల పదాలు అనేకం తెలుగు వ్యవహారంలో కలిసి పోయాయి. ఆంగ్ల పదాలకు తెలుగు ప్రత్యయం జోడించి బస్సు, రోడ్డు, పెన్ను, పేపరు, చైరు, టేబులు వంటి లెక్కలేనన్ని పదాలు నిత్యవ్యవహారంలో నిరక్షరాస్యులు కూడా వాడుతున్నారు.

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కారణంగా తెలుగులోనికి అనువాదం అయ్యే రచనల కోసం కొత్త కొత్త పదాలు సృష్టించబడుతున్నాయి. అందులో అర్థానికి కాకుండ వ్యవహారానికి ప్రాధాన్యతనిస్తున్నారు. జిల్లా కలెక్టర్‌నుపాలనాధికారి' అంటున్నారు. సెల్‌ఫోన్‌ను 'చరవాణి' అని, అవుట్ సోర్సింగ్‌ను ' పొరుగు సేవలు' అని పదాలు రూపొందించారు. 'కాంట్రాక్టర్' అనే పదానికి 'గుత్తేదారు' అని, నాయకుల కాన్వాయ్‌ని 'వాహన శ్రేణి' అంటున్నారు. క్యాబినెట్ అనే పదానికి 'మంత్రి వర్గం' అని స్థిరపడింది. భాషను సరళంగా చేయడం కోసం త్రాగునీరును తాగునీరు అని వాడుతున్నారు. ఈ విధంగా ఈ భాషా ప్రయోగాలను వ్యాసాలు స్థిరపరుస్తున్నాయి.

ఇంకా సమచార వ్యాప్తి కోసం అనువైన పదాల కోసం అనువైన పదాల కోసం పరిశోధన చేస్తున్నారు. రచయితలు సృష్టించిన పదాల్లో ఆదరణ పొందిన పదాలు తర్వాతి వారు వాడుతున్నారు. ఆదరణ పొందని పదాలు మరుగున పడుతున్నాయి. ఇంతకు ముందు రైలును 'పొగబండి అన్నారు. ఎందుకంటే బొగ్గుతో నడవడం, దాని నుండి పొగ వెలువడంతో ఆ పేరుతో వ్యవహరించారు. ఇప్పుడు పొగలేని విద్యుత్తు రైలును, పొగబండి అనలేక 'రైలు' అనే వ్యవహరిస్తున్నారు. అలాగే 'విమానం' అనేపదానికి 'గాలిమోటారు,

Rahul Publications

లోహ విహగం అనే పదాలున్నా విమానం అనే అంటున్నారు. 'టూవీలర్' ను ద్విచక్ర వాహనం అన్నా 'ఆటో'ను త్రిచక్ర వాహనం అనడం ప్రచారంలోకి రాలేదు.

కొన్నిసార్లు భాషాసంకరం చేసి కొత్త పదబంధాలు, పదాలు సృష్టించడం జరిగింది. ' ఓటర్ల జాబితా, బడ్జెట్ ప్రసంగం, వేర్వేరు గ్రూపులు, సుప్రీంకోర్టు న్యాయమూర్తి' లాంటి పదాల్లో ఒకటి ఆంగ్ల పదం కాగా, రెండవది తెలుగు పదం.

ఆంగ్ల ప్రసిద్ధ వ్యాపారుల నుండి అనువాదం చేసేటప్పుడు రెండు రకాలుగా పదసృష్టి జరుగుతుంది. ఒకటి పదానువాదం. రెండోది భావానువాదం. పదాను వాదానికి ఉదాహరణ – 'కుటుంబ సంక్షేమం (ఫ్యామిలీ వెల్ఫేర్). ప్రాథమిక సమాచార నివేదిక (ఎఫ్.ఐ.ఆర్). ఇక భావానువాదానికి ఉదాహరణ – 'ట్రెజరీ బెంచ్' అనే పదాన్ని 'అధికార పక్షం' అని, 'ప్రివిలేజ్ మోషన్' కి 'సభాహక్కుల ఉల్లంఘన' అనే పద ప్రయోగాలు చేస్తున్నారు. సమాజం అభివృద్ధి చెందేటప్పుడు సమాంతరంగా భాష కూడా అభివృద్ధి చెందుతుంది. ఎందుకంటే సమాజాభివృద్ధి, భాషాభివృద్ధి రెండు ఒకదానిపై ఒకటి ఆధారపడిన అంశాలు భాష సృజనాత్మక రంగంతో పాటు పరిపాలన, న్యాయ, ప్రసార మాధ్యమాలు, శాస్త్ర రంగాలలో కీలక సాధనంగా ఉంటుంది కనుక వ్యాసరచనకు భాష ముఖ్యమైనది అని గ్రహించాలి.

**తెలంగాణ భాషా చైతన్యం**

భావ వ్యక్తీకరణకు సాధనం భాష. భాషలోని పదజాలం సమాచారాన్ని చేరవేసేందుకు ఉపయోగపడుతుంది. వ్యాసంలో ఉన్న విషయం పాఠకునికి చేరాలి కాబట్టి భాష జనవ్యవహారంలోని పలుకుబడులతో ఉండాలి.

తెలంగాణ భావన గల కాళోజి వంటి రచయితలు స్థానిక పలుకుబళ్ళను ప్రయోగించి రచనలు చేశారు. తెలంగాణ అస్తిత్వం, చైతన్యం పెరిగిన తర్వాత దాని ప్రభావం అన్ని ప్రక్రియలపై పడింది. వ్యాసంలోను తెలంగాణ అస్తిత్వవాద ప్రభావాన్ని మనం చూడవచ్చే. కాళోజి తన మాటల్లో "ఎవని వాడుక భాష వాడు రాయాలె. ఇట్ల రాస్తే అవతలోనికి తెలుస్తదా అని ముందర్నే మనమనుకుడు, మనను మనం తక్కువ జేసుకున్నట్టే. ఈ బానిస భావన పోవాలె. నేనెన్నో సార్లు జెప్పిన, భాష రెండు తీర్ల – ఒకటి బడి పలుకుల భాష, రెండోది పలుకుబడుల భాష గావలె" అంటాడు. ఈ మాటలు ఓ స్వచ్ఛమైన అనుభజ్ఞుడు చెప్పిన ముచ్చటలా ఉంటాయి. ఈ మాటల్లో క్రియా పదాల వాడకం మనం గమనించవచ్చు.

బహుభాషావేత్త సామల సదాశివ 'యాది' వ్యాసాలు తెలంగాణ నుడికారాలను పట్టుగొమ్మలు. వాటిలో తెలుగుతో పాటు ఉర్దూ భాషా మాధుర్యం కూడా తేనెలూరుతుంది. ఆ వ్యాసాల్లో తెలంగాణ భాషా సొగసులు చిన్న చిన్న వాక్యాల్లో వెలుగుతీనుతాయి.ఆయనది నిరాడంబర వచనం. శైలి సుభోధకంగా ఉంటుంది. ఆయన తరచుగా "ఔమల్ల, నేను ఆదిలా బాదోన్నే" అంటారు. "ఔను, మరలా" అనే రూపమే "ఔమల్ల" అంటారు. అలా ప్రయోగించడంలో సదాశివ వ్యక్తిత్వం కనిపిస్తుంది. సదాశివ రాసిన 'యాది' మంచి వ్యాసాలున్న పుస్తకం చదువ దగిన పుస్తకం.

తెలంగాణతనం కవిత్వం, కథలు, నవలలు వంటి సాహిత్య ప్రక్రియల్లో మాదిరి వ్యాసాల్లో కనిపించకపోయినా చాలామంది రచయితల్లో మాదిరి వ్యాసాల్లో కనిపించకపోయినా చాలా మంది రచయితల్లో అంతర్లీనంగా గుబాళిస్తుంది. రవ్వా శ్రీహరి, ముదిగంటి సుజాతారెడ్డి, అల్లం రాజయ్య, సుంకిరెడ్డి నారాయణరెడ్డి , కాలువ మల్లయ్య, బి.ఎస్. రాములు వంటి రచయితలు ఇక్కడి భాషా చైతన్యాన్ని, నుడికారాలను రంగరించి వ్యాసాలు రచించారు. తెలిదేవర భానుమూర్తి "చల్నేదోబాలకిషన్" శీర్షికతో తెలంగాణ పల్లెభాషలో రాసిన వ్యాసాలు చెప్పుకోదగినవి. ప్రత్యేక రాష్ట్ర భావజాలం పెరిగే దశలో తెలంగాణ భాషా ప్రయోగాలతో కూడిన చక్కని రచనలు వచ్చాయి.

వాక్యాల్లోని క్రియాపదాలు, తెలంగాణ భాషలోని అందాన్ని తెలియజేస్తాయి. నందిని సిధారెడ్డి " తెలంగాణ వ్యవహారిక భాష – తీరు తెన్నులు" అనే వ్యాసంలో " మానవుని జీవన అవసరంల నుంచి భాషపుడుతది. లోకంలోని జ్ఞానమంతా భాష రూపంలనే ఉంటది. విశేషమైన అనుభవసారమంతా భాష రూపంలనే వ్యక్తీకరించబడుతుంది." అంటాడు. "పుడుతది, ఉంటది, బడుతది" అనేవి తెలంగాణకు ప్రత్యేకమైన క్రియా రూపాలు తెలంగాణా భాషాపదాలకున్న నాదగుణం, మాధుర్యం నలిమెల భాస్కర్ వ్యాసాల్లో చూడవచ్చు. "తెలంగాణ పదకోశం"లో ఉన్న "కడుపులోని మాట" అనే వ్యాసంలో "పిలిచెటోడు మంచిగనె పిలిచిండు. పోయేటోనివి మంచిగనే పోతున్నవ్. ఇంతకూ నీకు తెలంగాణ భాషొత్తదా?" అని ఇంట్లో ఎదురైన ప్రశ్నన ప్రస్తావించాడు. తెలంగాణ పదాలకు ఉత్పత్తిని వివరిస్తూ మెత్తగా ఉండేది 'మెత్త' (దిండు) గోళాకారంలో ఉండేది 'గోళీ' (మాత) వంటి పదాలు ఉదహరించాడు. నాగుంబాము (నాగుపాము), తాంబేలు (తాబేలు), చాంతాడు (చేదత్రాడు), రాంగ (రాగా), తెల్లరంకా (తెల్లవారుదాకా) వంటి పదాలలో అనుస్వారం వల్ల కలిగిన నాద మాధుర్యం గొప్పదని ఆయన వివరించాడు. గోంగూరను "పుంటికూర" – అని, సొరకాయను 'ఆనింగెకాయ' అని రాయడానికి ఇక్కడి రచయితలు నామోషీగా భావించడం లేదు.

భాష విషయంలో ఎవరి శైలి వారిదే. సొంత దారిలో నడిచిన రచయిత శైలి ప్రత్యేకంగా ఉంటుంది. దేవులపల్లి రామానుజరావు రచించిన 'యాభై సంవత్సరాల జ్ఞాపకాలు'లో ఒక భాగం ఈ విధంగా ఉంది.

' ఆరోజుల్లో హైదరాబాద్‌లో ఏ ముఖ్యమైన సాహిత్య సభ జరిగినప్పటికిని అధ్యక్షులు సురవరం ప్రతాపరెడ్డి. అందుకు కారణం ఆయన బహు గ్రంథావలోకనం, వైదుష్యం, గోలకొండ పత్రిక సంపాదకత్వం, సాహిత్య రంగంలో సమున్నత స్థానం ప్రతాపరెడ్డి గారికి ఒక అలవాటు ఉండేది. అదే సకాలంలో సభను ప్రారంభించవలెననే పట్టుదల. సరిగ్గా సభ జరిగే కాలానికి కొన్ని నిమిషాల ముందు వచ్చి ఉపన్యాసకులు, సమావేశకర్తలు వచ్చినా, రాకపోయినా నిర్ణయించిన సమయానికి స్వయంగా వెళ్ళి అధ్యక్ష స్థానంలో కూర్చొని సభను ప్రారంభించేవారు"

వ్యాసరచనలోని భాషా ప్రయోగ లక్ష్యం పాఠకుడు. కనుక పాఠకునికి బోధపడటమే ప్రధానం. భాష తగినట్లుగా ఉండాలి. వ్యాసరచనలో భాష విషయంలో ఈ నిబంధనలు పాటించాలి.

1. వ్యాసంలో అస్పష్ట, అనవసర పదాలు ఉపయోగించకూడదు.
2. వ్యాసంలోపి మూల విషయానికి సంబంధం లేని పదాలు ప్రయోగించకూడదు.
3. విసుగు పుట్టించే మాటలు, దీర్ఘవాక్యాలు ఉండకూడదు.
4. అర్థపరంగా పునరుక్తి లేని పదాలే వాడాలి. ఉదా : నల్లని కాటుక కళ్ళు, తెల్లని పాల వెన్నెల.

మనిషి అనుభవ సారాన్ని తెలిపే పదాలు, పదబంధాలు, పలుకుబడులు, సామెతలు ఉపయోగిస్తే వ్యాసం బాగుంటుంది. అందువల్ల వ్యాసం ప్రజల జీవభాషలో వ్రాయాలి. జన వ్యవహారంలోనే భాషా పదాలతోనే వ్రాయాలి. తార్కిక పద్ధతిలో, క్రమమైన కూర్పుతో విషయం చుట్టూ పేర్చుకుంటూ వ్రాయాలి.

## వ్యాసరూప సమాధాన ప్రశ్నలు

**1. వ్యాస రచనలో తెలుగు కాలక్రమంలో పొందిన మార్పులను తెలపండి?**

**జవాబు:**

వ్యాస రచనలో భాష ఎంతో ముఖ్యమైనది. భాష భావ వ్యక్తీకరణకు సాధనమై వ్యాస సారాంశాన్ని పాఠకునికి అందిస్తుంది.



Rahul Publications

భాష పలుకుబడులతో కూడిన జన వ్యవహార భాష అయితే పాఠకుల హృదయాలను హత్తుకుంటుంది. భాష ఒక నది వంటిది. అది నిరంతరం ప్రవహిస్తూ పిల్ల కాలువలా ఉద్భవించి మధ్య మధ్యలో ఉపనదులు, వాగులు, వంకలు, కాలువలను కలుపుకుంటూ, క్రమంగా విస్తరిస్తూ ఒక మహానది వలె మారుతుంది. అంటే భాష ఇతర భాషా పదాలును, శాస్త్ర, సాంకేతిక రంగ పారిభాషిక పదాలను తనలో కలుపుకుంటుంది.

కాలక్రమంలో సంస్కృత, ప్రాకృత, తమిళ, కన్నడ, మరాఠీ, ఒరియా, హిందీ వంటి భారతీయ భాషలు, ఆంగ్లం, ఫ్రెంచి, డచ్చి, పోర్చుగీసు, వంటి విదేశీ భాషా పదాలతో తెలుగుభాష ఎంతో విస్తృతమైంది. తిరుపతి వేంకట కవులు "కాలము బట్టి, దేశమును గాంచి, ప్రభుత్వము నెంచి, దేశభాషాలలితాంగి మారుటది సత్కవి సమ్మతమౌట అని అన్నారు. అనగా కాలం, దేశం, పాలకుల ప్రాధాన్యతలను బట్టి భాష మార్పులకు లోను అవుతుందని వారి ఉద్దేశ్యం. అలాంటి మార్పు అన్ని సాహిత్య ప్రక్రియలతో పాటు వ్యాసంలోనూ వచ్చింది.

రచయిత ప్రజల ప్రతినిధిగా వారి ఆరాట, పోరాటాలను అక్షరాల్లోని తర్జుమా చేసి, ఆయా రంగాలు, విషయాలకు సంబంధించి పరిజ్ఞానాన్ని వ్యాసం ద్వారా ఎక్కువ మందికి చేరేలా చేస్తాడు. రచయిత కలం ద్వారా వెలువడే వ్యాసం మానవ చైతన్యానికి బుద్ధి వికాసానికి దోహదం చేస్తుంది.

**ఆరంభ దశ**

మొదట వ్యాసరచన చేసిన సామినేని ముద్దు నరసింహం గ్రాంధిక భాషలోనే వ్యాసాలు రచించాడు. పానుగంటి లక్ష్మీనరసింహారావు "సాక్షి" వ్యాసాలు గ్రాంధిక భాషలో ఉన్నా ఆనాటి వ్యవహార శైలికి దగ్గరగా ఉన్నాయి. తర్వాత గురజాడ అప్పారావు, గిడుగు రామ్మూర్తి వాడుక భాషలో వ్యాసాలు వ్రాశారు. సాహిత్యం, చరిత్ర పరిశోధన, నైతిక విలువలు, దేశభక్తి వంటి అంశాలు సరళ గ్రాంధికంలో వ్రాశారు.

Rahul Publications

పలు పత్రికలు భాషా ప్రయోగాలు చేశాయి. తాపీ ధర్మారావు తన 'జనవాణి' పత్రికలో జన వ్యవహార భాషకు పట్టం కట్టారు. సురవరం ప్రతాపరెడ్డి, ఒద్దిరాజు సోదరులు తెలంగాణ తెలుగుకు ప్రాధాన్యత నిస్తూ వ్యాసాలు రచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పత్రికలు భాషను ఆధునీకరించుకుంటూ, సరళం చేసుకుంటూ భాషాపరమైన ప్రయోగాలు చేసుకుంటూ కొత్త పదజాలాన్ని సృష్టించుకుంటున్నాయి. ఆ పదజాలం విద్య, కులం, మతం, ప్రాంతం, వృత్తి వంటి అంశాల ఆధారంగా వైవిధ్యంతో కూడి ఉంటుంది.

**ఆధునిక దశ**

వ్యాసం లక్ష్యం నెరవేరాలంటే భాష సరళంగా ఉండాలి. వ్యాసం అందరికీ అర్థమయ్యే భాషలో ఉండాలి. "ప్రజల భాషలో రాయడం తమ హోదాకు తక్కువని భావించే వారు రాసే శ్రమ తీసుకోనక్కర లేదు". అని టాగోర్ అన్నాడు.

ప్రాచీన సాహిత్యం వల్ల సంస్కృత, ప్రాకృత పదాలు వస్తే, ఆంగ్లేయుల పాలన కారణంగా ఆంగ్ల పదాలు అనేకం తెలుగు వ్యవహారంలో కలిసి పోయాయి. ఆంగ్ల పదాలకు తెలుగు ప్రత్యయం జోడించి బస్సు, రోడ్డు, పెన్ను, పేపరు, చైరు, టేబులు వంటి లెక్కలేనన్ని పదాలు నిత్యవ్యవహారంలో నిరక్షరాస్యులు కూడా వాడుతున్నారు.

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కారణంగా తెలుగులోనికి అనువాదం అయ్యే రచనల కోసం కొత్త కొత్త పదాలు సృష్టించబడుతున్నాయి. అందులో అర్థానికి కాకుండ వ్యవహారానికి ప్రాధాన్యతనిస్తున్నారు. జిల్లా కలెక్టర్‌నుపాలనాధికారి' అంటున్నారు. సెల్‌ఫోన్‌ను 'చరవాణి' అని, అవుట్ సోర్సింగ్‌ను ' పొరుగు సేవలు' అని పదాలు రూపొందించారు. 'కాంట్రాక్టర్' అనే పదానికి 'గుత్తేదారు' అని, నాయకుల కాన్వాయ్‌ని 'వాహన శ్రేణి' అంటున్నారు. క్యాబినెట్ అనే పదానికి 'మంత్రి వర్గం' అని స్థిరపడింది.

భాషను సరళంగా చేయడం కోసం త్రాగునీరును తాగునీరు అని వాడుతున్నారు. ఈ విధంగా ఈ భాషా ప్రయోగాలను వ్యాసాలు స్థిరపరుస్తున్నాయి.

ఇంకా సమచార వ్యాప్తి కోసం అనువైన పదాల కోసం అనువైన పదాల కోసం పరిశోధన చేస్తున్నారు. రచయితలు సృష్టించిన పదాల్లో ఆదరణ పొందిన పదాలు తర్వాతి వారు వాడుతున్నారు. ఆదరణ పొందని పదాలు మరుగున పడుతున్నాయి. ఇంతకు ముందు రైలును 'పొగబండి అన్నారు. ఎందుకంటే బొగ్గుతో నడవడం, దాని నుండి పొగ వెలువడంతో ఆ పేరుతే వ్యవహరించారు. ఇప్పుడు పొగలేని విద్యుత్తు రైలును, పొగబండి అనలేక 'రైలు' అనే వ్యవహరిస్తున్నారు. అలాగే 'విమానం' అనేపదానికి 'గాలిమోటారు, లోహ విహగం అనే పదాలున్నా విమానం అనే అంటున్నారు. 'టూవీలర్' ను ద్విచక్ర వాహనం అన్నా 'ఆటో'ను త్రిచక్ర వాహనం అనడం ప్రచారంలోకి రాలేదు.

కొన్నిసార్లు భాషాసంకరం చేసి కొత్త పదబంధాలు, పదాలు సృష్టించడం జరిగింది. ' ఓటర్ల జాబితా, బడ్జెట్ ప్రసంగం, వేర్వేరు గ్రూపులు, సుప్రీంకోర్టు న్యాయమూర్తి' లాంటి పదాల్లో ఒకటి ఆంగ్ల పదం కాగా, రెండవది తెలుగు పదం.

ఆంగ్ల ప్రసిద్ధ వ్యాపారుల నుండి అనువాదం చేసేటప్పుడు రెండు రకాలుగా పదసృష్టి జరుగుతుంది. ఒకటి పదానువాదం. రెండోది భావానువాదం. పదాను వాదానికి ఉదాహరణ – 'కుటుంబ సంక్షేమం (ఫ్యామిలీ వెల్ఫేర్). ప్రాథమిక సమాచార నివేదిక (ఎఫ్.ఐ.ఆర్). ఇక భావానువాదానికి ఉదాహరణ – 'ట్రెజరీ బెంచ్' అనే పదాన్ని 'అధికార పక్షం' అని, 'ప్రివిలేజ్ మోషన్' కి 'సభాహక్కుల ఉల్లంఘన' అనే పద ప్రయోగాలు చేస్తున్నారు. సమాజం అభివృద్ధి చెందేటప్పుడు సమాంతరంగా భాష కూడా అభివృద్ధి చెందుతుంది. ఎందుకంటే సమాజాభివృద్ధి, భాషాభివృద్ధి రెండు ఒకదానిపై ఒకటి ఆధారపడిన అంశాలు భాష సృజనాత్మక రంగంతో పాటు పరిపాలన, న్యాయ, ప్రసార మాధ్యమాలు, శాస్త్ర రంగాలలో కీలక సాధనంగా ఉంటుంది కనుక వ్యాసరచనకు భాష ముఖ్యమైనది అని గ్రహించాలి.

Rahul Publications

**2. వ్యాస రచనలో తెలంగాణ భాషా చైతన్యం ఎలా జరిగిందో ఉదాహరణలతో వివరించండి?**

**జవాబు:**

భావ వ్యక్తీకరణకు సాధనం భాష. భాషలోని పదజాలం సమాచారాన్ని చేరవేసేందుకు ఉపయోగపడుతుంది. వ్యాసంలో ఉన్న విషయం పాఠకునికి చేరాలి కాబట్టి భాష జనవ్యవహారంలోని పలుకుబడులతో ఉండాలి.

తెలంగాణ భావన గల కాళోజి వంటి రచయితలు స్థానిక పలుకుబళ్ళను ప్రయోగించి రచనలు చేశారు. తెలంగాణ అస్తిత్వం, చైతన్యం పెరిగిన తర్వాత దాని ప్రభావం అన్ని ప్రక్రియలపై పడింది. వ్యాసంలోను తెలంగాణ అస్తిత్వవాద ప్రభావాన్ని మనం చూడవచ్చే. కాళోజి తన మాటల్లో "ఎవని వాడుక భాష వాడు రాయాలె. ఇట్ల రాస్తే అవతలోనికి తెలుస్తదా అని ముందర్నే మనమనుకుడు, మనను మనం తక్కువ జేసుకున్నట్టే. ఈ బానిస భావన పోవాలె. నేనెన్నో సార్లు జెప్పిన, భాష రెండు తీర్ల – ఒకటి బడి పలుకుల భాష, రెండోది పలుకుబడుల భాష గావలె" అంటాడు. ఈ మాటలు ఓ స్వచ్ఛమైన అనుభజ్ఞుడు చెప్పిన ముచ్చటలా ఉంటాయి. ఈ మాటల్లో క్రియా పదాల వాడకం మనం గమనించవచ్చు.

బహుభాషావేత్త సామల సదాశివ 'యాది' వ్యాసాలు తెలంగాణ నుడికారాలను పట్టుగొమ్మలు. వాటిలో తెలుగుతో పాటు ఉర్దూ భాషా మాధుర్యం కూడా తేనెలూరుతుంది. ఆ వ్యాసాల్లో తెలంగాణ భాషా సొగసులు చిన్న చిన్న వాక్యాల్లో వెలుగుతీనుతాయి.ఆయనది నిరాడంబర వచనం. శైలి సుభోధకంగా ఉంటుంది. ఆయన తరచుగా "ఔమల్ల, నేను ఆదిలా బాదోన్నే" అంటారు. "ఔను, మరలా" అనే రూపమే "ఔమల్ల" అంటారు. అలా ప్రయోగించడంలో సదాశివ వ్యక్తిత్వం కనిపిస్తుంది. సదాశివ రాసిన 'యాది' మంచి వ్యాసాలున్న పుస్తకం చదువ దగిన పుస్తకం.

తెలంగాణతనం కవిత్వం, కథలు, నవలలు వంటి సాహిత్య ప్రక్రియల్లో మాదిరి వ్యాసాల్లో కనిపించకపోయినా చాలామంది రచయితల్లో మాదిరి వ్యాసాల్లో కనిపించకపోయినా చాలా మంది రచయితల్లో అంతర్లీనంగా గుబాళిస్తుంది. రవ్వా శ్రీహరి, ముదిగంటి సుజాతారెడ్డి, అల్లం రాజయ్య, సుంకిరెడ్డి నారాయణరెడ్డి , కాలువ మల్లయ్య, బి.ఎస్. రాములు వంటి రచయితలు ఇక్కడి భాషా చైతన్యాన్ని, నుడికారాలను రంగరించి వ్యాసాలు రచించారు. తెలిదేవర భానుమూర్తి "చల్నేదోబాలకిషన్" శీర్షికతో తెలంగాణ పల్లెభాషలో రాసిన వ్యాసాలు చెప్పుకోదగినవి. ప్రత్యేక రాష్ట్ర భావజాలం పెరిగే దశలో తెలంగాణ భాషా ప్రయోగాలతో కూడిన చక్కని రచనలు వచ్చాయి.

వాక్యాల్లోని క్రియాపదాలు, తెలంగాణ భాషలోని అందాన్ని తెలియజేస్తాయి. నందిని సిధారెడ్డి " తెలంగాణ వ్యవహారిక భాష – తీరు తెన్నులు" అనే వ్యాసంలో " మానవుని జీవన అవసరంల నుంచి భాషపుడుతది. లోకంలోని జ్ఞానమంతా భాష రూపంలనే ఉంటది. విశేషమైన అనుభవసారమంతా భాష రూపంలనే వ్యక్తీకరించబడుతుంది." అంటాడు. "పుడుతది, ఉంటది, బడుతది" అనేవి తెలంగాణకు ప్రత్యేకమైన క్రియా రూపాలు తెలంగాణా భాషాపదాలకున్న నాదగుణం, మాధుర్యం నలిమెల భాస్కర్ వ్యాసాల్లో చూడవచ్చు. "తెలంగాణ పదకోశం"లో ఉన్న "కడుపులోని మాట" అనే వ్యాసంలో "పిలిచెటోడు మంచిగనె పిలిచిండు. పోయేటోనివి మంచిగనే పోతున్నవ్. ఇంతకూ నీకు తెలంగాణ భాషొత్తదా?" అని ఇంట్లో ఎదురైన ప్రశ్నన ప్రస్తావించాడు. తెలంగాణ పదాలకు ఉత్పత్తిని వివరిస్తూ మెత్తగా ఉండేది 'మెత్త' (దిండు) గోళాకారంలో ఉండేది 'గోళీ' (మాత) వంటి పదాలు ఉదహరించాడు. నాగుంబాము (నాగుపాము), తాంబేలు (తాబేలు), చాంతాడు (చేదత్రాడు), రాంగ (రాగా), తెల్లరాంకా (తెల్లవారుదాకా) వంటి పదాలలో అనుస్వారం వల్ల కలిగిన నాద మాధుర్యం గొప్పదని ఆయన వివరించాడు. గోంగూరను "పుంటికూర" – అని, సొరకాయను 'ఆనింగెకాయ' అని రాయడానికి ఇక్కడి రచయితలు నామోషీగా భావించడం లేదు.

భాష విషయంలో ఎవరి శైలి వారిదే. సొంత దారిలో నడిచిన రచయిత శైలి ప్రత్యేకంగా ఉంటుంది. దేవులపల్లి రామానుజరావు రచించిన 'యాభై సంవత్సరాల జ్ఞాపకాలు'లో ఒక భాగం ఈ విధంగా ఉంది.

' ఆరోజుల్లో హైదరాబాద్‌లో ఏ ముఖ్యమైన సాహిత్య సభ జరిగినప్పటికిని అధ్యక్షులు సురవరం ప్రతాపరెడ్డి. అందుకు కారణం ఆయన బహు గ్రంథావలోకనం, వైదుష్యం, గోలకొండ పత్రిక సంపాదకత్వం, సాహిత్య రంగంలో సమున్నత స్థానం ప్రతాపరెడ్డి గారికి ఒక అలవాటు ఉండేది. అదే సకాలంలో సభను ప్రారంభించవలెననే పట్టుదల. సరిగ్గా సభ జరిగే కాలానికి కొన్ని నిమిషాల ముందు వచ్చి ఉపన్యాసకులు, సమావేశకర్తలు వచ్చినా, రాకపోయినా నిర్ణయించిన సమయానికి స్వయంగా వెళ్ళి అధ్యక్ష స్థానంలో కూర్చొని సభను ప్రారంభించేవారు"

వ్యాసరచనలోని భాషా ప్రయోగ లక్ష్యం పాఠకుడు. కనుక పాఠకునికి బోధపడటమే ప్రధానం. భాష తగినట్లుగా ఉండాలి. వ్యాసరచనలో భాష విషయంలో ఈ నిబంధనలు పాటించాలి.

1. వ్యాసంలో అస్పష్ట, అనవసర పదాలు ఉపయోగించకూడదు.

2. వ్యాసంలోపి మూల విషయానికి సంబంధం లేని పదాలు ప్రయోగించకూడదు.

3. విసుగు పుట్టించే మాటలు, దీర్ఘవాక్యాలు ఉండకూడదు.

4. అర్థపరంగా పునరుక్తి లేని పదాలే వాడాలి. ఉదా : నల్లని కాటుక కళ్ళు, తెల్లని పాల వెన్నెల.

మనిషి అనుభవ సారాన్ని తెలిపే పదాలు, పదబంధాలు, పలుకుబడులు, సామెతలు ఉపయోగిస్తే వ్యాసం బాగుంటుంది. అందువల్ల వ్యాసం ప్రజల జీవభాషలో వ్రాయాలి. జన వ్యవహారంలోనే భాషా పదాలతోనే వ్రాయాలి. తార్కిక పద్ధతిలో, క్రమమైన కూర్పుతో విషయం చుట్టూ పేర్చుకుంటూ వ్రాయాలి.

## బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. భాష ________ లాంటిది నిరంతరం ప్రవహిస్తూ ఉంటుంది. (అ)

(అ) నది (ఆ) సముద్రం

(ఇ) కాలువ (ఈ) వాగు

2. రచయిత ప్రజలకు ________ (ఆ)

(అ) నాయకుడు (ఆ) ప్రతినిధి

(ఇ) కార్యకర్త (ఈ) ఓటరు

3. తొలుత వ్యాసరచన చేసింది. (ఈ)

(అ) తాపీ ధర్మారావు (ఆ) ముట్నూరి కృష్ణారావు

(ఇ) సురవరం ప్రతాపరెడ్డి (ఈ) సామినేని ముద్దు నరసింహం

4. వ్యాసాల్లో జనవ్యవహార భాషకు పట్టం కట్టిన రచయిత (ఆ)

(అ) ఒద్దిరాజు సోదరులు (ఆ) తాపీ ధర్మారావు

(ఇ) దాశరథి (ఈ) వట్టికోట

5. బ్రిటీష్ పాలన వల్ల ________ పదాలు తెలుగు భాషలో కలిశాయి (అ)

(అ) ఆంగ్ల (ఆ) తమిళ

(ఇ) ఫ్రెంచ్ (ఈ) రష్యన్

Rahul Publications

## ఖాళీలను పూరించండి

1. ఆంగ్ల పదాలు ________ జోడించి బస్సు, రోడ్డు మొ॥ పదాలు ఏర్పడ్డాయి.
2. జిల్లా కలెక్టర్‌కు ________ అనే పదం ఉపయోగిస్తున్నారు.
3. ________ అని సెల్‌ఫోన్‌ను వ్యవహరిస్తున్నారు.
4. విమానం అనే పదానికి ________ అనే పదాలు ఉన్నా విమానం అనే వ్యవహరిస్తున్నారు.
5. ఓటర్ల జాబితా, బడ్జెట్ ప్రసంగం వంటి పదాలు ________

### సమాధానాలు

1) తెలుగు ప్రత్యయం

2) పాలనాధికారి

3) చరవాణి

4) గాలి మోటారు, లోహవిహంగం

5) సంకర పద బంధాలు

# లఘు సమాధాన ప్రశ్నలు

**1. ఆంగ్లంలో ప్రసిద్ధమైన వ్యాసాలను అనువాదం చేసేటప్పుడు ఎన్ని రకాలుగా పదసృష్టి జరుగుతున్నది? అవి ఏవి?**

**జవాబు:**

2 రకాలుగా అవి 1) పదానువాదం 2) భావానువాదం

**2. 'ఎవని వాడుక భాష వాడు రాయాలె' – అని ఎవరు అన్నారు?**

**జవాబు:**

కాళోజి

**3. 'యాది' వ్యాసాలు తెలంగాణ నుడి కారాల పట్టుగొమ్మలు. ఇవి ఎవరి రచన ?**

**జవాబు:**

సామల సదాశివ

**4. తెలిదేవర భానుమూర్తి తెలంగాణ పల్లెభాషలో రాసిన వ్యాసాల శీర్షిక పేరేమిటి?**

**జవాబు:**

'చల్నే దో బాలకిషన్'

**5. నలిమెల భాస్కర్ వ్యాసాల శీర్షిక పేరు ఏమిటి?**

**జవాబు:**

'తెలంగాణ పదకోశం'

Rahul Publications

# యూనిట్-3

## వచన సాహిత్యం

11. అధ్యయన సంస్కృతి
12. సాహిత్య అధ్యయనం, ప్రయోజనాలు
13. ముందుమాట
14. పుస్తక సమీక్ష
15. జానపదం

## 11. అధ్యయన సంస్కృతి

### పాఠ్యభాగ సారాంశం

ఆదిమ మానవుడు ఆదిమ సమాజం నుండి ఆధునిక యుగం వరకు మనుషులు సుదీర్ఘ ప్రయాణం చేశాడు. ఈ ప్రయాణంలో ప్రకృతిలో కనిపించే అద్భుతాలను చూసి ఆశ్చర్యపోయాడు. సూర్యుడు ఉదయించడం, వెన్నెల కురియటం. మేఘం వర్షించటం, మెరుపు మెరవటం, ఉరుము ఉరమటం, పిడుగుపడటం, భూమి చలించటం, విత్తనం మొలకెత్తటం, పువ్వుకాయగా మారటం, ఆకు రాలిపోవటం, వసంతంలో ప్రకృతి చిగురించటం, పక్షుల కిలకిలా రావాలి, పులిగాండ్రింపు, లేడి గంతులు, నెమలి నాట్యం. ఇలా ఎన్నెన్నో అద్భుతాలు ఆది మానవులు చూశారు, విన్నారు. కాని ప్రకృతిని అర్థం చేసుకోవడానికి ఆ మానవునికి ఎంతో కాలం పట్టింది.

మానవ వికాసదశలో వ్యవసాయం అనేది గొప్పమలుపు. నీటికి అడ్డుకట్ట వేయటం ఆ కాలపు మనిషి సాధించిన అద్భుత ప్రగతి. 'భూమితో మాట్లాడితే జ్ఞానమిస్తుంది'. అనే సూక్తిని అనుసరించి వ్యవసాయం మొదలు కావటం మానవ వికాసదశలో ముఖ్యమైనది. భూమి సాగు చేస్తూ మనుషులు ఎన్నో అనుభవాలను పొందారు. ప్రకృతిలో దొరికే ఆహారపదార్థాలను అప్పటికప్పుడు తినే స్థితి నుండి పంటను ఉత్పత్తి చేసి గడ్డు కాలానికి ఆహారాన్ని నిల్వ చేసుకునే స్థాయికి సమాజం ఎదిగింది. జంతువులను వ్యవసాయంలో ఉపయోగించుకోవడం, కుటుంబ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడం, రాజ్యాంగం కళలు, రూపొందాయి. మనుషులు ప్రకృతి మీద పోరాడుతున్న క్రమంలోనే, ఉత్పత్తి క్రమంలోనే భాష పుట్టింది. ఆ భాష ఆధారంగా కళలు, సాహిత్యం వ్యక్తీకరించబడ్డాయి.

ఉత్పత్తిలో పాల్గొంటున్న మనిషి జీవితం సంస్కృతిలో భాగం అయింది. మనిషి జీవితంలో ప్రారంభమైన సాగు సంస్కృతిగా మారింది. అగ్రికల్చర్ నుండే కల్చర్ వచ్చింది. మాట, గానం, అక్షరాలు, రచన, అధ్యయనం.... ఇవన్నీ సంస్కృతిలో భాగమయ్యాయి. నిజానికి అధ్యయనం ద్వారా సంస్కృతిని భిన్న పార్శ్వాలకు విస్తరింపజేసు కున్న జాతులు పురోగమించాయి. అధ్యయన సంస్కృతి లేని జాతులు అక్కడనే మిగిలిపోయాయి. అధ్యయనం మనిషి ప్రాథమిక విషయంగా పరిగణించినప్పుడు అది ఒక సంస్కృతిగా మారుతుంది.

**అర్థ వివరణ – నిర్వచనం**

అధ్యయనం అనే పదం 'అధ్యేత' నుండి రూపొందింది. 'అధ్యేత' అంటే ఒక క్రమాన్ని అనుసరించి నియమబద్ధంగా దేని తర్వాత ఏది చదవాలో నిర్ణయించుకొని పఠించడం. అధ్యయనం అంటే 'గురుముఖముగా వేదమును చదువువాడుఅని 'శబ్దరత్నాకరం' చెబుతుంది. అయితే ఈ కాలంలో అధ్యయనం అంటే 'చదవడం' అని అర్థం. మనుషులు రాళ్ళను చెక్కి పరికరాలు చేసుకోవటం నుంచి ప్రారంభమైన సంస్కృతి క్రమంగా అభివృద్ధి చెంది. విస్తరించి, వేల సంవత్సరాల తర్వాత నాగరికతగా రూపొందించింది. నగరాలతో ప్రారంభమైందే నాగరికత. "ఒక జాతి అభివృద్ధి మార్గమున నడిచిన రీతిని సంస్కృతి అంటారు." స్థూలంగా పుట్టుక మొదలు మరణించే వరకు మనిషి జీవితంలో వ్యక్తమయ్యే ప్రతీదీ సంస్కృయే.

**అధ్యయన సంస్కృతి – నేపథ్యం**

చదువని వాడజ్ఞుండగు
జదివిన సద సద్వివేక చతురతగలుగుం
జదువగ వలయును జనులకు
జదివించెద నార్యులొద్ద జదువుము తండ్రీ !

భాగవతంలో హిరణ్యకశ్యపుడు ప్రహ్లాదునితో మాట్లాడిన సందర్భంలోనిది ఈ పద్యంలో పోతన చదువు యొక్క ప్రాధాన్యతను తెలియజేశాడు. అంటే పోతన కాలానికే అధ్యయనం జీవితంలో భాగమైందని తెలుస్తున్నది. దీన్ని బట్టి అధ్యయనం ఆనాడే సంస్కృతిగా ఉందని తెలుస్తుంది.

"మనిషి అయిన ప్రతీవాడు తప్పకుండా చదువుకోవాలి. మంచి గురువుల వద్ద చదివిస్తాను. చదువుకో నాయనా!" అని హిరణ్యకశ్యపుడుతో ఈ పద్యంలో పలికిస్తాడు పోతన.

ఈ అధ్యయన సంస్కృతి ఎగువ స్థాయిలో ఉన్నవారిని ప్రభావితం చేస్తుంది. ఎగువ స్థాయి వారికి అధ్యయనం పట్ల ఉన్న ఆసక్తి దిగువస్థాయి వారిలో కూడా ఉండాల్సిన అవసరం ఉంది.

మనిషి దైనందిన కార్యక్రమాలు దంతధావనం చేసుకోవడం, స్నానం చేయడం, బట్టలను శుభ్రం చేయడం, లాంటివి ఎలా చేస్తారో క్రమం తప్పకుండా అధ్యయనాన్ని కూడా దిన చర్యలో భాగం చేసుకోవాలి ఇంట్లో దుమ్మును దులిపినట్లు మెదడుకు మేత అంతే అవసరం. శరీరానికి వ్యాయామం వంటిది. మనిషి అవసరాలను తీర్చుకోవడం కోసం చేసే కృషి మనిషి జీవితంలో సాంస్కృతిక విలువగా ఎలా ఉంటుందో అధ్యయనం కూడా ఒక సంస్కృతిగా మారాలి. చదవకపోతే ఏదో కోల్పోతున్నామనే భావన మనిషికి కలిగితే అప్పుడు అధ్యయనం సంస్కృతిగా మారుతుంది. అది ఒక తరం నుంచి మరో తరానికి ఉన్నత విలువగా అందించబడుతుంది.

గతకాలంలోని ఆలోచనా విధానం నుంచి బయట పడాలంటే అధ్యయనం జరగాలి. మన విద్యా విధానం ఇప్పటికీ పాశ్చాత్య దేశాల ప్రయోజనం నెరవేర్చే విధంగా ఉంది. తప్ప దేశీయ అవసరాలను తీర్చే విధంగా రూపొందలేదు.

మనదేశం ముఖ్యంగా వ్యవసాయ ప్రధాన దేశం కావడం వల్ల మన ఆలోచన విధానాలు, సాంప్రదాయకంగా జీవన శైలిలో సాంకేతక పరిజ్ఞానంతో మార్పులు ఇంకా రాలేక పోయాయి. ప్రతి విషయాన్ని శాస్త్రీయ అధ్యయన పద్ధతిలో, సాహిత్య అధ్యయనాన్ని మెరుగుపరచుకొనే మార్గంలో ఇంకా ఎదగాల్సి ఉంది. స్వేచ్ఛాయుత ఆలోచనలకు, సామాజిక వ్యక్తిత్వాన్ని నిలబెట్టే సంస్కృతిని అలవరచుకోవాలి.

రాజకీయ సంస్కృతిని అలవర్చుకొన్న పౌరులు రాజకీయ విషయాలపై స్పందిస్తారే తప్ప, అధ్యయన సంస్కృతిపై చైతన్యంపై చూపరు. సాహిత్యాన్ని జ్ఞానార్జన కోసం, చైతన్యం కోసం చదివే పాఠకులు లేకపోవడం వల్ల అధ్యయన పద్ధతి ఇంకా వృద్ధి జరగలేదు. అధ్యయనాన్ని జీవిత సంస్కృతిగా భావించే కొందరు మాత్రమే పుస్తకాలు చదువుతున్నారు. వీరు సమాజం, మనుషుల జీవితాల గురించి, సమస్యల పరిష్కారం గురించి చదువు తారు కాబట్టి వాళ్ళనే నిబద్ధత కలిగిన పాఠకులుగా భావిస్తాం.

సమాజ పరిణామ క్రమంలో భాష రూపొందింది. భాషను వినడానికి, మాట్లాడానికి, రాయడానికి, చదవడానికి ఉపయోగిస్తాం. అక్షరాలతో ఏర్పడిన పదాలను గుర్తించి చదవడం అనే ప్రక్రియ జరుగుతుంది.చదవడం ద్వారా జ్ఞానాన్ని గ్రహిస్తాం. గ్రహించిన జ్ఞానాన్ని అధ్యయనానికి ఉపయోగిస్తాం. దీనికి మనం చూపే ఆసక్తి, వైఖరి, చదివే పద్ధతులపై మన అధ్యయనం ఆధారపడి ఉంటుంది.

లిపి ఉన్న భాషనే నేర్చుకొంటాం, ముందుగా అక్షరాలు, పదాలు, వాక్యాలు నేర్చుకొంటారు. పాఠకుల స్థాయిని బట్టి రచనలో శైలి బేధాలను బట్టి అధ్యయన మెళుకువలు అలవడతాయి. అయితే రచనా మౌళికతకు భంగం కలగకుండా అర్థం చేసుకోవడం అనేది పాఠకుని కృషి మీద ఆధారపడి ఉంటుంది.

అధ్యయనం వలను జాగ్రత్త పెరుగుతుంది. తద్వారా అది ఒక సంస్కృతిగా అలవరుచుకొంటాం. చదివిన విషయాన్ని విమర్శించడం, దాని స్థాయిని అంచనా వేయడం, అధ్యయన సంస్కృతికి ఒక ఆలంబనగా ఉంటుంది. తద్వారా మన అధ్యయన సంస్కృతి సమాజ పురోగతికి మన అధ్యయనం దోహదపడుతుంది.

**అధ్యయన పద్ధతులు**

సాహిత్యం, సమాజానికి మధ్యగల బంధాన్ని అధ్యయన సంస్కృతి ఉంటుంది. అధ్యయనానికి ఒక ప్రత్యేక అస్థిత్వమంటూ ఏమీ లేదు. అధ్యయన పద్ధతికి ఒక క్రమానుగతి ఉంటుంది.

- ఎందుకు చదువు తున్నామనే లక్ష్యాన్ని గుర్తెరిగి అధ్యయనం చేయాలి.
- సాహిత్యాన్ని చదివి పొదడం సహజం, చారిత్రక నేపథ్యంలో చదివే సంస్కృతిని ప్రోత్సహించాలి.
- సామాజిక వాస్తవికతను ప్రతిబింబించే రీతిలో అధ్యయనం ఉండాలి.
- వర్తమాన, భవిష్యత్ జీవితాల సమస్యల పరిష్కారించే రీతిలో సాహిత్య అధ్యయనం చేయాలి.
- గత, వర్తమాన సాహిత్యాలను చారిత్రక కోణంలో అధ్యయనం చేయాలి.
- అధ్యయనం చేసే వాడికి, అహంకారం, పక్షపాత లక్షణాలు ఉండకూడదు.
- అధ్యయనం జ్ఞానమార్గాన్ని నిర్దేశించేలా ఉండాలి.
- కళల గురించి అధ్యయనం చేసేవారికి ఆ కళల్లో ప్రావీణ్యం లేకపోయినా ప్రవేశం ఉండి తీరాలి.
- అధ్యయనం చేసేపుడు ఏకాగ్రత ఉండాలి. అపుడే నైపుణ్యం సాధ్యమవుతుంది.
- అధ్యయనం కోసం పాఠకుడు ప్రతిరోజు కొంత సమయం కేటాయించాలి.
- కవి జీవితం ఆధారంగా, కవి ఆత్మీయత ప్రాతిపదికన అధ్యయనం సాగాలి.
- కవుల జీవిత కాలానుసారంగా అధ్యయనం జరగాలి.
- కావ్యరచన, రచనాకాలాన్ని, పరిణామ క్రమాన్ని నిరూపించేలా ఉండాలి.
- భాషా శాస్త్రాల అధ్యయనం శాస్త్రీయ పద్ధతిలో జరగాలి.

విజ్ఞాన శాస్త్రాలను అధ్యయనం చేసేపుడు అన్ని ప్రక్రియలకు ఒకే రీతిన అభ్యసించకూడదు. ఏ ప్రక్రియను చదువుతున్నామో, దానిని అదే రీతిలో అధ్యయనం చేయాలి. కానట్లైతే అందులోని అంతర్గత సూత్రాలను అర్థం చేసుకోలేము.అధ్యయనం చేసే వాళ్ళు శీర్షికను కాకుండా, విషయానికి ప్రాధాన్యత నివ్వాలి. అధ్యయనం చేసేవాళ్ళు రచయిత, వస్తువును, భావాన్ని రచయిత దృష్టితోనో అర్థం చేసుకుంటూ ఉండాలి. అల్లా గుర్తిస్తూ ఉండేవాడే మంచి పాఠకుడు.

కవిత్వాన్ని చదివేపుడు దాన్ని ఆస్వాదించే లక్షణం ఉండాలి పాఠకుడికి. అయితే ఇతర ప్రక్రియలను చదవడం, కవిత్వాన్ని చదవడం ఒకటిగా ఉండదు. వార్తలు, వ్యాసాలు జ్ఞానాన్ని కలిగిస్తాయి. కథలు మానసిక వికాసాన్ని కలిగిస్తాయి. కవితలో



Rahul Publications

అనుభూతి పొందాలి. కవి దృక్పథాన్ని తెలుసుకొంటారా చదువుకోవాలి. ఏ రచనలో నైనా, అనుభవాలు, అనుభూతులు, ఆవేశాల భావాలు వ్యక్తమవుతాయి. సమాజా చైతన్యానికే కవులు, రచనలు చేస్తారు. కాబట్టి పాఠకుడు అధ్యయనం రచయిత వస్తువు, భావానికి అనుగుణంగా జరిపి మంచి విమర్శ చేయాలి. మంచి అధ్యయన సంస్కృతి ఎక్కడుంటుందో అక్కడ మంచి విమర్శ ఉంటుంది.

## సంగ్రహ సమాధాన ప్రశ్నలు

**1. అధ్యయనాన్ని నిర్వచించి, అధ్యయన సంస్కృతి నేపథ్యాన్ని వివరించండి?**

**జవాబు:**

**అర్థ వివరణ – నిర్వచనం**

అధ్యయనం అనే పదం 'అధ్యేత' నుండి రూపొందింది. 'అధ్యేత' అంటే ఒక క్రమాన్ని అనుసరించి నియమబద్ధంగా దేని తర్వాత ఏది చదవాలో నిర్ణయించుకొని పఠించడం. అధ్యయనం అంటే 'గురుముఖముగా వేదమును చదువువాడుఅని 'శబ్దరత్నాకరం' చెబుతుంది. అయితే ఈ కాలంలో అధ్యయనం అంటే 'చదవడం' అని అర్థం. మనుషులు రాళ్ళను చెక్కి పరికరాలు చేసుకోవటం నుంచి ప్రారంభమైన సంస్కృతి క్రమంగా అభివృద్ధి చెంది. విస్తరించి, వేల సంవత్సరాల తర్వాత నాగరికతగా రూపొందించింది. నగరాలతో ప్రారంభమైందే నాగరికత. "ఒక జాతి అభివృద్ధి మార్గమున నడిచిన రీతిని సంస్కృతి అంటారు." స్థూలంగా పుట్టుక మొదలు మరణించే వరకు మనిషి జీవితంలో వ్యక్తమయ్యే ప్రతీదీ సంస్కృయే.

**అధ్యయన సంస్కృతి – నేపథ్యం**

చదువని వాడజ్ఞుండగు
జదివిన సద సద్వివేక చతురతగలుగుం
జదువగ వలయును జనులకు
జదివించెద నార్యులొద్ద జదువుము తండ్రీ !

భాగవతంలో హిరణ్యకశ్యపుడు ప్రహ్లాదునితో మాట్లాడిన సందర్భంలోనిది ఈ పద్యంలో పోతన చదువు యొక్క ప్రాధాన్యతను తెలియజేశాడు. అంటే పోతన కాలానికే అధ్యయనం జీవితంలో భాగమైందని తెలుస్తున్నది. దీన్ని బట్టి అధ్యయనం ఆనాడే సంస్కృతిగా ఉందని తెలుస్తుంది.

"మనిషి అయిన ప్రతీవాడు తప్పకుండా చదువుకోవాలి. మంచి గురువుల వద్ద చదివిస్తాను. చదువుకో నాయనా!" అని హిరణ్యకశ్యపుడుతో ఈ పద్యంలో పలికిస్తాడు పోతన.

ఈ అధ్యయన సంస్కృతి ఎగువ స్థాయిలో ఉన్నవారిని ప్రభావితం చేస్తుంది. ఎగువ స్థాయి వారికి అధ్యయనం పట్ల ఉన్న ఆసక్తి దిగువస్థాయి వారిలో కూడా ఉండాల్సిన అవసరం ఉంది.

**2. సాహిత్య అధ్యయన పద్ధతులు తెల్పండి?**

**జవాబు:**

సాహిత్యం, సమాజానికి మధ్యగల బంధాన్ని అధ్యయన సంస్కృతి ఉంటుంది. అధ్యయనానికి ఒక ప్రత్యేక అస్థిత్వమంటూ ఏమీ లేదు. అధ్యయన పద్ధతికి ఒక క్రమానుగతి ఉంటుంది.

Rahul Publications

- ఎందుకు చదువు తున్నామనే లక్ష్యాన్ని గుర్తెరిగి అధ్యయనం చేయాలి.
- సాహిత్యాన్ని చదివి పొదడం సహజం, చారిత్రక నేపధ్యంలో చదివే సంస్కృతిని ప్రోత్సహించాలి.
- సామాజిక వాస్తవికతను ప్రతిబింబించే రీతిలో అధ్యయనం ఉండాలి.
- వర్తమాన, భవిష్యత్ జీవితాల సమస్యల పరిష్కారించే రీతిలో సాహిత్య అధ్యయనం చేయాలి.
- గత, వర్తమాన సాహిత్యాలను చారిత్రక కోణంలో అధ్యయనం చేయాలి.
- అధ్యయనం చేసే వాడికి, అహంకారం, పక్షపాత లక్షణాలు ఉండకూడదు.
- అధ్యయనం జ్ఞానమార్గాన్ని నిర్దేశించేలా ఉండాలి.
- కళల గురించి అధ్యయనం చేసేవారికి ఆ కళల్లో ప్రావీణ్యం లేకపోయినా ప్రవేశం ఉండి తీరాలి.
- అధ్యయనం చేసేపుడు ఏకాగ్రత ఉండాలి. అపుడే నైపుణ్యం సాధ్యమవుతుంది.
- అధ్యయనం కోసం పాఠకుడు ప్రతిరోజు కొంత సమయం కేటాయించాలి.
- కవి జీవితం ఆధారంగా, కవి ఆత్మీయత ప్రాతిపదికన అధ్యయనం సాగాలి.
- కవుల జీవిత కాలానుసారంగా అధ్యయనం జరగాలి.
- కావ్యరచన, రచనాకాలాన్ని, పరిణామ క్రమాన్ని నిరూపించేలా ఉండాలి.
- భాషా శాస్త్రాల అధ్యయనం శాస్త్రీయ పద్ధతిలో జరగాలి.

విజ్ఞాన శాస్త్రాలను అధ్యయనం చేసేపుడు అన్ని ప్రక్రియలకు ఒకే రీతిన అభ్యసించకూడదు. ఏ ప్రక్రియను చదువుతున్నామో, దానిని అదే రీతిలో అధ్యయనం చేయాలి. కానట్లైతే అందులోని అంతర్గత సూత్రాలను అర్థం చేసుకోలేము. అధ్యయనం చేసే వాళ్ళు శీర్షికను కాకుండా, విషయానికి ప్రాధాన్యత నివ్వాలి. అధ్యయనం చేసేవాళ్ళు రచయిత, వస్తువును, భావాన్ని రచయిత దృష్టితోనో అర్థం చేసుకుంటూ ఉండాలి. అల్లా గుర్తిస్తూ ఉండేవాడే మంచి పాఠకుడు.

## వ్యాసరూప ప్రశ్నలు

**1. అధ్యయన సంస్కృతిని నిర్వచించి, దాని ఉపయోగాలను వివరించండి?**

**జవాబు:**

పేజీనెం. 1 నుండి మొత్తం సారాంశం.

Rahul Publications

## బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. అ.గ్రి కల్చర్ నుంచి _______ వచ్చింది. (అ)
   (అ) కల్చర్ (ఆ) డెవలప్
   (ఇ) సివిలైజేషన్ (ఈ) ట్రెడీషన్
2. అధ్యయనం అనే పదం రూపొందింది_______ (ఆ)
   (అ) 'సంస్కృతం' నుండి (ఆ) 'అధ్యేత నుండి
   (ఇ) 'ద్రావిడం' నుండి (ఈ) 'పాళీ' నుండి
3. భాగవతంలో హిరణ్యకశ్యపుడు ఎవరితో విద్య అధ్యయనం గూర్తిచ మాట్లాడాడు? (ఇ)
   (అ) బలిచక్రవర్తి (ఆ) నారదుడు
   (ఇ) ప్రహ్లాదుడు (ఈ) లీలావతి
4. శరీరానికి వ్యాయామం ఎలాంటిదో మెదడుకు _______ అలాంటిది (ఈ)
   (అ) పాట (ఆ) పద్యం
   (ఇ) కవిత (ఈ) అధ్యయనం
5. లలిత కళల్లో ప్రథమ స్థానంలో ఉన్నది _______ (అ)
   (అ) కవిత్వం (ఆ) చిత్రలేఖనం
   (ఇ) శిల్పం (ఈ) నాట్యం

## ఖాళీలను పూరించండి

1. ఉదయాన్నే దినపత్రికల్లో ___________ వ్యాసాలు చదువుతూ.
2. ___________ చదివే సంస్కృతిని ప్రోత్సహించాలి.
3. సామాజిక సంస్కృతి పురోగమనానికి ___________ ఆలంబనగా చేసుకుంటాం.
4. భాషా శాస్త్రాలను అధ్యయనం చేసేవాళ్ళు ___________ పద్ధతిని అనుసరించాలి.
5. ___________ భాషలోనే చదువు నేర్చుకుంటాం.

### సమాధానాలు

1) వార్తలు, సంపాదకీయం, రాజకీయార్థిక, సామాజిక
2) చారిత్రక నేపథ్యంతో
3) అధ్యయన సంస్కృతిని
4) శాస్త్రీయ
5) లిపి ఉన్న భాషలోనే

# లఘు సమాధాన ప్రశ్నలు

**1. భాష ఏ క్రమంలో పుట్టింది?**

**జవాబు:**

ప్రకృతి మీద పోరాడుతున్న క్రమంలో అంటే ఉత్పత్తి క్రమంలో భాష పుట్టింది.

**2. 'అధ్యయనం' అనగా నేమి?**

**జవాబు:**

'గురుముఖముగా వేదమును చదువువాడు" అని అర్థం.

**3. 'సంస్కృతి అని దేనిని అంటారు?**

**జవాబు:**

ఒక జాతి అభివృద్ధి మార్గంలో నడిచిన రీతిని సంస్కృతి అంటారు.

**4. మన విద్యా విధానం ఇప్పటికీ ఏ విధంగా ఉంది?**

**జవాబు:**

పాశ్చాత్య దేశాల ప్రయోజనాలను నెరవేర్చేదిగా ఉంది.

**5. ఉత్తమ పాఠకులు ఎప్పుడు అవుతారు?**

**జవాబు:**

గత అభిప్రాయాలతో సంబంధం లేకుండా కథను, నవలను అధ్యయనం చేసే పాఠకులే ఉత్తమ పాఠకులవుతారు.

Rahul Publications

## 12. సాహిత్య అధ్యయనం ప్రయోజనాలు

### పాఠ్యభాగ సారాంశం

సాహిత్యం ముఖ్యంగా రెండురకాలు 1) జానపద సాహిత్యం, 2) మార్గ సాహిత్యం. ముందుగా జన బాహుళ్యానికి సులభంగా సులభంగా అర్థమయ్యే రీతిలో పాటలు, సామెతలు, పొడుపు కథలు, తోలుబొమ్మలాట, యక్షగానం, కోలాటం, బుర్రకథ, హరికథ మొదలగునవి శ్రామిక వర్గాల సాహిత్యం ప్రజలలో సజీవంగా ఉండి, ఇప్పటికీ సాహిత్యాన్ని ఒక తరం నుండి ఇంకొక తరానికి కొనసాగుతున్నవి. రెండవది కావ్యాలు, ఇతిహాసాలు పురాణాలు, ధర్మశాస్త్రాలు, వైద్య, మంత్ర నీతి శాస్త్రాలు, అనేక వైదిక విషయాలతో కూడినసాహిత్యాం – 'మార్గ సాహిత్యం' .

సమజాంలో ప్రాచుర్యంలో ఉన్న లలిత కళలన్నీ కళాత్మక వ్యక్తీకరించే సాహిత్య ప్రక్రియనే.

సాహిత్యమనేది సాధారణ ప్రజలకు వినోదాన్ని విజ్ఞానాన్ని అందిస్తూ ఉన్న ప్రక్రియల సమూహం. అందుకే మానవ వికాసులో సాహిత్యం ఒక విడదీయరాని అంశం అయ్యింది.

**సాహిత్యం – నిర్వచనం**

వాఙ్మయం, సాహిత్యం, సారస్వతం అను పదాలను సమానార్థాలతో వాడుతాము. కాని వీటిలో బేధం ఉంది. లిఖిత, మరియు అలిఖిత సమాచారాన్ని వాఙ్మయం అని, అక్షర రూపం గల సమాచారాన్ని స్వారస్వతమని, కళాత్మక వ్యక్తీకరణను సాహిత్యం అని నిర్వచించవచ్చు.

కాని ఇక్కడ సాహిత్యమంటే సామాజిక జీవితాన్ని సౌందర్యాత్మకంగా వ్యక్తం చేయడాన్ని "సాహిత్యం" అనొచ్చు.

మేలు కలుగచేసేది సాహిత్యం. నీతిబోధ, ధర్మ ప్రతి పాదన దాని లక్షణాలు. సకల శాస్త్ర సమ్మతము. ప్రాకృతిక విషయాలను ప్రపంచ శ్రేయస్సును కోరుతూ, ప్రజలకు ఆనందాన్నిస్తూ, నాగరికతను ప్రతిబింబిస్తూ సాహిత్యం తన మనుగడను సాగిస్తుంది. అందుకే సకల శాస్త్ర విషయాలతో కూడిన కవిత్వం, కథ,నవల, నాటకం మొదలైన వాటిని సాహిత్యంగా పరిగణిస్తాము. కాబట్టి ఇది ఒక రచయితకు పాఠకులకు సంబంధించిన విషయం కాదు. అది సమాజాన్ని ప్రభావితం చేస్తుంది. సమాజంచే ప్రభావితమవుతుంది. సమాజాభివృద్ధిలా, సాహిత్యాభివృద్ధి కూడా జరుగుతుంది. సమాజంలోని వ్యవస్థలన్నీ సాహిత్యంలో ప్రతిఫలిస్తాయి. సాహిత్యం భాష ద్వారా వ్యక్తమవుతుంది. అందుచేత భాష కూడా సమాజం నుంచే జన్మిస్తుంది. భాష సాహిత్యం కాదు కానీ భాషలో ఉన్న గ్రంధాలు సాహిత్యమే సామూహికంగా ఉన్న సమాజంలోనే పుట్టిన భాష అదే సమాజాన్ని కళాత్మకంగా మారుస్తుంది. కాబట్టి సమాజం భాషను ఆశ్రయించుకుని ఉన్నంతకాలం సాహిత్యం ఉంటుంది. సాహిత్యానికి వస్తువు, రూపం రెండు కళ్ళు అయితే సమాజంలోని భావనలను ఊతగా చేసుకుని సాహిత్య వస్తువు రూపొందుతుంది. కాబట్టి సామాజిక చరిత్ర, భావాల చరిత్ర, సాహిత్య చరిత్ర ఒకే తీరుగా సాగుతాయి. సాహిత్యంలో సమాజం, రచయిత, రచన, పాఠకులు ఒక దానితో ఒకటి సంబంధం కలిగి ఉంటుంది.

**సాహిత్య అధ్యయన ప్రయోజనాలు**

సాహిత్య ప్రయోజనం అంటే సాహిత్యం నిర్వహించే సామాజిక పాత్ర అని భావం. ప్రయోజనం, వ్యాపారం, కార్యం, వ్యవహారం పర్యాయపదాలుగా వాడుతున్నాం. సాహిత్య ప్రయోజనాన్ని కేవలం సాహిత్య కోణం, పరిమితుల్లోనే కాక చరిత్ర రాజకీయ, ఆర్థిక అంశాలు పునాదిగా చేసుకుని, అవి నిర్వహించే పాత్ర, శ్రమ, శ్రమ విభజన మొదలైన అంశాల ప్రాతిపదికగా చేసుకుని సామాజిక ప్రయోజనాన్ని విశ్లేషించాలి.

సాహిత్య అధ్యయన ప్రయోజనాలను ఐదు రకాలుగా విభజించవచ్చు.

1. సామాజిక ప్రయోజనాలు
2. రాజకీయ ప్రయోజనాలు
3. సాంస్కృతిక ప్రయోజనాలు
4. వైయక్తిక ప్రయోజనాలు
5. సాహిత్య ప్రయోజనాలు

**1. సామాజిక ప్రయోజనాలు**

సాహిత్యానికి పునాది, ఉపరితలం సమాజమే. దానికొక ప్రత్యేక అస్తిత్వం లేదు. సాహిత్య రచన ఏ విధంగా వ్యక్తమైనా దాని చివరి ప్రయోజనం సమాజాన్ని వ్యాఖ్యానించడమే సామాజిక సమస్యలను ఎత్తి చూపి వాటికి పరిస్కారాలను చూపడం సాహిత్యం చేసే పని. సామాజిక చలనాలకు, సామాజిక సిద్ధాంతాలకు ఆకాంక్షలకు సాహిత్యం అద్దం పడుతుంది. ఏ సమాజిక సిద్ధాంతాన్నైనా సాహిత్యం కళాత్మకంగా వ్యక్తం చేస్తుంది. సమాజాన్ని మార్చడానికి, సమస్యలను పరిష్కరించడానికి, ప్రజల ఆలోచనా విధానాన్ని ప్రభావితం చేయడానికి, ప్రజల అవరోధాలను తొలగించడానికి, బానిసత్వం నుండి ప్రజలను స్వేచ్ఛా జీవులుగా చేయడానికి సాహిత్యం కృషి చేస్తుంది. వేమన, కందుకూరి వీరేశలింగ, గురజాడ అప్పారావు, రాయప్రోలు సుబ్బారావు, గుర్రం జాషువా వంటి కవులు సమాజంలోని కులం, మతం, బాల్య వివాహాలు, స్త్రీ విద్య, వరకట్నం వంటి సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా సాహిత్యాన్ని ఉపయోగించి ప్రజల్లో చైతన్యాన్ని తీసుకొచ్చారు.

**2. రాజకీయ ప్రయోజనాలు**

రాజకీయమంటే ఒక రాజ్య యంత్రాంగం నిర్వహించే రోజు వారీ కార్యకలాపాలు. ప్రభుత్వ యంత్రాంగంలో ఉండాలనుకునే వారి ఆచరణ రాజకీయం.సమాజంలో రాజకీయాలు ఒక భాగం. దేశంలోని ప్రతిపౌరుడు రాజకీయ వ్యవస్థలో భాగస్వామిగా ఉంటారు. పౌరుల ఆవేశాలు, రాజకీయ సిద్ధాంతాల మధ్య వైరుధ్యం కవుల రచనలకు వస్తువులవుతాయి. రాజకీయ వ్యవస్థలో మార్పుల కోసం జరిగే ఉద్యమాలను కవిత్వం ప్రతిబింబిస్తుంది. జాతీయోద్యమం, ప్రజాస్వామ్య రక్షణ కోసం రాజకీయోద్యమం, ప్రత్యేక హక్కుల కోసం చేసే ఉద్యమాలు, ప్రత్యేక రాష్ట్రోద్యమాలు జరిగే సందర్భాల్లో కవులు, కళాకారులు మౌనంగా ఉండలేక తమ కలాలను, కత్తులుగా చేసి రచనలు చేస్తారు.

కవులు తమ రచనలను ప్రజావ్యతిరేకంగా ఉన్న పాలనను ఎండగట్టి, ప్రజాభిప్రాయాన్ని కూడగడుతారు. ప్రభుత్వ చట్టాలు ప్రజలకు అనుకూలంగా ఉన్నప్పుడు ప్రచారం చేస్తూ, జాతిని ఒక తాటిపైన నడిపిస్తూ సాహిత్యం ముందు అడుగేయిస్తుంది. బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా రవీంద్రనాధ్ ఠాగూర్, గురజాడ, చిలుకమర్తి, గరిమెళ్ళ సత్యనారాయణ, ఉన్నవ మొదలైన రచయితలు, కవితలు, పాటలు, కథలు, నవలలు, వ్యాసాల ద్వారా ప్రజల్లో జాతీయభావాన్ని కల్గించారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ ప్రాంత కవులు, రచయితలు, కళాకారులు, ఉద్యమ ఆకాంక్షను ప్రజల్లో రగిలించారు. తమ రచనల్లో అస్తిత్వ ఆకాంక్షను ప్రతిబింబించారు.

**3. సాంస్కృతిక ప్రయోజనాలు**

ప్రతీ సమాజానిక సాంస్కృతిక వారసత్వం ఉంటుంది. అది వారసత్వంగా తర్వాతి తరాలకు అందాలి. సాహిత్యం మన పూర్వీకుల సంస్కృతిని, విలువలను చరిత్ర రూపంలో నిక్షిప్తం చేసి, తర్వాతి కాలంలో సాంస్కృతిక రూపాల ద్వారా ప్రచారం చేస్తూ నిలబెడుతుంది. లలిత కళల ద్వారా ఇతర ప్రక్రియల ద్వారా సాంస్కృతిక వారసత్వాన్ని సాహిత్యం కాపాడుతుంది. నాగరికతలోని సంస్కారాన్ని ప్రజల్లో పెంచడానికి సాహిత్యం మర్చిపోలేని పాత్రను పోషిస్తుంది. మన గత కాలం, సంస్కృతి, సంప్రదాయం, సత్యాన్వేషణ సాహిత్యం ద్వారా కాక ఇంకో రూపంలో మనం తెలుసుకోలేము.

Rahul Publications

**4. వైయక్తిక ప్రయోజనాలు**

వ్యక్తి సంఘజీవి. సాహిత్యాభిలాష ఉన్నవాడు.పాఠకుడు, రచయిత, కళాకారుడు. పాఠకునిగా పొందిన సంస్కారం తోనే రచయితగా, కళాకారునిగా వ్యక్తమవుతాడు. మనిషి సాహిత్య అధ్యయనం వల్ల మొదట ఆత్మ సంతృప్తిని పొందుతాడు. తర్వాత ఆనందాన్ని అనుభవిస్తాడు. అజ్ఞానాంధకారం నుండి బయట పడతాడు. జీవితంలో ఎదురయ్యే అవరోధాలను ఎదిరించే మానసిక శక్తిని సంపాదించుకుంటాడు. ఈ విధంగా సాహిత్య అధ్యయనం మనిషిని పరిపూర్ణమైన వ్యక్తిగా తీర్చిదిద్దుతుంది.

**5. సాహిత్య ప్రయోజనాలు**

సాహిత్య అధ్యయనం వల్ల గొప్ప ప్రయోజనం ఉన్నప్పుడు సాహిత్య పరిణితికి, విస్త ృతికి కూడా అధ్యయన ప్రయోజనం ఉండాలి. ఉత్తమ పాఠకులు ఉన్నచోట ఉత్తమ సాహిత్యం వెలువడుతుంది. ప్రతిభావంతమైన విమర్శకులు ఉన్నచోట ప్రయోజనాత్మకమైన సాహిత్యసంపద సమకూరుతుంది. సాహిత్యం తిరోగమనం చెందకుండా ఉండాలంటే పాఠకులు చైతన్యవంతులుగా ఉండాలి. సాహిత్య అధ్యయనం వల్ల సాహిత్యాన్ని, సమాజాన్ని విమర్శంచి, వ్యాఖ్యానించే శక్తి పాఠకులకు వస్తుంది. అధ్యయనం వలన సాహిత్యం పట్ల చైతన్యవంతంగా ఆలోచించి విశ్వరహస్యాలను, కావ్య నిర్మాణ పద్ధతిని, కావ్య ద్వారా వ్యక్తమైన సమాజాన్ని, కావ్యశైలిని తెలుసుకోవచ్చు. సాహిత్యాన్ని ఆనందం కోసమే కాకుండా ప్రయోజనం కొరకు చదివితే అధ్యయన ప్రయోజనం నెరవేరుతుంది. సాహిత్యాన్ని అధ్యయనం చేయడం ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయి.

1. రచనలు చదవడం వల్ల పాఠకులు ఆనందం పొందుతారు.
2. పాఠకులు అధ్యయనం వల్ల జీవితానుభవాన్ని పొందుతారు.
3. ఒక తరం పఠనం వల్ల తరువాతి తరాలకు మంచి వారసత్వసంపద అందుతుంది.
4. రచనా సారాంశం తెలుస్తుంది.
5. బాల్యంలోనే అధ్యయనం ఒక సంస్కృతిగా మారితే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుంది. బాల్యంలో చదివిన రచనలు ఎవ్వరికైనా అందమైన స్వప్నలోకాన్ని చూపెడుతాయి. అప్పుడు మానసిక పరిపక్వత చెందే క్రమంలో అధ్యయన సంస్కృతి ఇచ్చిన సంస్కారంతో నిజమైన ప్రపంచంలోకి ప్రవేశిస్తారు.
6. పరిపూర్ణమైన వ్యక్తిత్వం, మనస్తత్వం ఏర్పడి జీవితంపై ఒక మంచి దృక్పథాన్ని అలవర్చుకునేలా అధ్యయనం తోడ్పడుతుంది. మంచి పుస్తకాలు మన జీవితాన్నే మార్చి వేస్తాయి.
7. నైతిక విలువలు, కులం, విజ్ఞానశాస్త్రం, కళలు, ప్రకృతి, మానవసేవ, నాగరికత – వీటికి సంబంధించిన అనుమానాలు బాల్యంలో, యౌవ్వనంలో కలిగినపుడు, సమాధానం చుట్టూ ఉన్న మేధో ప్రపంచం నుండి రానప్పుడు మనమే స్వయంగా తెల్సుకోవాల్సి వచ్చినపుడు అధ్యయనమే మార్గం చూపిస్తుంది.
8. తెల్సుకోవాలనే అరుదైన కోరిక ఉన్న మనుషులకు అధ్యయన సంస్కృతి ద్వారా ప్రపంచ జ్ఞానం కలుగు తుంది.
9. తెలియని సామాజిక వాస్తవికతలను కథనో, కవితలనో అధ్యయనం చేయడం ద్వారా తెల్సుకోవచ్చు.
10. పాఠకులలో దేశభక్తి, సామాజిక బాధ్యత, చైతన్యం కలుగుతాయి.
11. మనిషి సంస్కారం పెరుగుతుంది.
12. పాఠకులే రచయిత స్థాయిని, సంస్కారాన్ని అందుకునేందుకు అధ్యయనమే తోడ్పడుతుంది.
13. సామాజిక సంబంధాలు బలపడతాయి.
14. సామాజిక, సాంకేతిక, తాత్త్విక, మేదోపరమైన పరిణితి కలుగుతుంది.

Rahul Publications

ఒకప్పుడు వేదంలోని భావ జాలాన్ని ఉపదేశం చేయడమే సాహిత్య ప్రయోజనం అన్నారు. తర్వాత ధార్మర్థ, కామ, మోక్ష సాధనే సాహిత్య లక్ష్యంగా ఉండేది. ఒకప్పుడు రాజాస్థానాలకు, అంతఃపురాలకు పరిమితమైన సాహిత్యం పరిణామం చెందుతూ ఇప్పుడు రచయితలు చేసే వాస్తవిక జీవిత చిత్రణనే సాహిత్య ప్రయోజనంగా సాహిత్యం రూపొందుతుంది.

## సంగ్రహ సమాధాన ప్రశ్నలు

**1. వాఙ్మయం, సారస్వతం, సాహిత్యం అనే పదాల్లోని అర్థ బేధాన్ని వివరించి, సాహిత్య విశిష్టతను నిరూపించండి?**

**జవాబు:**

**సాహిత్యం – నిర్వచనం**

వాఙ్మయం, సాహిత్యం, సారస్వతం అను పదాలను సమానార్థాలతో వాడుతాము. కాని వీటిలో బేధం ఉంది. లిఖిత, మరియు అలిఖిత సమాచారాన్ని వాఙ్మయం అని, అక్షర రూపం గల సమాచారాన్ని స్వారస్వతమని, కళాత్మక వ్యక్తీకరణను సాహిత్యం అని నిర్వచించవచ్చు.

కాని ఇక్కడ సాహిత్యమంటే సామాజిక జీవితాన్ని సౌందర్యాత్మకంగా వ్యక్తం చేయడాన్ని "సాహిత్యం" అనొచ్చు.

మేలు కలుగచేసేది సాహిత్యం. నీతిబోధ, ధర్మ ప్రతి పాదన దాని లక్షణాలు. సకల శాస్త్ర సమ్మతము. ప్రాకృతిక విషయాలను ప్రపంచ శ్రేయస్సును కోరుతూ, ప్రజలకు ఆనందాన్నిస్తూ, నాగరికతను ప్రతిబింబిస్తూ సాహిత్యం తన మనుగడను సాగిస్తుంది. అందుకే సకల శాస్త్ర విషయాలతో కూడిన కవిత్వం, కథ,నవల, నాటకం మొదలైన వాటిని సాహిత్యంగా పరిగణిస్తాము. కాబట్టి ఇది ఒక రచయితకు పాఠకులకు సంబంధించిన విషయం కాదు. అది సమాజాన్ని ప్రభావితం చేస్తుంది. సమాజంచే ప్రభావితమవుతుంది. సమాజాభివృద్ధిలా, సాహిత్యాభివృద్ధి కూడా జరుగుతుంది. సమాజంలోని వ్యవస్థలన్నీ సాహిత్యంలో ప్రతిఫలిస్తాయి. సాహిత్యం భాష ద్వారా వ్యక్తమవుతుంది. అందుచేత భాష కూడా సమాజం నుంచే జన్మిస్తుంది. భాష సాహిత్యం కాదు కానీ భాషలో ఉన్న గ్రంధాలు సాహిత్యమే సామూహికంగా ఉన్న సమాజంలోనే పుట్టిన భాష అదే సమాజాన్ని కళాత్మకంగా మారుస్తుంది. కాబట్టి సమాజం భాషను ఆశ్రయించుకుని ఉన్నంతకాలం సాహిత్యం ఉంటుంది. సాహిత్యానికి వస్తువు, రూపం రెండు కళ్ళు అయితే సమాజంలోని భావనలను ఊతగా చేసుకుని సాహిత్య వస్తువు రూపొందుతుంది. కాబట్టి సామాజిక చరిత్ర, భావాల చరిత్ర, సాహిత్య చరిత్ర ఒకే తీరుగా సాగుతాయి. సాహిత్యంలో సమాజం, రచయిత, రచన, పాఠకులు ఒక దానితో ఒకటి సంబంధం కలిగి ఉంటుంది.

**2. సాహిత్య అధ్యయనం వల్ల కలిగే సాహిత్య ప్రయోజనాలను వివరించండి?**

**జవాబు:**

సాహిత్య అధ్యయనం వల్ల గొప్ప ప్రయోజనం ఉన్నప్పుడు సాహిత్య పరిణితికి, విస్తృతికి కూడా అధ్యయన ప్రయోజనం ఉండాలి. ఉత్తమ పాఠకులు ఉన్నచోట ఉత్తమ సాహిత్యం వెలువడుతుంది. ప్రతిభావంతమైన విమర్శకులు ఉన్నచోట ప్రయోజనాత్మకమైన సాహిత్యసంపద సమకూరుతుంది. సాహిత్యం తిరోగమనం చెందకుండా ఉండాలంటే పాఠకులు చైతన్యవంతులుగా ఉండాలి. సాహిత్య అధ్యయనం వల్ల సాహిత్యాన్ని, సమాజాన్ని విమర్శించి, వ్యాఖ్యానించే శక్తి పాఠకులకు వస్తుంది. అధ్యయనం వలన సాహిత్యం పట్ల చైతన్యవంతంగా ఆలోచించి విశ్వరహస్యాలను, కావ్య నిర్మాణ పద్ధతిని, కావ్య ద్వారా వ్యక్తమైన సమాజాన్ని, కావ్యశైలిని తెలుసుకోవచ్చు. సాహిత్యాన్ని ఆనందం కోసమే కాకుండా ప్రయోజనం కొరకు చదివితే అధ్యయన ప్రయోజనం నెరవేరుతుంది. సాహిత్యాన్ని అధ్యయనం చేయడం ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయి.

1. రచనలు చదవడం వల్ల పాఠకులు ఆనందం పొందుతారు.
2. పాఠకులు అధ్యయనం వల్ల జీవితానుభవాన్ని పొందుతారు.
3. ఒక తరం పఠనం వల్ల తరువాతి తరాలకు మంచి వారసత్వసంపద అందుతుంది.



Rahul Publications

4. రచనా సారాంశం తెలుస్తుంది.

5. బాల్యంలోనే అధ్యయనం ఒక సంస్కృతిగా మారితే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుంది. బాల్యంలో చదివిన రచనలు ఎవ్వరికైనా అందమైన స్వప్నలోకాన్ని చూపెడుతాయి. అప్పుడు మానసిక పరిపక్వత చెందే క్రమంలో అధ్యయన సంస్కృతి ఇచ్చిన సంస్కారంతో నిజమైన ప్రపంచంలోకి ప్రవేశిస్తారు.

6. పరిపూర్ణమైన వ్యక్తిత్వం, మనస్తత్వం ఏర్పడి జీవితంపై ఒక మంచి దృక్పథాన్ని అలవర్చుకునేలా అధ్యయనం తోడ్పడుతుంది. మంచి పుస్తకాలు మన జీవితాన్నే మార్చి వేస్తాయి.

7. నైతిక విలువలు, కులం, విజ్ఞానశాస్త్రం, కళలు, ప్రకృతి, మానవసేవ, నాగరికత – వీటికి సంబంధించిన అనుమానాలు బాల్యంలో, యౌవ్వనంలో కలిగినపుడు, సమాధానం చుట్టూ ఉన్న మేధో ప్రపంచం నుండి రానప్పుడు మనమే స్వయంగా తెల్సుకోవాల్సి వచ్చినపుడు అధ్యయనమే మార్గం చూపిస్తుంది.

8. తెల్సుకోవాలనే అరుదైన కోరిక ఉన్న మనుషులకు అధ్యయన సంస్కృతి ద్వారా ప్రపంచ జ్ఞానం కలుగు తుంది.

9. తెలియని సామాజిక వాస్తవికతలను కథనో, కవితలనో అధ్యయనం చేయడం ద్వారా తెల్సుకోవచ్చు.

10. పాఠకులలో దేశభక్తి, సామాజిక బాధ్యత, చైతన్యం కలుగుతాయి.

11. మనిషి సంస్కారం పెరుగుతుంది.

12. పాఠకులే రచయిత స్థాయిని, సంస్కారాన్ని అందుకునేందుకు అధ్యయనమే తోడ్పడుతుంది.

13. సామాజిక సంబంధాలు బలపడతాయి.

14. సామాజిక, సాంకేతిక, తాత్త్విక, మేదోపరమైన పరిణితి కలుగుతుంది.

ఒకప్పుడు వేదంలోని భావ జాలాన్ని ఉపదేశం చేయడమే సాహిత్య ప్రయోజనం అన్నారు. తర్వాత ధార్మర్థ, కామ, మోక్ష సాధనే సాహిత్య లక్ష్యంగా ఉండేది. ఒకప్పుడు రాజాస్థానాలకు, అంతఃపురాలకు పరిమితమైన సాహిత్యం పరిణామం చెందుతూ ఇప్పుడు రచయితలు చేసే వాస్తవిక జీవిత చిత్రణనే సాహిత్య ప్రయోజనంగా సాహిత్యం రూపొందుతుంది.

## వ్యాసరూప ప్రశ్నలు

**1. సాహిత్య అధ్యయన ప్రయోజనాలను వివరించండి?**

**జవాబు:**

సాహిత్య ప్రయోజనం అంటే సాహిత్యం నిర్వహించే సామాజిక పాత్ర అని భావం. ప్రయోజనం, వ్యాపారం, కార్యం, వ్యవహారం పర్యాయపదాలుగా వాడుతున్నాం. సాహిత్య ప్రయోజనాన్ని కేవలం సాహిత్య కోణం, పరిమితుల్లోనే కాక చరిత్ర రాజకీయ, ఆర్థిక అంశాలు పునాదిగా చేసుకుని, అవి నిర్వహించే పాత్ర, శ్రమ, శ్రమ విభజన మొదలైన అంశాల ప్రాతిపదికగా చేసుకుని సామాజిక ప్రయోజనాన్ని విశ్లేషించాలి.

సాహిత్య అధ్యయన ప్రయోజనాలను ఐదు రకాలుగా విభజించవచ్చు.

1. సామాజిక ప్రయోజనాలు
2. రాజకీయ ప్రయోజనాలు
3. సాంస్కృతిక ప్రయోజనాలు
4. వైయక్తిక ప్రయోజనాలు
5. సాహిత్య ప్రయోజనాలు

Rahul Publications

**1. సామాజిక ప్రయోజనాలు**

సాహిత్యానికి పునాది, ఉపరితలం సమాజమే. దానికొక ప్రత్యేక అస్తిత్వం లేదు. సాహిత్య రచన ఏ విధంగా వ్యక్తమైనా దాని చివరి ప్రయోజనం సమాజాన్ని వ్యాఖ్యానించడమే సామాజిక సమస్యలను ఎత్తి చూపి వాటికి పరిస్కారాలను చూపడం సాహిత్యం చేసే పని. సామాజిక చలనాలకు, సామాజిక సిద్ధాంతాలకు ఆకాంక్షలకు సాహిత్యం అద్దం పడుతుంది. ఏ సమాజిక సిద్ధాంతాన్నైనా సాహిత్యం కళాత్మకంగా వ్యక్తం చేస్తుంది. సమాజాన్ని మార్చడానికి, సమస్యలను పరిష్కరించడానికి, ప్రజల ఆలోచనా విధానాన్ని ప్రభావితం చేయడానికి, ప్రజల అవరోధాలను తొలగించడానికి, బానిసత్వం నుండి ప్రజలను స్వేచ్ఛా జీవులుగా చేయడానికి సాహిత్యం కృషి చేస్తుంది. వేమన, కందుకూరి వీరేశలింగ, గురజాడ అప్పారావు, రాయప్రోలు సుబ్బారావు, గుర్రం జాషువా వంటి కవులు సమాజంలోని కులం, మతం, బాల్య వివాహాలు, స్త్రీ విద్య, వరకట్నం వంటి సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా సాహిత్యాన్ని ఉపయోగించి ప్రజల్లో చైతన్యాన్ని తీసుకొచ్చారు.

**2. రాజకీయ ప్రయోజనాలు**

రాజకీయమంటే ఒక రాజ్య యంత్రాంగం నిర్వహించే రోజు వారీ కార్యకలాపాలు. ప్రభుత్వ యంత్రాంగంలో ఉండాలనుకునే వారి ఆచరణ రాజకీయం.సమాజంలో రాజకీయాలు ఒక భాగం. దేశంలోని ప్రతిపౌరుడు రాజకీయ వ్యవస్థలో భాగస్వామిగా ఉంటారు. పౌరుల ఆవేశాలు, రాజకీయ సిద్ధాంతాల మధ్య వైరుధ్యం కవుల రచనలకు వస్తువులవుతాయి. రాజకీయ వ్యవస్థలో మార్పుల కోసం జరిగే ఉద్యమాలను కవిత్వం ప్రతిబించిస్తుంది. జాతీయోద్యమం, ప్రజాస్వామ్య రక్షణ కోసం రాజకీయోద్యమం, ప్రత్యేక హక్కుల కోసం చేసే ఉద్యమాలు, ప్రత్యేక రాష్ట్రోద్యమాలు జరిగే సందర్భాల్లో కవులు, కళాకారులు మౌనంగా ఉండలేక తమ కలాలను, కత్తులుగా చేసి రచనలు చేస్తారు.

కవులు తమ రచనలను ప్రజావ్యతిరేకంగా ఉన్న పాలనను ఎండగట్టి, ప్రజాభిప్రాయాన్ని కూడగడుతారు. ప్రభుత్వ చట్టాలు ప్రజలకు అనుకూలంగా ఉన్నప్పుడు ప్రచారం చేస్తూ, జాతిని ఒక తాటిపైన నడిపిస్తూ సాహిత్యం ముందు అడుగేయిస్తుంది. బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా రవీంద్రనాథ్ ఠాగూర్, గురజాడ, చిలుకమర్తి, గరిమెళ్ళ సత్యనారాయణ, ఉన్నవ మొదలైన రచయితలు, కవితలు, పాటలు, కథలు, నవలలు, వ్యాసాల ద్వారా ప్రజల్లో జాతీయభావాన్ని కల్గించారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ ప్రాంత కవులు, రచయితలు, కళాకారులు, ఉద్యమ ఆకాంక్షను ప్రజల్లో రగిలించారు. తమ రచనల్లో అస్తిత్వ ఆకాంక్షను ప్రతిబింబించారు.

**3. సాంస్కృతిక ప్రయోజనాలు**

ప్రతీ సమాజానిక సాంస్కృతిక వారసత్వం ఉంటుంది. అది వారసత్వంగా తర్వాతి తరాలకు అందాలి. సాహిత్యం మన పూర్వీకుల సంస్కృతిని, విలువలను చరిత్ర రూపంలో నిక్షిప్తం చేసి, తర్వాతి కాలంలో సాంస్కృతిక రూపాల ద్వారా ప్రచారం చేస్తూ నిలబెడుతుంది. లలిత కళల ద్వారా ఇతర ప్రక్రియల ద్వారా సాంస్కృతిక వారసత్వాన్ని సాహిత్యం కాపాడుతుంది. నాగరికతలోని సంస్కారాన్ని ప్రజల్లో పెంచడానికి సాహిత్యం మర్చిపోలేని పాత్రను పోషిస్తుంది. మన గత కాలం, సంస్కృతి, సంప్రదాయం, సత్యాన్వేషణ సాహిత్యం ద్వారా కాక ఇంకో రూపంలో మనం తెలుసుకోలేము.

**4. వైయక్తిక ప్రయోజనాలు**

వ్యక్తి సంఘజీవి. సాహిత్యాభిలాష ఉన్నవాడు.పాఠకుడు, రచయిత, కళాకారుడు. పాఠకునిగా పొందిన సంస్కారం తోనే రచయితగా, కళాకారునిగా వ్యక్తమవుతాడు. మనిషి సాహిత్య అధ్యయనం వల్ల మొదట ఆత్మ సంతృప్తిని పొందుతాడు. తర్వాత ఆనందాన్ని అనుభవిస్తాడు. అజ్ఞానాంధకారం నుండి బయట పడతాడు. జీవితంలో ఎదురయ్యే అవరోధాలను ఎదిరించే మానసిక శక్తిని సంపాదించుకుంటాడు. ఈ విధంగా సాహిత్య అధ్యయనం మనిషిని పరిపూర్ణమైన వ్యక్తిగా తీర్చిదిద్దుతుంది.

Rahul Publications

**5. సాహిత్య ప్రయోజనాలు**

సాహిత్య అధ్యయనం వల్ల గొప్ప ప్రయోజనం ఉన్నప్పుడు సాహిత్య పరిణితికి, విస్తృతికి కూడా అధ్యయన ప్రయోజనం ఉండాలి. ఉత్తమ పాఠకులు ఉన్నచోట ఉత్తమ సాహిత్యం వెలువడుతుంది. ప్రతిభావంతమైన విమర్శకులు ఉన్నచోట ప్రయోజనాత్మకమైన సాహిత్యసంపద సమకూరుతుంది. సాహిత్యం తిరోగమనం చెందకుండా ఉండాలంటే పాఠకులు చైతన్యవంతులుగా ఉండాలి. సాహిత్య అధ్యయనం వల్ల సాహిత్యాన్ని, సమాజాన్ని విమర్శించి, వ్యాఖ్యానించే శక్తి పాఠకులకు వస్తుంది. అధ్యయనం వలన సాహిత్యం పట్ల చైతన్యవంతంగా ఆలోచించి విశ్వరహస్యాలను, కావ్య నిర్మాణ పద్ధతిని, కావ్య ద్వారా వ్యక్తమైన సమాజాన్ని, కావ్యశైలిని తెలుసుకోవచ్చు. సాహిత్యాన్ని ఆనందం కోసమే కాకుండా ప్రయోజనం కొరకు చదివితే అధ్యయన ప్రయోజనం నెరవేరుతుంది. సాహిత్యాన్ని అధ్యయనం చేయడం ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయి.

1. రచనలు చదవడం వల్ల పాఠకులు ఆనందం పొందుతారు.
2. పాఠకులు అధ్యయనం వల్ల జీవితానుభవాన్ని పొందుతారు.
3. ఒక తరం పఠనం వల్ల తరువాతి తరాలకు మంచి వారసత్వసంపద అందుతుంది.
4. రచనా సారాంశం తెలుస్తుంది.
5. బాల్యంలోనే అధ్యయనం ఒక సంస్కృతిగా మారితే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుంది. బాల్యంలో చదివిన రచనలు ఎవ్వరికైనా అందమైన స్వప్నలోకాన్ని చూపెడుతాయి. అప్పుడు మానసిక పరిపక్వత చెందే క్రమంలో అధ్యయన సంస్కృతి ఇచ్చిన సంస్కారంతో నిజమైన ప్రపంచంలోకి ప్రవేశిస్తారు.
6. పరిపూర్ణమైన వ్యక్తిత్వం, మనస్తత్వం ఏర్పడి జీవితంపై ఒక మంచి దృక్పథాన్ని అలవర్చుకునేలా అధ్యయనం తోడ్పడుతుంది. మంచి పుస్తకాలు మన జీవితాన్నే మార్చి వేస్తాయి.
7. నైతిక విలువలు, కులం, విజ్ఞానశాస్త్రం, కళలు, ప్రకృతి, మానవసేవ, నాగరికత – వీటికి సంబంధించిన అనుమానాలు బాల్యంలో, యౌవ్వనంలో కలిగినపుడు, సమాధానం చుట్టూ ఉన్న మేథో ప్రపంచం నుండి రానప్పుడు మనమే స్వయంగా తెల్సుకోవాల్సి వచ్చినపుడు అధ్యయనమే మార్గం చూపిస్తుంది.
8. తెల్సుకోవాలనే అరుదైన కోరిక ఉన్న మనుషులకు అధ్యయన సంస్కృతి ద్వారా ప్రపంచ జ్ఞానం కలుగు తుంది.
9. తెలియని సామాజిక వాస్తవికతలను కథనో, కవితలనో అధ్యయనం చేయడం ద్వారా తెల్సుకోవచ్చు.
10. పాఠకులలో దేశభక్తి, సామాజిక బాధ్యత, చైతన్యం కలుగుతాయి.
11. మనిషి సంస్కారం పెరుగుతుంది.
12. పాఠకులే రచయిత స్థాయిని, సంస్కారాన్ని అందుకునేందుకు అధ్యయనమే తోడ్పడుతుంది.
13. సామాజిక సంబంధాలు బలపడతాయి.
14. సామాజిక, సాంకేతిక, తాత్విక, మేదోపరమైన పరిణితి కలుగుతుంది.

ఒకప్పుడు వేదంలోని భావ జాలాన్ని ఉపదేశం చేయడమే సాహిత్య ప్రయోజనం అన్నారు. తర్వాత ధార్మర్థ, కామ, మోక్ష సాధనే సాహిత్య లక్ష్యంగా ఉండేది. ఒకప్పుడు రాజాస్థానాలకు, అంతఃపురాలకు పరిమితమైన సాహిత్యం పరిణామం చెందుతూ ఇప్పుడు రచయితలు చేసే వాస్తవిక జీవిత చిత్రణనే సాహిత్య ప్రయోజనంగా సాహిత్యం రూపొందుతుంది.



Rahul Publications

## బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. 'హితేన సహితం సాహిత్యమ్' అని ఏ భాషలో అంటారు. (అ)

   (అ) సంస్కృతం　　(ఆ) పాళీ

   (ఇ) ప్రాకృతం　　(ఈ) తెలుగు

2. రచన చదవటం పాఠకులు (ఆ)

   (అ) దుఃఖం　　(ఆ) ఆనందం

   (ఇ) కోపం　　(ఈ) ఉత్సాహం

3. మన జీవితాలను మార్చి వేసేవి (ఇ)

   (అ) వస్తువులు　　(ఆ) కళలు

   (ఇ) పుస్తకాలు　　(ఈ) సాహిత్యం

4. అధ్యయన సంస్కృతి గతానుక్రమంగా ఉన్నప్పుడు _______ వెతుక్కోవడం సులభమౌవుతుంది. (ఈ)

   (అ) ప్రశ్నలు　　(ఆ) సందేహాలు

   (ఇ) సమస్యలు　　(ఈ) సమాధానాలు

Rahul Publications

## ఖాళీలను పూరించండి

1. __________ రాజు లాంటిది, __________ మిత్రుల వంటిది __________ కాంత వంటిది.
2. మనిషిలో ఉండే ఉద్వేగాలు, సామాజిక సంబంధాలు __________ వ్యక్తమవుతాయి.
3. మనిషి జీవితంలో __________ సాహిత్యం మారింది.
4. కళలే సాహిత్యానికి __________
5. __________ సమాచారమంతా వాఙ్మయం

**సమాధానాలు**

1) వేదం, పురాణం, కావ్యం

2) కళాత్మకంగా

3) అవిభాజ్య అంశంగా

4) జీవం, జీవితం

5) లిఖిత, అలిఖిత

# లఘు సమాధాన ప్రశ్నలు

**1. 'హితేన సహితం సాహిత్యమే' అని సంస్కృతంలో అంటే తెలుగులో అర్థం ఏమిటి?**

**జవాబు:**

మేలును చేకూర్చేది సాహిత్యం

---

**2. సాహిత్యం వేటిని ప్రభావితం చేస్తుంది?**

**జవాబు:**

సమాజాన్ని, మనుషుల్లో రూపొందే భావజాలాన్ని

---

**3. వేమన, వీరేశలింగం, గురజాడ, వంటి కవులు ఎలాంటి అవరోధాలకు విరుద్ధంగా సాహిత్య సృజన చేశారు?**

**జవాబు:**

సామాజిక సమస్యలైన కులం, మతం, బాల్యవివాహాలు, స్త్రీవిద్య, వరకట్నం

---

**4. కవులు దేనికి వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని కూడగడతారు?**

**జవాబు:**

పరపీడన పాలనకు, ఆధిపత్యానికి

---

**5. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సందర్భంలో ఎవరు ఉద్యమ కాంక్షను ప్రజల్లో రగిలించారు.**

**జవాబు:**

తెలంగాణ ప్రాంత కవులు, రచయితలు, కళాకారులు

Rahul Publications

## 13. ముందుమాట

### పాఠ్యభాగ సారాంశం

ఇంటికి ప్రధాన ద్వారం ఎలాగో పుస్తకానికి 'ముందుమాట' అలాంటిది. పుస్తక పుటల్లోకి ప్రవేశించడానికి 'ముందుమాట' ఒక సన్నని దారి ఏర్పరుస్తుంది. పుస్తక స్వరూప, స్వభావాలను, సారాంశాన్ని తెలియజేస్తుంది. 'ముందుమాట' కొత్త పాఠకులకు ఒక దీపంలా దారి చూపుతుంది.

'Fore word' అనే ఇంగ్లీష్ పదానికి సమానార్థక పదంగా తెలుగులో 'ముందుమాట'ను వాడుతున్నారు. పుస్తకానికి ముందు ఉంటుంది. కాబట్టి ఇది ముందుమాట దీనికే మున్నుడి. ఆ ముఖం, పీఠిక, ప్రస్తావన, పరిచయం, భూమిక లాంటి పేర్లు గలవు. జె.ఎ. కడ్డన్ (J.A. Cuddon) తన 'డిక్షనరీ ఆఫ్ లిటరరీ టెర్మ్స్' లో 'Fore word' అంటే "usually a short introductory, piece to a book. It is similar to preface and an introduction but is generally composed not by the author but by some are else" అని వివరించాడు. దీని ద్వారా 'Foreword' ఏంటో తెలుస్తుంది. తెలుగులో 'ముందుమాట' అనే అర్థాన్నే ఇస్తూ అనేక పదాలు ఉన్నట్లే ఆంగ్లంలోను 'preface, introduction పదాలున్నాయి. పుస్తక రచయిత కాకుండా మరొక వ్యక్తి రాసే పరిచయ వాక్యాలను 'ముందుమాట' అని చెప్పుకోవచ్చు.

కడ్డన్ చెప్పిన వివరణకు దగ్గరగానే ఆక్స్‌ఫర్డ్ నిఘంటువు నిర్వాచిస్తున్నది "a shrat introduction to a book, typically by a person other than the author'. దీనికి ఉపోద్ఘాతం, పరిచయం అని తెలుగులో ఉంది.

సుప్రసిద్ధ సాహితీ విమర్శకులు చేకూరి రామారావు తను రాసిన కవిత్వానుభవం, అనే గ్రంధానికి ' చిరువాదం– గురుమోదం' అనే పేరుతో ముందుమాట రాశాడు. ఈ ముందుమాట కడ్డన్ అభిప్రాయం ప్రకారం లేదు. ఇందులో కవిత్వనుభవంలోని వ్యాసాలు, ఎంపిక, ప్రచురణ, ప్రస్తావనలు, వివాదాలు, తన వాద పద్ధతి, విభేదించే విషయాలు ఇలా అందులో చేర్చిన వ్యాసాలు వాటి ప్రత్యేకతలు చర్చించాడు. ఆయన తన 'స్మృతి కిణాంకం' అనే రచనకు బేతవోలు రామబ్రహ్మం చేత ముందుమాట రాయించాడు. బేరా 'నాస్తికుల్లోనూ స్థిర ప్రజ్ఞలుంటారు' అని తన ముందుమాటకు పేరు పెట్టాడు. అప్పుడు రామ బ్రహ్మం ' ముందుమాట రాసే వ్యక్తి రచయిత కంటే విద్యాధికుడై ఉండాలి" అని చెప్పారు. బేతవోలు రామబ్రహ్మం ముందుమాటను 'పీఠిక' అనే అర్థంలో ప్రస్తావించాడు. ఈ 'ముందుమాట' లేదా 'పీఠిక' లో చేరా 'అధ్యయన శీలత, వ్యక్తిత్వం, ఇందులోని వ్యాసాల ప్రత్యేకతలు మొదలైన వాటి గురించి తెలిపాడు.

దీన్ని బట్ట చూస్తే పుస్తక రచయిత గురించి, రచన గురించి, రచన గురించి సన్నిహితుడైన మరొక రచయిత, పండితుడు, కవి, విమర్శకుడు, వ్యాఖ్యాత రాసే పరిచయమే ' ముందుమాట' అని చెప్పవచ్చు. ఈ ముందు మాట కవిత్వం, కథ, నవల, నాటకం వంటి సాహిత్య సంబంధమైన ప్రక్రియలకు ముందు ఉంటుంది. ముఖ్యంగా కథలు, కవిత్వం, వ్యాసం, నవల, నాటకం లాంటి ప్రక్రియలు, జీవితచరిత్ర, ఆత్మకథ లాంటివి. పరిశోధనలు, సిద్ధాంత గ్రంథాలు, అభినందన సంచికలు, సదస్సు పత్రాలు, ప్రాజెక్టు నివేదికలు మొదలైన వాటికి కూడా విషయ నిపుణత కలిగిన వారి అభిప్రాయం, సూచనలు, సలహాలు తీసుకోవడానికి కూడా ముందుమాటలు రాస్తారు.

జె.బి.ఎస్. హాల్డెన్ రాసిన శాస్త్ర సంబంధ వ్యాసాలను 'What I Require from life' అనే పేరుతో ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ప్రెస్ ప్రచురించింది. దీనికి Arthur c. clarke ముందుమాట రాశాడు. అందంలో తనకు, రచయితకు ఉన్న అనుబంధం, హాల్డెన్ కృషి, ఆయన వ్యక్తిత్వం మొదలైన విషయాలను వివరించాడు. హాల్డెన్ విశిష్టతను ఆ ముందుమాట ఎంతగానో ప్రస్తుతించింది. ఆర్థర్ క్లార్క్ చెప్పిన విషయాల ఆధారంగా ముందు మాటలో ఏముండాలో తెల్సుకోవచ్చు.

Rahul Publications

1. ముందుమాట రాసే వ్యక్తికి గ్రంథ రచయిత వ్యక్తిత్వం గురించి అవగాహన ఉండాలి.
2. ముందుమాట రాసే వ్యక్తి రచయిత దృక్పథాన్ని తెలియజేయాలి.
3. ముందుమాట రాసే వ్యక్తి రచనను పూర్తిగా అర్థం చేసుకుని వ్యాఖ్యానించాలి.
4. ముందుమాట రాసే వ్యక్తి రచయితకు, పాఠకునికి సంధాన కర్తగా ఉండాలి.
5. రచన, దృక్పథం, రచనాశైలి తదితరాల ద్వారా రచన వల్ల కలిగే ప్రయోజనాలు మొదలైన విషయాలను ముందుమాటలో తెలపాలి.

రచయిత కాకుండా ఇతర ప్రసిద్ధ వ్యక్తి ఆ పుస్తకం లేదా రచన గురించి వెల్లడించే అభిప్రాయ విశేషమే ముందుమాట. ముందుమాట రాసే వ్యక్తి పుస్తక లక్ష్యాన్ని, ప్రయోజనాలను విశదం చేయాలి. ఒక్కోసారి రచయితే తన రచన గురించి'ముందుమాట'గా చెప్పుకోవచ్చు.సుహోమ్లీన్ స్కీ అనే రచయిత ' పిల్లలకే నా హృదయం' అనే గ్రంథంలోతన పుస్తక రచన లక్ష్యాన్ని వివరంగా తెలియజేశాడు. ఇది తల్లిదండ్రులకు, పిల్లలకు ఉద్దేశించిన పుస్తకం. ఈ పుస్తకానికి తనే విపులమైన ముందుమాట రాశాడు.

తెలుగులో మహాకవి శ్రీశ్రీ 'మహా ప్రస్థానం'కు చలంచేత ముందుమాట రాయించాడు. చలం మహాప్రస్థానంకు "యోగ్యతాపత్రం" పేరుతో ముందుమాట రాస్తూ ' శ్రీశ్రీ కవిత్వం, దృక్పథం, సాహిత్యవైఖరులు, ప్రపంచ పోకడలు, ప్రజల ఉదాసీనత, కవిత్వం ఎలా ఉండాలి' వంటి ఎన్నో విషయాల గూర్చి ఉద్వేగభరితంగా ప్రస్తావించాడు. అలాగే వేంకట పార్వతీశ్వర కవులు రాసిన"ఏకాంతసేవ"కు దేవులపల్లి కృష్ణశాస్త్రి ముందు మాట రాశాడు. అందులో కృష్ణశాస్త్రి రాసిన విషయాలు తర్వాత కాలంలో భావ కవితా లక్షణాలుగా స్థిరపడ్డాయి. కృష్ణశాస్త్రి "ఆంధ్రసారస్వత చరిత్రములో నూతన శకము ప్రారంభమైనది. కవులు బయలుదేరినారు. ప్రాత కవుల వంటివారు గానమొనర్చుచున్నారు. వెనుకటి వారివలె కాదు. విషయంలో మార్పు, రీతిలో మార్పు, స్వరంలో మార్పు, కాలం మారినప్పుడు కాలంలో పరిస్థితులన్నియు మారినప్పుడు కవిత్వం మాత్రం మారకుండునా?" అంటూ ప్రశ్నించాడు. అంతేగాక 'నవ్యకవులు' అనే ప్రయోగం చేశాడు. "నవ్య కవులకు స్వేచ్ఛ ప్రాణం. మీరు ప్రాణమైనా కోల్పోవుదురు గాని శృంఖలములు ధరింపరు." అంటూ "వీరికి బ్రాణము కన్నా గానము తీపు – సంకెలలో సంగీతమా? కట్టుబాటులో గవిత్వమా? "అని నవ్య కవుల స్వేచ్ఛా ప్రియత్వాన్ని, ప్రకృతి ఆరాధనను తెలియజేశాడు నవ్య కవులను "ప్రకృతికి బిడ్డలు' అంటాడు కృష్ణశాస్త్రి.

'ముందుమాట' వల్ల ఎన్నో ప్రయోజనాలున్నాయి. ముందు మాట వలన గ్రంథ ప్రత్యేకతను తెలుసుకోవచ్చు. రచనల పట్ల అభిరుచి కలుగుతుంది. రచనను ఏ కోణంలో, ఏ దృక్పథంలో చూడాలో తెలుస్తుంది. ఒక కాలంలో వచ్చిన ముందుమాటల వల్ల ఆకాలంలోని సాహిత్యాభిరుచి, సాహిత్య ఆదరణను అంచనా వేయవచ్చు. ముందుమాటల వల్ల సాహిత్య విశ్లేషణ, ప్రశంస మాత్రమే కాక చరిత్ర నిర్మాణం చేయవచ్చు. వివిధ వాదాలు, ధోరణులు, ఉద్యమాల తీరును సమీక్షించవచ్చు. రచన కంటే ముందు ముందు మాట చదివితే దాని ఆధారంగా రచనను బేరీజు వేయవచ్చు. ఉత్తమ పఠనాభిలాషకు, ఉత్తమ సాహిత్యాభిరుచికి ముందుమాటలు దోహదకారులు అవుతాయి.

## సంగ్రహ సమాధాన ప్రశ్నలు

**1. 'ముందుమాట' అంటే ఏమిటి?ముందుమాటలో ఏమేమి చెప్పవచ్చు?**

**జవాబు:**

ఇంటికి ప్రధాన ద్వారం ఎలాగో పుస్తకానికి 'ముందుమాట' అలాంటిది. పుస్తక పుటల్లోకి ప్రవేశించడానికి 'ముందుమాట' ఒక సన్నని దారి ఏర్పరుస్తుంది. పుస్తక స్వరూప, స్వభావాలను, సారాంశాన్ని తెలియజేస్తుంది. 'ముందుమాట' కొత్త పాఠకులకు ఒక దీపంలా దారి చూపుతుంది.

'Fore word' అనే ఇంగ్లీష్ పదానికి సమానార్థక పదంగా తెలుగులో 'ముందుమాట'ను వాడుతున్నారు. పుస్తకానికి ముందు ఉంటుంది. కాబట్టి ఇది ముందుమాట దీనికే మున్నుడి. ఆ ముఖం, పీఠిక, ప్రస్తావన, పరిచయం, భూమిక లాంటి పేర్లు గలవు.

జె.ఎ. కడ్డన్ (J.A. Cuddon) తన 'డిక్షనరీ ఆఫ్ లిటరరీ టెర్మ్స్' లో 'Fore word' అంటే "usually a short introductory, piece to a book. It is similar to preface and an introduction but is generally composed not by the author but by some are else" అని వివరించాడు. దీని ద్వారా 'Foreword' ఏంటో తెలుస్తుంది. తెలుగులో 'ముందుమాట' అనే అర్థాన్నే ఇస్తూ అనేక పదాలు ఉన్నట్లే ఆంగ్లంలోను 'preface, introduction పదాలున్నాయి. పుస్తక రచయిత కాకుండా మరొక వ్యక్తి రాసే పరిచయ వాక్యాలను 'ముందుమాట' అని చెప్పుకోవచ్చు.

కడ్డన్ చెప్పిన వివరణకు దగ్గరగానే ఆక్స్‌ఫర్డ్ నిఘంటువు నిర్వాచిస్తున్నది "a shrat introduction to a book, typically by a person other than the author'. దీనికి ఉపోద్ఘాతం, పరిచయం అని తెలుగులో ఉంది.

సుప్రసిద్ధ సాహితీ విమర్శకులు చేకూరి రామారావు తను రాసిన కవిత్వానుభవం, అనే గ్రంధానికి ' చిరువాదం– గురుమోదం' అనే పేరుతో ముందుమాట రాశాడు. ఈ ముందుమాట కడ్డన్ అభిప్రాయం ప్రకారం లేదు. ఇందులో కవిత్వనుభవంలోని వ్యాసాలు, ఎంపిక, ప్రచురణ, ప్రస్తావనలు, వివాదాలు, తన వాద పద్ధతి, విభేదించే విషయాలు ఇలా అందులో చేర్చిన వ్యాసాలు వాటి ప్రత్యేకతలు చర్చించాడు. ఆయన తన 'స్మృతి కిణాంకం' అనే రచనకు బేతవోలు రామబ్రహ్మం చేత ముందుమాట రాయించాడు. బేరా 'నాస్తికుల్లోనూ స్థిర ప్రజ్ఞలుంటారు' అని తన ముందుమాటకు పేరు పెట్టాడు. అప్పుడు రామ బ్రహ్మం ' ముందుమాట రాసే వ్యక్తి రచయిత కంటే విద్యాధికుడై ఉండాలి" అని చెప్పారు. బేతవోలు రామబ్రహ్మం ముందుమాటను 'పీఠిక' అనే అర్థంలో ప్రస్తావించాడు. ఈ 'ముందుమాట' లేదా 'పీఠిక' లో చేరా 'అధ్యయన శీలత, వ్యక్తిత్వం, ఇందులోని వ్యాసాల ప్రత్యేకతలు మొదలైన వాటి గురించి తెలిపాడు.

దీన్ని బట్ట చూస్తే పుస్తక రచయిత గురించి, రచన గురించి, రచన గురించి సన్నిహితుడైన మరొక రచయిత, పండితుడు, కవి, విమర్శకుడు, వ్యాఖ్యాత రాసే పరిచయమే ' ముందుమాట' అని చెప్పవచ్చు. ఈ ముందు మాట కవిత్వం, కథ, నవల, నాటకం వంటి సాహిత్య సంబంధమైన ప్రక్రియలకు ముందు ఉంటుంది. ముఖ్యంగా కథలు, కవిత్వం, వ్యాసం, నవల, నాటకం లాంటి ప్రక్రియలు, జీవితచరిత్ర, ఆత్మకథ లాంటివి. పరిశోధనలు, సిద్ధాంత గ్రంథాలు, అభినందన సంచికలు, సదస్సు పత్రాలు, ప్రాజెక్టు నివేదికలు మొదలైన వాటికి కూడా విషయ నిపుణత కలిగిన వారి అభిప్రాయం, సూచనలు, సలహాలు తీసుకోవడానికి కూడా ముందుమాటలు రాస్తారు.

జె.బి.ఎస్. హాల్డెన్ రాసిన శాస్త్ర సంబంధ వ్యాసాలను 'What I Require from life' అనే పేరుతో ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ప్రెస్ ప్రచురించింది. దీనికి Arthur c. clarke ముందుమాట రాశాడు. అందంలో తనకు, రచయితకు ఉన్న అనుబంధం, హాల్డెన్ కృషి, ఆయన వ్యక్తిత్వం మొదలైన విషయాలను వివరించాడు. హాల్డెన్ విశిష్టతను ఆ ముందుమాట ఎంతగానో ప్రస్తుతించింది. ఆర్థర్ క్లార్క్ చెప్పిన విషయాల ఆధారంగా ముందు మాటలో ఏముండాలో తెల్సుకోవచ్చు.

1. ముందుమాట రాసే వ్యక్తికి గ్రంథ రచయిత వ్యక్తిత్వం గురించి అవగాహన ఉండాలి.
2. ముందుమాట రాసే వ్యక్తి రచయిత దృక్పథాన్ని తెలియజేయాలి.
3. ముందుమాట రాసే వ్యక్తి రచనను పూర్తిగా అర్థం చేసుకుని వ్యాఖ్యానించాలి.
4. ముందుమాట రాసే వ్యక్తి రచయితకు, పాఠకునికి సందాన కర్తగా ఉండాలి.
5. రచన, దృక్పథం, రచనాశైలి తదితరాల ద్వారా రచన వల్ల కలిగే ప్రయోజనాలు మొదలైన విషయాలను ముందుమాటలో తెలపాలి.

## వ్యాసరూప ప్రశ్నలు

**1. 'ముందుమాట' లక్షణాలను తెలపండి? తెలుగు సాహిత్యంలో 'ముందుమాట' యొక్క ప్రస్థానాన్ని, ప్రయోజనాలను తెలపుడి?**

**జవాబు:**

పాఠ్యభాగ సారాంశం

Rahul Publications

## బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. ఇంటికి ప్రధాన ద్వారం ఎలాంటిదో పుస్తకానికి ________ అలాంటిది (అ)
   (అ) ముందుమాట (ఆ) సాహిత్యం
   (ఇ) కవిత్వం (ఈ) పద్యం
2. 'Fore word' ________ పదానికి సమానార్థకంగా తెలుగులో ముందుమాట వాడుతున్నారు (ఆ)
   (అ) సంస్కృత (ఆ) ఆంగ్ల
   (ఇ) తెలుగు (ఈ) తమిళం
3. తెలుగులో 'ముందుమాట' అనే అర్థాన్ని ఇస్తూ ఆంగ్లంలోనూ ________ అనే పదాలున్నాయి (అ)
   (అ) Preface, introduction (ఆ) Inauguration
   (ఇ) Initiation (ఈ) ఏదీకాదు
4. శ్రీశ్రీ రచన (ఈ)
   (అ) మైదానం (ఆ) అసమర్థుని జీవనయాత్ర
   (ఇ) తిమిరంతో సమరం (ఈ) మహాప్రస్థానం
5. శ్రీశ్రీ 'మహాప్రస్తానం'కు ముందు మాట రాసినది ________ (ఇ)
   (అ) గోపిచంద్ (ఆ) కృష్ణశాస్త్రి
   (ఇ) చలం (ఈ) రాయప్రోలు

## ఖాళీలను పూరించండి

1. J.A. కడ్డన్ గ్రంథం ________
2. కడ్డన్ చెప్పిన వివరణకు దగ్గరగా ________ నిర్వచిస్తుంది.
3. చేకూరి రామారావు తన ________ గ్రంధానికి ముందుమాట రాశాడు.
4. ________ అనే రచనకు బేతవోలు రామబ్రహ్మం ముందుమాట రాశాడు.
5. J.b.s. హాల్డెన్ శాస్త్ర సంబంధ వ్యాసాలు ప్రచురించిన యూనివర్సిటీ ________

**సమాధానాలు**

1) డిక్షనరీ ఆఫ్ లిటరరీ టెర్మ్స్
2) ఆక్స్‌ఫర్డ్ నిఘంటువు
3) కవిత్వానుభవం
4) స్మృతి కిణాంకం
5) ఆక్స్‌ఫర్డ్

Rahul Publications

# లఘు సమాధాన ప్రశ్నలు

**1. ముందుమాట రాసే వ్యక్తి ఎవరికి అనుసంధానకర్తగా ఉంటాడు?**

**జవాబు:**

రచయిత రచనకు, రచయిత దృక్పధానికి, పాఠకుడికి

**2. "పిల్లలకే నా హృదయం అంకితం" గ్రంథ రచయిత ఎవరు?**

**జవాబు:**

వి. సుహోమ్లీన్ స్కీ

**3. శ్రీశ్రీ రచన మహాప్రస్థానంకు చలం ఏ పేరుతో ముందుమాట రాశాడు?**

**జవాబు:**

'యోగ్యతాపత్రం'

**4. ముందు మాటలో 'నవ్యకవులు' అనే పద ప్రయోగం చేసినవారు ఎవరు?**

**జవాబు:**

దేవులపల్లి కృష్ణశాస్త్రి

**5. 'ఏకాంతసేవ' రాసిన కవులు ఎవరు?**

**జవాబు:**

వేంకట పార్వతీశ కవులు

Rahul Publications

## 14. పుస్తక సమీక్ష

### పాఠ్యభాగ సారాంశం

పుస్తక రచయితకి, పాఠకుడికి మధ్య వంతెన వంటిది 'పుస్తక సమీక్ష'. సాహిత్యంలో అస్పష్టత, అన్వయ క్లిష్టత పెరుగుతున్న ఈ కాలంలో సమీక్షా వ్యాసం అవగాహనకూ, అనుభూతికి పుస్తక సమీక్ష తోడ్పడుతుంది. ఎక్కడో దూర తీరాల్లో ఉన్న సహృదయ పాఠకుడి దగ్గరకి పుస్తకాన్ని చేరవేస్తుంది.

"ఈక్ష" అనే ధాతువుకు "సం" అనే ఉపసర్గ చేరి "సమీక్ష" అనే పదం ఏర్పడింది. అంటే లోతుగా చూడడం, పరిశీలన, అవగాహన, అన్వేషణం, ఆలోచన అనే అర్థాలున్నాయి. విమర్శ, సమీక్ష ఈ రెండూ ఒకటి కాదు. విమర్శ కంటే 'గుణదోష వివరణ'. సమీక్ష అనే పదానికి 'శబ్దరత్నాకరము' – 'చక్కగా చూచుట', 'వెదుకుట' అనే అర్థాల నిచ్చింది. ఆంగ్లంలో 'Review' అనే పదానికి సమానార్థకంగా తెలుగులో 'సమీక్ష' అనే పదం వాడుకలో ఉంది.

**నిర్వచనం**

ఒక పుస్తకాన్ని లోతుగా చదివి, అవగాహన చేసుకొని, పుస్తక ప్రాధాన్యాన్ని, నేపథ్యాన్ని తెలుపుతూ మంచీ, చెడులను, లోటు పాట్లను సూచిస్తూ చేసే ప్రక్రియనే "పుస్తక సమీక్ష" అంటారు. ఒక్క మాటలో చెప్పాలంటే పుస్తక హృదయావిష్కరణే "పుస్తక సమీక్ష".

పుస్తక సమీక్షను ఎన్నో పద్ధతుల్లో చేస్తారు. ఎలా చేసిన ఏదో ఒక కోణంలో పుస్తకం ప్రయోజనాన్ని పాఠకునికి తెలపడమే లక్ష్యం. ముఖ్యంగా 5 పద్ధతుల్లో పుస్తక సమీక్ష నిర్వహిస్తున్నారు.

**1. పరిచయాత్మ సమీక్ష**

దీన్ని ఒకే రకంగా ఉపరితల సమీక్ష అనొచ్చు పుస్తక రచయితపేరు, ప్రచురణ వివరాలు, పుటల సంఖ్య, ఖరీదు, లభించే చోటు మొదలగు పుస్తక భౌతిక స్వరూపము వివరించేదే ఈ ప్రక్రియ.

**2. వివరణాత్మక సమీక్ష**

ఒక పుస్తకంలోని అన్ని విషయాలను వివరంగా చర్చించడం వస్తువు, కథాసారాంశం, పాత్ర పోషణ, సందేశం, సంభాషణలు సాహిత్యంలో దాని స్థానం మొదలైన విషయాల ఆధారంగా చేసే సమీక్ష.

**3. విశ్లేషణాత్మక సమీక్ష**

పుస్తకాన్ని చాలా లోతగా చదివి, ఆలోచించి చేసే విమర్శ అన్నమాట. రచయిత తీసుకున్న వస్తువేమిటి, ఏ శైలి, శిల్పాల్లో రాశాడో ఎంతునకు సఫలం చెందాడో, రసపోషణ ఎలా ఉందో, కవి దృక్పథం ఎలా ఉందో, సమాజంలోని ఏదైనా వర్గానికి ప్రయోజనకారిగా ఉందో లేదో, సాహితీ ప్రమాణాలు పాటించాడో లేదో అనే విషయాలను విశ్లేషణాత్మకంగా జరిపే సమీక్ష.

**4. చారితాత్మక సమీక్ష**

పుస్తకం ప్రచురణ జరిగిన కాలం, అది ఆకాలంలో ఎందుకు ప్రచురితమైనది, దానికి గల చారిత్రక, ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక నేపథ్యాన్ని, కారణాల ఆధారంగా సమీక్షించడం, అది రాబోయే కాలాలకు అనువర్తనంగా ఉండబోతుందో లేదో విమర్శనాత్మకంగా సమీక్షించడం. ఉదా॥ మహాభారతం దీని వస్తువు ఇప్పటి కాలానికి కూడా అన్వయించుకోవచ్చు.

**5. చారితాత్మక సమీక్ష**

పుస్తకం ప్రచురణ జరిగిన కాలం, అది ఆకాలంలో ఎందుకు ప్రచురితమైనది, దానికి గల చారిత్రక, ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక, నేపథ్యాన్ని, కారణాల ఆధారంగా సమీక్షించడం, అది రాబోయేకాలాలకు అనువర్తనంగా ఉండబోతుందో లేదో విమర్శనాత్మకంగా సమీక్షించడం.

Rahul Publications

**ఉదా :** మహాభారతం : దీని వస్తువు ఇప్పటికాలానికి కూడా అన్వయించుకోవచ్చు.

**6. తులనాత్మక సమీక్ష**

ఏదైనా రెండు పుస్తకాలను తీసుకొని వాటిలోని వస్తువు, వర్ణన, స్థల, కాలాల ఆధారంగా చేసే సమీక్ష ఇది. రెండు పుస్తకాలలో వాడిన భాష, ప్రాంతాలు రెండు తరాల మధ్య వ్యత్యాసాన్ని, సామీప్యాన్ని సమీక్షించే విధానం.

**7. ప్రయోజనాలు**

ఆధునిక సాహిత్య ప్రయోగాలు వెలువడినంత వేగంగా దాటి గురించి విశ్లేషణగాని, తత్వ దర్శనం గాని, ఇతర సాహిత్య నిరీక్షలు గాని జరుగలేదు. ఆలోటును పుస్తక సమీక్ష పూరించిందని భావించవచ్చు. ఒక పుస్తక సమీక్ష ద్వారా, అసంఖ్యాకంగా వస్తున్న పుస్తకాలలో ఏది మంచి పుస్తకమో అని ఎంచుకొని, చదువుకొనే నిర్ణయం తీసుకుంటాడు పై లక్షణాల ఆధారంగా మనం ఒక పుస్తకం యొక్క సమీక్ష ఎంత ప్రాధాన్యాన్ని కలిగి ఉంటుందో తెల్సుకొందాం. దాని వల్ల ఆ పుస్తకానికి లభించే పాచుర్యాన్ని అంచనా వేయవచ్చు.

ఉదాహరణకి : బి.ఎస్. రాములు రచించిన పుస్తకం "వేపచెట్టు" ఈ పుస్తకాన్ని సమీక్షించే క్రమంలో విమర్శకు శ్రీ ఎ.కె. ప్రభాకర్ ఒక మంచి సమీక్ష ప్రతిపాదించాడు. "సామ్రాజ్యవాద దాడిలో ధ్వంసమవుతున్న విలువలకి మానవ సంబంధాలకి, అధి వాస్తవిక ప్రతీకలుగా తయారైన పాత్రలు, అన్ని విలువలు వదిలేసి ఏ విధంగానైనా డబ్బు సంపాదించాలనే లక్ష్యంతో సాగే కొన్ని గాలివాటం పాత్రల సమన్వయంతో కథనం సాగుతుంది. అవకాశ వాదులుగా ఎదిగిన కొన్ని పాత్రలు, వాటిని వెనకుండి నడిపిస్తున్న కొన్ని అదృశ్య శక్తులు, వాటి గురించి ప్రస్తుత సమాజంలో ఉన్నాయని, వాటి గురించి ఆలోచించమని పాఠకునికి తెలియచెప్పే సమీక్ష. పాత్రలు, వాటి ప్రయోజనాలను చక్కగా వివరించడం జరిగింది. వీటితో బాటు పుస్తకం లభించే చోటు వెల, ప్రచురణ కర్తల గురించి వివరాలు అందించడం జరిగింది.

**సమీక్షకుడి లక్షణాలు**

సమీక్షకుడు అంటే ఏ పనైనా చక్కగా యోచించి చేయువాడు " అని అర్థం.

- సమీక్షకుడు మంచి చదువరిగా, విషయ పరిజ్ఞానం కలవాడై ఉండాలి.
- సంయమనం, సహృదయత కలిగి, అహంకారం లేకుండా ఉండాలి.
- పుస్తకంలోని విషయంపై ఆసక్తి, సానుకూల దృక్పథం ఉండాలి.
- నిష్పక్షపాత దృష్టి కలిగి ఉండాలి.
- సమీక్షకుడు ప్రతి పుస్తకాన్ని సానుకూల దృక్పధంతో ఉండాలి.
- సమీక్ష చేసే వ్యక్తి ఏదో ఒక సిద్ధాంతానికి కట్టుబడి ఉండకూడదు.

**సమీక్ష రాసే విధానం**

పుస్తక సమీక్ష రాయడానికి స్పష్టమైన నిర్ధిష్టమైన పద్ధతి అంటూ ఏమీ లేదు. అది పూర్తిగా సమీక్షకుని వ్యక్తిత్వం మీద ఆధారపడి ఉంటుంది. సమీక్షకు ఇంత అని ఉండాలని నియమం ఏం లేదు. ఒక పేరా ఉండొచ్చు. ఒక వ్యాసంలో ఉండొచ్చు.

ఒక పుస్తకాన్ని సమీక్షించాలంటే పుస్తకాన్ని విమర్శనాత్మకంగా, లోతుగా, ఏకాగ్రతతో, నిష్పక్షపాతంగా చదవాలి. ముఖ్యమైన పదాలను, కీలక పదాలను హైలైట్ చేసుకోవాలి. నిర్మాణాత్మక అంశాల్ని రాసుకోవాలి. రచయిత శైలిని, తీరును గమనించాలి.

పుస్తకం ముందు మాటను క్షుణ్ణంగా చదవాలి. ఇతి వృత్తం, దృక్పథం రచయిత అభిప్రాయాలను గమనించాలి. ఒకే అంశంపై వచ్చిన ఇతర పుస్తకాలను చదవాలి. పుస్తకంలోని సార్వత్రిక ఆలోచనలను గమనించాలి.

పుస్తకం యొక్క ఉపరితల సమీక్ష కూడా జరగాలి. ఆకృతి, లేఅవుట్, బైండింగ్, ముద్రణ ముఖ చిత్రం పట్టికలు మొ॥ వాటిని గమనించాలి. సమీక్షలో రచయిత, సేకరించిన సమాచారాన్ని ఆ తరంగంలో అతని స్థానాన్ని గమనించాలి. శీర్షిక పరిచయం, ఇతివృత్తం సారాంశం వ్రాయాలి. పుస్తక ప్రారంభం కొనసాగింపు, ముగింపు ఇవ్వకూడదు. దాన్ని తనదైన రీతిలో విశ్లేషించాలి.

Rahul Publications

పుస్తకం లో ఏవైనా వివాదస్పద అంశాలుంటే వాటిని చర్చించాలి. పుస్తక లక్ష్యం, ఇతర పుస్తకాలలో గల పోలిక, విభేదాలను వివరించాలి. పుస్తక రచనా శైలి దృక్కోణాన్ని పాఠకునికి తెలిసేలా చేయాలి.

సమీక్షను పేరాలుగా విభజించాలి.రచయిత చెప్పే ప్రత్యేక విషయాలను వివరించాలి. మన వాదన సరిపడు కోటేషన్స్‌ని ఇవ్వాలి. కులం, మతం, రాజకీయ దృష్టితో కాకుండా నిష్పక్షపాతంగా సమీక్షను ముగించాలి.

సమీక్షకుడు తన వ్యాక్యలమీద కొటేషన్ మార్కులు ఇవ్వరాదు. పుస్తకంలోనివి ప్రత్యేకిం చెప్పాలను కొంటే తప్పక కొటేషన్ మార్కులు ఇవ్వాలి.బాషా దోషాలు, అక్షర దోషాలు, వ్యాకరణదోషాలు లేకుండా చూసుకోవాలి. విరామ చిహ్నాలు ఉంచాలి. పదాల మధ్య తగినంత వ్యవధి ఇవ్వాలి. పుస్తకాన్ని చదవడానికి ప్రేరణ కలిగించేలా సమీక్ష ఉండాలి. పుస్తక రచయిత పేరు, ఇతర వివరాలు రాయాలి.

మంచి సమీక్ష కోర్టు తీర్పు కంటె విలువైనది. సాహిత్య సృజన కన్నా పుస్తక సమీక్ష కష్టతరమైనది. వ్యక్తిగతదూషణలకు పోకుండా కేవలం విషయాధారంగా చేసే సమీక్షలు మార్గదర్శకంగా నిలుస్తాయి. ఒక్కోసారి కొన్ని సమీక్షలు రచయితలకు మిశ్రమ ఫలితాలనిస్తాయి. మంచి సమీక్షలు మాత్రమే ఆ పుస్తకాన్ని ఎలా చదవాలో చెప్పడమే కాక రచయితలకు, విమర్శకులకు మార్గ నిర్దేశం చేస్తాయి. పాఠకులకు సాహిత్యాభిరుచిని, పఠనాసక్తిని కలిగిస్తాయి. అందుకే మంచి సమీక్ష రాయడం ఎప్పటికి కష్టతరమైనదే.

## సంగ్రహ సమాధాన ప్రశ్నలు

**1. పుస్తక సమీక్షను నిర్వచించి, సమీక్షా పద్ధతులను ప్రయోజనాలను వివరించండి?**

**జవాబు:**

పుస్తక రచయితకి, పాఠకుడికి మధ్య వంతెన వంటిది 'పుస్తక సమీక్ష'. సాహిత్యంలో అస్పష్టత, అన్వయ క్లిష్టత పెరుగుతున్న ఈ కాలంలో సమీక్షా వ్యాసం అవగాహనకూ, అనుభూతికి పుస్తక సమీక్ష తోడ్పడుతుంది. ఎక్కడో దూర తీరాల్లో ఉన్న సహృదయ పాఠకుడి దగ్గరకి పుస్తకాన్ని చేరవేస్తుంది.

"ఈక్ష" అనే ధాతువుకు "సం" అనే ఉపసర్గ చేరి "సమీక్ష" అనే పదం ఏర్పడింది. అంటే లోతుగా చూడడం, పరిశీలన, అవగాహన, అన్వేషణం, ఆలోచన అనే అర్థాలున్నాయి. విమర్శ, సమీక్ష ఈ రెండూ ఒకటి కాదు. విమర్శ కంటే 'గుణదోష వివరణ'. సమీక్ష అనే పదానికి 'శబ్దరత్నాకరము' – 'చక్కగా చూచుట', 'వెదుకుట' అనే అర్థాల నిచ్చింది. ఆంగ్లంలో 'Review' అనే పదానికి సమానార్థకంగా తెలుగులో 'సమీక్ష' అనే పదం వాడుకలో ఉంది.

Rahul Publications

**నిర్వచనం**

ఒక పుస్తకాన్ని లోతుగా చదివి, అవగాహన చేసుకొని, పుస్తక ప్రాధాన్యాన్ని, నేపథ్యాన్ని తెలుపుతూ మంచీ, చెడులను, లోటు పాట్లను సూచిస్తూ చేసే ప్రక్రియనే "పుస్తక సమీక్ష" అంటారు. ఒక్క మాటలో చెప్పాలంటే పుస్తక హృదయావిష్కరణే "పుస్తక సమీక్ష".

పుస్తక సమీక్షను ఎన్నో పద్ధతుల్లో చేస్తారు. ఎలా చేసిన ఏదో ఒక కోణంలో పుస్తకం ప్రయోజనాన్ని పాఠకునికి తెలపడమే లక్ష్యం. ముఖ్యంగా 5 పద్ధతుల్లో పుస్తక సమీక్ష నిర్వహిస్తున్నారు.

**1. పరిచయాత్మ సమీక్ష**

దీన్ని ఒకే రకంగా ఉపరితల సమీక్ష అనొచ్చు పుస్తక రచయితపేరు, ప్రచురణ వివరాలు, పుటల సంఖ్య, ఖరీదు, లభించే చోటు మొదలగు పుస్తక భౌతిక స్వరూపము వివరించేదే ఈ ప్రక్రియ.

**2. వివరణాత్మక సమీక్ష**

ఒక పుస్తకంలోని అన్ని విషయాలను వివరంగా చర్చించడం వస్తువు, కథాసారాంశం, పాత్ర పోషణ, సందేశం, సంభాషణలు సాహిత్యంలో దాని స్థానం మొదలైన విషయాల ఆధారంగా చేసే సమీక్ష.

**3. విశ్లేషణాత్మక సమీక్ష**

పుస్తకాన్ని చాలా లోతగా చదివి, ఆలోచించి చేసే విమర్శ అన్నమాట. రచయిత తీసుకున్న వస్తువేమిటి, ఏ శైలి, శిల్పాల్లో రాశాడో ఎంతునకు సఫలం చెందాడో, రసపోషణ ఎలా ఉందో, కవి దృక్పథం ఎలా ఉందో, సమాజంలోని ఏదైనా వర్గానికి ప్రయోజనకారిగా ఉందో లేదో, సాహితీ ప్రమాణాలు పాటించాడో లేదో అనే విషయాలను విశ్లేషణాత్మకంగా జరిపే సమీక్ష.

**4. చారితాత్మక సమీక్ష**

పుస్తకం ప్రచురణ జరిగిన కాలం, అది ఆకాలంలో ఎందుకు ప్రచురితమైనది, దానికి గల చారిత్రక, ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక నేపథ్యాన్ని, కారణాల ఆధారంగా సమీక్షించడం, అది రాబోయే కాలాలకు అనువర్తనంగా ఉండబోతుందో లేదో విమర్శనాత్మకంగా సమీక్షించడం. ఉదా॥ మహాభారతం దీని వస్తువు ఇప్పటి కాలానికి కూడా అన్వయించుకోవచ్చు.

**5. చారితాత్మక సమీక్ష**

పుస్తకం ప్రచురణ జరిగిన కాలం, అది ఆకాలంలో ఎందుకు ప్రచురితమైనది, దానికి గల చారిత్రక, ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక, నేపథ్యాన్ని, కారణాల ఆధారంగా సమీక్షించడం, అది రాబోయేకాలాలకు అనువర్తనంగా ఉండబోతుందో లేదో విమర్శనాత్మకంగా సమీక్షించడం.

**ఉదా :** మహాభారతం : దీని వస్తువు ఇప్పటికాలానికి కూడా అన్వయించుకోవచ్చు.

**6. తులనాత్మక సమీక్ష**

ఏదైనా రెండు పుస్తకాలను తీసుకొని వాటిలోని వస్తువు, వర్ణన, స్థల, కాలాల ఆధారంగా చేసే సమీక్ష ఇది. రెండు పుస్తకాలలో వాడిన భాష, ప్రాంతాలు రెండు తరాల మధ్య వ్యత్యాసాన్ని, సామీప్యాన్ని సమీక్షించే విధానం.

**7. ప్రయోజనాలు**

ఆధునిక సాహిత్య ప్రయోగాలు వెలువడినంత వేగంగా దాటి గురించి విశ్లేషణగాని, తత్వ దర్శనం గాని, ఇతర సాహిత్య నిరీక్షలు గాని జరుగలేదు. ఆలోటును పుస్తక సమీక్ష పూరించిందని భావించవచ్చు. ఒక పుస్తక సమీక్ష ద్వారా, అసంఖ్యాకంగా వస్తున్న పుస్తకాలలో ఏది మంచి పుస్తకమో అని ఎంచుకొని, చదువుకొనే నిర్ణయం తీసుకుంటాడు పై లక్షణాల ఆధారంగా మనం ఒక పుస్తకం యొక్క సమీక్ష ఎంత ప్రాధాన్యాన్ని కలిగి ఉంటుందో తెల్సుకొందాం. దాని వల్ల ఆ పుస్తకానికి లభించే పాచుర్యాన్ని అంచనా వేయవచ్చు.

ఉదాహరణకి : బి.ఎస్. రాములు రచించిన పుస్తకం "వేపచెట్టు" ఈ పుస్తకాన్ని సమీక్షించే క్రమంలో విమర్శకు శ్రీ ఎ.కె. ప్రభాకర్ ఒక మంచి సమీక్ష ప్రతిపాదించాడు. "సామ్రాజ్యవాద దాడిలో ధ్వంసమవుతున్న విలువలకి మానవ సంబంధాలకి, అధి వాస్తవిక ప్రతీకలుగా తయారైన పాత్రలు, అన్ని విలువలు వదిలేసి ఏ విధంగానైనా డబ్బు సంపాదించాలనే లక్ష్యంతో సాగే కొన్ని గాలివాటం పాత్రల సమన్వయంతో కథనం సాగుతుంది. అవకాశ వాదులుగా ఎదిగిన కొన్ని పాత్రలు, వాటిని వెనకుండి నడిపిస్తున్న కొన్ని అదృశ్య శక్తులు, వాటి గురించి ప్రస్తుత సమాజంలో ఉన్నాయని, వాటి గురించి ఆలోచించమని పాఠకునికి తెలియచెప్పే సమీక్ష. పాత్రలు, వాటి ప్రయోజనాలను చక్కగా వివరించడం జరిగింది. వీటితో బాటు పుస్తకం లభించే చోటు వెల, ప్రచురణ కర్తల గురించి వివరాలు అందించడం జరిగింది.

## వ్యాసరూప సమాధాన ప్రశ్నలు

**1. సమీక్షకుని లక్షణాలను తెలిపి, సమీక్ష రాసే విధానాన్ని తెలపండి?**

**జవాబు:**

సమీక్షకుడు అంటే ఏ పనైనా చక్కగా యోచించి చేయువాడు " అని అర్థం.

Rahul Publications

- సమీక్షకుడు మంచి చదువరిగా, విషయ పరిజ్ఞానం కలవాడై ఉండాలి.
- సంయమనం, సహృదయత కలిగి, అహంకారం లేకుండా ఉండాలి.
- పుస్తకంలోని విషయంపై ఆసక్తి, సానుకూల దృక్పథం ఉండాలి.
- నిష్పక్షపాత దృష్టి కలిగి ఉండాలి.
- సమీక్షకుడు ప్రతి పుస్తకాన్ని సానుకూల దృక్పధంతో ఉండాలి.
- సమీక్ష చేసే వ్యక్తి ఏదో ఒక సిద్ధాంతానికి కట్టుబడి ఉండకూడదు.

**సమీక్ష రాసే విధానం**

పుస్తక సమీక్ష రాయడానికి స్పష్టమైన నిర్దిష్టమైన పద్ధతి అంటూ ఏమీ లేదు. అది పూర్తిగా సమీక్షకుని వ్యక్తిత్వం మీద ఆధారపడి ఉంటుంది. సమీక్షకు ఇంత అని ఉండాలని నియమం ఏం లేదు. ఒక పేరా ఉండొచ్చు. ఒక వ్యాసంలో ఉండొచ్చు.

ఒక పుస్తకాన్ని సమీక్షించాలంటే పుస్తకాన్ని విమర్శనాత్మకంగా, లోతుగా, ఏకాగ్రతతో, నిష్పక్షపాతంగా చదవాలి. ముఖ్యమైన పదాలను, కీలక పదాలను హైలైట్ చేసుకోవాలి. నిర్మాణాత్మక అంశాల్ని రాసుకోవాలి. రచయిత శైలిని, తీరును గమనించాలి.

పుస్తకం ముందు మాటను క్షుణ్ణంగా చదవాలి. ఇతి వృత్తం, దృక్పథం రచయిత అభిప్రాయాలను గమనించాలి. ఒకే అంశంపై వచ్చిన ఇతర పుస్తకాలను చదవాలి. పుస్తకంలోని సార్వత్రిక ఆలోచనలను గమనించాలి.

పుస్తకం యొక్క ఉపరితల సమీక్ష కూడా జరగాలి. ఆకృతి, లేఅవుట్, బైండింగ్, ముద్రణ ముఖ చిత్రం పట్టికలు మొ॥ వాటిని గమనించాలి. సమీక్షలో రచయిత, సేకరించిన సమాచారాన్ని ఆ తరంగంలో అతని స్థానాన్ని గమనించాలి. శీర్షిక పరిచయం, ఇతివృత్తం సారాంశం వ్రాయాలి. పుస్తక ప్రారంభం కొనసాగింపు, ముగింపు ఇవ్వకూడదు. దాన్ని తనదైన రీతిలో విశ్లేషించాలి.

పుస్తకం లో ఏవైనా వివాదస్పద అంశాలుంటే వాటిని చర్చించాలి. పుస్తక లక్ష్యం, ఇతర పుస్తకాలలో గల పోలిక, విభేదాలను వివరించాలి. పుస్తక రచనా శైలి దృక్కోణాన్ని పాఠకునికి తెలిసేలా చేయాలి.

సమీక్షను పేరాలుగా విభజించాలి.రచయిత చెప్పే ప్రత్యేక విషయాలను వివరించాలి. మన వాదన సరిపడు కోటేషన్స్‌ని ఇవ్వాలి. కులం, మతం, రాజకీయ దృష్టితో కాకుండా నిష్పక్షపాతంగా సమీక్షను ముగించాలి.

సమీక్షకుడు తన వ్యాక్యలమీద కొటేషన్ మార్కులు ఇవ్వరాదు. పుస్తకంలోనివి ప్రత్యేకిం చెప్పాలను కొంటే తప్పక కొటేషన్ మార్కులు ఇవ్వాలి.బాషా దోషాలు, అక్షర దోషాలు, వ్యాకరణదోషాలు లేకుండా చూసుకోవాలి. విరామ చిహ్నాలు ఉంచాలి. పదాల మధ్య తగినంత వ్యవధి ఇవ్వాలి. పుస్తకాన్ని చదవడానికి ప్రేరణ కలిగించేలా సమీక్ష ఉండాలి. పుస్తక రచయిత పేరు, ఇతర వివరాలు రాయాలి.

మంచి సమీక్ష కోర్టు తీర్పు కంటె విలువైనది. సాహిత్య సృజన కన్నా పుస్తక సమీక్ష కష్టతరమైనది. వ్యక్తిగతదూషణలకు పోకుండా కేవలం విషయాధారంగా చేసే సమీక్షలు మార్గదర్శకంగా నిలుస్తాయి. ఒక్కోసారి కొన్ని సమీక్షలు రచయితలకు మిశ్రమ ఫలితాలనిస్తాయి. మంచి సమీక్షలు మాత్రమే ఆ పుస్తకాన్ని ఎలా చదవాలో చెప్పడమే కాక రచయితలకు, విమర్శకులకు మార్గ నిర్దేశం చేస్తాయి. పాఠకులకు సాహిత్యాభిరుచిని, పఠనాసక్తిని కలిగిస్తాయి. అందుకే మంచి సమీక్ష రాయడం ఎప్పటికి కష్టతరమైనదే.

Rahul Publications

## బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. 'విశ్వంభర' కావ్యాన్ని రచించింది - (అ)

(అ) సి.నా.రె (ఆ) కాళోజి

(ఇ) దాశరథి (ఈ) రంగాచార్య

2. 'వేపచెట్టు కథలు' రచయిత (ఆ)

(అ) శ్రీశ్రీ (ఆ) బి.ఎస్. రాములు

(ఇ) వట్టికోట (ఈ) ధర్మారావు

3. సమీక్షకుడు ముందుగా ________ అయి వుండాలి. (ఇ)

(అ) సాహితీపరుడు (ఆ) విమర్శకుడు

(ఇ) మంచి చదువరి (ఈ) కవి

4. ఏదైనా పుస్తకంపై సమీక్ష రాయాలంటే, ముందస్తు నిర్ణయంతో కాకుండా ________ చదవాలి. (ఈ)

(అ) మంచిగా (ఆ) ఆలోచించి

(ఇ) ఆలోచించకుండా (ఈ) ఓపెన్‌మైండ్‌తో

5. మనం రాసే పుస్తక సమీక్షకు ________ పెట్టాలి (అ)

(అ) శీర్షిక (ఆ) ఇతివృత్తం

(ఇ) సారాంశం (ఈ) పట్టికలు

Rahul Publications

## ఖాళీలను పూరించండి

1. చాలా పుస్తకాలకు ________
2. సమీక్షా వ్యాసానికి సారాంశం ________ ఉండాలి.
3. ఆంగ్లంలోని Review అనే పదానికి సమానార్ధకంగా తెలుగులో ________ పదాన్ని వాడుతున్నారు.
4. సమీక్షకు ________ విభజించాలి.
5. శ్రీశ్రీ సమీక్షలు చదవడానికి విరసం ప్రచురించిన పుస్తకం ________

### సమాధానాలు

1) ముందుమాట ఉంటుంది

2) క్లుప్తంగా

3) సమీక్ష అనే

4) పేరాలుగా

5) వ్యూలు, రివ్యూలు

# లఘు సమాధాన ప్రశ్నలు

**1. 'సమీక్ష' అనే పదం ఎలా ఏర్పడింది?**

**జవాబు:**

'ఈక్ష' అనే ధాతువుకు 'సం' అనే ఉపసర్గ చేరి 'సమీక్ష' అనే పదం ఏర్పడింది

**2. 'సమీక్షకుడు' అంటే ఎవరు?**

**జవాబు:**

"ఏ పనియైనను చక్కగా యోచించి చేయువాడు"

**3. కొంత మంది సమీక్షకులు రాసిన పుస్తక సమీక్షల శీర్షికలకు కొన్ని ఉదాహరణలు రాయండి?**

**జవాబు:**

'కవిత్వ సాధకులకు ఆకర గ్రంథం, తెలంగాణ కథాత్మ, సంక్షుభిత సందర్భంలో వేపచెట్టు, జ్ఞాపకాల్లోజీవిత సారం మొదలగునవి.

**4. సమీక్షా వ్యాసానికి ఏమేమి రాయాలి?**

**జవాబు:**

శీర్షిక, పుస్తక ఇతి వృత్తం, ప్రధానాంశం, సారాంశం.

**5. పుస్తక సమీక్షలు ఎవరికి మార్గనిర్దేశం చేస్తాయి?**

**జవాబు:**

రచయితలు, విమర్శకులు, పరిశోధన విద్యార్థులకు

Rahul Publications

## 15. జానపదం

### పాఠ్యభాగ సారాంశం

'జనపదం' అంటే పల్లెటూరు. జనపదాలలో నివసించేవారు 'జానపదులు. భారతదేశం జనపదాలకు పుట్టినిల్లు. జానపదుల జీవితం ప్రకృతికి దగ్గరగా ఉంటుంది. వారి జీవితానికి సంబంధించిన విశేషాలను 'జానపద విజ్ఞానం' (Folklore) అంటారు. జానపదుల సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, అలవాట్లు, వస్తు వైవిధ్యం, ఆటపాటలు మొదలైన విషయాలను 'జానపద విజ్ఞానం' అధ్యయనం చేస్తుంది.

జానపద విజ్ఞానంపై 'గ్రిమ్స్' సోదరులు మొదటిసారి దృష్టి పెట్టారు. ప్రజలకు ఇష్టమైన 'Popular Antquities' ను వీరు 'volks kunde' అనే పేరుతో పిలిచారు. ఇదే జానపద విజ్ఞానానికి తొలిసారి వచ్చి స్థిరపడిన పేరు. 'విలియం థామ్స్' 1846లో 'The Athaenaeum' అనే పత్రికకు వ్రాసిన వ్యాసంలో జానపద విజ్ఞానానికి 'Folklore' అనే పదాన్ని సూచించాడు. 'Folk' అనే మాటకు 'నిరక్షరాస్యులైన కర్షకులని' అర్థం. 'Lore' అనే మాటకు 'పాండిత్యం లేదా విజ్ఞానం' అని అర్థం. నిరక్షరాస్యులైన కర్షకులకు సంబంధించిన విజ్ఞానాన్ని జానపద విజ్ఞానంగా చెప్పవచ్చు.

జానపదుల సంస్కృతి, జీవితం మట్టితో పెనవేసుకుని ఉంటాయి. వారి ఆటపాటలు మట్టి పరిమళం కలిగి ఉంటాయి. వారు చెప్పుకునే తమ పూర్వీకుల కథలు, వీరగాథలు, దైవ సంబంధ గాథలు, పురాణ కల్పనలు అన్నింటిని జానపద విజ్ఞానం అంటారు. జానపద విజ్ఞానాన్ని 'శాబ్దిక లేక వాగ్రూప కళ' అని william R. Bascom అంటాడు.జానపద విజ్ఞానకారులు జానపద విజ్ఞానాన్ని 'జానపద జీవితం (Folk life)' అంటారు.

మానవ శాస్త్రంలో జానపద విజ్ఞానమంటే మౌఖిక ప్రచారంలో ఉన్న పుర్కిట పురాణాలు, ఐతిహ్యాలు, జానపద కథలు, సామెతలు, పొడుపుకథలు, కవిత్వం, కళాత్మక వ్యక్తీకరణం ఉన్న ప్రక్రియలన్నీ జానపద విజ్ఞానంలోకి వస్తాయి అని విలియం బాస్యం అంటాడు.

Rahul Publications

**జానపద సాహిత్యం**

"జనానామ్ పదమ్ జానపదమ్' అని జానపద శబ్దానికి నిర్వచనం చెప్పారు. జానపద శబ్దం జాతి, ప్రజల, విషయపరంగా ప్రయోగించబడిందని 'యజ్ఞవల్కలం లో కలదు. జనపద, జానపద శబ్దాలను దేశం, గ్రామం, పల్లె, జనులుండే తావు అని వివిధ నిఘంటువులు నిర్వచించాయి.

జానపదుల సంస్కృతీ వైభవాన్ని గురించి ఎర్రన, అల్లసాని పెద్దన, తెనాలి రామకృష్ణుడు మొదలైన కవులు తమ సాహిత్యంలో ప్రస్తావించారు.

ఎర్రన భారతంలో అరణ్యపర్వంలో 'జానపదుల్ పురీజనులు సంతసముం బ్రమదం బెలర్పనీదైన శుభోదయం హృదయంబుల గోరుచున్న వారు' అని జానపదులను 'పల్లె ప్రజలు, పురజనులనే అర్థంలో సంభోదించాడు. ఎర్రన జానపదులను కేవలం పల్లెలకే పరిమితం చేయకుండా పట్టణాలలోను వీరి ఉనికిని తెలియజేశాడు. పల్లీయులు, జానపదులు ఎక్కడుంటే అక్కడ జానపదత్వం ఉంటుంది. అల్లసాని పెద్దన 'దేశం' అనే అర్థంలో జానపద శబ్దాన్ని ప్రయోగించాడు. తెనాలి రామకృష్ణకవి 'పాండురంగ మహత్యం'లో 'జానపదగ్రామి' అన్న మాటను ప్రయోగించాడు. దీన్ని బట్టి జానపదుల ఉనికి, జానపద పద ప్రయోగం లిఖిత సాహిత్యంలో ముందు నుంచే ఉన్నదని అర్థమవుతుంది.

జానపదుల వాక్కు నుండి వచ్చిన సాహిత్యాన్ని 'జానపద సాహిత్యం' అంటారు. జానపదుల మాటల్లో ఉండే సామెతలు, పొడుపు కథలు, జాతీయాలు, పదబంధాలు, కథలు, ఐతిహ్యాలు, గాథలు, పురాణాలు, గేయాలు మొదలైనవి జానపద సాహిత్యంలో భాగంగా ఉంటాయి.

'జానపదుల ఆధ్యాత్మిక, ఆది భౌతిక భావ వ్యాప్తికి లక్ష్మీభూతమైంది జానపద సారస్వతం' అంటాడు బిరుద రాజు రామరాజు. ఇది మౌఖిక ప్రచారం ద్వారా ఒక తరం నుంచి మరో తరానికి వారసత్వంగా సంక్రమిస్తుంది. 'Folle Literature, oral Literature, Unwritten Literature' అనే ఆంగ్లపదాలకు 'జానపద సాహిత్యం' అనే తెలుగు మాటను బిరుదరాజు రామరాజు, నాయని కృష్ణకుమారి, ఆర్.వి.యస్ సుందరం, తంగిరాల వెంటక సుబ్బారావు, రఘుమారెడ్డిలు ఉపయోగించారు. జానపద సాహిత్యాన్ని ఉత్తర భారతీయులు 'గ్రామ్ సాహిత్య' అని, లోక్ సాహిత్య' అని, కన్నడంలో 'జనపద సాహిత్య' అని వ్యవహరిస్తున్నారు.

**జానపద సాహిత్య లక్షణాలు**

జానపద సాహిత్యానికి ఐదు లక్షణాలున్నాయి.

1. అజ్ఞాత కర్తృత్వం
2. ఆశురచన
3. మౌఖిక ప్రచారం
4. నియమిత స్వరూప రాహిత్యం
5. అనిర్ణీత రచనా కాలం

**1. అజ్ఞాత కర్తృత్వం**

జానపద సాహిత్యంలో కథను, గేయాన్ని ఎవరు రాశారో మనం చెప్పలేం. కేవలం సారస్వతమే ప్రచారంలో ఉంటుంది. సాహిత్యకర్తకు సంబంధించిన వివరాలు లభ్యం కావు. అందుకే అజ్ఞాత కర్తృత్వం అనేది ఒక ప్రధాన లక్షణంగాపేర్కొనబడింది.

**2. ఆశురచన**

జానపద సాహిత్యం అంతా అప్పటికప్పుడు ఆశువుగా అల్లబడినదే. జానపదుల మనస్సులోని స్పందనలను సందర్భానికి అనుగుణంగా వెంట వెంటనే పదాలను అల్లడాన్ని 'ఆశురచన' అంటారు. పల్లెప్రజలు పనిలో, శ్రమలో తమ అలసటను పోగొట్టుకొనడానికి, మర్చిపోవడానికి అప్పటికప్పుడు పాటను కట్టి పాడటం, కథను అల్లి చెప్పుకోవటం ఆశురచనలో భాగం.

**3. మౌఖిక ప్రచారం**

జానపద సాహిత్యం లిఖితం కాదు. మౌఖిక రూపంలో ఉంటుంది. మౌఖికంగానే ఒక తరం నుండి మరో తరానికి అందుతుంది.

**4. నియమిత స్వరూప రాహిత్యం**

శిష్ట సాహిత్యంలో మాదిరిగా ఛందో బద్ధ నియమాలు జానపద సాహిత్యానికి ఉండవు.

**5. అనిర్ణీత రచనా కాలం**

జానపద సాహిత్యం పుట్టిన కాలం గూర్చి తెలియదు. మానవ వికాస క్రమంలో జానపదులు తమ సంస్కృతిని, ఆచార వ్యవహారాలకు సంబంధించిన విజ్ఞానాన్ని పాటలు, కథల రూపంలో తెలియచెప్పారు. అవి పుట్టిన కాలాన్ని నిర్ణయించలేము.

**జానపద సాహిత్య వర్గీకరణ**

జానపద సాహిత్యం 3 భాగాలు. దీనిని బిరుద రాజు రామరాజు, నాయని కృష్ణకుమారి, తంగిరాల వెంకట సుబ్బారావు మొదలైన వారు శాస్త్రీయంగా విభజించారు.

1) గేయశాఖ

2) వచన శాఖ

3) దృశ్య శాఖ

ఆర్.వి.యస్ సుందరం ప్రకారం జానపద సాహిత్యం 4 రకాలు. అవి

1) జానపద కవిత్వం

2) గద్య ఆక్యానాలు

3) సామెతలు

4) పొడుపు కథలు. వీటిలో సామెతలు, పొడుపుకథలు ప్రత్యేకమైనవి.

**1) గేయశాఖ**

జానపద సాహిత్యంలో విశిష్టమైన శాఖ గేయశాఖ. గేయానికి పాట, గీతం, పదం అనే పర్యాయ పదాలు ఉన్నాయి. జానపదులు తమకు ఆనందం, బాధ కలిగినపుడు లయాత్మకంగా వ్యక్తం చేయడానికి తీసిన కూని రాగమే గేయంగా మారింది.పాట ఎప్పుడు పుట్టిందో గాని అది పుట్టింది జానపదుల నుంచే. పనిలో, ప్రయాణంలో ఆటలో అన్నింటా, అన్ని పనుల్లో జానపదులు పాటను సృష్టించారు. శ్రోతలను రంజింప జేసే పాట మొదట ఆకలి, అవసరం నుంచి పుట్టినా తర్వాత వినోదానికి, విజ్ఞానానికి నిలయమైంది. జననం నుంచి మరణం వరకు అన్ని సందర్భాలకూ తగిన పాటలున్నాయి.

గేయాలు స్థూలంగా రెండు రకాలు 1) కథా సహిత గేయాలు 2) కథా రహిత గేయాలు. కథా సహిత గేయాల్లో శ్రామిక స్త్రీల గేయాలు, వృత్తి సంబంధిత గేయాలు ఉన్నాయి. స్త్రీల పాటల్లో పౌరాణిక గాథలు, సామాజిక ఇతి వృత్తాలు ఉంటే వృత్తి సంబంధిత గేయాల్లో వీర, అద్భుత, చారిత్రక, మత సంబంధ గాథలున్నాయి. కథారహిత గేయాల్లో స్త్రీలపాటలు, పారమార్థిక కుటుంబ సంబంధ గేయాలు ఉంటాయి.

కథాసహిత గేయాలకు పల్నాటి కథ, బొబ్బిలి కథ, కాటమరాజు కథ, సన్యాసమ్మ కథ, కాకమ్మ కథ, సీతమ్మ కథ, సర్దార్ సర్వాయి పాపన్న కథ, బీరప్ప కథ మొ॥నవి ప్రముఖంగా చెప్పుకోవచ్చు. చారిత్రక గేయాలకు జానపద సాహిత్యంలో ప్రముఖ స్థానం ఉన్నది. ఇవి వినసొంపుగా ఉండటమే కాకుండా చరిత్రను కథాకతనంలో చక్కగా తెలియజేస్తాయి. సర్వాయి పాపన్న శక్తియుక్తులను, మాతృభక్తిని తెలియజేస్తూ ....

వస్తాడె తాను సర్వాయి పాపడు

తల్లి కొలువుకు వడిగా వెళ్ళేను

తల్లికి దండము బెట్టి నిలిచెను.....

అంటూ పాడుకునే గీతం నేటి ప్రజలకు సైతం ధీరత్వాన్ని పంచుతుంది.

కతా రహిత గేయాల్లో .....

ఒక్కేసి పువ్వేసి చందమామ

ఒక్క జాములాయె సందమామ

సూరుడొచ్చె యాల్లయే సందమామ

శివుడు రాకపాయె సందమామ

వంటి బతుకమ్మ పాటలుంటాయి. ఈ పాటలో పారమార్థిక భావన నిగూఢంగా ఉంటుంది. ప్రత్యక్షంగా కనిపించే పూలు, ఆకాశంలో కనిపించే చంద్రుడు, అభౌతిక రూపంలో వ్యాపించి ఉన్న శివుడిని కొలుచుకుంటూ పాట సాగడం విశేషం.

Rahul Publications

**2) దృశ్యశాఖ**

జానపదుల ప్రదర్శనల కళలు ఈ శాఖలోనికి వస్తాయి. దృశ్య, శ్రవణ వికాసాన్ని కలిగించేది దృశ్యశాఖ. ఇది జానపదుల సంస్కృతిని ఆటపాటలను, వినోదాన్ని, సృజనను తెలియచేస్తుంది. సినిమా, టివి, రేడియోలు లేనప్పుడు మానవుడికి వినోదాన్ని అందించింది ప్రదర్శనకళలే. పూర్వం వీణ వంటి వాద్య పరికరాల సంగీతం, శాస్త్రీయ నృత్యాల సందడి కేవలం రాజుల ఆస్థానాల్లో, దొరల గడీల్లో మాత్రమే ఉండేది. పేద ప్రజల వినోదం మాత్రం ఈ జానపద కళలే. ఇవి రెండు రకాలు. 1) మానవుడు స్వయంగా ప్రదర్శించేవి 2) మానవుడు ప్రదర్శింపజేసేవి.

పగటి వేషాలు, వీధినాటకాలు, యక్షగానాలు, బుర్ర కథలు, హరిదాసుల కథలు, కోలాటం, బతుకమ్మ ఆట, తప్పెట గుళ్ళు, పులివేషాలు, గుస్సాడి, ధింసా, లంబాడీ వంటివి మానవుడు స్వయంగా ప్రదర్శించే కళలు. తోలు బొమ్మలాట, గంగిరెద్దులాట, కోతులు, పాములు, ఎలుగుబంటి వంటి వాటిని ఆడించడం, మానవుడు ఇతర సాధనాలు, జంతువులతో ప్రదర్శింపజేయడంలోకి వస్తాయి.

**యక్షగానం :** యక్షగానం తెలుగునాట పుట్టి బాగా ప్రచారంలో ఉన్న కళారూపం. యక్షులనే పిలువబడే జక్కులవారు ఈ కళను ప్రదర్శిస్తారు. ఈ కళ గేయం, వచనం, ప్రదర్శన అనే మూడింటి ప్రదర్శన కళగా ఉంటుంది. ఈ ప్రదర్శనలో పురంధ్రీ పాత్ర చాలా విశేషంగా ఆకట్టుకుంటుంది. బిందు కళాకారులు కూడా తమదైన శైలిలో యక్షగానాన్ని ప్రదర్శిస్తున్నారు.

**ఒగ్గు కథ :** ఒగ్గు కథ తెలంగాణ కళారూపాల్లోని ఓ ప్రసిద్ధ జానపద కళ. 'ఒగ్గు' అనగా శివుని చేతిలోని ఢమరుకం. ఒగ్గు కథాగానాన్ని గొల్ల కురుమలు గానం చేస్తూ ప్రదర్శిస్తారు. వీరిని 'ఒగ్గోళ్ళు' అంటారు. వీరిలో ఒక ప్రధాన కళాకారుడు, ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువమంది వంతకులు ఉంటారు. తమ మూలపురుషుడైన బీరప్ప, మల్లన్నల శూరత్వాన్ని వీరు కథలుగా చెబుతారు. ప్రదర్శన మధ్యలో ఆడవేషం వేసుకున్న కళాకారులు ప్రేక్షకులను అలరిస్తారు. డోలు, తాళం, కంజీర వంటి వాయిద్యాలు ఈ కథాగానానికి సంగీతాన్ని అందిస్తాయి. ఒగ్గోళ్ళ తమకు ఎల్లమ్మ ప్రసాదించింది అని చెప్పుకునే గవ్వలహారాన్ని ధరిస్తారు. ఇప్పటి ఒగ్గు కళాకారులు సామాజిక సమస్యలపై ప్రదర్శనలు ఇస్తున్నారు.

**తోలు బొమ్మలాట :** తోలుతో చేసిన బొమ్మలకు దారాలు కట్టి, వాటిని ఆటకు తగ్గట్టు లయబద్ధంగా పాట పాడుతూ ఆడించేది తోలు బొమ్మలాట. తెర వెనుక గాయకులు సంభాషణలు చెపితే, వాద్యకారులు సంగీతం అందిస్తారు. వీరి ప్రదర్శనల్లో మహాభారత, రామాయణ ఘట్టాలతో పాటు గుణ సుందరి వివాహ ఘట్టం, రేణుక ఎల్లమ్మ త్యాగం వంటివి పదర్శిస్తారు.

**గంగిరెద్దులాట :** సంక్రాంతి పండుగ వేళ తెలుగు ప్రాంతాలలో అందమైన బట్టలతో, గంటలతో, మువ్వలతో గంగిరెద్దులను అలంకరించి ఊరూరా తిరుగుతూ ఆడించే ఆట గంగిరెద్దులాట. గంగిరెద్దులు తమ యజమాని చెప్పినట్టు రెండు కాళ్ళు వంచి నమస్కారం చేయడం, రెండు కాళ్ళపై నిలబడడం వంటి విన్యాసాలు చేస్తాయి. ఇవి జంతువుల చేత ప్రదర్శింపబడే కళలకు ఉదాహరణ.

**3) వచన శాఖ**

జానపదుల నిత్య జీవితంలో చెప్పుకొనే గేయరహితాలైన కథలు, సామెతలు, పొడుపు కథలు, జాతీయాలు, పలుకుబడులు, పదబంధాలే కాక, కథాసహితాలైన నీతి, అద్భుత, వీరగాథా సాహిత్యమంతా వచన శాఖలో చేరుతుంది. సామెతలు, పొడుపు కథలు సామాజిక పరిస్థితులకు అద్దం పడతాయి. ఈ వచన శాఖలోని కథా భాగంలోని కథలు వింతలు, విశేషాలుమంత్రాలు, తంత్రాలు, అద్భుతాలతో అలౌకికమైన పాత్రలతో పిల్లలను ఆకర్షిస్తూ ఆసక్తిని కలుగజేస్తాయి. ఈ కథల్లో జంతువులు, పక్షుల మానవులు పాత్రలుగా ఉండి నైతిక విలువలను బోధిస్తాయి. జానపదుల అనుభవాలు, వారి కాలంలో ప్రజల కోసం పోరాడి, అమరులైన వారి త్యాగాలను కథలుగా చెప్పుకుంటారు. సమ్మక్క సారక్క కథ, సర్వాయి పాపన్న, లంబాడి రామన్న, పండగ సాయన్న వంటి వీరుల కథలు ఇందులో ఉంటాయి. యుక్తిని, అనుబంధాలను గుర్తు చేసే నీతి నీతి కథలు జానపద కథల్లో కనిపిస్తాయి.

**అ) కథ :** అన్నదమ్ములు – ఒకే పెళ్ళి కథ

ఏడుగురు అన్నదమ్ములు ఒక నది ఒడ్డున గల అడవికి దగ్గరగా నివసిస్తుంటారు. బ్రహ్మచారులైన వారి దగ్గరకు ఒక స్త్రీ వచ్చి, తాను అడవిలో దారి తప్పిపోయానని, ఆశ్రయమివ్వమని అడుగుతుంది. వారు ఆశ్రయం ఇచ్చాక కొన్నాళ్ళకు తనని ఇంటికి తోలి రమ్మంటుంది. తాను ఒంటరిగా ఇంటికి వెళితే 'ఇన్నాళ్ళు ఎక్కడికి వెళ్ళావు' అని తన వాళ్ళు తిడతారని' అందువల్ల 'మీలో ఒకరిని పెళ్ళాడుతా' అంటుంది. అన్నదమ్ముల్లో పెద్దవాడు ఆమెను పెళ్ళి చేసుకుని అడవి గుండా ఆమె ఇంటికి ప్రయాణమవుతాడు. దారిలో వాగు దాటేటప్పుడు ఆమె దయ్యంగా మారి అతడ్ని తినేస్తుంది. కొన్నాళ్ళకు మళ్ళీ యువకుల దగ్గరకు వచ్చి మీ సోదరుడు అలిగి మా ఇంటి వద్దే ఉన్నాడని చెప్పి, కొన్నాళ్ళు అక్కడ ఉండి మళ్ళీ తనను అడవి దాటించమంటుంది. అలా మరో ముగ్గురు యువకులను తినేస్తుంది. ఆఖరి వాడు నదిలో ముఖం కడుక్కుంటూ ఆమె ప్రతిబింబాన్ని నీటిలో చూసి ఆమె దయ్యమని పసిగట్టి పారిపోతాడు. విషయం ఊరివారందరికి చెప్పి ఆ దయ్యాన్ని తరిమి కొడతాడు. తన అన్నదమ్ములను తిరిగి బ్రతికించుకుంటాడు.

ఈ కథలో యుక్తితో అపాయాన్ని గుర్తించడం, దయ్యం మానవ రూపంలో రావడం వంటివి ఆసక్తికి కారణమవుతాయి.

**ఆ) సామెతలు :** వచన శాఖలో మరో ప్రధానమైన అంశం సామెతలు "అనంతమైన జీవన సారాన్ని అతికొద్ది అక్షరాలలో నింపి సందర్భాన్ని సందేశంగా మార్చేది సామెత". జనులకు సందేశాన్ని, హాస్యం తోడుగా చేసుకున్న వ్యంగ్యాన్ని, లోకానుభవాన్ని సామెత అందిస్తుంది. 'సామెత లేని మాట ఆమెత లేని ఇల్లు వంటిది' అన్నారు పెద్దలు. సామెత 'సామ్యత' అనే పదం నుండి ఏర్పడింది. 'సామ్యత' అంటే 'పోలిక' అని అర్థం. సామెతను ఆంగ్లంలో 'Proverb', హిందీలో 'కహావత్', కన్నడలో 'గాదె', తమిళంలో 'పళమొళి', మలయాళంలో 'పళించోల్' అంటారు. తెలుగులో సామెతకు 'నానుడి, లోకోక్తి, శాస్త్రం, జనశ్రుతి' అనే అర్థాలున్నాయి. సామెతపదం 15వ శతాబ్దంలో వరాహపురాణములో తొలిసారిగా ప్రయోగించారు. సామెత నాలుగు లక్షణాలతో ఉంది. అవి 1. సరళత, 2. సరసత, 3. సహజత, 4. సంక్షిప్తత.

జానపదులు వాడే సామెతలు దేశకాల పరిస్థితులకు అద్దం పడుతాయి.సామెతల్లో రాజకీయ, సామాజిక, ఆర్థిక, వ్యవసాయ పరిస్థితులు కనపడతాయి. సామెత సంక్షిప్తంగా, విషయం ఎదుటి వ్యక్తి హృదయానికి తాకేట్లు ఉంటుంది.

సామెత దానం చేయని చేయి కాయలు కాయని చెట్టు ఒకటే" అనేది ఓ సామెత. మనిషికి జాలి, దయ ఉండాలని, సాటి మనిషికి అవసరమైనప్పుడు సాయం చేయాలని ఈ సామెతకు అర్థం. ఏ విధంగానైతే కాయలు కాయని చెట్టును ఎవరూ గుర్తించరో అదే విధంగా దానగుణం లేనివారిని సమాజం గుర్తించదు.

**సామెత :** "ఏడ్చేవాడికి ఎడమ ప్రక్కన, కుట్టేవాడికి కుడి ప్రక్కన కూర్చోరాదు". ఇది లోకానుభవాన్ని చెప్తుంది. ఏడ్చేవానికి ఎడమ పక్కన కూర్చుంటే ఎడమ చేత్తో ముక్కుచీది చీమిడి మన మీద వేస్తాడని, కుట్టే వాడికి కుడి పక్కన కూర్చుంటే ఆ సూది మనకు గుచ్చుకుంటుందని ఈ సామెతను అటు హితోక్తిని, ఇటు హాస్యాన్ని మేళవిస్తూ అల్లడం జరిగింది. 'ఉన్నమాట చెప్పరాదు ఊళ్ళో ఉండరాదు", "అయినోళ్ళకి ఆకుల్లో, కానోళ్ళకి కంచంలో" లాంటివి మరికొన్ని సామెతలు.

**సామెత :** "మన దీపమని ముద్దాడితే మూతి కాలకుండా ఉంటుందా!" ఈ సామెత మానవ సంబంధాలు ఎంతవరకు హద్దుల్లో ఉండాలో తెలుపుతుంది. అయిన వారు, బంధువులు, తెలిసిన వారు అందరితో ఎంత చనువు ఉన్నా మన హద్దుల్లో ఉండాలి కానీ హద్దులు మీరకూడదు. దీపం వెలుగిస్తుంది. ఆ వెలుగు ఉపయోగించుకొని పనులు చక్క దిద్దుకోవాలి కాని దానిని దగ్గరకు తీసుకొని కాల్చుకోకూడదు. మన మంచి కోరే వారిని, సహాయం చేసేవారి సహాయాన్ని తీసుకుని పైకి ఎదగాలే కాని వారికి కోపం తెప్పించకూడదు. ఒక వస్తువును సరైన విధంగా ఉపయోగించు కుంటే చక్కని ఫలితం వస్తుంది. లేకుంటే మొదటికే మోసం వస్తుంది.

Rahul Publications

**ఇ) పొడుపు కథ**

పొడుపు కథలు విజ్ఞానాన్ని, వినోదాన్ని పంచుతూ ఆలోచనకు పదును పెడతాయి. ఇవి మనిషిలో శోధనా సామర్థ్యాన్ని రేకెత్తించి అతనిలో జిజ్ఞాసకు కారణమవుతుంది.

'పొడుపు' అంటే 'ఉదయం' వ్యక్తిలో జ్ఞానానికి ఉదయాన్ని కలిగించే ప్రక్రియ కాబట్టి 'పొడుపు కథ' అంటారు.

పొడుపు కథకు శాస్త్రం, తట్టు, ఇచ్చుకథ, మారుకత, విప్పుకథ, విచ్చుకథ, అడ్డుకథ అనే పేర్లు ఉన్నాయి. దీన్ని ఆంగ్లంలో 'Riddle', ప్రాకృతంలో 'ప్రహేళి', హిందీలో 'పహేళి', తమిళంలో 'విడికత్తె', మలయాళంలో 'విడికద', కన్నడంలో 'పొగటు', 'వడగతే', బెంగాలీలో 'ప్రహేలి, పెయ్', మరాఠీలో 'ఉనాణ, ఆహాణ', గుజరాతిలో 'ఉఖానో! సింధిలో 'ఉఖాణి' అంటారు.

ఇవి మనుషులను సమస్యలను ఎదుర్కొనే విధంగా తయారు చేస్తాయి. పొడుపు కథకు 'బుద్ధి చతురత, ఆశ్చర్యత, ఆలంకారికత, హాస్య స్ఫోరకత, ప్రవృత్తి కారకత, చమత్కారికత' అనే ఆరు లక్షణాలు ఉన్నాయి. పొడుపు కథల వికాసంమహాభారతకాలంలో జరిగింది. నీతికి, ప్రకృతి రక్షణకు ధర్మానికి సంబంధించిన పొడుపు కథలు మహాభారతంలో ఉంటాయి.

**పొడుపు కథ :** "కొనా కొమ్మ మీద మిఠాయి బెల్లం, ముట్టుకోబోతే మొదటికి మోసం"

**జ :** (తేనెపట్టు)

తేనెపట్టును ఆవరించి ఉన్న తేనెటీగలు తమ తుట్టెను ముట్టుకుంటే కలిగే ప్రమాదాన్ని తెలుపుతుంది ఈ పొడుపు కథ, తేనెటీగలు తేనెపట్టును చిటారు కొమ్మలకు అమర్చి, తుట్టెను అందులోని తేనెను కాపాడుతూ ఉంటాయి. ఆ తేనె తుట్టను ఎవరైనా ముట్టుకుంటే తేనెటీగలు వెంటాడి కుడతాయి. ఈ ప్రమాదాన్ని కొంత వ్యంగ్యంతో, హాస్యంతో కూడిన మాటల్లో ఈ పొడుపు కథ ఇమిడి ఉంటుంది. ఇందులో మిఠాయి బెల్లం అంటే తనె. మొదటికే మోసం అంటే తేనెటీగల వల్ల కలిగే ప్రమాదం అని అర్థం.

**పొడుపు కథ :** "ఎర్రటి పండు మీద ఈగైనా వాలదు"

**జ :** నిప్పు

ఈ పొడుపు కథ చదవగానే ఏ ఆపిల్ పండో, దానిమ్మ పండో అనుకుంటారు. ఎరుపు రంగుల్లో ఇంకాం ఏమేం పండ్లు ఉన్నాయా అని ఆలోచిస్తారు. చాలా మంది ఇలాగే అనుకుంటారు. కాని తెలివైన వాళ్ళు భిన్నంగా ఆలోచిస్తారు.పండ్లమీద ఈగలు వాలడం సహజం. కాని ఈ పొడుపు కథలో 'పండు మీద ఈగ వాలదు' అని చెప్తుంది. ఈ కోణంలోనే ఆలోచించాలి. అప్పుడే జవాబు దొరుకుతుంది. అగ్నిని గూర్చిన అల్లిన ఈ పొడుపు కథ ఎదుటివారిలో జిజ్ఞాసను, శోధనా గుణాన్ని ప్రేరేపిస్తుంది.

**పొడుపుకథ :** " రూకలెంచలేము, చాప చుట్టలేము'

**జ :** చుక్కలు, ఆకాశం.

ఆకాశం చాపతో, చుక్కలను రూకలతో పోల్చారు. ఆకాశం ఎంతో విశాలంగా ఉండి దాని ఆది, అంతం ఎక్కడుందో మానవుడు చెప్పలేడు. ఆకాశంలో ఎన్నో నక్షత్రాలు ఉంటాయి. వాటిని వాటికి లెక్కపెట్టడం ఎవరికీ సాధ్యం కాదు. సాధ్యం కాని ఈ ప్రయత్నాన్ని కొంత హాస్యంతో, చతురతతో చెప్పారు. జానపదులు. ఇలాంటి పొడుపు కథలు వ్యక్తిలో జిజ్ఞాసను తట్టి లేపుతాయి.

ఉదాహరణకు కొన్ని ....

"మిద్దె మీద మిరపచెట్టునీకే కాని నాకు కనపడదు" – (బొట్టు)

"గట్టుమీద పోరడు ముట్టంగనే ఏడుస్తడు" – (ఉప్పు)

– ఇలాంటివి ఇంకా ఎన్నో ఉన్నాయి.

జానపద సాహిత్యం మానవుని మూలాలను, జ్ఞానసంపదను పరిచయం చేస్తుంది. జానపదులు 'జ్ఞాన పదులు'గా ఎదిగిన తీరును తెలియచేస్తుంది. జోలపాటలు, లాలి పాటలు, బతుకమ్మ పాటలు, వెన్నెల పదములు, తుమ్మెద పదములు, సామెతలు, పొడుపుకథలు, వీరగాథలు మొదలైనవి జానపదుల నిధి నిక్షేపాలు, లిఖిత సాహిత్యానికి సమాంతరంగా జానపద సాహిత్యాన్ని కూడా అధ్యయనం చేయాలి.

మనిషిని మళ్ళీ ప్రకృతిలోకి వెళ్ళామన్నాడు సోక్రటీసు జానపద విజ్ఞాన వేత్తలు మనిషిని తమ మూలాల్లోకి వెళ్ళమంటారు. అందుకు ఒకటే మార్గం ఉంది. అది జానపద సాహిత్య అధ్యయనం మాత్రమే అన్ని శాస్త్రాలను అధ్యయనం చేసినట్లే జానపద సాహిత్యాన్ని అధ్యయనం చేయాలి. అప్పుడే మనిషి పరిపూర్ణుడవుతాడు.

## సంగ్రహ సమాధాన ప్రశ్నలు

**1. జానపద సాహిత్యంలో గేయశాఖ తీరు తెన్నులను వివరించండి?**

**జవాబు:**

జానపద సాహిత్యంలో విశిష్టమైన శాఖ గేయశాఖ. గేయానికి పాట, గీతం, పదం అనే పర్యాయ పదాలు ఉన్నాయి. జానపదులు తమకు ఆనందం, బాధ కలిగినపుడు లయాత్మకంగా వ్యక్తం చేయడానికి తీసిన కూని రాగమే గేయంగా మారింది.పాట ఎప్పుడు పుట్టిందో గాని అది పుట్టింది జానపదుల నుంచే. పనిలో, ప్రయాణంలో ఆటలో అన్నింటా, అన్ని పనుల్లో జానపదులు పాటను సృష్టించారు. శ్రోతలను రంజింప జేసే పాట మొదట ఆకలి, అవసరం నుంచి పుట్టినా తర్వాత వినోదానికి, విజ్ఞానానికి నిలయమైంది. జననం నుంచి మరణం వరకు అన్ని సందర్భాలకూ తగిన పాటలున్నాయి.

గేయాలు స్థూలంగా రెండు రకాలు 1) కథా సహిత గేయాలు 2) కథా రహిత గేయాలు. కథా సహిత గేయాల్లో శ్రామిక స్త్రీల గేయాలు, వృత్తి సంబంధిత గేయాలు ఉన్నాయి. స్త్రీల పాటల్లో పౌరాణిక గాథలు, సామాజిక ఇతి వృత్తాలు ఉంటే వృత్తి సంబంధిత గేయాల్లో వీర, అద్భుత, చారిత్రక, మత సంబంధ గాథలున్నాయి. కథారహిత గేయాల్లో స్త్రీల పాటలు, పారమార్థిక కుటుంబ సంబంధ గేయాలు ఉంటాయి.

కథాసహిత గేయాలకు పల్నాటి కథ, బొబ్బిలి కథ, కాటమరాజు కథ, సన్యాసమ్మ కథ, కాకమ్మ కథ, సీతమ్మ కథ, సర్దార్ సర్వాయి పాపన్న కథ, బీరప్ప కథ మొIIనవి ప్రముఖంగా చెప్పుకోవచ్చు. చారిత్రక గేయాలకు జానపద సాహిత్యంలో ప్రముఖ స్థానం ఉన్నది. ఇవి వినసొంపుగా ఉండటమే కాకుండా చరిత్రను కథాకతనంలో చక్కగా తెలియజేస్తాయి. సర్వాయి పాపన్న శక్తియుక్తులను, మాతృభక్తిని తెలియజేస్తూ ....

వస్తాడె తాను సర్వాయి పాపడు
తల్లి కొలువుకు వడిగా వెళ్ళేను
తల్లికి దండము బెట్టి నిలిచెను.....

అంటూ పాడుకునే గీతం నేటి ప్రజలకు సైతం ధీరత్వాన్ని పంచుతుంది.

కతా రహిత గేయాల్లో .....
ఒక్కేసి పువ్వేసి చందమామ
ఒక్క జాములాయె సందమామ
సూరుడొచ్చె యాల్లయే సందమామ
శివుడు రాకపాయె సందమామ

వంటి బతుకమ్మ పాటలుంటాయి. ఈ పాటలో పారమార్థిక భావన నిగూఢంగా ఉంటుంది. ప్రత్యక్షంగా కనిపించే పూలు, ఆకాశంలో కనిపించే చంద్రుడు, అభౌతిక రూపంలో వ్యాపించి ఉన్న శివుడిని కొలుచుకుంటూ పాట సాగడం విశేషం.



Rahul Publications

**2. జానపద సాహిత్యంలో దృశ్యశాఖలోని వివిధ రూపాలను వర్ణించండి?**

**జవాబు:**

జానపదుల ప్రదర్శనల కళలు ఈ శాఖలోనికి వస్తాయి. దృశ్య, శ్రవణ వికాసాన్ని కలిగించేది దృశ్యశాఖ. ఇది జానపదుల సంస్కృతిని ఆటపాటలను, వినోదాన్ని, సృజనను తెలియచేస్తుంది. సినిమా, టివి, రేడియోలు లేనప్పుడు మానవుడికి వినోదాన్ని అందించింది ప్రదర్శనకళలే. పూర్వం వీణ వంటి వాద్య పరికరాల సంగీతం, శాస్త్రీయ నృత్యాల సందడి కేవలం రాజుల ఆస్థానాల్లో, దొరల గడీల్లో మాత్రమే ఉండేది. పేద ప్రజల వినోదం మాత్రం ఈ జానపద కళలే. ఇవి రెండు రకాలు. 1) మానవుడు స్వయంగా ప్రదర్శించేవి 2) మానవుడు ప్రదర్శింపజేసేవి.

పగటి వేషాలు, వీధినాటకాలు, యక్షగానాలు, బుర్ర కథలు, హరిదాసుల కథలు, కోలాటం, బతుకమ్మ ఆట, తప్పెట గుళ్ళు, పులివేషాలు, గుస్సాడి, ధింసా, లంబాడీ వంటివి మానవుడు స్వయంగా ప్రదర్శించే కళలు. తోలు బొమ్మలాట, గంగిరెద్దులాట, కోతులు, పాములు, ఎలుగుబంటి వంటి వాటిని ఆడించడం, మానవుడు ఇతర సాధనాలు, జంతువులతో ప్రదర్శింపజేయడంలోకి వస్తాయి.

**యక్షగానం :** యక్షగానం తెలుగునాట పుట్టి బాగా ప్రచారంలో ఉన్న కళారూపం. యక్షులనే పిలువబడే జక్కులవారు ఈ కళను ప్రదర్శిస్తారు. ఈ కళ గేయం, వచనం, ప్రదర్శన అనే మూడింటి ప్రదర్శన కళగా ఉంటుంది. ఈ ప్రదర్శనలో పురంధ్రీ పాత్ర చాలా విశేషంగా ఆకట్టుకుంటుంది. బిందు కళాకారులు కూడా తమదైన శైలిలో యక్షగానాన్ని ప్రదర్శిస్తున్నారు.

**ఒగ్గు కథ :** ఒగ్గు కథ తెలంగాణ కళారూపాల్లోని ఓ ప్రసిద్ధ జానపద కళ. 'ఒగ్గు' అనగా శివుని చేతిలోని ఢమరుకం. ఒగ్గు కథాగానాన్ని గొల్ల కురుమలు గానం చేస్తూ ప్రదర్శిస్తారు. వీరిని 'ఒగ్గోళ్ళు' అంటారు. వీరిలో ఒక ప్రధాన కళాకారుడు, ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువమంది వంతకులు ఉంటారు. తమ మూలపురుషుడైన బీరప్ప, మల్లన్నల శూరత్వాన్ని వీరు కథలుగా చెబుతారు. ప్రదర్శన మధ్యలో ఆడవేషం వేసుకున్న కళాకారులు ప్రేక్షకులను అలరిస్తారు. డోలు, తాళం, కంజీర వంటి వాయిద్యాలు ఈ కథాగానానికి సంగీతాన్ని అందిస్తాయి. ఒగ్గోళ్ళు తమకు ఎల్లమ్మ ప్రసాదించింది అని చెప్పుకునే గవ్వలహారాన్ని ధరిస్తారు. ఇప్పటి ఒగ్గు కళాకారులు సామాజిక సమస్యలపై ప్రదర్శనలు ఇస్తున్నారు.

**తోలు బొమ్మలాట :** తోలుతో చేసిన బొమ్మలకు దారాలు కట్టి, వాటిని ఆటకు తగ్గట్టు లయబద్ధంగా పాట పాడుతూ ఆడించేది తోలు బొమ్మలాట. తెర వెనుక గాయకులు సంభాషణలు చెపితే, వాద్యకారులు సంగీతం అందిస్తారు. వీరి ప్రదర్శనల్లో మహాభారత, రామాయణ ఘట్టాలతో పాటు గుణ సుందరి వివాహ ఘట్టం, రేణుక ఎల్లమ్మ త్యాగం వంటివి పదర్శిస్తారు.

**గంగిరెద్దులాట :** సంక్రాంతి పండుగ వేళ తెలుగు ప్రాంతాలలో అందమైన బట్టలతో, గంటలతో, మువ్వలతో గంగిరెద్దులను అలంకరించి ఊరూరా తిరుగుతూ ఆడించే ఆట గంగిరెద్దులాట. గంగిరెద్దులు తమ యజమాని చెప్పినట్టు రెండు కాళ్ళు వంచి నమస్కారం చేయడం, రెండు కాళ్ళపై నిలబడడం వంటి విన్యాసాలు చేస్తాయి. ఇవి జంతువుల చేత ప్రదర్శింపబడే కళలకు ఉదాహరణ.

**3. జానపద సాహిత్యంలో సామెతల ప్రాధాన్యాన్ని వివరించండి?**

**జవాబు:**

వచన శాఖలో మరో ప్రధానమైన అంశం సామెతలు "అనంతమైన జీవన సారాన్ని అతికొద్ది అక్షరాలలో నింపి సందర్భాన్ని సందేశంగా మార్చేది సామెత". జనులకు సందేశాన్ని, హాస్యం తోడుగా చేసుకున్న వ్యంగ్యాన్ని, లోకానుభవాన్ని సామెత అందిస్తుంది. 'సామెత లేని మాట ఆమెత లేని ఇల్లు వంటిది' అన్నారు పెద్దలు. సామెత 'సామ్యత' అనే పదం నుండి ఏర్పడింది. 'సామ్యత' అంటే 'పోలిక' అని అర్థం. సామెతను ఆంగ్లంలో 'Proverb', హిందీలో 'కహావత్', కన్నడలో 'గాదె', తమిళంలో 'పళమొలి', మలయాళంలో 'పళించోల్' అంటారు. తెలుగులో సామెతకు 'నానుడి, లోకోక్తి, శాస్త్రం, జనశ్రుతి' అనే అర్థాలున్నాయి. సామెతపదం 15వ శతాబ్దంలో వరాహపురాణంలో తొలిసారిగా ప్రయోగించారు. సామెత నాలుగు లక్షణాలతో ఉంది. అవి 1. సరళత, 2. సరసత, 3. సహజత, 4. సంక్షిప్తత.

Rahul Publications

జానపదులు వాడే సామెతలు దేశకాల పరిస్థితులకు అద్దం పడుతాయి.సామెతల్లో రాజకీయ, సామాజిక, ఆర్థిక, వ్యవసాయ పరిస్థితులు కనపడతాయి. సామెత సంక్షిప్తంగా, విషయం ఎదుటి వ్యక్తి హృదయానికి తాకేట్లు ఉంటుంది.

సామెత దానం చేయని చేయి కాయలు కాయని చెట్టు ఒకటే" అనేది ఓ సామెత. మనిషికి జాలి, దయ ఉండాలని, సాటి మనిషికి అవసరమైనప్పుడు సాయం చేయాలని ఈ సామెతకు అర్థం. ఏ విధంగానైతే కాయలు కాయని చెట్టును ఎవరూ గుర్తించరో అదే విధంగా దానగుణం లేనివారిని సమాజం గుర్తించదు.

**సామెత :** "ఏడ్చేవాడికి ఎడమ ప్రక్కన, కుట్టేవాడికి కుడి ప్రక్కన కూర్చోరాదు". ఇది లోకానుభవాన్ని చెప్తుంది. ఏడ్చేవానికి ఎడమ పక్కన కూర్చుంటే ఎడమ చేత్తో ముక్కుచీది చీమిడి మన మీద వేస్తాడని, కుట్టే వాడికి కుడి పక్కన కూర్చుంటే ఆ సూది మనకు గుచ్చుకుంటుందని ఈ సామెతను అటు హితోక్తిని, ఇటు హాస్యాన్ని మేళవిస్తూ అల్లడం జరిగింది. 'ఉన్నమాట చెప్పరాదు ఊళ్ళో ఉండరాదు", "అయినోళ్ళకి ఆకుల్లో, కానోళ్ళకి కంచంలో" లాంటివి మరికొన్ని సామెతలు.

**సామెత :** "మన దీపమని ముద్దాడితే మూతి కాలకుండా ఉంటుందా!" ఈ సామెత మానవ సంబంధాలు ఎంతవరకు హద్దుల్లో ఉండాలో తెలుపుతుంది. అయిన వారు, బంధువులు, తెలిసిన వారు అందరితో ఎంత చనువు ఉన్నా మన హద్దుల్లో ఉండాలి కానీ హద్దులు మీరకూడదు. దీపం వెలుగిస్తుంది. ఆ వెలుగు ఉపయోగించుకొని పనులు చక్క దిద్దుకోవాలి కాని దానిని దగ్గరకు తీసుకొని కాల్చుకోకూడదు. మన మంచి కోరే వారిని, సహాయం చేసేవారి సహాయాన్ని తీసుకుని పైకి ఎదగాలే కాని వారికి కోపం తెప్పించకూడదు. ఒక వస్తువును సరైన విధంగా ఉపయోగించు కుంటే చక్కని ఫలితం వస్తుంది. లేకుంటే మొదటికే మోసం వస్తుంది.

### 4. జానపద సాహిత్యంలో పొడుపు కథల ప్రత్యేకతను తెలపండి?

**జవాబు:**

పొడుపు కథలు విజ్ఞానాన్ని, వినోదాన్ని పంచుతూ ఆలోచనకు పదును పెడతాయి. ఇవి మనిషిలో శోధనా సామర్థ్యాన్ని రేకెత్తించి అతనిలో జిజ్ఞాసకు కారణమవుతుంది.

'పొడుపు' అంటే 'ఉదయం' వ్యక్తిలో జ్ఞానానికి ఉదయాన్ని కలిగించే ప్రక్రియ కాబట్టి 'పొడుపు కథ' అంటారు.

పొడుపు కథకు శాస్త్రం, తట్టు, ఇచ్చుకథ, మారుకత, విప్పుకథ, విచ్చుకథ, అడ్డుకథ అనే పేర్లు ఉన్నాయి. దీన్ని ఆంగ్లంలో 'Riddle', ప్రాకృతంలో 'ప్రహేళి', హిందీలో 'పహేళి', తమిళంలో 'విడికత్తై', మలయాళంలో 'విడికద', కన్నడంలో 'పొగటు', 'వడగతే', బెంగాలీలో 'ప్రహేలి, పెయ్', మరాఠీలో 'ఉనాణ, ఆహాణ', గుజరాతిలో 'ఉఖానో! సింధిలో 'ఉఖాణి' అంటారు.

ఇవి మనుషులను సమస్యలను ఎదుర్కొనే విధంగా తయారు చేస్తాయి. పొడుపు కథకు 'బుద్ధి చతురత, ఆశ్చర్యత, ఆలంకారికత, హాస్య స్ఫోరకత, ప్రవృత్తి కారకత, చమత్కారికత' అనే ఆరు లక్షణాలు ఉన్నాయి. పొడుపు కథల వికాసంమహాభారతకాలంలో జరిగింది. నీతికి, ప్రకృతి రక్షణకు ధర్మానికి సంబంధించిన పొడుపు కథలు మహాభారతంలో ఉంటాయి.

**పొడుపు కథ :** "కొనా కొమ్మ మీద మిఠాయి బెల్లం, ముట్టుకోబోతే మొదటికి మోసం"

**జ :** (తేనెపట్టు)

తేనెపట్టును ఆవరించి ఉన్న తేనెటీగలు తమ తుట్టెను ముట్టుకుంటే కలిగే ప్రమాదాన్ని తెలుపుతుంది ఈ పొడుపు కథ, తేనెటీగలు తేనెపట్టును చిటారు కొమ్మలకు అమర్చి, తుట్టెను అందులోని తేనెను కాపాడుతూ ఉంటాయి. ఆ తేనె తుట్టను ఎవరైనా ముట్టుకుంటే తేనెటీగలు వెంటాడి కుడతాయి. ఈ ప్రమాదాన్ని కొంత వ్యంగ్యంతో, హాస్యంతో కూడిన మాటల్లో ఈ పొడుపు కథ ఇమిడి ఉంటుంది. ఇందులో మిఠాయి బెల్లం అంటే తనె. మొదటికే మోసం అంటే తేనెటీగల వల్ల కలిగే ప్రమాదం అని అర్థం.

**పొడుపు కథ :** "ఎర్రటి పండు మీద ఈగైనా వాలదు"

Rahul Publications

**జ :** నిప్పు

ఈ పొడుపు కథ చదవగానే ఏ ఆపిల్ పండో, దానిమ్మ పండో అనుకుంటారు. ఎరుపు రంగుల్లో ఇంకాం ఏమేం పండ్లు ఉన్నాయా అని ఆలోచిస్తారు. చాలా మంది ఇలాగే అనుకుంటారు. కాని తెలివైన వాళ్ళు భిన్నంగా ఆలోచిస్తారు.పండ్లమీద ఈగలు వాలడం సహజం. కాని ఈ పొడుపు కథలో 'పండు మీద ఈగ వాలదు' అని చెప్తుంది. ఈ కోణంలోనే ఆలోచించాలి. అప్పుడే జవాబు దొరుకుతుంది. అగ్నిని గూర్చిన అల్లిన ఈ పొడుపు కథ ఎదుటివారిలో జిజ్ఞాసను, శోధనా గుణాన్ని ప్రేరేపిస్తుంది.

**పొడుపుకథ :** " రూకలెంచలేము, చాప చుట్టలేము'

**జ :** చుక్కలు, ఆకాశం.

ఆకాశం చాపతో, చుక్కలను రూకలతో పోల్చారు. ఆకాశం ఎంతో విశాలంగా ఉండి దాని ఆది, అంతం ఎక్కడుందో మానవుడు చెప్పలేడు. ఆకాశంలో ఎన్నో నక్షత్రాలు ఉంటాయి. వాటిని వాటికి లెక్కపెట్టడం ఎవరికీ సాధ్యం కాదు. సాధ్యం కాని ఈ ప్రయత్నాన్ని కొంత హాస్యంతో, చతురతతో చెప్పారు. జానపదులు. ఇలాంటి పొడుపు కథలు వ్యక్తిలో జిజ్ఞాసను తట్టి లేపుతాయి.

ఉదాహరణకు కొన్ని ....

"మిద్దె మీద మిరపచెట్టునీకే కాని నాకు కనపడదు" – (బొట్టు)

"గట్టుమీద పోరడు ముట్టంగనే ఏడుస్తడు" – (ఉప్పు)

– ఇలాంటివి ఇంకా ఎన్నో ఉన్నాయి.

జానపద సాహిత్యం మానవుని మూలాలను, జ్ఞానసంపదను పరిచయం చేస్తుంది. జానపదులు 'జ్ఞానపదులు'గా ఎదిగిన తీరును తెలియచేస్తుంది. జోలపాటలు, లాలి పాటలు, బతుకమ్మ పాటలు, వెన్నెల పదములు, తుమ్మెద పదములు, సామెతలు, పొడుపుకథలు, వీరగాధలు మొదలైనవి జానపదుల నిధి నిక్షేపాలు, లిఖిత సాహిత్యానికి సమాంతరంగా జానపద సాహిత్యాన్ని కూడా అధ్యయనం చేయాలి.

మనిషిని మళ్ళీ ప్రకృతిలోకి వెళ్ళామన్నాడు సోక్రటీసు జానపద విజ్ఞాన వేత్తలు మనిషిని తమ మూలాల్లోకి వెళ్ళమంటారు. అందుకు ఒకటే మార్గం ఉంది. అది జానపద సాహిత్య అధ్యయనం మాత్రమే అన్ని శాస్త్రాలను అధ్యయనం చేసినట్లే జానపద సాహిత్యాన్ని అధ్యయనం చేయాలి. అప్పుడే మనిషి పరిపూర్ణుడవుతాడు.

Rahul Publications

**5. జానపద సాహిత్యం అంటే ఏమిటి? జానపద సాహిత్యం లక్షణాలు ఏమిటి?**

**జవాబు:**

జనపదం అంటే పల్లెటూరు. జనపదాల్లో నివసించేవారు, జానపదులు. వారు ప్రకృతికి చాలా దగ్గరగా ఉంటారు. ప్రకృతితో మమేకమై వారి జీవనాన్ని గడుపుతుంటారు. జానపదుల జీవన విధానాన్ని తెల్సుకోనేదే 'జానపద విజ్ఞానము'. జానపదుల సంస్కృతి సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, అలవాట్లు వస్తు వైవిధ్యం, ఆట పాటలు మొదలైన విషయాలను జానపద విజ్ఞానం అధ్యయనం చేస్తుంది.వారి జీవనం వారి మట్టితో పెను వేసుకొని ఉంటుంది. వారు చెప్పుకొనే కథలు, గాథలు, ఆటపాటలలో మట్టి పరిమళం కలిగి ఉంటాయి. మౌఖిక రూపంలో ఉండే జానపద కథలు, సామెతలు, పొడుపు కథలు, పాటల రూపంలో ఉంటాయి.

"జనానామ్ పదం జానపదమ్" అని జానపద శబ్దానికి నిర్వచనం. జనపద శబ్దాలకు దేశం, గ్రామం, పల్లె, జనులుండే తావు అని నిఘంటువు అర్థం. ఈ జానపదుల వాగ్రూప సాహిత్యాన్ని తెలియచేసేదే జానపద సాహిత్యం. జానపదుల మాటల్లో చోటు చేసుకొనే సామెతలు పొడుపు కథలు, జాతీయాలు, కథలు, గాధలు, పురాణాలు మొదలగునవి జానపద సాహిత్యంలో భాగంగా ఉంటాయి. ఈ జానపద సాహిత్యాన్ని ఉత్తర భారతంలో "గ్రామ్ సాహిత్య" అని అంటారు.

**జానపద సాహిత్య లక్షణాలు**

జానపద సాహిత్యానికి ముఖ్యంగా 5 లక్షణాలుంటాయి.

**1) అజ్ఞాత కర్తృత్వము**

జానపద సాహిత్యంలో కథను గేయాన్ని ఎవరు రాశారో మనం చెప్పలేము. కేవలం ఆ సారస్వతం మాత్రమే ప్రచారంలో ఉంటుంది.

**2) ఆశురచన**

జానపదుల మనసులోని స్పందనలను సందర్భానికి అనుగుణంగా పదాల అల్లికను 'ఆశురచన' అంటారు. పల్లె ప్రజలు పనిలో భాగంగా తమ అలసటను మరిచిపోవడానికి అప్పటికప్పుడే పాటను కట్టి పాడడం, కథను అల్లి చెప్పుకోవడం ఆశు రచనలో భాగము.

**3) మౌఖిక ప్రచారం**

జానపద సాహిత్యం లిఖిత రూపాన్ని సంతరించుకోక పోవడం వల్ల అధిక భాగం మౌఖిక రూపంలోనే లభిస్తుంది.ఒక తరం నుండి మరొక తరానికి "ముఖే ముఖే సరస్వతి" అన్నట్లు జానపథ గాధలు, సామెతలు, జాతీయాలు, మౌఖిక రూపంలోనే లభిస్తున్నాయి.

**4) నియమిత స్వరూపరాహిత్యం**

శిష్ట సాహిత్యంలో మాదిరిగా స్థిరమైన వ్యాకరణం, ఛందో నియమాలు జానపద సాహిత్యంలో ఉండవు. ఈ లక్షణాన్నే నియమిత స్వరూపరాహిత్యం అంటారు. జానపదుల భానపదుల భావాలకనుగుణంగా సాహిత్యం ఉంటుంది.

**5) అనిర్ణీత రచనాకాలం**

జానపద సాహిత్యం పుట్టుక చెప్పలేం. మానవ వికాస పరిణామంలో జానపదులు తమ సంస్కృతిని, ఆచార వ్యవహారాలకు సంబంధించిన విజ్ఞానాన్ని పాటు, కథల రూపంలో తెలియచెప్పారు. అవి పుట్టిన కాలాన్ని నిర్ణయించలేము.

Rahul Publications

## వ్యాసరూప సమాధాన ప్రశ్నలు

**1. జానపదం సాహిత్యం అనగా నేమి? తెలుగులోని జానపద సాహిత్యం విభాగాలను సోదాహరణంగా వివరించండి?**

**జవాబు:**

**జానపదం సాహిత్యం**

"జనానామ్ పదమ్ జానపదమ్' అని జానపద శబ్దానికి నిర్వచనం చెప్పారు. జానపద శబ్దం జాతి, ప్రజల, విషయపరంగా ప్రయోగించబడిందని 'యజ్ఞవల్కలం లో కలదు. జనపద, జానపద శబ్దాలను దేశం, గ్రామం, పల్లె, జనులుండే తావు అని వివిధ నిఘంటువులు నిర్వచించాయి.

జానపదుల సంస్కృతీ వైభవాన్ని గురించి ఎర్రన, అల్లసాని పెద్దన, తెనాలి రామకృష్ణుడు మొదలైన కవులు తమ సాహిత్యంలో ప్రస్తావించారు.

ఎర్రన భారతంలో అరణ్యపర్వంలో 'జానపదుల్ పురీజనులు సంతసముం బ్రమదం బెలర్పనీదైన శుభోదయం హృదయంబుల గోరుచున్న వారు' అని జానపదులను 'పల్లె ప్రజలు, పురజనులనే అర్థంలో సంభోదించాడు. ఎర్రన జానపదులను కేవలం పల్లెలకే పరిమితం చేయకుండా పట్టణాలలోను వీరి ఉనికిని తెలియజేశాడు. పల్లీయులు, జానపదులు ఎక్కడుంటే అక్కడ జానపదత్వం ఉంటుంది. అల్లసాని పెద్దన 'దేశం' అనే అర్థంలో జానపద శబ్దాన్ని ప్రయోగించాడు. తెనాలి రామకృష్ణకవి 'పాండురంగ మహత్యం'లో

'జానపదగ్రామి' అన్న మాటను ప్రయోగించాడు. దీన్ని బట్టి జానపదుల ఉనికి, జానపద పద ప్రయోగం లిఖిత సాహిత్యంలో ముందు నుంచే ఉన్నదని అర్థమవుతుంది.

జానపదుల వాక్కు నుండి వచ్చిన సాహిత్యాన్ని 'జానపద సాహిత్యం' అంటారు. జానపదుల మాటల్లో ఉండే సామెతలు, పొడుపు కథలు, జాతీయాలు, పదబంధాలు, కథలు, ఐతిహ్యాలు, గాథలు, పురాణాలు, గేయాలు మొదలైనవి జానపద సాహిత్యంలో భాగంగా ఉంటాయి.

'జానపదుల ఆధ్యాత్మిక, ఆది భౌతిక భావ వ్యాప్తికి లక్ష్మీభూతమైంది జానపద సారస్వతం' అంటాడు బిరుద రాజు రామరాజు. ఇది మౌఖిక ప్రచారం ద్వారా ఒక తరం నుంచి మరో తరానికి వారసత్వంగా సంక్రమిస్తుంది. 'Folle Literature, oral Literature, Unwritten Literature' అనే ఆంగ్లపదాలకు 'జానపద సాహిత్యం' అనే తెలుగు మాటను బిరుదరాజు రామరాజు, నాయని కృష్ణకుమారి, ఆర్.వి.యస్ సుందరం, తంగిరాల వెంటక సుబ్బారావు, రఘుమారెడ్డిలు ఉపయోగించారు. జానపద సాహిత్యాన్ని ఉత్తర భారతీయులు 'గ్రామ్ సాహిత్య' అని, లోక్ సాహిత్య' అని, కన్నడంలో 'జనపద సాహిత్య' అని వ్యవహరిస్తున్నారు.

**జానపద సాహిత్య వర్గీకరణ**

జానపద సాహిత్యం 3 భాగాలు. దీనిని బిరుద రాజు రామరాజు, నాయని కృష్ణకుమారి, తంగిరాల వెంకట సుబ్బారావు మొదలైన వారు శాస్త్రీయంగా విభజించారు.

1) గేయశాఖ

2) వచన శాఖ

3) దృశ్య శాఖ

ఆర్.వి.యస్ సుందరం ప్రకారం జానపద సాహిత్యం 4 రకాలు. అవి

1) జానపద కవిత్వం

2) గద్య ఆక్యానాలు

3) సామెతలు

4) పొడుపు కథలు. వీటిలో సామెతలు, పొడుపుకథలు ప్రత్యేకమైనవి.

Rahul Publications

**1) గేయశాఖ**

జానపద సాహిత్యంలో విశిష్టమైన శాఖ గేయశాఖ. గేయానికి పాట, గీతం, పదం అనే పర్యాయ పదాలు ఉన్నాయి. జానపదులు తమకు ఆనందం, బాధ కలిగినపుడు లయాత్మకంగా వ్యక్తం చేయడానికి తీసిన కూని రాగమే గేయంగా మారింది.పాట ఎప్పుడు పుట్టిందో గాని అది పుట్టింది జానపదుల నుంచే. పనిలో, ప్రయాణంలో ఆటలో అన్నింటా, అన్ని పనుల్లో జానపదులు పాటను సృష్టించారు. శ్రోతలను రంజింప జేసే పాట మొదట ఆకలి, అవసరం నుంచి పుట్టినా తర్వాత వినోదానికి, విజ్ఞానానికి నిలయమైంది. జననం నుంచి మరణం వరకు అన్ని సందర్భాలకూ తగిన పాటలున్నాయి.

గేయాలు స్థూలంగా రెండు రకాలు 1) కథా సహిత గేయాలు 2) కథా రహిత గేయాలు. కథా సహిత గేయాల్లో శ్రామిక స్త్రీల గేయాలు, వృత్తి సంబంధిత గేయాలు ఉన్నాయి. స్త్రీల పాటల్లో పౌరాణిక గాథలు, సామాజిక ఇతి వృత్తాలు ఉంటే వృత్తి సంబంధిత గేయాల్లో వీర, అద్భుత, చారిత్రక, మత సంబంధ గాథలున్నాయి. కథారహిత గేయాల్లో స్త్రీలపాటలు, పారమార్థిక కుటుంబ సంబంధ గేయాలు ఉంటాయి.

కథాసహిత గేయాలకు పల్నాటి కథ, బొబ్బిలి కథ, కాటమరాజు కథ, సన్యాసమ్మ కథ, కాకమ్మ కథ, సీతమ్మ కథ, సర్దార్ సర్వాయి పాపన్న కథ, బీరప్ప కథ మొ॥నవి ప్రముఖంగా చెప్పుకోవచ్చు. చారిత్రక గేయాలకు జానపద సాహిత్యంలో ప్రముఖ స్థానం ఉన్నది. ఇవి వినసొంపుగా ఉండటమే కాకుండా చరిత్రను కథాకతనంలో చక్కగా తెలియజేస్తాయి. సర్వాయి పాపన్న శక్తియుక్తులను, మాతృభక్తిని తెలియజేస్తూ ....

వస్తాడె తాను సర్వాయి పాపడు

తల్లి కొలువుకు వడిగా వెళ్ళేను

తల్లికి దండము బెట్టి నిలిచెను.....

అంటూ పాడుకునే గీతం నేటి ప్రజలకు సైతం ధీరత్వాన్ని పంచుతుంది.

కతా రహిత గేయాల్లో .....

ఒక్కేసి పువ్వేసి చందమామ

ఒక్క జాములాయె సందమామ

సూరుడొచ్చె యాల్లయే సందమామ

శివుడు రాకపాయె సందమామ

వంటి బతుకమ్మ పాటలుంటాయి. ఈ పాటలో పారమార్థిక భావన నిగూఢంగా ఉంటుంది. ప్రత్యక్షంగా కనిపించే పూలు, ఆకాశంలో కనిపించే చంద్రుడు, అభౌతిక రూపంలో వ్యాపించి ఉన్న శివుడిని కొలుచుకుంటూ పాట సాగడం విశేషం.

**2) దృశ్యశాఖ**

జానపదుల ప్రదర్శనల కళలు ఈ శాఖలోనికి వస్తాయి. దృశ్య, శ్రవణ వికాసాన్ని కలిగించేది దృశ్యశాఖ. ఇది జానపదుల సంస్కృతిని ఆటపాటలను, వినోదాన్ని, సృజనను తెలియచేస్తుంది. సినిమా, టివి, రేడియోలు లేనప్పుడు మానవుడికి వినోదాన్ని అందించింది ప్రదర్శనకళలే. పూర్వం వీణ వంటి వాద్య పరికరాల సంగీతం, శాస్త్రీయ నృత్యాల సందడి కేవలం రాజుల ఆస్థానాల్లో, దొరల గడీల్లో మాత్రమే ఉండేది. పేద ప్రజల వినోదం మాత్రం ఈ జానపద కళలే. ఇవి రెండు రకాలు. 1) మానవుడు స్వయంగా ప్రదర్శించేవి 2) మానవుడు ప్రదర్శింపజేసేవి.

పగటి వేషాలు, వీధినాటకాలు, యక్షగానాలు, బుర్ర కథలు, హరిదాసుల కథలు, కోలాటం, బతుకమ్మ ఆట, తప్పెట గుళ్ళు, పులివేషాలు, గుస్సాడి, ధింసా, లంబాడీ వంటివి మానవుడు స్వయంగా ప్రదర్శించే కళలు. తోలు బొమ్మలాట, గంగిరెద్దులాట, కోతులు, పాములు, ఎలుగుబంటి వంటి వాటిని ఆడించడం, మానవుడు ఇతర సాధనాలు, జంతువులతో ప్రదర్శింపజేయడంలోకి వస్తాయి.

**యక్షగానం :** యక్షగానం తెలుగునాట పుట్టి బాగా ప్రచారంలో ఉన్న కళారూపం. యక్షులనే పిలువబడే జక్కులవారు ఈ కళను ప్రదర్శిస్తారు. ఈ కళ గేయం, వచనం, ప్రదర్శన అనే మూడింటి ప్రదర్శన కళగా ఉంటుంది. ఈ ప్రదర్శనలో పురంధ్రీ పాత్ర చాలా విశేషంగా ఆకట్టుకుంటుంది. బిందు కళాకారులు కూడా తమదైన శైలిలో యక్షగానాన్ని ప్రదర్శిస్తున్నారు.

**ఒగ్గు కథ :** ఒగ్గు కథ తెలంగాణ కళారూపాల్లోని ఓ ప్రసిద్ధ జానపద కళ. 'ఒగ్గు' అనగా శివుని చేతిలోని ఢమరుకం. ఒగ్గు కథాగానాన్ని గొల్ల కురుమలు గానం చేస్తూ ప్రదర్శిస్తారు. వీరిని 'ఒగ్గోళ్ళు' అంటారు. వీరిలో ఒక ప్రధాన కళాకారుడు, ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువమంది వంతకులు ఉంటారు. తమ మూలపురుషుడైన బీరప్ప, మల్లన్నల శూరత్వాన్ని వీరు కథలుగా చెబుతారు. ప్రదర్శన మధ్యలో ఆడవేషం వేసుకున్న కళాకారులు ప్రేక్షకులను అలరిస్తారు. డోలు, తాళం, కంజీర వంటి వాయిద్యాలు ఈ కథాగానానికి సంగీతాన్ని అందిస్తాయి. ఒగ్గోళ్ళు తమకు ఎల్లమ్మ ప్రసాదించింది అని చెప్పుకునే గవ్వలహారాన్ని ధరిస్తారు. ఇప్పటి ఒగ్గు కళాకారులు సామాజిక సమస్యలపై ప్రదర్శనలు ఇస్తున్నారు.

**తోలు బొమ్మలాట :** తోలుతో చేసిన బొమ్మలకు దారాలు కట్టి, వాటిని ఆటకు తగ్గట్టు లయబద్ధంగా పాట పాడుతూ ఆడించేది తోలు బొమ్మలాట. తెర వెనుక గాయకులు సంభాషణలు చెపితే, వాద్యకారులు సంగీతం అందిస్తారు. వీరి ప్రదర్శనల్లో మహాభారత, రామాయణ ఘట్టాలతో పాటు గుణ సుందరి వివాహ ఘట్టం, రేణుక ఎల్లమ్మ త్యాగం వంటివి పదర్శిస్తారు.

**గంగిరెద్దులాట :** సంక్రాంతి పండుగ వేళ తెలుగు ప్రాంతాలలో అందమైన బట్టలతో, గంటలతో, మువ్వలతో గంగిరెద్దులను అలంకరించి ఊరూరా తిరుగుతూ ఆడించే ఆట గంగిరెద్దులాట. గంగిరెద్దులు తమ యజమాని చెప్పినట్టు రెండు కాళ్ళు వంచి నమస్కారం చేయడం, రెండు కాళ్ళపై నిలబడడం వంటి విన్యాసాలు చేస్తాయి. ఇవి జంతువుల చేత ప్రదర్శింపబడే కళలకు ఉదాహరణ.

**3) వచన శాఖ**

జానపదుల నిత్య జీవితంలో చెప్పుకొనే గేయరహితాలైన కథలు, సామెతలు, పొడుపు కథలు, జాతీయాలు, పలుకుబడులు, పదబంధాలే కాక, కథాసహితాలైన నీతి, అద్భుత, వీరగాథా సాహిత్యమంతా వచన శాఖలో చేరుతుంది. సామెతలు, పొడుపు కథలు సామాజిక పరిస్థితులకు అద్దం పడతాయి. ఈ వచన శాఖలోని కథా భాగంలోని కథలు వింతలు, విశేషాలుమంత్రాలు, తంత్రాలు, అద్భుతాలతో అలౌకికమైన పాత్రలతో పిల్లలను ఆకర్షిస్తూ ఆసక్తిని కలుగజేస్తాయి. ఈ కథల్లో జంతువులు, పక్షుల మానవులు పాత్రలుగా ఉండి నైతిక విలువలను బోధిస్తాయి. జానపదుల అనుభవాలు, వారి కాలంలో ప్రజల కోసం పోరాడి, అమరులైన వారి త్యాగాలను కథలుగా చెప్పుకుంటారు. సమ్మక్క సారక్క కథ, సర్వాయి పాపన్న, లంబాడి రామన్న, పండగ సాయన్న వంటి వీరుల కథలు ఇందులో ఉంటాయి.యుక్తిని, అనుబంధాలను గుర్తు చేసే నీతి నీతి కథలు జానపద కథల్లో కనిపిస్తాయి.

అ) **కథ :** అన్నదమ్ములు – ఒకే పెళ్ళి కథ

ఏడుగురు అన్నదమ్ములు ఒక నది ఒడ్డున గల అడవికి దగ్గరగా నివసిస్తుంటారు. బ్రహ్మచారులైన వారి దగ్గరకు ఒక స్త్రీ వచ్చి, తాను అడవిలో దారి తప్పిపోయానని, ఆశ్రయమివ్వమని అడుగుతుంది. వారు ఆశ్రయం ఇచ్చాక కొన్నాళ్ళకు తనని ఇంటికి తోలి రమ్మంటుంది. తాను ఒంటరిగా ఇంటికి వెళితే 'ఇన్నాళ్ళు ఎక్కడికి వెళ్ళావు' అని తన వాళ్ళు తిడతారని' అందువల్ల 'మీలో ఒకరిని పెళ్ళాడుతా' అంటుంది. అన్నదమ్ముల్లో పెద్దవాడు ఆమెను పెళ్ళి చేసుకుని అడవి గుండా ఆమె ఇంటికి ప్రయాణమవుతాడు. దారిలో వాగు దాటేటప్పుడు ఆమె దయ్యంగా మారి అతడ్ని తినేస్తుంది. కొన్నాళ్ళకు మళ్ళీ యువకుల దగ్గరకు వచ్చి మీ సోదరుడు అలిగి మా ఇంటి వద్దే ఉన్నాడని చెప్పి, కొన్నాళ్ళు అక్కడ ఉండి మళ్ళీ తనను అడవి దాటించమంటుంది. అలా మరో ముగ్గురు యువకులను తినేస్తుంది. ఆఖరి వాడు నదిలో ముఖం కడుక్కుంటూ ఆమె ప్రతిబింబాన్ని నీటిలో చూసి ఆమె దయ్యమని పసిగట్టి పారిపోతాడు. విషయం ఊరివారందరికి చెప్పి ఆ దయ్యాన్ని తరిమి కొడతాడు. తన అన్నదమ్ములను తిరిగి బ్రతికించుకుంటాడు.

ఈ కథలో యుక్తితో అపాయాన్ని గుర్తించడం, దయ్యం మానవ రూపంలో రావడం వంటివి ఆసక్తికి కారణమవుతాయి.

ఆ) **సామెతలు :** వచన శాఖలో మరో ప్రధానమైన అంశం సామెతలు "అనంతమైన జీవన సారాన్ని అతికొద్ది అక్షరాలలో నింపి సందర్భాన్ని సందేశంగా మార్చేది సామెత". జనులకు సందేశాన్ని, హాస్యం తోడుగా చేసుకున్న వ్యంగ్యాన్ని, లోకానుభవాన్ని సామెత అందిస్తుంది. 'సామెత లేని మాట ఆమెత లేని ఇల్లు వంటిది' అన్నారు పెద్దలు. సామెత 'సామ్యత' అనే పదం నుండి ఏర్పడింది. 'సామ్యత' అంటే 'పోలిక' అని అర్థం. సామెతను ఆంగ్లంలో 'Proverb', హిందీలో 'కహావత్', కన్నడలో 'గాదె', తమిళంలో 'పళమొలి', మలయాళంలో 'పళించోల్' అంటారు. తెలుగులో సామెతకు 'నానుడి, లోకోక్తి, శాస్త్రం, జనశ్రుతి' అనే అర్థాలున్నాయి. సామెతపదం 15వ శతాబ్దంలో వరాహపురాణంలో తొలిసారిగా ప్రయోగించారు. సామెత నాలుగు లక్షణాలతో ఉంది. అవి 1. సరళత, 2. సరసత, 3. సహజత, 4. సంక్షిప్తత.

జానపదులు వాడే సామెతలు దేశకాల పరిస్థితులకు అద్దం పడుతాయి.సామెతల్లో రాజకీయ, సామాజిక, ఆర్థిక, వ్యవసాయ పరిస్థితులు కనపడతాయి. సామెత సంక్షిప్తంగా, విషయం ఎదుటి వ్యక్తి హృదయానికి తాకేట్లు ఉంటుంది.

సామెత దానం చేయని చేయి కాయలు కాయని చెట్టు ఒకటే" అనేది ఓ సామెత. మనిషికి జాలి, దయ ఉండాలని, సాటి మనిషికి అవసరమైనప్పుడు సాయం చేయాలని ఈ సామెతకు అర్థం. ఏ విధంగానైతే కాయలు కాయని చెట్టును ఎవరూ గుర్తించరో అదే విధంగా దానగుణం లేనివారిని సమాజం గుర్తించదు.

Rahul Publications

**సామెత :** "ఏడ్చేవాడికి ఎడమ ప్రక్కన, కుట్టేవాడికి కుడి ప్రక్కన కూర్చోరాదు". ఇది లోకానుభవాన్ని చెప్తుంది. ఏడ్చేవానికి ఎడమ పక్కన కూర్చుంటే ఎడమ చేత్తో ముక్కుచీది చీమిడి మన మీద వేస్తాడని, కుట్టే వాడికి కుడి పక్కన కూర్చుంటే ఆ సూది మనకు గుచ్చుకుంటుందని ఈ సామెతను అటు హితోక్తిని, ఇటు హాస్యాన్ని మేళవిస్తూ అల్లడం జరిగింది. 'ఉన్నమాట చెప్పరాదు ఊళ్ళో ఉండరాదు", "అయినోళ్ళకి ఆకుల్లో, కానోళ్ళకి కంచంలో" లాంటివి మరికొన్ని సామెతలు.

**సామెత :** "మన దీపమని ముద్దాడితే మూతి కాలకుండా ఉంటుందా!" ఈ సామెత మానవ సంబంధాలు ఎంతవరకు హద్దుల్లో ఉండాలో తెలుపుతుంది. అయిన వారు, బంధువులు, తెలిసిన వారు అందరితో ఎంత చనువు ఉన్నా మన హద్దుల్లో ఉండాలి కానీ హద్దులు మీరకూడదు. దీపం వెలుగిస్తుంది. ఆ వెలుగు ఉపయోగించుకొని పనులు చక్క దిద్దుకోవాలి కాని దానిని దగ్గరకు తీసుకొని కాల్చుకోకూడదు. మన మంచి కోరే వారిని, సహాయం చేసేవారి సహాయాన్ని తీసుకుని పైకి ఎదగాలే కాని వారికి కోపం తెప్పించకూడదు. ఒక వస్తువును సరైన విధంగా ఉపయోగించు కుంటే చక్కని ఫలితం వస్తుంది. లేకుంటే మొదటికే మోసం వస్తుంది.

**ఇ) పొడుపు కథ**

పొడుపు కథలు విజ్ఞానాన్ని, వినోదాన్ని పంచుతూ ఆలోచనకు పదును పెడతాయి. ఇవి మనిషిలో శోధనా సామర్థ్యాన్ని రేకెత్తించి అతనిలో జిజ్ఞాసకు కారణమవుతుంది.

'పొడుపు' అంటే 'ఉదయం' వ్యక్తిలో జ్ఞానానికి ఉదయాన్ని కలిగించే ప్రక్రియ కాబట్టి 'పొడుపు కథ' అంటారు.

పొడుపు కథకు శాస్త్రం, తట్టు, ఇచ్చుకథ, మారుకత, విప్పుకథ, విచ్చుకథ, అడ్డుకథ అనే పేర్లు ఉన్నాయి. దీన్ని ఆంగ్లంలో 'Riddle', ప్రాకృతంలో 'ప్రహేళి', హిందీలో 'పహేళి', తమిళంలో 'విడికత్తె', మలయాళంలో 'విడికద', కన్నడంలో 'పొగటు', 'వడగతే', బెంగాలీలో 'ప్రహేలి, పెయ్', మరాఠీలో 'ఉనాణ, ఆహాణ', గుజరాతిలో 'ఉఖానో! సింధిలో 'ఉఖాణి' అంటారు.

ఇవి మనుషులను సమస్యలను ఎదుర్కొనే విధంగా తయారు చేస్తాయి. పొడుపు కథకు 'బుద్ధి చతురత, ఆశ్చర్యత, ఆలంకారికత, హాస్య స్ఫోరకత, ప్రవృత్తి కారకత, చమత్కారికత' అనే ఆరు లక్షణాలు ఉన్నాయి. పొడుపు కథల వికాసం మహాభారతకాలంలో జరిగింది. నీతికి, ప్రకృతి రక్షణకు ధర్మానికి సంబంధించిన పొడుపు కథలు మహాభారతములో ఉంటాయి.

**పొడుపు కథ :** "కొనా కొమ్మ మీద మిఠాయి బెల్లం, ముట్టుకోబోతే మొదటికి మోసం"

**జ :** (తేనెపట్టు)

తేనెపట్టును ఆవరించి ఉన్న తేనెటీగలు తమ తుట్టెను ముట్టుకుంటే కలిగే ప్రమాదాన్ని తెలుపుతుంది ఈ పొడుపు కథ, తేనెటీగలు తేనెపట్టును చిటారు కొమ్మలకు అమర్చి, తుట్టెను అందులోని తేనెను కాపాడుతూ ఉంటాయి. ఆ తేనె తుట్టను ఎవరైనా ముట్టుకుంటే తేనెటీగలు వెంటాడి కుడతాయి. ఈ ప్రమాదాన్ని కొంత వ్యంగ్యంతో, హాస్యంతో కూడిన మాటల్లో ఈ పొడుపు కథ ఇమిడి ఉంటుంది. ఇందులో మిఠాయి బెల్లం అంటే తనె. మొదటికే మోసం అంటే తేనెటీగల వల్ల కలిగే ప్రమాదం అని అర్థం.

**పొడుపు కథ :** "ఎర్రటి పండు మీద ఈగైనా వాలదు"

**జ :** నిప్పు

ఈ పొడుపు కథ చదవగానే ఏ ఆపిల్ పండో, దానిమ్మ పండో అనుకుంటారు. ఎరుపు రంగుల్లో ఇంకాం ఏమేం పండ్లు ఉన్నాయా అని ఆలోచిస్తారు. చాలా మంది ఇలాగే అనుకుంటారు. కాని తెలివైన వాళ్ళు భిన్నంగా ఆలోచిస్తారు. పండ్లమీద ఈగలు వాలడం సహజం. కాని ఈ పొడుపు కథలో 'పండు మీద ఈగ వాలదు' అని చెప్తుంది. ఈ కోణంలోనే ఆలోచించాలి. అప్పుడే జవాబు దొరుకుతుంది. అగ్నిని గూర్చిన అల్లిన ఈ పొడుపు కథ ఎదుటివారిలో జిజ్ఞాసను, శోధనా గుణాన్ని ప్రేరేపిస్తుంది.

**పొడుపుకథ :** " రూకలెంచలేము, చాప చుట్టలేము'

**జ :** చుక్కలు, ఆకాశం.

ఆకాశం చాపతో, చుక్కలను రూకలతో పోల్చారు. ఆకాశం ఎంతో విశాలంగా ఉండి దాని ఆది, అంతం ఎక్కడుందో మానవుడు చెప్పలేడు. ఆకాశంలో ఎన్నో నక్షత్రాలు ఉంటాయి. వాటిని వాటికి లెక్కపెట్టడం ఎవరికీ సాధ్యం కాదు. సాధ్యం కాని ఈ ప్రయత్నాన్ని కొంత హాస్యంతో, చతురతతో చెప్పారు. జానపదులు. ఇలాంటి పొడుపు కథలు వ్యక్తిలో జిజ్ఞాసను తట్టి లేపుతాయి.

ఉదాహరణకు కొన్ని ....

"మిద్దె మీద మిరపచెట్టునీకే కాని నాకు కనపడదు" – (బొట్టు)

"గట్టుమీద పోరడు ముట్టంగనే ఏడుస్తడు" – (ఉప్పు)

– ఇలాంటివి ఇంకా ఎన్నో ఉన్నాయి.

జానపద సాహిత్యం మానవుని మూలాలను, జ్ఞాననంపదను పరిచయం చేస్తుంది. జానపదులు 'జ్ఞానపదులు'గా ఎదిగిన తీరును తెలియచేస్తుంది. జోలపాటలు, లాలి పాటలు, బతుకమ్మ పాటలు, వెన్నెల పదములు, తుమ్మెద పదములు, సామెతలు, పొడుపుకథలు, వీరగాధలు మొదలైనవి జానపదుల నిధి నిక్షేపాలు, లిఖిత సాహిత్యానికి సమాంతరంగా జానపద సాహిత్యాన్ని కూడా అధ్యయనం చేయాలి.

మనిషిని మళ్ళీ ప్రకృతిలోకి వెళ్ళామన్నాడు సోక్రటీసు జానపద విజ్ఞాన వేత్తలు మనిషిని తమ మూలాల్లోకి వెళ్ళమంటారు. అందుకు ఒకటే మార్గం ఉంది. అది జానపద సాహిత్య అధ్యయనం మాత్రమే అన్ని శాస్త్రాలను అధ్యయనం చేసినట్లే జానపద సాహిత్యాన్ని అధ్యయనం చేయాలి. అప్పుడే మనిషి పరిపూర్ణుడవుతాడు.

**2. జానపద సాహిత్యంలో వచన శాఖ వైశిష్ట్యాన్ని వివరించండి?**

**జవాబు:**

జానపదుల నిత్య జీవితంలో చెప్పుకొనే గేయరహితాలైన కథలు, సామెతలు, పొడుపు కథలు, జాతీయాలు, పలుకుబడులు, పదబంధాలే కాక, కథాసహితాలైన నీతి, అద్భుత, వీరగాథా సాహిత్యమంతా వచన శాఖలో చేరుతుంది. సామెతలు, పొడుపు కథలు సామాజిక పరిస్థితులకు అద్దం పడతాయి. ఈ వచన శాఖలోని కథా భాగంలోని కథలు వింతలు, విశేషాలు,మంత్రాలు, తంత్రాలు, అద్భుతాలతో అలౌకికమైన పాత్రలతో పిల్లలను ఆకర్షిస్తూ ఆసక్తిని కలుగజేస్తాయి. ఈ కథల్లో జంతువులు, పక్షుల మానవులు పాత్రలుగా ఉండి నైతిక విలువలను బోధిస్తాయి. జానపదుల అనుభవాలు, వారి కాలంలో ప్రజల కోసం పోరాడి, అమరులైన వారి త్యాగాలను కథలుగా చెప్పుకుంటారు. సమ్మక్క సారక్క కథ, సర్వాయి పాపన్న, లంబాడి రామన్న, పండగ సాయన్న వంటి వీరుల కథలు ఇందులో ఉంటాయి.యుక్తిని, అనుబంధాలను గుర్తు చేసే నీతి నీతి కథలు జానపద కథల్లో కనిపిస్తాయి.

**అ) కథ :** అన్నదమ్ములు – ఒకే పెళ్ళి కథ

ఏడుగురు అన్నదమ్ములు ఒక నది ఒడ్డున గల అడవికి దగ్గరగా నివసిస్తుంటారు. బ్రహ్మచారులైన వారి దగ్గరకు ఒక స్త్రీ వచ్చి, తాను అడవిలో దారి తప్పిపోయానని, ఆశ్రయమివ్వమని అడుగుతుంది. వారు ఆశ్రయం ఇచ్చాక కొన్నాళ్ళకు తనని ఇంటికి తోలి రమ్మంటుంది. తాను ఒంటరిగా ఇంటికి వెళితే 'ఇన్నాళ్ళు ఎక్కడికి వెళ్ళావు' అని తన వాళ్ళు తిడతారని' అందువల్ల 'మీలో ఒకరిని పెళ్ళాడుతా' అంటుంది. అన్నదమ్ముల్లో పెద్దవాడు ఆమెను పెళ్ళి చేసుకుని అడవి గుండా ఆమె ఇంటికి ప్రయాణమవుతాడు. దారిలో వాగు దాటేటప్పుడు ఆమె దయ్యంగా మారి అతడ్ని తినేస్తుంది. కొన్నాళ్ళకు మళ్ళీ యువకుల దగ్గరకు వచ్చి మీ సోదరుడు అలిగి మా ఇంటి వద్దే ఉన్నాడని చెప్పి, కొన్నాళ్ళు అక్కడ ఉండి మళ్ళీ తనను అడవి దాటించమంటుంది. అలా మరో ముగ్గురు యువకులను తినేస్తుంది.

ఆఖరి వాడు నదిలో ముఖం కడుక్కుంటూ ఆమె ప్రతిబింబాన్ని నీటిలో చూసి ఆమె దయ్యమని పసిగట్టి పారిపోతాడు. విషయం ఊరివారందరికి చెప్పి ఆ దయ్యాన్ని తరిమి కొడతాడు. తన అన్నదమ్ములను తిరిగి బ్రతికించుకుంటాడు.

ఈ కథలో యుక్తితో అపాయాన్ని గుర్తించడం, దయ్యం మానవ రూపంలో రావడం వంటివి ఆసక్తికి కారణమవుతాయి.

**ఆ) సామెతలు :** వచన శాఖలో మరో ప్రధానమైన అంశం సామెతలు "అనంతమైన జీవన సారాన్ని అతికొద్ది అక్షరాలలో నింపి సందర్భాన్ని సందేశంగా మార్చేది సామెత". జనులకు సందేశాన్ని, హాస్యం తోడుగా చేసుకున్న వ్యంగ్యాన్ని, లోకానుభవాన్ని సామెత అందిస్తుంది. 'సామెత లేని మాట ఆమెత లేని ఇల్లు వంటిది' అన్నారు పెద్దలు. సామెత 'సామ్యత' అనే పదం నుండి ఏర్పడింది. 'సామ్యత' అంటే 'పోలిక' అని అర్థం. సామెతను ఆంగ్లంలో 'Proverb', హిందీలో 'కహావత్', కన్నడలో 'గాదె', తమిళంలో 'పళమొలి', మలయాళంలో 'పళించోల్' అంటారు. తెలుగులో సామెతకు 'నానుడి, లోకోక్తి, శాస్త్రం, జనశ్రుతి' అనే అర్థాలున్నాయి. సామెతపదం 15వ శతాబ్దంలో వరాహపురాణంలో తొలిసారిగా ప్రయోగించారు. సామెత నాలుగు లక్షణాలతో ఉంది. అవి 1. సరళత, 2. సరసత, 3. సహజత, 4. సంక్షిప్తత.

జానపదులు వాడే సామెతలు దేశకాల పరిస్థితులకు అద్దం పడుతాయి.సామెతల్లో రాజకీయ, సామాజిక, ఆర్థిక, వ్యవసాయ పరిస్థితులు కనపడతాయి. సామెత సంక్షిప్తంగా, విషయం ఎదుటి వ్యక్తి హృదయానికి తాకేట్లు ఉంటుంది.

సామెత దానం చేయని చేయి కాయలు కాయని చెట్టు ఒకటే" అనేది ఓ సామెత. మనిషికి జాలి, దయ ఉండాలని, సాటి మనిషికి అవసరమైనప్పుడు సాయం చేయాలని ఈ సామెతకు అర్థం. ఏ విధంగానైతే కాయలు కాయని చెట్టును ఎవరూ గుర్తించరో అదే విధంగా దానగుణం లేనివారిని సమాజం గుర్తించదు.

**సామెత :** "ఏడ్చేవాడికి ఎడమ ప్రక్కన, కుట్టేవాడికి కుడి ప్రక్కన కూర్చోరాదు". ఇది లోకానుభవాన్ని చెప్తుంది. ఏడ్చేవానికి ఎడమ పక్కన కూర్చుంటే ఎడమ చేత్తో ముక్కుచీది చీమిడి మన మీద వేస్తాడని, కుట్టే వాడికి కుడి పక్కన కూర్చుంటే ఆ సూది మనకు గుచ్చుకుంటుందని ఈ సామెతను అటు హితోక్తిని, ఇటు హాస్యాన్ని మేళవిస్తూ అల్లడం జరిగింది. 'ఉన్నమాట చెప్పరాదు ఊళ్ళో ఉండరాదు", "అయినోళ్ళకి ఆకుల్లో, కానోళ్ళకి కంచంలో" లాంటివి మరికొన్ని సామెతలు.

**సామెత :** "మన దీపమని ముద్దాడితే మూతి కాలకుండా ఉంటుందా!" ఈ సామెత మానవ సంబంధాలు ఎంతవరకు హద్దుల్లో ఉండాలో తెలుపుతుంది. అయిన వారు, బంధువులు, తెలిసిన వారు అందరితో ఎంత చనువు ఉన్నా మన హద్దుల్లో ఉండాలి కానీ హద్దులు మీరకూడదు. దీపం వెలుగిస్తుంది. ఆ వెలుగు ఉపయోగించుకొని పనులు చక్క దిద్దుకోవాలి కాని దానిని దగ్గరకు తీసుకొని కాల్చుకోకూడదు. మన మంచి కోరే వారిని, సహాయం చేసేవారి సహాయాన్ని తీసుకుని పైకి ఎదగాలే కాని వారికి కోపం తెప్పించకూడదు. ఒక వస్తువును సరైన విధంగా ఉపయోగించు కుంటే చక్కని ఫలితం వస్తుంది. లేకుంటే మొదటికే మోసం వస్తుంది.

**ఇ) పొడుపు కథ**

పొడుపు కథలు విజ్ఞానాన్ని, వినోదాన్ని పంచుతూ ఆలోచనకు పదును పెడతాయి. ఇవి మనిషిలో శోధనా సామర్థ్యాన్ని రేకెత్తించి అతనిలో జిజ్ఞాసకు కారణమవుతుంది.

'పొడుపు' అంటే 'ఉదయం' వ్యక్తిలో జ్ఞానానికి ఉదయాన్ని కలిగించే ప్రక్రియ కాబట్టి 'పొడుపు కథ' అంటారు.

పొడుపు కథకు శాస్త్రం, తట్టు, ఇచ్చుకథ, మారుకత, విప్పుకథ, విచ్చుకథ, అడ్డుకథ అనే పేర్లు ఉన్నాయి. దీన్ని ఆంగ్లంలో 'Riddle', ప్రాకృతంలో 'ప్రహేళి', హిందీలో 'పహేళి', తమిళంలో 'విడికత్తె', మలయాళంలో 'విడికద', కన్నడంలో 'పొగటు', 'వడగతే', బెంగాలీలో 'ప్రహేలి, పెయ్', మరాఠీలో 'ఉనాణ, ఆహేణ', గుజరాతిలో 'ఉఖానో! సింధిలో 'ఉఖాణి' అంటారు.

ఇవి మనుషులను సమస్యలను ఎదుర్కొనే విధంగా తయారు చేస్తాయి. పొడుపు కథకు 'బుద్ధి చతురత, ఆశ్చర్యత, ఆలంకారికత, హాస్య స్ఫోరకత, ప్రవృత్తి కారకత, చమత్కారికత' అనే ఆరు లక్షణాలు ఉన్నాయి. పొడుపు కథల వికాసం మహాభారతకాలంలో జరిగింది. నీతికి, ప్రకృతి రక్షణకు ధర్మానికి సంబంధించిన పొడుపు కథలు మహాభారతంలో ఉంటాయి.

**పొడుపు కథ :** "కొనా కొమ్మ మీద మిఠాయి బెల్లం, ముట్టుకోబోతే మొదటికి మోసం"

**జ :** (తేనెపట్టు)

తేనెపట్టును ఆవరించి ఉన్న తేనెటీగలు తమ తుట్టెను ముట్టుకుంటే కలిగే ప్రమాదాన్ని తెలుపుతుంది ఈ పొడుపు కథ, తేనెటీగలు తేనెపట్టును చిటారు కొమ్మలకు అమర్చి, తుట్టెను అందులోని తేనెను కాపాడుతూ ఉంటాయి. ఆ తేనె తుట్టను ఎవరైనా ముట్టుకుంటే తేనెటీగలు వెంటాడి కుడతాయి. ఈ ప్రమాదాన్ని కొంత వ్యంగ్యంతో, హాస్యంతో కూడిన మాటల్లో ఈ పొడుపు కథ ఇమిడి ఉంటుంది. ఇందులో మిఠాయి బెల్లం అంటే తనె. మొదటికే మోసం అంటే తేనెటీగల వల్ల కలిగే ప్రమాదం అని అర్థం.

**పొడుపు కథ :** "ఎర్రటి పండు మీద ఈగైనా వాలదు"

**జ :** నిప్పు

ఈ పొడుపు కథ చదవగానే ఏ ఆపిల్ పండో, దానిమ్మ పండో అనుకుంటారు. ఎరుపు రంగుల్లో ఇంకాం ఏమేం పండ్లు ఉన్నాయా అని ఆలోచిస్తారు. చాలా మంది ఇలాగే అనుకుంటారు. కాని తెలివైన వాళ్ళు భిన్నంగా ఆలోచిస్తారు.పండ్లమీద ఈగలు వాలడం సహజం. కాని ఈ పొడుపు కథలో 'పండు మీద ఈగ వాలదు' అని చెప్తుంది. ఈ కోణంలోనే ఆలోచించాలి. అప్పుడే జవాబు దొరుకుతుంది. అగ్నిని గూర్చిన అల్లిన ఈ పొడుపు కథ ఎదుటివారిలో జిజ్ఞాసను, శోధనా గుణాన్ని ప్రేరేపిస్తుంది.

**పొడుపుకథ :** " రూకలెంచలేము, చాప చుట్టలేము'

**జ :** చుక్కలు, ఆకాశం.

ఆకాశం చాపతో, చుక్కలను రూకలతో పోల్చారు. ఆకాశం ఎంతో విశాలంగా ఉండి దాని ఆది, అంతం ఎక్కడుందో మానవుడు చెప్పలేడు. ఆకాశంలో ఎన్నో నక్షత్రాలు ఉంటాయి. వాటిని వాటికి లెక్కపెట్టడం ఎవరికీ సాధ్యం కాదు. సాధ్యం కాని ఈ ప్రయత్నాన్ని కొంత హాస్యంతో, చతురతతో చెప్పారు. జానపదులు. ఇలాంటి పొడుపు కథలు వ్యక్తిలో జిజ్ఞాసను తట్టి లేపుతాయి.

ఉదాహరణకు కొన్ని ….

"మిద్దె మీద మిరపచెట్టునీకే కాని నాకు కనపడదు" – (బొట్టు)

"గట్టుమీద పోరదు ముట్టంగనే ఏడుస్తదు" – (ఉప్పు)

– ఇలాంటివి ఇంకా ఎన్నో ఉన్నాయి.

జానపద సాహిత్యం మానవుని మూలాలను, జ్ఞానసంపదను పరిచయం చేస్తుంది. జానపదులు 'జ్ఞాన పదులు'గా ఎదిగిన తీరును తెలియచేస్తుంది. జోలపాటలు, లాలి పాటలు, బతుకమ్మ పాటలు, వెన్నెల పదములు, తుమ్మెద పదములు, సామెతలు, పొడుపుకథలు, వీరగాథలు మొదలైనవి జానపదుల నిధి నిక్షేపాలు, లిఖిత సాహిత్యానికి సమాంతరంగా జానపద సాహిత్యాన్ని కూడా అధ్యయనం చేయాలి.

మనిషిని మళ్ళీ ప్రకృతిలోకి వెళ్ళామన్నాడు సోక్రటీసు జానపద విజ్ఞాన వేత్తలు మనిషిని తమ మూలాల్లోకి వెళ్ళమంటారు. అందుకు ఒకటే మార్గం ఉంది. అది జానపద సాహిత్య అధ్యయనం మాత్రమే అన్ని శాస్త్రాలను అధ్యయనం చేసినట్లే జానపద సాహిత్యాన్ని అధ్యయనం చేయాలి. అప్పుడే మనిషి పరిపూర్ణుడవుతాడు.

## బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. ________ జనపదాలకు పుట్టినిల్లు (అ)
   (అ) భారతదేశం (ఆ) శ్రీలంక
   (ఇ) నేపాల్ (ఈ) భూటాన్
2. జనపదం అంటే ________ (ఇ)
   (అ) పట్నం (ఆ) మండలం
   (ఇ) పల్లె లేదా చిన్న గ్రామం (ఈ) నగరం
3. 'Folk' అనే మాటకు ________ అని అర్థం (ఆ)
   (అ) కార్మికులు (ఆ) నిరక్షరాస్యులైన కర్షకులు
   (ఇ) శ్రామికులు (ఈ) ఉద్యోగాలు
4. జానపదుల వాగ్రూప సాహిత్యాన్ని తెలియజేసేది ________ (ఈ)
   (అ) శిష్ట సాహిత్యం (ఆ) పాండిత్య ప్రకర్ష
   (ఇ) పౌరాణికం (ఈ) జానపద సాహిత్యం
5. 'బతుకమ్మ' పాటలు ఈ విధమైన గేయాలు ________ (అ)
   (అ) కథా రహిత గేయాలు (ఆ) కథా సహిత గేయాలు
   (ఇ) పౌరాణిక గేయాలు (ఈ) వీర గేయాలు

## ఖాళీలను పూరించండి

1. 'Lore' అనే మాటకు ________ అని అర్థం
2. జానపద విజ్ఞానాన్ని ________ లివియం ఆర్. బాస్కమ్ అంటాడు.
3. తెనాలి రామకృష్ణుడు తన పాండురంగ మహాత్యంలో ________ అనే మాట ప్రయోగించాడు.
4. ఒగ్గు అనగా ________
5. సామెత అనేది ________ అనే పదం నుండి ఏర్పడింది.

### సమాధానాలు

1) పాండిత్యం లేదా విజ్ఞానం
2) 'శాబ్దిక' లేదా 'వాగ్రూప కళ' అని
3) జానపద గ్రామి
4) శివుని చేతిలోని ఢమరుకం
5) సామ్యత

Rahul Publications

# లఘు సమాధాన ప్రశ్నలు

**1. గేయాలు ఎన్ని రకాలు? అవి ఏవి?**

**జవాబు:**

2 అవి 1) కథా సహిత గేయాలు 2) కథా రహిత గేయాలు

**2. యక్షులని ఎవరు పిలవబడతారు?**

**జవాబు:**

జక్కుల వారు

**3. సామెతను ఆంగ్లంలో ఏమంటారు?**

**జవాబు:**

Proverb

**4. సామెత అనే పదాన్ని ఎప్పుడు, ఎక్కడ ప్రయోగించారు?**

**జవాబు:**

15వ శతాబ్దంలో, వరాహపురాణంలో

**5. పొడుపు కథ అంటే ఏమిటి?**

**జవాబు:**

పొడుపు అంటే ఉదయం. వ్యక్తిలో జ్ఞానాన్ని ఉదయాన్ని కలిగిస్తుంది. కనుక ఈ ప్రక్రియను పొడుపుకథ అంటారు.

Rahul Publications

## FACULTIES OF ARTS COMMERCE, SCIENCE, MANAGEMENT & SOCIAL SCIENCE

### B.A, B.Com, B.Sc, B.B.A & B.S.W. III Year - V Semester Examination

### Model Paper - I

### తెలుగు

Time : 3 Hours] [Max. Marks : 80

**అ – భాగం**

**I. ఈ క్రింది నాలుగు ప్రశ్నలకు సంక్షిప్త సమాధానాలు వ్రాయండి. 4 × 5 = 20**

1. పద్య కవిత్వ లక్షణాలు

**జవాబు :**

యూనిట్–1, పేజీ నెం.3, Q.No. 1

2. పాట అనే సాహిత్య ప్రక్రియ

**జవాబు :**

యూనిట్–1, పేజీ నెం.14, Q.No. 2

3. వచన కవిత్వ సృజన – ప్రేరణ

**జవాబు :**

యూనిట్–1, పేజీ నెం.25, Q.No. 2

4. 'వ్యాసం' ను నిర్వచించి, దాని అర్థాన్ని, చరిత్రను తెలపండి?

**జవాబు :**

యూనిట్–2, పేజీ నెం.77, Q.No. 1

5. సాహిత్య అధ్యయన పద్ధతులు తెల్పండి?

**జవాబు :**

యూనిట్–3, పేజీ నెం.108, Q.No. 2

6. జానపద సాహిత్యంలో గేయశాఖ తీరు తెన్నులను వివరించండి?

**జవాబు :**

యూనిట్–3, పేజీ నెం.139, Q.No. 1

**ఆ – భాగం**

**II. ఈ క్రింది నాలుగు ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి. 4 × 15 = 60**

7. (అ) పద్య నిర్మాణం గురించి రాయండి?

**జవాబు :**

యూనిట్–1, పేజీ నెం.4, Q.No. 1

Rahul Publications

(లేదా)

(ఆ) తెలుగులో కొన్ని ప్రసిద్ధమైన నానీలను సమీక్షించండి?

**జవాబు :**

యూనిట్-1, పేజీ నెం.57, Q.No. 1

8. (అ) తెలుగు సాహిత్యంలో వ్యాసపరిణామాన్ని వివరించండి?

**జవాబు :**

యూనిట్-2, పేజీ నెం.84, Q.No. 1

(లేదా)

(ఆ) తెలుగు వ్యాసంలో కనిపించే వస్తు వైవిధ్యాన్ని వివరించండి?

**జవాబు :**

యూనిట్-2, పేజీ నెం.94, Q.No. 1

9. (అ) సాహిత్య అధ్యయన ప్రయోజనాలను వివరించండి?

**జవాబు :**

యూనిట్-3, పేజీ నెం.116, Q.No. 1

(లేదా)

(ఆ) జానపదం సాహిత్యం అనగా నేమి? తెలుగులోని జానపద సాహిత్యం విభాగాలను సోదాహరణంగా వివరించండి?

**జవాబు :**

యూనిట్-3, పేజీ నెం.143, Q.No. 1

10. (అ) 'ముందుమాట' లక్షణాలను తెలపండి? తెలుగు సాహిత్యంలో 'ముందుమాట' యొక్క ప్రస్థానాన్ని, ప్రయోజనాలను తెలపండి?

**జవాబు :**

యూనిట్-3, పేజీ నెం.123, Q.No. 1

(లేదా)

(ఆ) వ్యాస రచనా పద్ధతులు తెల్పండి?

**జవాబు :**

యూనిట్-2, పేజీ నెం.88, Q.No. 1

Rahul Publications

# FACULTIES OF ARTS COMMERCE, SCIENCE, MANAGEMENT & SOCIAL SCIENCE

## B.A, B.Com, B.Sc, B.B.A & B.S.W. III Year - V Semester Examination

## Model Paper - 2

## తెలుగు

Time : 3 Hours] [Max. Marks : 80

### అ - భాగం

**I. ఈ క్రింది నాలుగు ప్రశ్నలకు సంక్షిప్త సమాధానాలు వ్రాయండి. 4 × 5 = 20**

1. ముందుమాట

**జవాబు :**

యూనిట్-3, పేజీ నెం. 122, Q.No. 1

2. పుస్తక సమీక్ష

**జవాబు :**

యూనిట్-3, పేజీ నెం. 128, Q.No. 1

3. హైకూల ఆవిర్భావ చరిత్రను వివరించండి?

**జవాబు :**

యూనిట్-1, పేజీ నెం. 46, Q.No. 1

4. నానీల ప్రక్రియను నిర్వచించి, దాని లక్షణాలను తెలపండి?

**జవాబు :**

యూనిట్-1, పేజీ నెం. 56, Q.No. 2

5. పద్య నిర్మాణంలో మెళకువలు పేర్కొనండి?

**జవాబు :**

యూనిట్-1, పేజీ నెం. 4, Q.No. 2

6. పొడుపు కథలు

**జవాబు :**

యూనిట్-3, పేజీ నెం. 147

Rahul Publications

## ఆ - భాగం

**II. ఈ క్రింది నాలుగు ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి.** **4 × 15 = 60**

7. (అ) 'ముందుమాట' లక్షణాలను తెలపండి? తెలుగు సాహిత్యంలో 'ముందుమాట' యొక్క ప్రస్థానాన్ని, ప్రయోజనాలను తెల్పండి?

**జవాబు :**

యూనిట్-3, పేజీ నెం.123, Q.No. 1

(లేదా)

(ఆ) అధ్యయన సంస్కృతిని నిర్వచించి, దాని ఉపయోగాలను తెలపండి?

**జవాబు :**

యూనిట్-3, పేజీ నెం.109, Q.No. 1

---

8. (అ) సమీక్షకుని లక్షణాలను తెలిపి, సమీక్ష రాసే విధానాన్ని తెలపండి?

**జవాబు :**

యూనిట్-3, పేజీ నెం.129, Q.No. 1

(లేదా)

(ఆ) వ్యాసాన్ని నిర్వచించి, దాని లక్షణాలను, ప్రయోజనాలను తెలపండి?

**జవాబు :**

యూనిట్-3, పేజీ నెం.78, Q.No. 1

---

9. (అ) వ్యాస రచనా పద్ధతులు తెలపండి?

**జవాబు :**

యూనిట్-2, పేజీ నెం.88, Q.No. 1

(లేదా)

(ఆ) తెలుగు వ్యాసంలో కనిపించే వస్తు వైవిధ్యాన్ని వివరించండి?

**జవాబు :**

యూనిట్-2, పేజీ నెం.94, Q.No. 1

---

10. (అ) వ్యాసరచనలో తెలంగాణ భాషా చైతన్యం ఎలా జరిగిందో ఉదాహరణలతో తెల్పండి?

**జవాబు :**

యూనిట్-2, పేజీ నెం.101, Q.No. 2

(లేదా)

(ఆ) తెలుగులో ప్రసిద్ధమైన గజల్స్ గూర్చి సమీక్షించండి?

**జవాబు :**

యూనిట్-1, పేజీ నెం.72, Q.No. 1

Rahul Publications

# FACULTIES OF ARTS COMMERCE, SCIENCE, MANAGEMENT & SOCIAL SCIENCE

## B.A, B.Com, B.Sc, B.B.A & B.S.W. III Year - V Semester Examination

## Model Paper - 3

## తెలుగు

Time : 3 Hours] [Max. Marks : 80

### అ - భాగం

**I. ఈ క్రింది నాలుగు ప్రశ్నలకు సంక్షిప్త సమాధానాలు వ్రాయండి. 4 × 5 = 20**

1. పాట

**జవాబు :**

యూనిట్-1, పేజీ నెం. 14, Q.No. 1

2. వచన కవితను నిర్వచించండి?

**జవాబు :**

యూనిట్-1, పేజీ నెం. 25, Q.No. 1

3. హైకూ

**జవాబు :**

యూనిట్-1, పేజీ నెం. 46, Q.No. 1

4. ముందుమాట

**జవాబు :**

యూనిట్-3, పేజీ నెం. 122, Q.No. 1

5. పుస్తక సమీక్ష

**జవాబు :**

యూనిట్-3, పేజీ నెం. 128, Q.No. 1

6. సామెతలు

**జవాబు :**

యూనిట్-3, పేజీ నెం. 146

Rahul Publications

## ఆ - భాగం

**II. ఈ క్రింది నాలుగు ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి. 4 × 15 = 60**

7. (అ) పద్య రచనలోని వైవిధ్యాన్ని వివరించండి? వివిధ కవుల కవిత్వ వైదుష్యాన్ని పేర్కొనండి.

**జవాబు :**

యూనిట్-1, పేజీ నెం.6, Q.No. 2

(లేదా)

(ఆ) పాట వస్తువును వివరించండి?

**జవాబు :**

యూనిట్-1, పేజీ నెం.18, Q.No. 3

8. (అ) గజల్ లక్షణాలను తెలిపి, తెలుగులో గజల్ ఆవిర్భావ వికాసాలను రచనలోని మెళకువలను వివరించండి?

**జవాబు :**

యూనిట్-1, పేజీ నెం.72, Q.No. 1

(లేదా)

(ఆ) వ్యాస రచనా పద్ధతులు తెలపండి?

**జవాబు :**

యూనిట్-2, పేజీ నెం.88, Q.No. 1

9. (అ) వ్యాస వస్తువు అంటే ఏమిటి? తెలుగు వ్యాస వైవిధ్యాన్ని వివరించండి?

**జవాబు :**

యూనిట్-2, పేజీ నెం.94, Q.No. 1

(లేదా)

(ఆ) వ్యాస రచనలో తెలుగు కాలక్రమంలో పొందిన మార్పులను తెలపండి?

**జవాబు :**

యూనిట్-2, పేజీ నెం.99, Q.No. 1

10. (అ) జానపద సాహిత్యంలో వచన శాఖ వైశిష్ట్యాన్ని వివరించండి?

**జవాబు :**

యూనిట్-3, పేజీ నెం.148, Q.No. 2

(లేదా)

(ఆ) పుస్తక సమీక్షను నిర్వచించి, సమీక్షా పద్ధతులను, ప్రయోజనాలను తెలపండి?

**జవాబు :**

యూనిట్-3, పేజీ నెం.128, Q.No. 1

Rahul Publications